సమావేశము - III
వాల్యూము - III
నెం. 1

వెల : రూ. 17-00
25 మార్చి, 2015
బుధవారము,
(శక సం. 1937,
చైత్రం - 4)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక

| | | | |
|---|---|---|---|
| 1. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | ... | 1 |
| 2. | సంతాప తీర్మానాలు | ... | 12 |
| 3. | సభా కార్యక్రమము | ... | 14 |
| 4. | 2015-2016 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు | ... | 17 |
| 5. | కోత తీర్మానముల ప్రతిపాదన | ... | 17 |
| 6. | 2014-2015 సం.పు అనుబంధ వ్యయ అంచనాల సమర్పణ | ... | 20 |
| 7. | సభా కార్యక్రమము : వాయిదా తీర్మానాల అనుమతి గురించి | ... | 20 |
| 8. | సభా కార్యక్రమము | ... | 20 |
| 9. | 2015-2016 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు (ఆమోదించబడినవి) | ... | 23 |
| 10. | 2014-2015 సం.పు అనుబంధ వ్యయ అంచనాలు (ఆమోదించబడినది) | ... | 37 |
| 11. | సభా కార్యక్రమము | ... | 37 |
| 12. | ప్రభుత్వ బిల్లులు : | ... | 45 |

1. 2015, వరంగల్ (మహానగర ప్రాంత) పోలీసు బిల్లు (2015/ఎల్.ఎ.బిల్లు నెం.3)
2. 2015, తెలంగాణ పార్లమెంటరీ కార్యదర్శుల (నియామకం, జీతాలు, భత్యాలు మరియు వివిధ నిబంధనలు) (2015/ఎల్.ఎ.బిల్లు నెం.4)
3. 2015, తెలంగాణ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల (సవరణ) బిల్లు (2015/ఎల్.ఎ.బిల్లు నెం.2)
4. 2015, తెలంగాణ గృహ సంబంధ మరియు పారిశ్రామిక వాటర్‌గ్రిడ్ పైపు లైనుల (భూ వినియోగదారుల హక్కును ఆర్జించుట) బిల్లు (2015/ఎల్.ఎ.బిల్లు నెం.1)
5. 2015, తెలంగాణ విలువ ఆధారిత పన్ను (సవరణ) బిల్లు (2015/ఎల్.ఎ.బిల్లు నెం.5) (ఆమోదించబడినవి)

# తెలంగాణ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

-------------

# తెలంగాణ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## (మూడవ సమావేశము – పదమూడవ రోజు)

## బుధవారం, మార్చి 25, 2015

(సభ ఉ. గం. 9.30 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ అవర్.

### బాల్కొండ నియోజకవర్గంలో లో ఓల్టేజ్ సమస్య

*101(962)-Q.- శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి (బాల్కొండ):- ఇంధన శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నిజామాబాదు జిల్లా, బాల్కొండ శాసన సభ నియోజకవర్గంలో రైతులు లో– ఓల్టేజి, విద్యుత్తు కొరత సమస్యను ఎదుర్కొంటున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

(ఆ) సదరు సమస్యల వల్ల, విద్యుత్తు అవసరాలను, నియోజకవర్గం అవసరాలను తీర్చడానికి విద్యుత్తు సబ్ స్టేషన్ల స్థాయిని పెంచడం, ట్రాన్స్‌ఫారాల సంఖ్యను పెంచాల్సిందిగా స్థానిక ప్రజలు డిమాండు చేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఇ) అయితే, ప్రస్తుతమున్నవ ఇద్యుత్తు సబ్ స్టేషన్ల స్థాయిని పెంచి, క్రొత్త సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేయడం, అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్ల సంఖ్యను సమకూర్చడానికి ఏదైనా ప్రతిపాదన ఉందా;

(ఈ) అయితే, వాటి వివరాలు ఏమిటి?

ఇంధన శాఖ మంత్రి (శ్రీ జి. జగదీష్‌రెడ్డి):- (అ) బాల్కొండ శాసనసభ నియోజక వర్గంలో లో– ఓల్టేజి సమస్యకి సంబంధించి ఎటువంటి లో– ఓల్టేజి, విద్యుత్తు కొరతను రైతులు ఎదుర్కొంటున్నట్లుగా కేసులు ఏమి అందలేదు;

(ఆ) లేదండీ, లోడ్ అవసరత ప్రాతిపదికపై విద్యుత్తు సబ్‌స్టేషన్ల స్థాయిలో సాంకేతిక అవసరతను బట్టి ఎప్పటికప్పుడు పనులను చేపట్టడమవుతుంది.

(ఇ)&(ఈ) ప్రస్తుతం నియోజకవర్గంలో 2 క్రొత్త 33/11 కె.వి. సబ్‌స్టేషన్ల పనులు పురోగతిలో వున్నాయి. 2015, మే నెల చివరి నాటికి ఇవి పనిచేయడం ప్రారంభిస్తాయి. ప్రాధాన్యత వారీగా/ సంవత్సరం వారీగా భవిష్యత్తు అవసరాల ప్రకారం చేపట్టడానికి "మన ఊరు మన ప్రణాళిక" (ఎంవిఎంపి) కార్యక్రమం సమయంలో 3 క్రొత్త 33/11 కె.వి. సబ్‌స్టేషన్ల అవసరతలను గుర్తించడమయింది.

(i) తదుపరి, 2 అదనపు పిటిఆర్‌లను ఇది వరకే ప్రారంభించడమయింది. కొన్ని రోజులలో 1 పిటి ఆర్‌ను ప్రారంభించడమవుతుంది. 5 అదనపు పిటి ఆర్.ల ప్రతిపాదనలు ప్రాసెస్‌లో వున్నాయి.

(ii) తదుపరి, 3.15 నుండి 5 ఎం.వి. ఎ. వరకు పిటి ఆర్ సామర్థ్యం పెంచడానికి ఇది వరకే మంజూరును ఇవ్వడమయింది. పిటి ఆర్ కేటాయింపు పరిశీలనలో వుంది.

పై వాటికి అదనంగా, ఫీడర్ల ఓవర్ లోడింగును అధిగమించడానికి 5 ఫీడర్లను ఇది వరకే విభజించడమయింది. 1 ఫీడర్ విభజన అంచనాను మంజూరు చేయడమయింది. 9 ఫీడర్ విభజన ప్రతిపాదనలు తయారీలో వున్నాయి.

ఫీడర్లను త్వరలో పూర్తి చేసి బాల్కొండ నియోజకవర్గానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలను తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. ప్రశాంత్‌రెడ్డి: అధ్యక్షా, మంత్రి గారికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. మా బాలకొండ నియోజక వర్గంలో ప్రస్తుతం పరిస్థితి కొద్దిగా భిన్నంగా ఉన్నది. మాది వంద శాతం గ్రామీణ నియోజక వర్గం. దీనిలో 90 శాతం మంది వ్యవసాయం మీదనే ఆధారపడి ఉన్నారు. మొత్తం నాన్ కమాండ్ ఏరియా. పైన శ్రీరాం

సాగర్ ప్రాజెక్టు ఉంటుంది. ఆ ప్రాజెక్టులోని నీళ్లు మా పొలాలకు రావు. చెరువుల ద్వారా సాగు జరుగుతుందేమో అని అనుకుంటే ఆవిధమైన పరిస్థితి కూడా లేదు. ఈ రాష్ట్రంలో 45వేల చెరువులు ఉంటే వంద గ్రామీణ నియోజక వర్గాలకు సగటున 450 చెరువులు ఉండాలి. కానీ, మాకు కేవలం 260 చెరువులే ఉన్నాయి. కావున, రైతులు పూర్తిస్థాయిలో బోరు బావులపైనే ఆధారపడుతున్నారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఈ రాష్ట్రంలో 19 లక్షలు ఉన్నాయి. వంద గ్రామీణ నియోజకవర్గాలను తీసుకుంటే ఒక్కొక్క నియోజక వర్గానికి సగటున 19వేల విద్యుత్ కనెక్షన్లు ఉండాలి. కానీ, మా నియోజకవర్గంలో 38వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. Almost double to the averge మా జిల్లాలో సుమారు 2,28,000 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉండగా తొమ్మిది నియోజక వర్గాలకు సగటున 25వేలు ఉండాలి. కానీ, జిల్లాను Average తీసుకున్నా మా నియోజక వర్గంలో వ్యవసాయ కనెక్షన్లు 50 శాతం ఎక్కువగా ఉన్నాయి. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు చాలా ఎక్కువగా ఉన్నందు వలన విద్యుత్ వాడకం అధికంగా ఉన్నది. దానికి సరిపడా ఫీడర్స్ కానీ, సబ్ స్టేషన్లు కానీ లేవు. ఇవి లేకపోవడం వలన లో ఓల్టేజి సమస్య ఉన్నది. కరెక్టుగా సీజన్‌లో రైతులు పంటలు పండించుకునే సమయంలోనే ఈ లో ఓల్టేజి సమస్య వల్ల మోటర్లు పని చేయక మొత్తం పంటలు ఎండిపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ పరిస్థితిని నేను ఎమ్.ఎల్.ఏ. అయిన వెంటనే గుర్తించి కొన్ని దఫాలుగా అధికారులకు రెప్రెజెంటేషన్స్ ఇవ్వడం జరిగింది. కానీ, దురదృష్టవశాత్తు వీటిపై తగినంత స్పందన రాలేదు. ఈ సభ ద్వారా సూటిగా మంత్రివర్యులను కోరుతున్నదేమంటే ఈ సమస్యను అధిగమించడానికి కొత్త పి.టి.ఆర్ లు కానీ, పిటిఆర్ ఎన్‌హాన్స్‌మెంట్‌లు కానీ, అవసరం ఉన్నచోట 32/11 కె.వి.సబ్ స్టేషన్స్ నిర్మించడానికి తగు చర్యలు చేపట్టాలని, అలాగే నేను మీకు ఇచ్చిన రెప్రెజెంటేషన్స్ పై ఆల్ రెడీ పనులు మొదలు పెట్టి ఉన్నట్టయితే అవి ఏ, ఏ దశలో ఉన్నవి తెలపాలని, పది సబ్‌స్టేషన్స్ కావాలని కోరగా మూడు సబ్ స్టేషన్స్ ఇస్తామన్నారు. వీటి వలన చాలా ఉపయోగం ఉన్నందున మాపైన దయచూపి వీటిని పెంచాలని కోరుతున్నాను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జి. జగదీశ్ రెడ్డి : అధ్యక్షా గౌరవ శాసన సభ్యులు కోరినట్లుగా ఇప్పటికే మొదలుపెట్టిన 2 కొత్త సబ్ స్టేషన్స్‌లు మే నెలలో పూర్తవుతాయి. ఇవేకాక అదనంగా మరో 3 సబ్ స్టేషన్స్‌ని మంజూరు చేశాము. రెండు పి.టి.ఆర్.లు పూర్తయ్యాయి, మరో రెండు పిటిఆర్‌లు మొదలు పెట్టాము. మరొక దానిని కూడా ప్రారంభించాము. ఐదింటిని ఇవ్వాలనే ప్రతి పాదన ప్రాసెస్‌లో ఉంది. తప్పకుండా వారి నియోజక వర్గంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా రైతులందరిని కాపాడటానికి కావల్సిన చర్యలన్నింటిని తీసుకుంటున్నాము. తెలంగాణలో విద్యుత్ ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు తీసుకుంటున్నాము. ఈ ఒక్క నియోజక వర్గమే కాకుండా రాష్ట్రమంతటా కూడా విద్యుత్ సమస్య లేకుండా చేయాలని, గతంలో విద్యుత్ రావడమే తక్కువగా ఉంటే ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితులు ఉండేవి. వచ్చిన ఆ ఒక గంటా, రెండు గంటల సమయంలోనే అందరూ కూడా మోటార్‌లు వేయడం వల్ల ఓవర్ లోడ్ సమస్య మరియు ప్రెజర్ ఎక్కువగా ఉన్న మాట వాస్తవమే. ప్రస్తుతం ప్రభుత్వం చెప్పిన సమయం ప్రకారం ప్రభుత్వం విద్యుత్‌ను సరఫరా చేస్తున్నందున విద్యుత్ అంతరాయం లేకుండా ఉండి లైన్స్ పై కానీ, ట్రాన్స్‌ఫార్మర్స్‌పై కూడా ఒత్తిడి తగ్గిందని తెలియ చేస్తున్నాను. ఆరు గంటలు పాటు నిరంతరాయంగా విద్యుత్‌ను ఇవ్వకుండా, మూడు, మూడు గంటలుగా విభజించి ఇవ్వాలని చాలా మంది శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, అనేక మంది రైతులు విజ్ఞప్తి చేయడం జరిగింది. కావున, ప్రజలకు అనుకున్న పద్ధతిలో అనుకున్న స్థాయిలో విద్యుత్ సరఫరా చేస్తున్నందున కొంత మేరకు ఒత్తిడి తగ్గిన మాట వాస్తవమే. ఇంకా నిజమైన అవసరం ఉండి రెకమెండేషన్స్ వస్తే, అవసరం ఉంటే అధికారుల అక్కడికి వెళ్లి విజిబిలిటీ ఉందా లేదా అనేది చూస్తారు. కొన్ని గ్రామాలలో ఎలా ఉందంటే ప్రక్క ఊరిలో సబ్‌స్టేషన్ ఉంది కనుక మా ఊరిలో కావాలనే పద్ధతులలో ఎక్కువగా విజ్ఞప్తులు వస్తున్నాయి. గౌరవ పెద్దలు, ప్రతిపక్షం, అధికార పక్షం అని కాకుండా దరఖాస్తులను పంపితే మా అధికారులు ఆ ప్రదేశాన్ని చూసి అవసరం ఉన్నదా, లేదా అనే విషయాన్ని చూసి, పద్ధతి ప్రకారం అన్ని చర్యలు తీసుకుంటామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : స్పెసిఫిక్‌గా ఒక ఏరియాకు సంబంధించిన ప్రశ్నను అడగండి.

శ్రీ వి. ప్రశాంత్ రెడ్డి : అధ్యక్షా, విద్యుత్ అవసరాల దృష్ట్యా కొన్ని ప్రాంతాలను కోరగా డిపార్ట్‌మెంట్ వాళ్లు కొన్ని ప్రాంతాలను సూచించడం జరిగింది. వేంపల్లి, చాతుర్య, గోదుంపల్లి, సోపేం, బెజ్జోరా, సికిరాపూర్, పిపిరి, నర్సాపూర్, కోనాపూర్, ధర్మవరం ఈ గ్రామాలలో తీవ్రమైన సమస్య ఉన్నందున దయచేసి 33/11 కెవి సబ్ స్టేషన్స్ కొరకు ఈ గ్రామాలను పరిశీలించవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జి. జగదీశ్‌రెడ్డి ః అధ్యక్షా వారు చెప్పిన గ్రామాలన్నీ మా వద్ద పరిశీలనలో ఉన్నాయి. అక్కడకు అధికారులను పంపించి వాస్తవంగా, టెక్నికల్‌గా ఫిజబిలిటీ ఉన్నదా అనే అన్ని విషయాలను సమీక్షించి వాటిని వెంటనే తీసుకుంటామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

## హరిత గృహ సేద్యం

9.40 ఉ. *102(860)-Q.- సర్వశ్రీ మలిపెద్ది సుధీర్‌రెడ్డి (మేడ్చల్), చిలుముల మదన్ రెడ్డి (నర్సాపూర్), జి. సంజీవ రావు (వికారాబాద్), అంజయ్య యెల్గనమోని (షాద్‌నగర్), ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి (జనగాం), పుట్టా మధుకర్ (మంథని):– వ్యవసాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో గ్రీన్ హౌస్ సాగు అభివృద్ధికి ఏదైనా ప్రతిపాదన వుందా;

(ఆ) అయితే, సదరు సాగును అభివృద్ధి చేయడానికి గుర్తించిన ప్రదేశాలు ఏవి;

(ఇ) రైతులకు సబ్సిడీ ఇవ్వడానికి ఏదైనా ప్రతిపాదన వుందా;

(ఈ) అయితే, దీని కోసం చేసిన బడ్జెటు కేటాయింపులతో పాటు వాటి వివరాలు ఏమిటి;

(ఉ) రైతులకు నైపుణ్యాతను అభివృద్ధిపర్చడం కోసం శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ఏదైనా ప్రతిపాదన వుందా?

వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి):– (అ) అవునండీ.

(ఆ) హైదరాబాదు నుండి 100 కి.మీటర్ల వ్యాసార్థం చుట్టు వున్న ప్రాంతాలు.

(ఇ) అవునండీ.

(ఈ) కేంద్ర ప్రభుత్వం రూ. 9.30 కోట్లను, రాష్ట్ర ప్రభుత్వం రూ. 250 కోట్లను (రైతులకు 75 శాతం సబ్సిడీ) కేటాయించడమయింది.

(ఉ) అవునండీ.

శ్రీ ఎమ్. సుధీర్ రెడ్డి ః అధ్యక్షా, పాలీహౌస్ ఏర్పాటు కోసం గౌరవ మంత్రి గారు A. ప్రశ్నకు అవునండి. B. ప్రశ్నకు 100కిలోమీటర్ల పరిధిలో ఏర్పాటు చేస్తామన్నారు. సి. ప్రశ్నకు అవునండి. డి ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 75శాతం సబ్సిడీని కేటాయిస్తామని చెప్పడం జరిగింది. ఇ. ప్రశ్నకు రైతుల నైపుణ్యాలను అభివృద్ధి పరచడానికి శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నదేమంటే హైదరాబాదు పరిసర ప్రాంతాలలోని100 కిలో మీటరు పరిధిలో 130 మండలాలు వస్తాయి. హైదరాబాదుకు అవసరమైన కూరగాయల్లో కేవలం 20 శాతం మాత్రమే తెలంగాణ ప్రాంతం నుంచి, మిగిలిన 80 శాతం ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్ర మరియు తమిళనాడు నుంచి వచ్చేటటువంటి పరిస్థితులున్నాయి. ఈ సేద్యాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించే నిమిత్తమై ఇచ్చిన రూ.250 కోట్లకు అధనంగా మరి కొన్ని నిధులను పెంచాలని ప్రత్యేకమైనటువంటి శిక్షణను ఏర్పాటు చేసి ఆ శిక్షణల ద్వారా రైతులకు భృతిని ఇవ్వాలని, కూరగాయలను నాణ్యమైన ధరలలో కొనుగోలు చేసే విధంగా రైతాంగానికి మార్కెట్ సౌకర్యాలు ఇవ్వాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. గతంలో ఒక ఎకరానికి ఒక యూనిట్‌గా ఉండేది. ప్రస్తుతం మూడు ఎకరాలను ఒక యూనిట్‌గా పెంచినట్లు సమాచారం ఉంది. కానీ, ఒక యూనిట్‌ను ఐదు ఎకరాలకు పెంచినట్లయితే బాగుంటుందని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. ఈ విధంగా రైతులను ఆదుకుని హైదరాబాదులో ఉండేటటువంటి వినియోగదారులందరికి మంచి నాణ్యమైనటువంటి కూరగాయలు పండించి అందుబాటులో ఉంచే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు రావాలని, ప్రస్తుతం ఇస్తున్నటువంటిది కొంత మేరకు సంతృప్తి అయినప్పటికీ కూడా ఇంకా రైతులను ఆదుకుంటే మంచి జరుగుతుందని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. మదన్ రెడ్డి ః అధ్యక్షా, కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో గ్రీన్‌హౌస్ సేద్యాన్ని ఇతోధికంగా ప్రోత్సహిస్తున్న సంగతి వ్యవసాయ శాఖా మంత్రి గారు ఇప్పుడే ప్రకటించారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలు గ్రీన్‌హౌస్‌ను ప్రోత్సహిస్తున్నాయి. ముఖ్యంగా నీటి లభ్యత తక్కువగా ఉండే ఎడారి ప్రాంతాలలో గ్రీన్‌హౌస్ సేద్యం ప్రాచుర్యం పొందింది. గ్రీన్‌హౌస్ సేద్యం ద్వారా పండ్లు, కూరగాయలు, ఇతరం ఉద్యానవన పంటలే కాకుండా ధాన్యాలను కూడా పండిస్తున్నారు. మనదేశంలో కూడా ఇప్పుడిప్పుడే గ్రీన్‌హౌస్ సేద్యానికి రాష్ట్రప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తున్నా తెలంగాణ రాష్ట్ర గ్రీన్‌హౌస్ సేధ్యాన్ని, బిందు తుంపర సేధ్యాన్ని ప్రోత్సహించడానికి అవసరమున్న ఇప్పటి వరకు గ్రీన్ సేద్యాన్ని అమలు చేసి మంచి ఫలితాలు పొందుతున్న అనుభవమున్న గౌరవ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు గారు సహజంగానే గ్రీన్‌హౌస్ సేద్యాన్ని ప్రోత్సహించడానికి చర్యలు తీసుకుంటారని నేను విశ్వసిస్తున్నాను. ముఖ్యంగా కరువు ప్రాంతాలను వర్షపాతం తక్కువగా ఉన్న మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాలలో

ఉన్నటువంటి ప్రత్యామ్నాయ సేద్య పద్ధతులను అమలు చేసి తక్కువ నీటితో ఎక్కువ దిగుబడిని సాధించి రైతులకు మంచి ఆదాయం చేకూర్చే విధంగా మంచి పథకాలను సిద్ధం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గ్రీన్‌హౌస్ సేద్యానికి, సూక్ష్మ సేద్యానికి మొదట పెట్టుబడులు అవసరమవుతాయి. ప్రత్యామ్నాయ పద్ధతులు అమలు చేయాలనుకుంటున్న రైతులకు ఆర్థికంగా ఏరకమైన ప్రోత్సాహాలు కల్పిస్తుందో తెలియజేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. పరికరాల కొనుగోళ్లకు సబ్సిడీ అందిస్తున్నారా? పండించిన పంటలకు మార్కెట్ సౌకర్యాలు కల్పిస్తున్నారా ? మీరు తీసుకుంటున్న చర్యలేమిటి? సాధారణ వ్యవసాయానికి రైతులకు ఇస్తున్న ఉచిత కరెంట్ సౌకర్యాలను గ్రీన్‌హౌస్ సేద్యానికి కూడా వర్తింప చేస్తారా. ఈ ఆధునిక వ్యవసాయ పద్ధతులను అమలు చేయాలంటే రైతులకు ప్రత్యేక శిక్షణ అవసరం. రైతుల శిక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటో గ్రీన్‌హౌస్ సేద్యానికి, సూక్ష్మ సేద్యానికి, ఈ బడ్జెట్‌లో కేటాయింపుల వివరాలు తెలపాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ వై. అంజయ్య : అధ్యక్షా, ప్రతి ఎకరాకు 75శాతం సబ్సిడీ ద్వారా దాదాపుగా రూ.25లక్షలు ఇస్తున్నారు. మొత్తంగా మూడు ఎకరాలకు 75లక్షల రూపాయలు సబ్సిడీ అవుతుంది. కానీ, బ్యాంకర్స్ మరియు వ్యవసాయ శాఖాధికారులు రూ.8లక్షలు బ్యాంకులో చెల్లిస్తేనే డబ్బులు మంజూరు చేస్తామంటున్నారు. కానీ గ్రామీణ ప్రాంతాలలో బీద రైతులు ఈ డబ్బును కట్టే పరిస్థితి లేదు. దీని ద్వారా రియల్ ఎస్టేట్ మరియు పెద్ద భూస్వాములే లబ్ధి పొందేందుకు వీలున్నందున బీద రైతులకు ప్రభుత్వం ఏమైనా సహాయ చేస్తున్నదా అని అడుగుతున్నాను. ప్రభుత్వం చొరవ తీసుకుని బ్యాంకుల ద్వారా నిరుద్యోగులకి లోన్స్ ఇప్పించి వారిని ఈ గ్రీన్ హౌస్‌లను ఏర్పాటు చేసుకొని జీవించే విధంగా చేయాలని తమరి ద్వారా మంత్రి గారిని మరియు ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా.జి. చిన్నారెడ్డి (వనపర్తి): అధ్యక్షా, గ్రీన్‌హౌస్ కల్టివేషన్ పథకాన్ని ప్రభుత్వం మొదలు పెట్టినందుకు చాలా సంతోషం. ముఖ్యంగా ప్రభుత్వానికి ఈ ఆలోచన రావడానికి ప్రధాన కారణం ప్రస్తుతం హైదరాబాదు, సికింద్రాబాదులో నివసించే జనాభాకు అవసరమయ్యేటువంటి కూరగాయలు స్థానికంగా కేవలం 20 శాతం మాత్రమే దొరుకుతున్నాయి. మిగతా 80శాతం కూరగాయలు పక్క రాష్ట్రాలైనా కర్ణాటక, మహారాష్ట్ర దిగుమతి చేసుకోవడం జరుగుతోంది. ముఖ్యంగా గ్రీన్‌హౌస్ కాన్సెప్ట్ ఏమిటంటే కొన్ని కూరగాయల పంటలు కొన్ని వాతావరణ పరిస్థితులలోనే పెంచడానికి అవకాశం ఉంటుంది. ఆ వాతావరణ పరిస్థితులను అధిగమించడానికి ఈ పాలి హౌస్ కానీ గ్రీన్‌హౌస్ కానీ ఎంతో సహకరిస్తాయి, ఉపయోగపడతాయి. ఈ విధమైన కల్టివేషన్‌ను మొదలుపెట్టడం చాలా సంతోషకరం మరియు ఈ విషయంలో నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఒక విషయం తక్కువయ్యే 80 శాతం కూరగాయలు కర్ణాటక, మహారాష్ట్రల నుంచి వస్తున్నప్పుడు కొత్తగా ఏర్పడినటువంటి తెలంగాణ రాష్ట్రాన్ని చూస్తే హైదరాబాద్ నుంచి ఇటు పక్క దక్షిణానికి ఉండేటటువంటి చివరి నియోజకవర్గం అలంపూర్‌కి దూరం 200కిలోమీటర్లు ఉంటుంది. అలాగే ఉత్తరాన ఉన్న అదిలాబాదు జిల్లా హైదరాబాద్‌కి 300 కిలోమీటర్ల దూరం ఉంటుంది. 600కిలోమీటర్ల దూరంలో ఉన్న బెంగళూరు నుంచి మనకు కూరగాయలు వస్తున్నందున తెలంగాణ మొత్తానికి గ్రీన్, పాలి హౌస్‌ను వర్తింప చేస్తే బాగుంటుదని నా అభిప్రాయం. గౌరవ సభ్యులు అంజయ్య యాదవ్ గారు చెప్పిన విధంగా మనం వంద కిలోమీటర్ల పరిధిలో పెట్టినా కూడా మొదటగా మనం కట్టాల్సినటువంటి రూ.10లక్షలు చెల్లిస్తేనే మిగతా రూ.29లక్షలు మంజూరు చేసేటటువంటి అవకాశం ఉంది. కనుకనే దీనిపై చాలా తక్కువ రెస్పాన్స్ ఉంది. మీరు నాలుగు జిల్లాలకు ఈ కార్యక్రమాలను వర్తింపచేయడం లేదు. ముఖ్యంగా అదిలాబాదు, కరీంనగర్, మెదక్, ఖమ్మం ఈ జిల్లాలు ఈ పరిధిలోకి రావడం లేదు. మిగిలిన ఆరు జిల్లాలు నల్లగొండ, మహబూబ్‌నగర్, వరంగల్, మెదక్, రంగారెడ్డి, నిజామాబాద్ ఈ వంద కిలోమీటర్ల పరిధిలోకి వస్తున్నాయి. నాకున్న సమాచారం ప్రకారం 2014-15 గత బడ్జెట్‌లో ఈ పాలి హౌసెస్, గ్రీన్ హౌసెస్ సబ్సిడీ కోసం రూ.250కోట్లు కేటాయిస్తే ఈనాటి వరకు రూ. 50 కోట్లు మాత్రమే విడుదల చేయడం జరిగింది. కేవలం ఒక్క పాలి, గ్రీన్ హౌస్‌లను నర్సాపురం, మెదక్ జిల్లాలలో ఇబ్రహీం బాద్‌లో పని మొదలు పెట్టడానికి ప్రయత్నం జరుగుతూ ఉంది. ఈ ఆరు జిల్లాల పరిధిలో 114 మండలాలు వస్తాయో, ఈ వంద కిలోమీటర్ల లోపల ఎంత మంది రైతులు ఈ సబ్సిడీ గురించి పాలి, గ్రీన్ హౌసెస్ ఏర్పాటు చేయడానికి దరఖాస్తు పెట్టుకున్నారో తెలప వలసిందిగా మంత్రి గారిని తమ ద్వారా కోరుతున్నాను. అదే విధంగా ఈ వంద కిలోమీటర్ల పరిధిని కూడా మన తెలంగాణ ప్రాంతం మొత్తానికి కూడా అందించగలిగితే ఈ వాతావరణ అనుకూల పరిస్థితులను ఈ పాలి హౌస్, గ్రీన్ హౌస్‌లో మనం అందించుకుని రైతులు కూరగాయలు పండించుకొని హైదరాబాదు, సికింద్రాబాదుకు అందించే అవకాశం ఉంటుంది. దీని వలన మనం స్వయం సంవృద్ధిని సాధించగల అవకాశం ఉంటుందనేటటువంటి మాట సవినయంగా మనవి చేస్తున్నాను.

మీరు కేటాయించిన ఈ రూ. 250కోట్లు సబ్సిడీని మార్చిలోగా వాడుకోకపోతే వచ్చే ఆర్థిక సంవత్సరానికి క్యారీఫార్వర్డ్ చేస్తారా అనే విషయాన్ని తెలపాలని మంత్రి గారిని కోరుతున్నాను.

**9.50 ఉ.** శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు నలుగురు కూడా రైతులు, మంచి సలహాలు, సూచనలు ఇచ్చారు. వీటిపై ప్రభుత్వం పాజిటివ్‌గా స్పందిస్తుంది. గౌరవ పెద్దలు చెప్పినట్టుగా హైదరాబాదు జంట నగరాలలో నివసించే వారికి కూరగాయలన్నీ మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటకల నుంచి దిగుమతి అవుతున్నాయి. తెలంగాణ రైతుల నుంచి కేవలం 15-20శాతం మాత్రమే కూరగాయలు వస్తున్నాయి. నేను పర్సనల్‌గా గుడి మల్కాపూర్, బోయినపల్లి మార్కెట్‌కి వెళ్లాను. 2007లో ఈ స్కీమ్‌ను ప్రారంభించారు. 2013వరకు ఈ పథకం బాగా అమలు జరిగింది. కానీ, ప్రభుత్వం తరఫున 2007నుంచి 2013 వరకు కేవలం 346 మంది రైతులకు, 129ఎకరాలకు ఆరు సంవత్సరాల పరిధిలో మూడు జిల్లాలకు 24కోట్ల, 42లక్షల రూపాయలు సబ్సిడీ కింద ఇచ్చారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి గారు ఇలా జంటనగరాలకే కాకుండా, ఇతర నగరాలకు కూడా నూటికి నూరు శాతం కూరగాయలు సరఫరా చేయాలి కాబట్టి, సబ్సిడీ కింద 250కోట్ల రూపాయలు మంజూరు చేశారు. ఇది వరకు ఒక ఎకరం కంటే ఎక్కువ ఇచ్చే వారు కాదు. ఇప్పుడు మూడు ఎకరాలకు పెంచడం జరిగింది. ఒక రైతుకు, సబ్సిడీ 70శాతం ఇద్దామని చెప్పి ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకుని 250కోట్ల రూపాయలు తొలిసారిగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత రైతులకు ఇవ్వడం ద్వారా రైతుల మీద ఉన్న ప్రేమను ఈ విధంగా తెలియచేశారు.

సుధీర్‌రెడ్డిగారు బడ్జెట్‌గురించి మాట్లాడుతూ 2014-2015 ఆర్థిక సంవత్సరంలో 250కోట్ల రూపాయలు ఎలా కేటాయించారో, అలాగే 2015-2016 బడ్జెట్‌లో కూడా మరల రైతులకు సబ్సిడీ ఇవ్వాల్సిందిగా కోరారు. మదన్ రెడ్డి గారు రైతులను ప్రోత్సహించాలని, మార్కెట్ సౌకర్యం కలిగించాలని చెప్పారు. తప్పనిసరిగా ఈ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని 100కిలోమీటర్ల పరిధికి విస్తరిస్తున్నాము. దీనిలో భాగంగా 147 మండలాల కింద గుర్తించడం జరిగింది. అవి రంగారెడ్డి జిల్లాలోని 42 మండలాలు, మెదక్ జిల్లాలోని 46 మండలాలు, మహబూబ్‌నగర్ జిల్లాలోని 13 మండలాలు, నల్గొండ జిల్లాలోని 24 మండలాలు, వరంగల్ జిల్లాలోని 9 మండలాలు, నిజామాబాద్ జిల్లాలోని 8 మండలాలు, ఈ కార్యక్రమం కింద మొత్తం 3,150 గ్రామాలు దీని కింద కవర్ అవుతున్నాయి. అంజయ్య గారు బీద రైతుల గురించి చెప్పారు. చాలా మంచి ఆలోచన. మేము చిన్న కారు, సన్న కారు రైతులకు సబ్సిడీ ఇస్తున్నాము. 200చదరపు మీటర్లు ఉన్న రైతుకు కూడా ఈ సబ్సిడిని ఇస్తాము. ఉదాహరణకు 200మీటర్ల స్క్వేర్ మీటర్ల పరిధిలో తీసుకుంటే రూ.2లక్షల, 12వేలు. ఇందులో సబ్సిడీ రూ.1.59లక్షలు. ప్లాంట్ మెటీరియల్‌కు 28వేల రూపాయలు రైతుకు అందిస్తాము. ప్రస్తుతం యోజన నిర్మాణం కొరకు నాన్‌సబ్సిడీ పోర్షన్ 200చదరపు మీటర్ల రైతు కేవలం 53వేలు కట్టుకుంటే ఈ పథకం రైతులకు వర్తిస్తుంది. అదే విధంగా 500, 1,000, 2,000, 3,000 మీటర్లు. ఉదాహరణకు ఒక ఎకరానికి నిర్మాణం ఖర్చు రూ.33,75,000. 75శాతం సబ్సిడీ కింద రూ.25.32వేలు ఇస్తాము. రైతు భరించవలసినది రూ.8.44వేలు. ప్లాంట్ మెటీరియల్‌కు ఎకరానికి రూ.5600 రైతుకు ఇస్తాము. రైతుకు సబ్సిడీ 75 శాతం ఇస్తాము. కాబట్టి మూడు ఎకరాలు కలిగి ఉన్న చిన్న, సన్న కారు రైతులకు ఈ కార్యక్రమం వర్తిస్తుంది. బీద, సన్న కారు, ఎస్.సి., ఎస్.టి. వారిని కూడా ప్రోత్సహిస్తాము. రిజర్వేషన్ కింద ఎస్.సి.లకు 15.04 %, ఎస్.టి.9.4% ఈ కార్యక్రమం కింద నిర్దేశించాము.

చిన్నారెడ్డి గారు ఒక విషయం అడిగారు ఎంతమంది దరఖాస్తు చేశారని, దరఖాస్తులు బాగానే వచ్చాయి. ఈ ఆరు జిల్లాలలో ఇప్పటి వరకు 851 మంది దరఖాస్తు చేసుకున్నారు. దీని సబ్సిడీ కొరకు రూ.253కోట్లు కావాలి. వీటన్నిటినీ ఒక్కొక్కటిగా మంజూరు చేస్తున్నాము. నవంబరులో బడ్జెట్ పాస్ అయ్యింది. కొత్త స్కీమ్ కాబట్టి, విధివిధానాలు తయారుచేసి ఎక్కడా కూడా లోపాలు లేకుండా 75శాతం సబ్సిడీ ఇస్తున్నాము కాబట్టి, వృధా కాకుండా, దుర్వినియోగం కాకుండా, పకడ్బందీగా విధి విధానాలను తయారు చేసి బ్రహ్మాండంగా గైడ్ లైన్స్ ఇచ్చాము. ఈ సంవత్సరం 851 మంది దరఖాస్తు చేసుకున్నారు. దీనికోసం రూ.253కోట్లు కావాలి, శీఘ్రంగా స్యాంక్షన్ చేసుకుని తప్పనిసరిగా దీనిని పూర్తి చేసేటటువంటి ప్రయత్నం చేస్తాము. వచ్చే సంవత్సరాని ఇదే డబ్బు 250కోట్లు గ్రీన్ హౌస్‌కి కల్టివేషన్‌కి ఇస్తాము. గౌరవ చిన్నా రెడ్డి గారు ఏరియాను విస్తరిస్తారా అని అడిగారు. ఇది మొదటి సంవత్సరం కాబట్టి, కూరగాయల మార్కెట్ ఎక్కడో అదిలాబాద్ ఇచ్చి అమ్ముకోకుండా, పాలి యోజన కింద నష్ట పోయారు అనేటటువంటి బాధ రాకుండా ఉండటానికి వంద కిలోమీటర్ల రేడియస్ వరకు ఈ కార్యక్రమం పెట్టాము. వచ్చే 2015-2016లో గౌరవ ముఖ్య మంత్రి గారి అనుమతి తీసుకుని రాష్ట్ర వ్యాప్తంగా కూడా విస్తరించేటటువంటి ప్రయత్నం చేస్తాము.

10.00 ఉ. MR. Speaker : Q.No.572

## మహబూబ్‌నగర్ జిల్లాలో థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు

*103(572)-Q.- శ్రీమతి అరుణ డి.కె. (గద్వాల్), శ్రీ చిట్టెం రాంమోహన్ రెడ్డి (మక్తల్):– ఇంధన శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మహబూబ్‌నగర్ జిల్లాలో థర్మల్ విద్యు. ప్రాజెక్టులను ఏర్పాటు చేసే ప్రతిపాదనలు ఏవైనా వున్నాయా;

(ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి; వీటిని ఎప్పటిలోగా ప్రారంభించి, పూర్తి చేయడమవుతుంది?

ఇంధన శాఖ మంత్రి ( శ్రీ జి. జగదీష్ రెడ్డి):– (అ) మహబూబ్‌నగర్ జిల్లాలో థర్మల్ విద్యుత్తు ప్రాజెక్టులను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏది లేదు.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీమతి డి.కె.అరుణ : అధ్యక్షా, మంత్రి గారు మహబూబ్ నగర్ జిల్లాలో థర్మల్ ప్రాజెక్టు చేపట్టడానికి ప్రతిపాదనలు ఉన్నాయా అంటే లేదని సమాధానం చెప్పారు. వెనుక బడిన, కరువు జిల్లాగా గుర్తింపు పొందిన జిల్లా మహబూబ్ నగర్. ఈ జిల్లాలో నాలుగు ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తయ్యేటటువంటి దశలో ఉన్నాయి. నూతనంగా పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు కూడా చేపట్టడం జరుగుతోంది. దీనికి సంబంధించి దాదాపు ఇప్పుడున్నటువంటి నాలుగు ప్రాజెక్టులు నెట్టెంపాడు, భీమ, కల్వకుర్తి, కోయిలసాగర్ మొదలైన ప్రాజెక్టుల కొరకు 800మెగా వాట్ల విద్యుత్ అవసరం ఉంటుంది. అదే విధంగా పాలమూరు ఎత్తిపోతలకు కూడా ఫస్ట్ ఫేజ్ కింద దాదాపు 2,300మెగా వాట్ల విద్యుత్ అవసరం. ఈ ప్రాజెక్టు పూర్తయ్యే నాటికి దీనికి 2,350మెగా వాట్లకు పైగా విద్యుత్ అవసరం ఉంటుందని అంచనాలున్నాయి. నేను మంత్రి గారిని కోరేదేమంటే మహబూబ్ నగర్ జిల్లాలో 1997–1998 నుంచే ఈ ప్రాంతంలో థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయమని అప్పటినుంచే డిమాండ్స్ ఉన్నాయి. మేము కోరడమేమంటే ఎన్.టి.పి.సీ నుంచి కూడా 4వేల మెగావాట్ల విద్యుత్ చేపట్టాలని తెలంగాణ బిల్లులో పొందుపర్చడం జరిగింది. అందులో మహబూబ్ నగర్‌ను కూడా పార్ట్ చేయాలని కోరుతున్నాను. 4వేల మెగా వాట్లే కాకుండా, వెనుకబడిన జిల్లా కాబట్టి, 2వేల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నం చేయాలనీ, అలా చేస్తే ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేటటువంటి అవకాశం వస్తుంది. అలాగే ఆ ప్రాంతమంతా అభివృద్ధి అయ్యేటటువంటి అవకాశం ఉంటుంది. వెనుకబడిన ప్రాంతాల్లో నీటి లభ్యత, రైలు మార్గాలు, అన్ని రకాల భూమి, అన్ని సదుపాయాలు ఈ జిల్లాలో ఉన్న నేపథ్యంలో థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. గతంలో ముఖ్య మంత్రి గారు మా జిల్లా నుంచే ఎమ్.పిగా ప్రాతినిధ్యం వహించారు కనుక ఈ జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. మంత్రి గారు లేదనే సమాధానం కాకుండా తప్పకుండా మహబూబ్ నగర్ జిల్లాలో కూడా థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామనే సమాధానమిస్తే సంతోష పడతాము. మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్నటువంటి ప్రజలు ఏ విధమైనటువంటి మేలు జరుగుతుందన్నటువంటి ఆశతో ఉన్నారు. ఇక్కడ నుంచి ఆర్.టి.పి.పి, శక్తి నగర్ మా మార్గం గుండానే బొగ్గు పోతున్నది. ఎంతో దగ్గరగా ఉన్నటువంటి ఈ ప్రాంతంలో థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఈ జిల్లాలో విద్యుత్ కొరత తీరడమే కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేటటువంటి అవకాశం ఉంటుంది. కనుక మహబూబ్‌నగర్ జిల్లాలో థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి గారిని మరొకసారి కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా, సోలార్ పవర్ ప్రాజెక్టు వెయ్యి మెగావాట్లతో మహబూబ్ నగర్‌లో వస్తాయన్నటువంటి వార్తలు వస్తున్నాయి. ప్రాజెక్టు విషయం ఎంత వరకు వచ్చింది. గౌరవ సభ్యురాలు అడిగినట్లు మహబూబ్‌నగర్ జిల్లాలో చాలా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు రాబోతున్నాయి. మన రాష్ట్రంలో వెనుకబడిన జిల్లా మరియు ప్రధానమైనటువంటి జిల్లా కాబట్టి, ప్రభుత్వం భవిష్యత్తులో పెట్టబోయేటటువంటి అనేకమైనటువంటి థర్మల్ విద్యుత్ కేంద్రాలలో కనీసం 1,500 మెగా వాట్ల పవర్ ప్రాజెక్టు అక్కడ పెట్టినట్లయితే జిల్లాకు ఉపయోగపడుతుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం సానుకూలంగా ఆలోచన చేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ చిట్టెం రాంమోహన్ రెడ్డి : అధ్యక్షా, మక్తల్ నియోజక వర్గం ఆలూరు మండలంలో దాదాపు పది సంవత్సరాల నుంచి సూర్య గ్రూప్ అనే సంస్థ, సూర్య వంశీ, సూర్య లక్ష్మీ పరిశ్రమలు ఉన్నాయి. వారు 500 ఎకరాల భూమిని శేషాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ కోసం కొనుగోలు చేశారు. కానీ ప్రభుత్వం గత శాసనసభలో మరియు ఇంతవరకు కూడా ఈ ప్లాంట్ విషయాన్ని ముందుకు

రానివ్వలేదు. వాస్తవంగా చెప్పాలంటే, కనీసం ఈ ప్రభుత్వమైనా కరెంటు విషయాన్ని ముందుకు తీసుకు రావాలని చూస్తున్నాము, కాబట్టి మీ ద్వారా మంత్రి వర్యులను కోరుతున్నదేమిటంటే దాదాపు 1200మెగా వాట్ల విద్యుత్ సప్లై చేస్తామని ముందుకు రావడం జరిగింది. దీనిలో భాగంగా కృష్ణా మరియు భీమ నీటి వినియోగ దారుల సంఘం పరివాహక ప్రాంతం ఉంటుంది. అయితే పక్కకు కె.పి.సి.ఎల్.సి వారు శక్తినగర్ అనే పవర్‌ప్లాంట్స్ ద్వారా 2540మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. అలాగే బి.హెచ్.ఇ.ఎల్. వారి ఆధ్వర్యంలో కర్ణాటకలో కూత వేస్తే వినపడేంత దూరములో మరొక విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నడుస్తుంది. దయచేసి వీరికి అనుమతి ఇప్పించి వీళ్లను ముందుకు ప్రోత్సహిస్తే వీరికి దాదాపు 25 స్పిన్నింగ్ మిల్స్ ఉన్నాయి. వారు ఈ పవర్ సప్లై కోసం అడుగుతున్నారు కనుక తప్పకుండా ప్రభుత్వం నుంచి అనుమతి ఇప్పించి వారు తొందరగా చేసుకునేందుకు ఏర్పాటు చేస్తే దాని వలన మహబూబ్ నగర్ జిల్లాలో లిఫ్ట్ ఇరిగేషన్‌కు కూడా దోహద పడుతుందని మీ అందరికీ మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. భాస్కర్ రావు (మిర్యాలగూడ): అధ్యక్షా, గౌరవ నీయులైన ముఖ్యమంత్రి గారు నా నియోజక వర్గంలో 6,200మెగా వాట్లు పవర్ ప్రాజెక్టు కొరకు ఫైనాన్షియల్ ప్రతిపాదన పెట్టినందుకు మా తరపు నుంచి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. విద్యుత్‌శాఖ మంత్రి గారు కూడా మా జిల్లా వారే కనుక ఫౌండేషన్ వేసి తొందరగా పవర్ ప్రాజెక్టును పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. జగదీష్‌రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు డి.కె.అరుణ, కిషన్ రెడ్డి గారు లేవనెత్తిన అంశాలు వాస్తవమే. మహబూబ్ నగర్ జిల్లాలో వెనుకబాటుతనం, ఈ దేశంలో అత్యంత ఎక్కువగా నదులు ఉండి నీటి ప్రవాహానికి అవకాశం ఉండి, అన్ని వనరులుండి అత్యంత దారుణంగా మోసపోయిన జిల్లా మహబూబ్‌నగర్ జిల్లా. బహుశా దేశ చరిత్రలోనే 10లక్షల మంది వలస వెళ్లిన జిల్లా, వ్యవసాయానికి అనుకూలంగా లేని భూమి ఎక్కువగా ఉన్న జిల్లా. తినడానికి తిండి లేకుండా నాశనం అయిపోయినటువంటి జిల్లా ఈ జిల్లానే. ఈ విషయంలో సందేహం ఏమి లేదు. సమాధానం చెప్పే అవసరం లేకుండా రామ్మోహన్ రెడ్డి గారే చెప్పారు. గతంలో కొంతమంది అక్కడ ప్రాజెక్టులు పెట్టడానికి వస్తే గత పాలకులే పెట్టనివ్వలేదనే మాట చెప్పారు. సంతోషం ఈ విషయం తెలియచేసినందుకు వారికి ధన్యవాదాలు. ఈ విషయాలన్నిటినీ ప్రపంచానికి ఎక్కువగా తెలియచేసింది మహబూబ్‌నగర్ జిల్లాలోని బాధల్ని అన్ని దిక్కులకు తెలియ చెప్పింది, ప్రస్తుత మన ముఖ్య మంత్రి గారు, మా ఉద్యమ నాయకుడు కె. చంద్రశేఖర రావు గారు. నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలను ఎలా అభివృద్ధిలోకి ఎలా తీసుకురావాలి, అక్కడ ఉన్న ఆకలిని ఎలా పోగొట్టాలి, అక్కడ గత పాలకులు చేసిన పాపం వలన వచ్చిన ఫ్లోరిన్‌ను ఎలా పోగొట్టాలి. ఫ్లోరిన్ బాధన పడిన వారిని ఎలా బాగుచేసుకోవాలి. వలసలు వెళ్లిన వారందరినీ తిరిగి తెప్పించుకుని మహబూబ్ నగర్‌ను మరల గొప్ప జిల్లాగా తీర్చిదిద్దాలనే విషయంలో ముఖ్య మంత్రి గారికి ప్రత్యేకమైన ఆలోచనలున్నాయి.

(అంతరాయం)

వారు అడిగిన వాటికే సమాధానమిస్తున్నాను, నేను కొత్తగా ఏమి చెప్పడం లేదు. వారికున్న అనుమానలకు సమాధానమిస్తున్నాను. వారు మాట్లాడారు కాబట్టి వాటి కారణాలు చెబుతున్నాను. ఈ బాధలకు, కష్టాలకు కారణం ఎవరని తెలిపేందుకేందుకు ఈ శాసన సభ ఉన్నది. విద్యుత్ ప్రాజెక్టులు పెట్టేందుకు ఏ రాష్ట్రంలోనైనా, ఏ జిల్లాలోనైనా, ఏ గ్రామమైనా, ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి సమానమే. ప్రత్యేకించి కొన్నిచోట్ల పెట్టేందుకు అవకాశాలుంటాయి. పెట్టే అవకాశం ఉన్నప్పుడు ఇన్ని సంవత్సరాలుగా ఎందుకు పెట్టలేదనే ప్రశ్న అడగడం లేదు. పెట్టే అవకాశం ఉన్నచోట అది ఏ జిల్లా, ఏ తాలుకా, అని చూడకుండా ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ ప్రభుత్వం నెలకొల్పుతుంది. దామరచెర్ల వద్ద పెట్టాలని ఎవరు కల కనలేదు. అక్కడ ఉన్న పరిస్థితులన్నీ చూసినప్పుడు తెలంగాణలో నాలుగు వైపులా ముఖ్య మంత్రి గారు పరిశీలన చేస్తున్నప్పుడు, ఎక్కడ అవకాశాలున్నాయి, ఎక్కడ విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు పెట్టడం ద్వారా తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పాదన సాధ్యమవుతుంది, ప్రజలకు, రాష్ట్రానికి ఎలా ఉపయోగపడుతుంది, అలాగే తక్కువ ఖర్చుతో విద్యుచ్ఛక్తి సరఫరా చేసే అవకాశం ఉంటుందనేటటువంటి అంశాల న్నింటిని పరిశీలిస్తున్న క్రమంలోనే దామరచెర్లను గుర్తించడం జరిగింది. ముఖ్య మంత్రి గారు మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించిన శాసన సభ్యులతో, మంత్రులతో మరియు అధికారులతో చర్చ కూడా జరిపారు.

**10.10 ఉ.** అధికారులను పిలిపించి చర్చ చేయడం జరిగింది. ఆ క్రమంలోనే జైపూర్, రామగుండంలో పిట్‌హెడ్ ప్రాజెక్టులు పెడితే చాలా అవకాశాలు కలసి వస్తాయని అక్కడ పెట్టాము. మణుగూరు, భూపాలపల్లి ఉన్నాయి. అక్కడ కూడా పిట్‌హెడ్ ప్రాజెక్టులు పెడితే బాగుంటుందని అక్కడ పెట్టాము. ఎక్కడెక్కడ అవకాశాలున్నాయో చూసి, అక్కడ పెట్టడం జరిగింది. ఒకేచోట పెట్టాలని, ఒకే జిల్లాకు ప్రాజెక్టులు ఇవ్వాలని ఈ ప్రభుత్వానికి లేదు. ఎక్కడ అవకాశాలుంటే అక్కడ పెడతాము. జూరాలలో హైడల్ పవర్

ప్రాజెక్టును పెడుతున్నాము. దానిని తీసుకొచ్చి మెదక్ జిల్లా గజ్వేల్‌లో పెట్టలేము కదా. ఎక్కడ పవర్ ప్రాజెక్టులు పెట్టడానికి అవకాశం ఉందో అక్కడ పెడతాము. సోలార్ పవర్ ప్రాజెక్ట్ గురించి కిషన్‌రెడ్డి గారు మాట్లాడారు. మహబూబ్‌నగర్ జిల్లాలో సోలార్ పవర్ ప్రాజెక్టును పెట్టడానికి ఎక్కువ అవకాశాలున్నాయి. కాబట్టి అక్కడ పెట్టవలసి వస్తుంది. రెన్యువబుల్ ఎనర్జీ విషయంలో ఎక్కడ పెట్టాలి అని పరిశోధన చేసినప్పుడు మహబూబ్‌నగర్ జిల్లాలో ఎక్కువ అవకాశం ఉందని గుర్తించాము. ఆ ప్రాజెక్ట్ మహబూబ్‌నగర్‌లోనే వస్తుంది. పవర్ ప్రాజెక్టులకు సంబంధించి, దానికున్న ప్రత్యేకమైన కండిషన్స్ బట్టి ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ పెడతాము. ఎవరో ఎక్కడో అడిగారని అక్కడ పెట్టడం అనేది ఉండదు. విద్యుచ్ఛక్తికి సంబంధించి గతంలో ఉన్న కొరతను తీర్చే పద్ధతిలో ప్రయత్నం చేస్తున్నాము. గతంలో లాగ నిర్లక్ష్యం చెయ్యము. సంవత్సర కాలం ప్రజలను సమయం అడిగాము. ఆరు నెలల కాలంలోనే విద్యుచ్ఛక్తికి సంబంధించి ముఖ్యమంత్రి గారు ఏ రకంగా ప్రయత్నం చేశారో ప్రజలకు తెలుసు. గతంలో ప్రారంభించిన ప్రాజెక్టులకు సంబంధించి ఏ విధంగా చేశారు, ఎందుకు తప్పులు జరిగాయి, ప్రాజెక్టులకు సంబందించి భూములు కోల్పోయిన వారికి భూములు ఇవ్వాలనే ఆలోచనలో ముఖ్యమంత్రి గారున్నారు. కాంట్రాక్టర్లకు ఉపయోగపడే పద్ధతులలో కాకుండా, ప్రజలకు ఉపయోగపడే పద్ధతులలో ప్రాజెక్టులను చేపట్టాలని మా ప్రభుత్వం భావిస్తుంది. పవర్ ప్రాజెక్టులైనా, వేరే ప్రాజెక్టులైనా ప్రజలకు ఉపయోగపడే విధంగా మా ప్రభుత్వం చేపడుతుంది. ఎక్కడ అవసరముంటే, ఎక్కడ అవకాశముంటే అక్కడ విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులను నెలకొల్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీమతి డి.కె. అరుణ : అధ్యక్షా, వేరే జిల్లాలలో పవర్ ప్రాజెక్టులు పెట్టవద్దని నేను అనడం లేదు. ఎలక్ట్రిసిటీ విషయంలో ఈ రాష్ట్రాన్ని సర్ప్లస్ స్టేట్‌గా చేయడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నారు. అందుకు సంతోషం. మహబూబ్‌నగర్ జిల్లాను కూడా దాంట్లో చేర్చమని నేను కోరాను. వేరే చోట ప్రాజెక్టులు పెట్టవద్దని నేను చెప్పలేదు. మహబూబ్‌నగర్ జిల్లాలో నీటి లభ్యత ఉంది, ల్యాండ్ ఉంది, రైల్వే లైన్ ఉంది వాటిని దృష్టిలో పెట్టుకోండి. ఆ విధంగా మహబూబ్‌నగర్ జిల్లాను పరిగణనలోకి తీసుకోండి, మహబూబ్‌నగర్ జిల్లాలో థర్మల్ పవర్ ప్రాజెక్టును ఏర్పాటు చేయమని కోరాను. అభివృద్ధి చేయమని కోరాను. వేరే జిల్లాలలో చేపట్టవద్దని నేను అనలేదు. మహబూబ్‌నగర్‌లో కూడా చేపట్టమని నేను అడిగాను. అక్కడ ఎందుకు పెడుతున్నారు, ఇక్కడ ఎందుకు పెడుతున్నారని నేను అనలేదు. తెలంగాణలో అన్ని జిల్లాలు అభివృద్ధి జరగాలి. అదే విధంగా మహబూబ్‌నగర్ జిల్లా కూడా అభివృద్ధి జరగాలి. మహబూబ్‌నగర్ జిల్లాలో థర్మల్ పవర్ ప్రాజెక్టు పెట్టడానికి అవకాశాలున్నాయి. అరవై ఏళ్ల నుండి ఏం చేయలేదనే కదా ప్రత్యేక తెలంగాణ కోరుకున్నాము. కాంగ్రెస్ ప్రభుత్వం పోరాటం చేసి మహబూబ్‌నగర్‌లో నాలుగు ఇరిగేషన్ ప్రాజెక్టులను సాధించుకున్నాము. విద్యుత్‌చ్ఛక్తికి సంబంధించి కూడా పోరాటం చేస్తాము. మహబూబ్‌నగర్ జిల్లాను కచ్చితంగా కన్సిడర్ చేయవలసిన అవసరం ఉంది. మహబూబ్‌నగర్ జిల్లాలో థర్మల్ పవర్ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. జగదీశ్‌రెడ్డి : అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా చెప్పాను. అవకాశాలున్న చోట పవర్ ప్రాజెక్టులను చేపడతామని చెప్పాము. సాంకేతిక పరమైన కండిషన్స్‌ను బట్టి ఎక్కడ పెట్టాలో అక్కడ పెడతాము. ఎవరో డిమాండ్ చేస్తే పెట్టలేము. ఉదాహరణకు గజ్వేల్, సిద్ధిపేట, సూర్యాపేటలలో హైడల్ పవర్ ప్రాజెక్టులను పెట్టలేము. జూరాలలో, నాగార్జునసాగర్‌లోనే అవి సాధ్యమవుతాయి. విండ్ పవర్ ప్రాజెక్టులకు సంబంధించి మహబూబ్‌నగర్‌లో అవకాలున్నాయి. మహబూబ్‌నగర్‌లో పెడతారు. సోలార్ పవర్ ప్రాజెక్టుకు సబంధించి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలలో అవకాశాలున్నాయి. ఈ రకంగా పవర్ ప్రాజెక్టులు పెట్టడానికి ప్రత్యేకమైన కారణాలుంటాయి. నేను స్పష్టంగా చెప్పాను. అందులో కన్‌ఫ్యూజన్ లేదు. నేను సూర్యాపేటలో సోలార్ పవర్ ప్రాజెక్టును పెట్టుకుంటానంటే సాధ్యమవుతుందా? నిపుణులు డిసైడ్ చేస్తారు. దానిని బట్టి ఏ ప్రాజెక్టు ఎక్కడ పెట్టాలో నిర్ణయించబడుతుంది. రెన్యూవబుల్ ఎనర్జీని పెంచవలసిన అవసరం ఉంది. మహబూబ్‌నగర్ జిల్లాలో పవర్ ప్రాజెక్టులకు, ఇరిగేషన్ ప్రాజెక్టులకు అవకాశం ఉంటే తప్పకుండా పెడతాము. అరవై సంవత్సరాలుగా మనకు జరిగిన అన్యాయాన్ని ఎట్లా సరిదిద్దాలని, మహబూబ్‌నగర్ జిల్లాను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి గారు ఆలోచిస్తున్నారు. వాళ్ల కళ్లముందే అవకాశాలను దోచుకుపోయారు. దెబ్బతిన్న జిల్లాలు మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలకు సంబంధించి ముఖ్యమంత్రి గారు చర్యలు తీసుకుంటున్నారు. ఆ జిల్లాల అభివృద్ధికి సంబంధించి ఏ విధంగా చెయ్యాలో ఆలోచించి చర్యలు తీసుకుంటున్నాము. పవర్ ప్రాజెక్టుల విషయంలో ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ పెట్టడానికి మేము సిద్ధంగా ఉన్నాము.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన డా.జి.చిన్నారెడ్డి చే అంతరాయం)

అధ్యక్షా, చిన్నారెడ్డి గారు చెప్పిన మాట వాస్తవం. వారితో వంద శాతం నేను ఏకీభవిస్తున్నాను. నేను మొదటిసారి ఎం.ఎల్.ఏగా ఇక్కడికి వచ్చాను. సూర్యాపేట ప్రజల దీవెనలతో ఎం.ఎల్.ఏ అయ్యాను.

ముఖ్యమంత్రి గారి దీవెనలతో మంత్రి అయ్యాను. ★★ యస్, కేసీఆర్ గారి ................

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

(ఈ సందర్భంగా కాంగ్రెస్ సభ్యులు పోడియం వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించారు)

MR. SPEAKER: Please take your seats.

(INTERRUPTIONS)

10.20 ఉ. MR.SPEAKER: Chinna Reddy Garu please silence.

శ్రీ ఎస్.ఏ.సంపత్ కుమార్ (మైకు లేకుండా) (అలంపూర్): కేవలం అయిదు శాతం మంత్రివి నువ్వు కాబట్టి చిన్నారెడ్డిగారి గురించి మాట్లాడే అర్హత నీకు లేదు.

శ్రీ టి. హరీశ్‌రావు (శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి): దయచేసి ముందుగా మీరు సీట్లో కూర్చోండి. సభాపతి గారు మీకు మైకు ఇస్తారు అప్పుడు మాట్లాడండి. Take your mike and speak.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి అంతరాయం కలిగించసాగారు)

MR.SPEAKER:Please resume your seats. Please silence.

శ్రీ టి. హరీశ్‌రావు: అధ్యక్షా, మేము మీద్వారా కాంగ్రెస్ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. వారికి మైక్ ఇస్తానని మీరు చెప్పినా కూడా వారు పోడియం వద్దకు ఎందుకు వచ్చారు? What do you want? If you want any clarification please take the mike and ask clarification. మీరు సభ నడవాలనుకుంటున్నారా, లేదా అడ్డుకోవాలనుకుంటున్నారా? దయచేసి మీరు మీ స్థానాలకు వెళ్లి మైక్ తీసుకొని మీరు చెప్పదలచుకున్నది చెప్పండి. Government is ready to clarify. దయచేసి వారు మైక్ తీసుకొని మాట్లాడాలని కోరుతున్నాను. బిల్లులు ఆమోదించుకోవడంతోబాటు శాసనసభలో చర్చించాల్సిన అంశాలు చాలా ఉన్నాయి. నిన్న వారు మాట్లాడుతూ సభను మధ్యాహ్నం 1.30గంటలకు వాయిదా వేయాలని చెప్పారు కాబట్టి వారి కోరికమేరకే నిన్న వాయిదా వేశాం. దయచేసి సహకరించాలని మీద్వారా గౌరవ ప్రతిపక్షసభ్యులను కోరుతున్నాను.

(ప్రధాన ప్రతిపక్షసభ్యుల నుంచి అంతరాయం)

*Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్: చిన్నారెడ్డిగారూ, మీరు కూర్చోండి. మీకు మాట్లాడడానికి అవకాశం వస్తుంది.

శ్రీ టి. హరీశ్‌రావు: అధ్యక్షా, మీద్వారా కాంగ్రెస్ పార్టీ సభ్యులను మరోసారి కోరుతున్నాను. మీరు వెంటనే మీమీ స్థానాలకు వెళ్లి మైక్ తీసుకొని మీరు చెప్పదలచుకున్నది చెప్పండి. ఈరకంగా సభను అడ్డుకోవడం మంచిది కాదు. సభా సంప్రదాయాలను కాపాడుతూ సభ సజావుగా నడిచేందుకు సహకరించాలి కానీ పోడియం వద్దకు వచ్చి సభను అడ్డుకుంటామనే విధంగా వ్యవహరించడం కరెక్ట్ కాదు.

డా.కె.లక్ష్మణ్: అధ్యక్షా, గౌరవ శాసనసభా వ్యవహారాల శాఖమంత్రిగారు జరిగిన సంఘటనను కళ్లారా చూశారు, చెవులారా విన్నారు. సభా సజావుగా జరగాలని, అర్థవంతమైన చర్చ జరగాలని చెప్పారు. అందుకు సభ్యులందరూ సహకరిస్తున్నారు. అటువంటి మంత్రిగారు ఒక శాసనసభ్యుని ఉద్దేశించి మాట్లాడిన మాటలు మీరు విన్నారు, ప్రత్యక్షంగా చూశారు. జరిగిన సంఘటన పట్ల విచారం వ్యక్తంచేసి సభ సజావుగా జరగడానికి పూనుకోవాలి కానీ దానిని అలా కొనసాగించడం మంచిది కాదు. సభ సజావుగా నడిపించాల్సిన బాధ్యత సభాధ్యక్షునిపై ఉంటుంది. శాసనసభ వ్యవహారాల శాఖమంత్రి కూడా జరిగిన సంఘటనను చూశారు, విన్నారు. కానీ ఆ విషయంలో రికార్డులలోకి వెళ్లాలి, ఫుటేజిలోకి వెళ్లాలి అంటున్నారు. మైక్‌ద్వారా గౌరవమంత్రి మాట్లాడిన మాటలు సభలోని వారందరం విన్నాం. ఇలా జరగడం సభకు శోభనివ్వదు. కాబట్టి మంత్రిగారే సభ్యులకు క్షమాపణలు చెబితే సభ సజావుగా జరుగుతుంది. సమావేశాల ముగింపుకు వస్తున్నాం కాబట్టి చాలా అంశాలు సభలో చర్చించుకోవాలి. గౌరవమంత్రిగారు మాట్లాడిన మాటలకు గౌరవసభ్యుని మనసు గాయపడింది. వారు తొందరపాటులో అలా అన్నారా, మరే విధంగా అన్నారో గానీ వారు మాట్లాడిన మాటలు సభ్యులందరూ విన్నారు, రికార్డులలో ఉంది. మంత్రిగారు సభకు క్షమాపణ చెబితే సభ సజావుగా జరగడానికి ఆస్కారముంటుంది.

శ్రీ జి.జగదీశ్‌రెడ్డి: అధ్యక్షా, సభలో చర్చ జరిగినపుడు జరిగిన సంఘటన గురించి పూర్తిగా చూపించండి. నాకు అభ్యంతరం లేదు. గౌరవసభ్యులు ఏమి ప్రశ్న అడిగారో, అందుకు నేనేమి సమాధానం చెప్పానో కూడా చూపించండి. కానీ నా గురించి వారు ఏమి మాట్లాడారో, అలా మాట్లాడేందుకు సరైన సందర్భమేనా, ఏ ఉద్దేశంతో మాట్లాడారో చెప్పమనండి. నాకేమీ అభ్యంతరం లేదు. మీరేమి మాట్లాడారో, నేనేమి మాట్లాడానో సభ్యులతోబాటు బయట ప్రజలందరూ కూడా చూశారు. అందులో సందేహం ఏమీ లేదు. నేను ఈ సభలో మాట్లాడిన పదాలలో శాసన సభలో

ఉపయోగించకూడని పదాలేవైనా ఉంటే రికార్డుల నుంచి తొలగించమని నేను గౌరవ సభాపతిగారిని కోరుతున్నాను.

(ప్రధాన ప్రతిపక్షసభ్యుల నుంచి అంతరాయం)

MR.SPEAKER: Please resume your seats.

(తిరిగి అంతరాయం)

10.30 ఉ.

శ్రీ టి.హరీశ్‌రావు: అధ్యక్షా, గౌరవసభ్యులు చిన్నారెడ్డిగారు ఒక మంత్రిగారిని ఉద్దేశించి మాట్లాడుతూ మొదటిసారి గెలిచారని అన్నారు. మొదటిసారి గెలిచామా, రెండోసారి గెలిచామా, మూడోసారి గెలిచామా అని కాకుండా ఎంత విజ్ఞతతో వ్యవహరిస్తున్నామనేది చాలా ముఖ్యం. సభ్యులు అడిగిన అన్ని ప్రశ్నలకు మంత్రిగారు ఓపికగా సమాధానం చెప్పారు. ఆ మంత్రిగారిని ఉద్దేశించి నీవు మొదటిసారి గెలిచావు, సరిగా సమాధానం చెప్పడం నేర్చుకో అని వారిని అవమానించేలా గౌరవసభ్యుడు మాట్లాడడం సబబా అధ్యక్షా? మొదట కాంగ్రెస్ పార్టీ నుంచే ప్రొవొకేషన్ ప్రారంభమైంది. అప్పటిదాకా సభ్యులు అడిగిన అన్ని ప్రశ్నలకు మంత్రిగారు ఓపికగా సమాధానం చెప్పారు. ఆ మంత్రిగారిని ఉద్దేశించి నీవు మొదటిసారి గెలిచావు, నీకు సమాధానం చెప్పడం రాదు, సరిగా సమాధానం చెప్పడం నేర్చుకో అంటే తప్పకుండా మంత్రిగారు దానికి ధీటుగా సమాధానం చెప్పాల్సి వచ్చింది. ఆ విధంగా ప్రొవొకేషన్ ఎక్కడినుంచి ప్రారంభమైందో సభ్యులు ఆలోచించాలి. మంత్రిగారు మాట్లాడుతూ ఆ విషయాలను రికార్డులనుంచి తొలగించమన్నారు కాబట్టి మీరు పరిశీలించి అటువంటి పదాలుంటే రికార్డుల నుంచి తొలగించాలని మేం మిమ్మల్ని, కోరుతున్నాం. గౌరవసభ్యులు మంత్రిగారిపట్ల అమర్యాదకరంగా మాట్లాడిన మాటలను వారు ఉపసంహరించుకోలేదు. అయినా కూడా మంత్రిగారు తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవడానికి, రికార్డుల నుంచి తొలగించడానికి మంత్రిగారు ముందుకు వచ్చారు. ఈ విషయంలో ఇంకా రాద్ధాంతం చేయకుండా సభ సజావుగా జరగడానికి సభ్యులందరూ సహకరించాలని మీద్వారా గౌరవసభ్యులందరినీ కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: అభ్యంతరకర పదాలను రికార్డుల నుంచి తొలగిస్తున్నాం. దయచేసి మీరు కూర్చుంటే సభ సజావుగా నడుపుకుందాం. రికార్డులలోని ఆ పదాలను ఎక్స్‌పంజ్ చేస్తున్నాం.

(అంతరాయం)

చిన్నారెడ్డిగారూ, మీ పార్టీ సభ్యులను కూర్చోమని చెప్పండి. మీరు మాట్లాడండి.

(తిరిగి అంతరాయం)

చిన్నారెడ్డిగారూ, మీకు మైక్ ఇవ్వడానికి మేం సిద్ధంగా ఉన్నాం. మీ పార్టీ సభ్యులను కూర్చోమని చెప్పండి. వారిని కూర్చోపెట్టి మీరు మీ పార్టీ అభిప్రాయం చెప్పండి. సభ ఆర్డర్‌లో ఉంటే మైక్ ఇస్తాం.

(తిరిగి అంతరాయం)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

*885-Q.- Sarvasri Akabaruddin Owaisi, Mohd. Moazam Khan, Jaffar Hussain, Syed Ahmed Pasha Quadri, Mumtaz Ahmed Khan, Ahmed Bin Abdullah Balala and Kausar Moinuddin:- Will the Minister for Medical and Health be pleased to state:

(a) whether it is a fact that the proposal for shifting of Ayurvedic Hospital from the Campus of Government Unani College and Hospital in Charminar area is pending for a long period;

(b) whether it is also a fact that the preveious Government has sanctioned amount for repair and other works of this Unani College;

(c) if so, the details thereof; and

(d) the steps initiated for shifting the Ayurvedic Hospital from the Unani Hospital premises?

Minister for Health, Medical and Family Welfare (Sri C. Laxma Reddy):- (a) Yes Sir.

(b) Yes Sir.

(c) Orders were issued for taking up of renovation of the Unani Buildings at a cost of Rs. 300.00 lakhs under the special scheme of RACHABANDA for welfare and Development activities for the year 2011-12. The construction work is taken up under the supervision of TSMSIDC, Hyderabad. Work is in progress.

(d) District Collector, Hyderabad was addressed on 04-05-2012 for allotment of land. Allotment of land is awaited from District Collector. After allocation of land, shifting will be taken up.

*944-Q.- Sarvasri Aroori Ramesh and N.V.S.S. Prabhakar:- Will the Minister for Forest be pleased to state:

(a) whether there is any proposal to develop the forest around Paakal Lake in Narsampet and convert it into a Sanctuary;

(b) if so, the details thereof?

Minister for Environment, Forests, Science & Technology (Sri Jogu Ramanna):- (a) The Forests around Paakal lake, covering an area of 860.00 Sq. Kms. was notified as Paakal Wildlife Sanctuary in Warangal District vide G.O.Ms.No. 118, EFTS&T (For.III) Dept., Dated 30-09-1999. Since then, the Forest Department has been taking up Protection and Habital Improvement works in the notified Sanctuary as per the prescriptions of Management Plan for the Sanctuary.

(b) The measures taken for development of Paakal Wildlife Sanctuary are as under:

Strengthening of Forest and Wildlife Protection:

1. Deployment of (5) Base Camps for foot patrolling in interior Forest areas.

2. Deployment of Strike Force to check poaching of wild animals and other illegal activities.

3. Maintenance of (4) Check Posts for regulating vehicular traffic and for checking poaching and smuggling of Timber.

4. Demarcation of Sanctuary boundary and installation of boundary pillars.

Habitat Improvement:

1. Removal of obnoxious weeds and encouraging trees of indigenous species and local grass for benefit of Wildlife.

2. Construction of check dams and percolation tanks for harvesting rain water and making water available for wild animals.

3. Maintenance of existing fire lines, creation of new fire lines and control burning, etc., to prevent Forest Fires.

4. Construction of water holes and filling up with water during hot summer months for the benefit of Wildlife.

Eco-Tourism :

Eco-tourism is being implemented at Paakal lake with following facilities for visitors:

(a) Landscape garden with lawns at the entrance.

(b) Rest shelters with benches at 5 places.

(c) Play equipment for children.

(d) Cafeteria and drinking water facility.

(e) Wash rooms.

*553-Q.- Sarvasri Nallamothu Bhaskar Rao, Ajay Kumar Povvada and Challa Vamshichand Reddy:- Will the Minister for Transport be pleased to state:

(a) whether it is a fact that occupancy rate of RTC Buses is decreasing due to plying of buses run by private operators and lack of coordination between concerned Departments in the State;

(b) the district-wise details of occupancy rates in the State;

(c) whether it is also a fact that there is shortage of Motor Vehicle inspectors in the State;

(d) if so, the action being taken to strengthen the RTC?

Minister for Transport, Roads and Buildings (Sri T. Nageswara Rao):- (a) No Sir.

(b) District-wise details of Occupancy Rates in the State (Upto December 2014) are stated below:

| District | Occupancy Rate (%) |
|---|---|
| Hyderabad (Hyd&SD Regions) | 70.13 |
| Mahabubnagar | 70.83 |
| Nalgonda | 69.55 |
| Medak | 69.65 |
| Ranga Reddy | 74.63 |
| Karimnagar | 69.34 |
| Nizamabad | 70.99 |
| Adilabad | 71.19 |
| Khammam | 68.38 |
| Warangal | 70.03 |

(c) Yes Sir.

(d) To Strengthen the RTC, weekly Joint meetings are conducted by Transport and RTC on every Tuesday with effect from 28-10-2014 to review the Special Drive activity of the previous week carried out by the AMVIs attached to RTC for enforcement to curb illegal operations by private operators.

The remaining questions deemend to have been answered and Tea break for 10 minutes.

Then the House is adjourned at 10.33 A.M.

11.40 ఉ. (సభ ఉదయం 11.44 నిమిషాలకు పునః ప్రారంభమయింది.)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## సంతాప తీర్మానాలు

మహబూబ్ నగర్ జిల్లాలోని మక్తల్ శాసన సభ నియోజక వర్గ మాజీ సభ్యులు శ్రీ వై. ఎల్లారెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ వై.ఎల్లారెడ్డి గారు 1994-1999 మరియు 1999-2004 సంవత్సరాల్లో మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ శాసన సభ నియోజకవర్గానికి మరియు 2009-2014 సంవత్సరంలో నారాయణ్ పేట్ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహించారు. వీరు 1994 లో రాష్ట్ర మంత్రిగా ప్రజలకు సేవలు అందించారు. పలు గ్రామాలకు రక్షిత మంచినీటి పథకాలను అందించడంలో వీరు క్రియాశీలత పాత్ర వహించారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2015 జనవరి 20వ తేదీన మరణించారు.

ఆదిలాబాద్ జిల్లాలోని లక్సెట్టిపేట నియోజకవర్గ మాజీ సభ్యులు శ్రీ గోనె హన్మంతరావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ గోనె హన్మంతరావు గారు 1994-1999 లో ఆదిలాబాద్ జిల్లా లక్సెట్టిపేట శాసన సభ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహించారు. 1961 లో మంచిర్యాల మున్సిపల్ కౌన్సిలర్‌గా కాజీపేట మండలం ధర్మారావు పేట ప్రాథమిక సహకార సంఘ ఛైర్మన్‌గా అక్కడి ప్రజలకు సేవలను అందించారు. తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2014 జూన్, 14వ తేదీన మరణించారు.

ఖమ్మం శాసన సభ నియోజక వర్గ మాజీ శాసన సభ్యులు శ్రీ రెంటాల బాల గురుమూర్తి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ రెంటాల బాల గురుమూర్తి గారు స్వాతంత్ర్యానంతరం 1952 లో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల్లో గెలుపొంది 1957 వరకు ఖమ్మం శాసన సభ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహించారు. వీరు వివిధ ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2014 అక్టోబర్ 14వ తేదీన మరణించారు.

ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి శాసన సభ నియోజక వర్గ మాజీ శాసన సభ్యులు శ్రీ జేష్ఠ వెంకటేశ్వరరావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేస్తున్నది.శ్రీ జేష్ఠ వెంకటేశ్వరరావు గారు 1979-1983 లో ఖమ్మం జిల్లా సత్తుపల్లి శాసన సభ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహించారు. తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2014 నవంబర్ 16వ తీదీన మరణించారు.

ఆదిలాబాద్ జిల్లాలోని ఆసీఫాబాద్ శాసన సభ నియోజక వర్గ మాజీ సభ్యులు శ్రీ దాసరి నర్సయ్య గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ దాసరి నర్సయ్య గారు 1978-1983, 1989-1994 లో ఆదిలాబాద్ జిల్లా ఆసీఫాబాద్ శాసన సభ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహించారు. వీరు 1980-1981లో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షునిగా, 1992లో ఫెడ్‌కాన్ ఛైర్మన్‌గా పని చేశారు.తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2014 నవంబర్ 29న తీదీన మరణించారు.

పై వారి ఆత్మలకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటిద్దాం.

(అనంతరం సభ 2 నిమిషాలు మౌనం పాటించింది)

(అంతరాయం)

శ్రీ జి. జగదీష్ రెడ్డి : అధ్యక్షా, ఇంతకు ముందు ఈ సభలో ప్రశ్నోత్తరాల సమయంలో జరిగిన సంఘటనలను బట్టి గౌరవ శాసన సభ్యులు చిన్నారెడ్డి గారు అడిగిన ప్రతి ప్రశ్నకు నేను సమాధానం చెప్పినా వారు సంతృప్తి చెందకపోతే ఇంకా సమాధానం చెప్పడానికి నేను సిద్ధంగానే ఉన్నాను. ఆ సందర్భంలో నేను ఆవేశానికి లోనై కొన్ని కామెంట్స్ చేసినట్టుగా వారు ఫీలై హర్టైనట్టుగా వారు మాట్లాడుతున్నారు. చిన్నారెడ్డి గారు హర్ట్ అయినట్టుగా భావిస్తే, వారు ఏమి కోరతారో దానికి నేను సిద్ధంగా ఉన్నాను. . .

(అంతరాయం)

చిన్నారెడ్డి గారిని ఉద్దేశించి నేను మాట్లాడానని వారు అనుకుంటే ఆ సంఘటన ఎందుకు జరిగిందో చిన్నారెడ్డి గారు వివరించి, వారు నా నుండి ఏమి ఆశిస్తున్నారో కోరితే నేను దానికి సిద్ధంగా ఉన్నానని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. చిన్నారెడ్డి గారికి మాట్లాడే అవకాశం ఇవ్వండి వారు ఏమి కోరుతారో దానికి నేను సిద్ధంగా ఉన్నానని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్‌స్పీకర్ః చిన్నారెడ్డిగారు మీరు మాట్లాడండి. మీ డిమాండ్ మీద వారు రెస్పాండ్ కావడానికి సిద్ధంగా ఉన్నారు.

(అంతరాయం)

చిన్నారెడ్డి గారు మీరు మాట్లాడతారా లేక వారిని మాట్లాడనిస్తారా. ఇటు మాట్లాడడానికి అటు వినడానికి సిద్ధంగా లేకపోతే, సభ సజావుగా జరగదు. సభ ఉన్నది చర్చలు జరుపుకోడానికి మరియు జరుగుతున్న వాటిపై మంచి చెడులను రెక్టిఫై చేసుకుని ముందుకు సాగడానికి.

11.50 ఉ. శ్రీ టి. హరీష్‌రావు ః అధ్యక్షా, గౌరవనీయులు విక్రమార్క గారికి నేను తెలియజేసేదేమనగా, వారు గతంలో డిప్యూటి స్పీకర్‌గా పని చేసి సభను నడిపించినటువంటి వ్యక్తి. గౌరవ స్పీకర్ గారు సభ నడిపించడానికి ప్రయత్నం చేస్తున్నప్పుడు మీరు ఎందుకు పోడియంలోకి వచ్చారు? మీకు మాట్లాడడానికి అవకాశం ఇస్తాము మైక్ తీసుకోండి మాట్లాడండి అంటే కూడా మేము మాట్లాడము, పోడియంలోనే ఉంటామంటే ఇది ఎక్కడి సాంప్రదాయం, సభ సజావుగా జరుపుకోడానికి మీరు సహకరించాలి. ప్రధాన ప్రతిపక్ష నాయకులుగా మీరు మైక్ తీసుకోండి. మైక్ ఇవ్వనప్పుడు, స్పీకర్ గారు అవకాశం ఇవ్వనప్పుడు పోడియంలోకి వస్తాము. కాని, గౌరవ సభ్యులు మైక్ తీసుకోము, పోడియంలోకి వస్తాము అన్నట్టుగా ప్రవర్తిస్తున్నారు. సీనియర్ నాయకులైనటువంటి జీవన్ రెడ్డి గార్ని, విక్రమార్క గార్ని, చిన్నారెడ్డి గార్ని ఒకటే కోరుతున్నాను దయచేసి మీ మీ స్థానాలకు వెళ్లి మైక్ తీసుకుని మీరు చెప్పదలచుకున్నది ఏమైనా ఉంటే మైక్ ద్వారా చెప్పాలే తప్ప సభను ఆపుకోవడమనేది మంచి సాంప్రదాయం కాదు. మీరు కూడా గతంలో ఆ ఛైర్‌లో కూర్చుని సభ జరిపినటువంటివారే. కాబట్టి, మీరు మీ మీ స్థానాల్లోకి వెళ్లి మైక్ తీసుకుని మాట్లాడి సభ జరగడానికి సహకరించాలని గౌరవనీయులు, పెద్దలు, సీనియర్ సభ్యులందరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ ః చిన్నా రెడ్డి గారికి మాట్లాడడానికి అవకాశం ఇస్తున్నాము. తరువాత రిప్లై చెప్పడానికి కూడా వారు రెడీగా ఉన్నారు. స్మూత్‌గా బిజినెస్ జరుపుకుందామని మనం నిన్న అనుకున్నాము.

(అంతరాయం)

మీకు ఏదైతే అగౌరవం జరిగిందని అనుకుంటున్నారో దాని మీద ఎదుటివాళ్లు సమాధానం చెప్పడానికి అవకాశం ఇస్తేనే సభ సజావుగా సాగుతుంది కదా. కౌంటర్ ఆర్యుమెంట్స్ జరిగితే సభ ఎలా జరుపుతాము. చిన్నారెడ్డి గారు మీరు మైక్ తీసుకుని మాట్లాడడానికి అవకాశం ఇస్తున్నాను. లేని పక్షంలో మంత్రిగారు తాను చెప్పదలచుకున్న విషయం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.

(అంతరాయం)

అందరూ కూర్చోండి. చిన్నారెడ్డి గారు మైక్ తీసుకుని మీరు చెప్పదలచుకున్నది చెప్పండి. లేదా మంత్రి గారిని మాట్లాడనివ్వండి.

(అంతరాయం)

మీ సీట్లలో కూర్చుంటే మంత్రి గారు ఏమి మాట్లాడింది స్పష్టత ఉంటుంది. చిన్నారెడ్డి గారు మీకు మైక్ ఇవ్వడానికి సభ సిద్ధంగా ఉంది. సభ పట్ల గౌరవం ఉండాల్సిన బాధ్యత అందరి మీద ఉంది. సభ పట్ల ఎవరైనా అమర్యాదగా ప్రవర్తించిన వారు తప్పకుండా దానిని ఉపసంహరించుకోడానికి సిద్ధంగా ఉండాలి, ఉంటారు. మీరు కూడా మైక్ తీసుకుని మాట్లాడి సభకు సహకరిస్తే సభ సజావుగా సాగుతుంది.

(అంతరాయం)

జగదీశ్వర రెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలి.

శ్రీ టి. హరీష్‌రావు ః అధ్యక్షా, అవినీతికి పాల్పడి సి.బి.ఐ కేసులో ఎవరు ఇరుక్కుంటున్నారు, సి.బి.ఐ కేసుల విషయమై ఎవరు కోర్టుల చుట్టూ తిరిగే చరిత్రి ఎవరిది అనేది ఈ రాష్ట్రంలో అందరికి తెలిసిందే. మీరు ఏమి చెప్పదలచుకున్నారో చెప్పకుండా పోడియంలోకి వచ్చి మంత్రి గారి మీద అనాధారితంగా ఆరోపణలు చేయడం మంచిది కాదు. అవినీతి చరిత్ర మీ పార్టీకి ఉంది. అవినీతిలో కూరుకుపోయి సి.బి.ఐ కోర్టు కేసుల చుట్టూ తిరుగుతున్నటువంటి చరిత్ర కాంగ్రెస్ పార్టీది కాని, మా పార్టీకి అటువంటి చరిత్ర లేదు. ఈరోజు రాష్ట్రంలో అత్యంత పారదర్శకతతో కూడిన పరిపాలన ఉంది అంటే అది మా ముఖ్యమంత్రి కె.సి.ఆర్ గారి నాయకత్వమే. కాని, ఆ పదం మాట్లాడే హక్కు కూడా మీకు లేదు. మైక్ ఇస్తాము మాట్లాడండి అంటే మేము మైకే తీసుకోకుండా మాట్లాడే సంస్కారం మీది. కొత్త సభ్యులకు తెలియకపోవచ్చు సీనియర్ సభ్యులు వారికి గైడ్ చేసి పోడియంలోకి కాకుండా మీ మీ స్థానాల్లోకి వెళ్లి మైక్ తీసుకుని మాట్లాడాలి తప్ప స్లోగన్‌లు ఇవ్వడం ద్వారా ఏమీ సాధించలేరు. చాలా ముఖ్యమైనటువంటి పద్దులు ఉన్నాయి. వాటిని చర్చించడానికి సహకరించాలే తప్ప ఈ విధంగా పోడియంలోకి రావడమనేది మంచి సాంప్రదాయం కాదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ ః దయ చేసి మీ మీ స్థానాల్లో కూర్చుని మైక్ తీసుకుని మాట్లాడండి లేదా మంత్రి గారిని మాట్లాడనివ్వండి. నిన్న రాత్రి సభ జరుగుతున్న సమయంలో రేపటి సభకు సంపూర్ణంగా

సహకరిద్దాము, చర్చలను పూర్తి చేసుకుందాము, అనుకున్నటువంటి బిజినెస్‌ను సకాలంలో సంపూర్ణం చేసుకుందాము అనే హామీ అన్ని పార్టీలు ఇచ్చిన తరువాత మాత్రమే సభను వాయిదా వేసుకోవడం జరిగింది. జరిగిన దానికి చిన్నారెడ్డి గారికి మైక్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము, మంత్రిగారు సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. ఏదో ఒక పద్ధతిని ఎంచుకోండి. . .

(అంతరాయం)

The House is adjourned for 10 Minutes.

(The House then adjourned at 11.59pm for 10 minutes)

12.10 మ. (THE HOUSE RE-ASSEMBLED AT 12.15 PM WITH THE HON'BLE SPEAKER IN THE CHAIR)

**సభా కార్యక్రమము**

(పోడియం వద్దనే ఉన్న కాంగ్రెస్ సభ్యులు సభకు అంతరాయం కలిగించారు)

MR. SPEAKER: Please resume your seats.

(INTERRUPTIONS)

డా.కె. లక్ష్మణ్ : అధ్యక్షా, ప్రశ్నోత్తరాల సమయంలో జరిగినటువంటి సంఘటనకు సంబంధించి మంత్రి గారి వ్యాఖ్యల పట్ల నేను అప్పుడే స్పందించి చెప్పాను. సభ గౌరవాన్ని మనందరం కాపాడాలి. శాసనసభ్యుడు ఏ పార్టీకి చెందిన వ్యక్తి అయినా, తోటి శాసనసభ్యుడిని అగౌరవపరిచే పద్ధతిలో మంత్రి గారు మాట్లాడడం అనేది సబబు కాదని నేను మీ దృష్టికి తీసుకురావడం జరిగింది. సభలో ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు, అందరూ హుందాగా ఉండాలి, సంయమనం పాటించాలి. సభ జరగాలని అందరం కోరుకుంటున్నాము. అనేక విమర్శలు, సూచనలు, సలహాలు చేసుకుంటూ మనం సభను నడిపించుకుంటున్నాము. మనది కొత్త రాష్ట్రం. తెలంగాణ శాసనసభలో అర్థవంతమైన చర్చలు జరుగుతున్నాయి. మిగతా శాసనసభలకు భిన్నంగా ఈ సభ ఉండాలని ఆకాంక్షించి, ప్రతిపక్షపార్టీలుగా ఉన్నప్పటికీ మేము అనేక విధాలుగా సహకరిస్తున్నాము. మాకు సమాధానాలు వచ్చినప్పటికీ, రానప్పటికీ మేము సహకరిస్తూనే ఉన్నాము. ఇటీవల జరిగిన సంఘటనకు సంబంధించి కొంత మంది శాసనసభ్యులు పశ్చాత్తాపపడి క్షమాపణ చెప్పారు. క్షమాపణ చెప్పని వారిని సస్పెండ్ చేశారు. సభ జరగాలని మనం కోరుకుంటున్నాము. ఇప్పుడు జరిగినటువంటి సంఘటనకు సంబంధించి మంత్రి గారి చేత క్షమాపణ చెప్పించి సభను ముందుకు జరిపించాలి. రేపు అప్రాప్రియేషన్ బిల్ ఉంది. ఇవ్వాళ కొన్ని డిమాండ్స్‌పై మాట్లాడాలి. మాకున్నటువంటి అనుమానాలను మంత్రులు నివృత్తి చెయ్యాలి. చిన్నారెడ్డి గారు క్షమాపణ అడుగుతున్నారు. జరిగిన సంఘటనను అందరూ చూశారు, వారు ఏమన్నారో మీరు కూడా స్వయంగా విన్నారు. మంత్రి గారు క్షమాపణ చెప్పాలని, సభను ముందుకు జరిపించడానికి ప్రయత్నించాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్ : అధ్యక్షా, ఈ సభలో మేము పదే పదే విజ్ఞప్తి చేస్తున్నాము. ఏదైనా సమస్య వచ్చినప్పుడు తమరు అటు చూస్తున్నారు, ఇటు చూస్తున్నారు. మేము చెయ్యి ఎత్తినా మావైపు చూడడం లేదు. నేను గంటసేపటి నుండి చెయ్యి ఎత్తుతున్నాను.

12.20 మ. ఏదైనా సమస్య వచ్చినప్పుడు మా పార్టీ సభ్యులు తక్కువ సంఖ్యలో ఉన్నా కూడా మమ్మల్ని కూడా ఒక రాజకీయ పార్టీగా గుర్తించమని మరొక్కసారి మనవి చేస్తున్నాను. ఈరోజు శాసనసభలో జరిగిన సంఘటన చాలా దురదృష్టకరం. ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు మహబూబ్‌నగర్ జిల్లాలో థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటుకోసం ఈ ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తున్నదా అని అడిగారు. మంత్రిగారు సమాధానం చెప్పారు. ఆ సందర్భంలో చిన్నారెడ్డిగారు చాలా సేపటినుంచి చేయి పైకెత్తి మైక్‌కొరకు వారు కోరుతున్నారు, మేం కూడా చూశాం. ఆ సమయంలో వారికి మైక్ ఇవ్వకపోవడంతో ప్రశ్నపై సమాధానం కూడా పూర్తయినది. అపుడు చిన్నారెడ్డిగారు లేచి మైక్ లేకుండా మాట్లాడుతూ కొత్తగా సభకు ఎన్నికైన మీరు మంత్రి అయ్యారు కాబట్టి సమాధానం హుందాగా చెప్పండి. ఆ విధంగా మాట్లాడడం మంచిది కాదని చెప్పారు. అది రికార్డు కాలేదు. కానీ మంత్రిగారు మైక్ తీసుకొని మొదటిసారి గెలిచింది కరెక్టే, మంత్రిగా ఉన్నది కరెక్టే కానీ మీలాగా సమైక్య రాష్ట్రంలో మీలా చెప్పులు నాకి మంత్రిపదవులు చేపట్టలేదని వ్యాఖ్యానించడం చాలా దురదృష్టకరం. గౌరవసభ్యులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పేటప్పుడు మంత్రిగారికి చాలా ఓపిక ఉండాలి. కానీ సమాధానం చెప్పడానికి కూడా ఒక పద్ధతి ఉంటుంది. ఆ విధంగా పద్ధతిలేకపోవడాన్ని మా సీపీఐ పార్టీ తరపున దురదృష్టంగా భావిస్తున్నాం. తెలుగుదేశం పార్టీ సభ్యులు ఈ సభలో పది, పదిహేనురోజుల నుంచి లేరు. ప్రధాన ప్రతిపక్షపార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ అధికారపక్షానికి పూర్తిగా సహకరిస్తున్నది. పెద్దలు జానారెడ్డిగారు చాలా ఓపికతో, పెద్దమనసుతో సభ సజావుగా నడవడానికి సహకరిస్తున్నారు, చొరవ తీసుకుంటున్నారు. ఇపుడు కాంగ్రెస్ పార్టీ

సభ్యులను కూడా బయటికి పంపించి డిమాండ్లపై, అప్రాప్రియేషన్ బిల్లుపై చర్చ లేకుండా ఆమోదించుకోవాలని ప్రభుత్వం చూస్తున్నదా?

(శ్రీ టి. హరీశ్ రావు గారి నుంచి అంతరాయం)

మంత్రిగారూ, అలా అల్లరిచేస్తే సభనుంచి పంపిస్తారు కదా? మా అభిప్రాయం చెప్పడానికి కూడా వీలులేదా? మీరిలా మాట్లాడితే ఎవరూ ఏమీ చెప్పలేరు.

అధ్యక్షా, సభ్యులు మాట్లాడుతున్నప్పుడు ఒక మంత్రిగారు మాట్లాడితే అర్థమవుతుంది. మంత్రులందరూ ఒకేసారి మాట్లాడితే మాకు ఏమి అర్థమవుతుంది? వారిని బయటికి వెళ్లమని నేను చెప్పడంలేదు. పోడియం వద్ద కూర్చొని ఇలా అల్లరి చేస్తే ఏదో ఒక పద్ధతిలో బయటికి పంపించి వారు లేకుండా సభలో అప్రాప్రియేషన్ బిల్లు ఆమోదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అక్కడ ఎవరున్నా ఆ విధానం తప్పదు. కానీ చిన్నారెడ్డిగారు కోరితేనే క్షమాపణ చెపుతాననడం కరెక్ట్ కాదు. మంత్రిగారు కూడా ఆవేశంలో అన్నారు కాబట్టి మంత్రిగారు బేషరతుగా క్షమాపణ చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ సభ్యులు కూడా వారి వారి స్థానాలకు వెళ్లి మంత్రిగారు క్షమాపణ చెప్పిన తరవాత సభ సజావుగా జరిగేందుకు సహకరించాలి. ఇన్ని రోజులు సభ సజావుగా జరుపుకున్నాం. చివరి రెండు రోజులలో ఇన్ని వివాదాలు ఎందుకు? కాబట్టి ప్రభుత్వం కూడా జాగ్రత్తగా ఆలోచించి తగు విధంగా స్పందించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ తాటి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, సుందరయ్యలా హుందాగా వ్యవహరించాలి అని నవ తెలంగాణ పత్రికలో ఒక ఆర్టికల్ వచ్చింది. గత శాసనసభలో గౌరవపెద్దలు మాట్లాడిన తీరు, విధానం మనం గుర్తుచేసుకోవాలి. ఇటువైపువారు, అటువైపువారు కూడా హుందాతనంతో వ్యవహరించాలి. ప్రజా సమస్యలమీద, ప్రజలకు న్యాయం జరిగే విధంగా ప్రజాప్రతినిధులు సభలో వ్యవహరించి మనకు న్యాయం చేస్తారని ప్రజలు గంపెడాశతో ఉన్నారు. గౌరవసభ్యులు సభలో అడిగే ప్రశ్నలకు గౌరవ మంత్రివర్యుల నుంచి సమాధానాలు రాబట్టడంలో తప్పులేదు కానీ మాటల సందర్భంలో పొరపాటున ఎవరైనా దురుసుగా మాట్లాడినా అందరూ హుందాతనంతో వ్యవహరించాలి. ప్రజాసమస్యలపై చర్చించాల్సిన ఈ సభలో ఈవిధంగా సభా సమయాన్ని వృథా చేయడం చాలా బాధాకరం. కాంగ్రెస్ పార్టీ సభ్యులకు మాట్లాడే అవకాశమిచ్చారు, అందుకు మంత్రిగారు కూడా సమాధానమిచ్చారు. సభ్యులు తమ ఆవేదనను మీద్వారా ప్రభుత్వానికి తెలియజేసినట్లయితే అటువైపునుంచి కూడా సమాధానం రావడానికి అవకాశం ఉంటుంది కాబట్టి కాంగ్రెస్ పార్టీ సభ్యులు కూడా తప్పనిసరిగా హుందాతనంతో వ్యవహరించాలని కోరుతున్నాను. ఈ సభలో ప్రధాన ప్రతిపక్షనాయకులు శ్రీ జానారెడ్డిగారు ఉండి ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదు.

శ్రీ తాటి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, ఆ నీతి వారికి కూడా ఉండాలి. అలా నీతులు మాకు నేర్పేటప్పుడు మీరు కూడా ఒకసారి వెనక్కి తిరిగి చూసుకోండి. మైక్ అనుమతి ఉండి మాట్లాడడం వేరు, మైక్ లేకుండా మాట్లాడడం వేరు. మేం మధ్యలో ఉన్నాం. (మైక్ కట్)

మిస్టర్ స్పీకర్: మంత్రిగారూ,

శ్రీ జి. జగదీశ్ రెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు, పెద్దలు లక్ష్మణ్‌గారు, రవీంద్రకుమార్‌గారు, వెంకటేశ్వర్లుగారు చేసిన సూచనలు మంచివే. సభ సజావుగా నడవడానికి అందరూ సహకరించాలనే విషయంలో ఎలాంటి అనుమానం లేదు. ప్రజలకు ఏమి జరుగుతుందనే విషయాలు తెలియజేయడానికి కొన్ని విషయాలు చెప్పాల్సి వస్తుంది. సభ్యులు అడిగిన ప్రశ్న ఏమిటి? వాటికి నేనిచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేదా? అడిగిన ప్రశ్నకు సమాధానం సరిగా చెప్పలేదా? నేనిచ్చిన సమాధానంలో ఎక్కడ లోపమున్నదో, వారి ఏ ప్రశ్నకు నానుంచి సమాధానం సంతృప్తిగా రాలేదో వారడిగితే నేనొక్కసారి కాదు మూడుసార్లు చెప్పాను. ఇంకా మూడు సార్లు అయినా చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఆ విషయంలో ఎవరిది తప్పు ఉందో గౌరవ పెద్దలు తెలియజేయాలి. ప్రధాన ప్రతిపక్షనాయకులు చెబుతారా, వారి ఉపనాయకులు చెబుతారా?

(ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఎవరి విజ్ఞత ఏమిటో ప్రజలు చూస్తున్నారు. మీరేమీ మాట్లాడకండి. ఎవరికి విజ్ఞత ఉందో, ప్రజలపట్ల ఎవరిని నిబద్ధత ఉందో ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారు. నాకు అనుభవంలేని మాట వాస్తవమే. నా అనుభవం అంతా తెలంగాణ ప్రజలతోనే, తెలంగాణ ఉద్యమంతోనే ఉంది, వేరే ప్రాంత ప్రజలతో, నాయకులతో నాకు సంబంధం లేదు.

(ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యులనుంచి అంతరాయం)

మీకున్న సీనియారిటీ నాకు లేదు, వారితో కలిసి తిరిగిన సీనియారిటీ కూడా నాకు లేదు, నిజమే. నాకు ఉద్యమాలతో, ఉద్యమకారులతో మాత్రమే అనుబంధం ఉంది. లోపల ఒకటి పెట్టుకొని పైకొకటి మాట్లాడడం నాకు తెలియదు. గౌరవసభ్యులు వెంకటేశ్వర్లుగారు చెప్పినట్లు మైక్ ముందు ఏమి మాట్లాడుతున్నారో, మైక్ పక్కన ఏమి మాట్లాడుతున్నారో రికార్డులు పెట్టండి. వారు మాట్లాడుతున్న భాష, నేను మాట్లాడుతున్న సందర్భంలో వారు చేస్తున్న రన్నింగ్ కామెంటరీ అన్నీ కూడా బయటపెట్టండి, నాకు

అభ్యంతరం లేదు. వారిలాగా లోపల ఒకటి పెట్టుకొని పైకొకటి మాట్లాడే విధానం మాది కాదు. నాకు ఆవేశం ఎక్కువనే విషయం నేను ఒప్పుకుంటున్నాను. నేను గత 15 సంవత్సరాలుగా ఆంధ్రా పాలకులతో నిరంతరం రాజీ లేకుండా పోరాడి ఇక్కడికి వచ్చాను. మీలాగా నాకు అనుభవం లేని మాట వాస్తవమే. ప్రజలపట్ల, నీతినియామలపట్ల, ఒక ప్రిన్సిపుల్‌తో నిబద్ధతతో ఉన్నవాడిని. మీలాగా వాటిని నేనెపుడూ తప్పలేదు. గౌరవ సభ్యులు డా.చిన్నారెడ్డిగారు చాలా సీనియర్ కాబట్టి అనుభవజ్ఞులే. ఎటువంటి సందర్భం లేకుండా వారు నా మీద కామెంట్ చేయడం నన్ను అవమానించడం కాదా? మైక్ లేనపుడు సీనియర్ సభ్యుడై ఉండి ఆ విధంగా కామెంట్ చేయడం ఎంతవరకు సమంజసమో చెప్పాలని చిన్నారెడ్డిగారిని కోరుతున్నాను. మంత్రిగా నాకు అనుభవం లేని మాట వాస్తవమే, ఒప్పుకుంటున్నాను. నేను ఉద్యమం నుంచి వచ్చిన వాడిని కాబట్టి నాకు అనుభవం ఎలా వస్తుంది?

(అంతరాయం)

12.30 మ. ఈ సభలో మీరంతా గొప్పగా మాట్లాడినట్లు, గౌరవ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ నుంచి మొదలుకొని రాజశేఖర్ రెడ్డి గారు, చంద్రబాబు నాయుడు గారు మరియు మొన్నటి కిరణ్ కుమార్ రెడ్డి గారి వరకు ఈ సభలో పలు సందర్భాల్లో ముఖ్యమంత్రులు మరియు మంత్రులు కూడా పలు సందర్భాల్లో మాట్లాడిన మాటలను ఉపసంహరించుకున్న సందర్భాలు ఉన్నాయి. నేను ఆవేశంలో మాట్లాడినటువంటి మాటల్లో ఏవైనా మాటలు అసెంబ్లీలో మాట్లాడదగనివిగా ఉన్నట్లయితే వాటిని ఉపసంహరించుకుంటున్నానని మరియు వాటిని రికార్డుల నుండి కూడా తొలగించాలని మరియు మీరెవరూ కూడా అడగాల్సిన సందర్భమే లేకుండా మొదలుగా నేనే లేచి కోరడం జరిగింది. కానీ, మంత్రి గారు ఏదో అన్నారు దానిని ఉపసంహరించుకోవాలనే ఉద్దేశం కాక దీని వెనుక వేరే ఉద్దేశాలు ఉన్నందునే వారు పోడియం దగ్గర కుర్చోవడం జరిగిందనే విషయాన్ని కూడా ప్రజలకు మనవి చేస్తున్నాను. సభ సక్రమంగా జరుగనీయవద్దని, మంత్రులను ఇబ్బందులు పెట్టాలని, ప్రభుత్వాన్ని సరిగా పాలన చేయొద్దని, ముఖ్యమంత్రి గారి పరిపాలనలో ప్రజలందరు బ్రహ్మాండంగా, సంతోషంగా ఉన్నందున ప్రజల తరుపున ప్రభుత్వంపై కొట్లాడటానికి మరియు మాట్లాడానికి వారికి ఏ అంశాలు లేనందున, వారి పార్టీ ప్రజల్లో ఉనికిని కోల్పోయే ప్రమాదంలో ఉన్నందున వారు వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారు. నేను ప్రశ్నలన్నింటికి కూడా స్పష్టంగా సమాధానం చెప్పడం జరిగింది.

(అంతరాయం)

మహబూబ్‌నగర్‌లో విద్యుచ్ఛక్తి ప్లాంట్ పెట్టే అవకాశం ఉన్నప్పటికి కూడా పెట్టడం లేదనే పద్ధతిలో నిన్ని వాళ్లు మాట్లాడితే దానికి బాధ్యులు ఎవరు మహబూబ్‌నగర్ జిల్లా నాశనం కావడానికి కారణం వీరు కాకపోతే ఎవరు నిన్నటి దాకా మంత్రిగా, అధికారంలో ఎవరున్నారు తప్పు చేసింది వాళ్లు. మహబూబ్‌నగర్ ప్రజల తరుపున వారికి ఏమి చేయాలని, ఇతర జిల్లాలకు ఏ విధంగా చేయాలని మన ముఖ్యమంత్రి గారు స్పష్టతతో ఉన్నారని ఆ విధంగా వారు చేస్తారని చెప్పడం జరిగింది.

(అంతరాయం)

చిన్నారెడ్డి గారు చేసింది విజ్ఞతనో కాదో అనే విషయాన్ని వారు ఆలోచించుకోవాలని కోరుతున్నాను.

(అంతరాయం)

(కొంత మంది కాంగ్రెస్ సభ్యులు పెద్దగా నినాదాలు చేస్తూ సభకు ఆటంకం కలిగించసాగారు.)

నేను విజ్ఞాతతోనే మాట్లాడుతున్నాను. మా వైపు నుంచే విజ్ఞత ఉన్నది. అసెంబ్లీలో ఉపయోగించకూడని మాటాలను, తప్పులను వారు మాట్లాడుతున్నారు. కావున, వాటిని మానుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. నేను చిన్నారెడ్డి గారిని బాధపెట్టినట్లయితే.. చిన్నారెడ్డి గారు నన్ను అవమానించే తీరులో మాట్లాడలేదని వారిని చెప్పమనండి, నన్ను రెచ్చగొట్టే విధంగా వారు మాట్లాడారా లేదా అనే విషయాన్ని కూడా చెప్పాలని వారిని కోరుతున్నాను. చిన్నారెడ్డి గారు నామీద తప్పుగా మాట్లాడారనుకుంటే దానిని కూడా వారు ఉపసంహరించుకోవాలి. ఆ విధంగా తప్పుగా మాట్లాడలేదని వారు అబద్దం చెబితే నేను చేసేదేమి లేదు. నేను ఈ సభలో మాట్లాడకూడని మాటలను ఏవైనా మాట్లాడినట్లయితే వాటిని వెంటనే ఉపసంహరించుకుంటున్నాను మరియు వాటిని రికార్డుల్లో నుంచి కూడా తీసేయాలని మరొక్కసారి మిమ్మల్ని కోరుతున్నాను.

(కొంత మంది కాంగ్రెస్ సభ్యులు మంత్రి జగదీష్‌రెడ్డిని వెంటనే భర్తరఫ్ చేయాలని నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్.

(అంతరాయం)

శ్రీ జి. జగదీశ్‌రెడ్డి: గౌరవ సభ్యులు చిన్నారెడ్డి గారిని నా గురించి చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని వారిని కోరుతున్నాను. వారు ఉపసంహరించుకుంటారో లేదో చింతిస్తారో లేదో అనే విషయాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను. నేను మాట్లాడిన మాటలను ఉపసహరించుకుంటున్నాను మరియు రికార్డులనుండి కూడా తొలగించాలని పదే పదే చెబుతున్నాను. ఇక మిగతాది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను.

(కొంతమంది కాంగ్రెస్ సభ్యులు మాకు న్యాయం జరగాలి అంటు నినాదాలు చేయసాగారు. సంస్కారం లేని మంత్రిని, వెంటనే భర్తరఫ్ చేయాలని సంపత్ కుమార్ మరియు కొంతమంది సభ్యులు నినాదాలు చేయసాగారు)

(అంతరాయం)

శ్రీ టి.హరీష్ రావు: అధ్యక్షా, గౌరవ మంత్రి గారు హుందాగా వారి వ్యాఖ్యలను ఉపసంహరించుకున్న తరువాత ఇంకా దీనిని ఈ రకంగా కొనసాగించడం మంచిది కాదు. ఎవరికి సంస్కారం ఉన్నది ఎవరికి సంస్కారం లేదనే విషయాన్ని, ఎవరికి పట్టు విడుపు లేదనే విషయాన్ని, ఎవరు మొండిగా వెళ్తున్నారనే విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు. మంత్రి గారు ముందుకు వచ్చి హుందగా చెప్పిన తరువాత కూడా ఆ అంశాన్నే పట్టుబట్టడమనేది మీరు ఉద్ధేశ పూర్వకంగా మరియు మిగతా ఎజెండాలను దృష్టిలో పెట్టుకొని చూస్తున్నట్లుగా మాత్రమే కనబడుతున్నది. అందులో ఎక్కడాకూడా సంస్కారం లేదు. దయచేసి మీరందరూ మీ మీస్థానాల్లోకి వెళ్లాలని కోరుతున్నాను. మీరేమైనా చెప్పాలనుకుంటే మైక్ ద్వారా చేప్పాలే కానీ ఈ విధంగా చేయడం మంచి సంప్రదాయం కాదు.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్. మీరు ఏమైనా చెప్పాలనుకుంటే చిన్నారెడ్డి గారికి లేదా కాంగ్రెస్ పక్ష నాయకులకు మాట్లాడటానికి మైక్ ఇస్తామని తెలియజేస్తున్నాను. I am appealing to the Congress Members to resume seats. I will give you Mike to express your feelings.

(సంస్కార హీనుల్ని సభ నుంచి పంపించి సభ మర్యాదను కాపాడాలని, సంస్కార హీనులు సభలో నుంచి వెళ్లిన తరువాతనే మాట్లాడుతామని సంపత్ కుమార్ మాట్లాడటం జరిగింది)

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మీరు మాట్లాడాలనుకున్న విషయాలను మైక్ ద్వారా చెప్పండి.

(కొంత మంది కాంగ్రెస్ సభ్యులు పెద్దగా నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

## 2015-2016 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

SRI EATALA RAJENDER (MINISTER FOR FINANCE, PLANNING, SMALL SAVINGS,STATE LOTTERIES, CONSUMER AFFAIRS, LEGAL METROLOGY AND CIVIL SUPPLIES) (DEPUTIZING THE CHIEF MINISTER):: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 9,13,06,000/- under Demand No. II (2) – Governor and Council of Ministers."

"That the Government be granted a sum not exceeding Rs. 228,46,73,000/- under Demand No. IV (4) – General Administration & Elections."

"That the Government be granted a sum not exceeding Rs.166,17,54,000/- under Demand No. XIX (19) – Information and Public Relations."

SRI T. HARISH RAO (MINISTER FOR IRRIGATION, MARKETING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 71,98,14,000/- under Demand No. I (1) – State Legislature."

SRI A. INDRA KARAN REDDY (MINISTER FOR HOUSING, LAW & ENDOWMENTS): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 654,62,23,000/- under Demand No. IIII (3) – Administration of Justice ."

SRI EATALA RAJENDER (MINISTER FOR FINANCE, PLANNING, SMALL SAVINGS,STATE LOTTERIES, CONSUMER AFFAIRS, LEGAL METROLOGY AND CIVIL SUPPLIES): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 10136,73,55,000/- under Demand No. IX (9) – Fiscal Administration, Planning, Surveys and Statistics."

## కొత్త తీర్మానముల ప్రతిపాదన

DEMAND NO. II - GOVERNOR AND COUNCIL OF MINISTERS

Sri Sunnam Rajaiah:- Sir, I move:

To reduce the allotment of Rs. 9,13,06,000/- for Governor and Council of Ministers Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ శాఖలు, సంస్థలు, యునివర్సిటీలు, కేంద్ర-రాష్ట్రపథకాల్లో కాంట్రాక్టు, టెంపరరీ, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న వారి సర్వీసులను క్రమబద్ధీకరించాలని, ఇంతవరకు వారికి పి. ఆర్. సి. అమలు చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9,13,06,000/- for Governor and Council of Ministers Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ శాఖలు, సంస్థలు, యునివర్సిటీలు, కేంద్ర-రాష్ట్ర పథకాల్లో కాంట్రాక్టు, టెంపరరీ, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఆరోగ్య భీమా, డి.ఎ., హెచ్.ఆర్.ఎ., సెలవులు యివ్వాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9,13,06,000/- for Governor and Council of Ministers Rs. 100/-

రాష్ట్రంలో వున్న సంక్షేమ హాస్టళ్ళన్నింటిని ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్ళుగా మార్పుచేసి విద్యా, వసతి యితర నాణ్యమైన సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నా పట్టించుకోని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 9,13,06,000/- for Governor and Council of Ministers Rs. 100/-

సంక్షేమ హాస్టళ్ళలో కనీస వసతి సౌకర్యాలు, విద్యా, వైద్య పరమైన సౌకర్యాలు కల్పించకుండా విద్యార్థుల భవిష్యత్తును నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 9,13,06,000/- for Governor and Council of Ministers Rs. 100/-

సంక్షేమ వసతి గృహాల్లో నాణ్యత పేరుతో సన్నబియ్యం సరఫరా చేస్తూ రేషన్ తగ్గించి యివ్వడం, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ పెంచకుండా విద్యార్థులను అర్ధాకలికి గురిచేస్తున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 9,13,06,000/- for Governor and Council of Ministers Rs. 100/-

ఉమ్మడి రాష్ట్రంలో సి.ఎం.ఆర్.ఎఫ్. నుండి ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తులు పెట్టుకున్న రోగులకు మరియు నిధులు మంజూరు చేస్తూ చెక్కులు విడుదల చేసిన అభ్యర్థులకు ఇంతవరకు ఆర్థిక సహాయం యివ్వకుండా తాత్సారం చేస్తూ అప్పులపాలై యిబ్బందులు కలిగిస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs. 9,13,06,000/- for Governor and Council of Ministers Rs. 100/-

రాష్ట్రంలో 3 లక్షల మంది కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, టెంపరరీ ఉద్యోగుల సర్వీసులను రెగ్యులరైజ్ చేస్తామని యిచ్చిన హామీని అమలు పరచనందుకు, పెరుగుతున్న వేతనాలకు అనుగుణంగా వారికి పి.ఆర్.సి. అమలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9,13,06,000/- for Governor and Council of Ministers Rs. 100/-

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధర్నాలు కాదు, దరఖాస్తులు పెట్టుకుంటే సమస్యలు పరిష్కారమౌతాయని ప్రజాస్వామ్య సూత్రాన్ని అపహాస్యం చేసే విధంగా మాట్లాడటం, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెట్టుకున్న దరఖాస్తులు ప్రభుత్వ శాఖల్లో ఎలాంటి జవాబుదారి సమాధానం యివ్వకుండా విస్మరిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9,13,06,000/- for Governor and Council of Ministers Rs. 100/-

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాస్తు దోషాలను ఆధారంగా సచివాయాన్ని ఎర్రగడ్డకు మార్చాలన్న నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమైనదని భావిస్తూ, ఉన్నత స్థానంలో వుండి అశాస్త్రీయ భావజాలాన్ని ప్రచారం చేయడం అనాగరిక చర్యగా భావిస్తూ.

To reduce the allotment of Rs. 9,13,06,000/- for Governor and Council of Ministers Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గంలో ఆసరా పెన్షన్ నిరుపేదలందరికి వర్తించాలని, పేర్లతో సహా అధికారులకు విన్నవించినా పెన్షన్ మంజూరి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 9,13,06,000/- for Governor and Council of Ministers Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గంలో చర్లమండలంలో ఆర్. కొత్తగూడెం గ్రామానికి చెందిన బత్తుల వెంకటమ్మకు ఓల్డేజి పెన్షన్ (200) రూపాయలు వచ్చింది. ఆసరా పథకం వెయ్యి రూపాయలు మంజూరి చేయాలని అధికారులను, ఎమ్.డి. ఓ. గారికి చెప్పులు అరిగేటట్లు తిరిగి ప్రాధేయపడినా పెన్షన్ మంజూరి చేయనందుకు నిరసనగా.

DEMAND NO. III - ADMINISTRATION OF JUSTICE

Smt. D.K. Aruna:- Sir, I move:

To reduce the allotment of Rs.654,62,23,000/- for Administration of Justice Rs. 100/-

హైకోర్టు విభజన జరిగేందుకు ఎటువంటి చర్యలను ప్రతిపాదించనందుకు నిరసనగా.

Dr. K. Laxman:- Sir, I move:

To reduce the allotment of Rs.654,62,23,000/- for Administration of Justice Rs. 100/-

వివిధ జిల్లాలలో అద్దె భవనాలలో కొనసాగుతున్న న్యాయస్థానాలు (కోర్టులు) భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించనందులకు నిరసనగా.

Sri R. Ravindra Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.654,62,23,000/- for Administration of Justice Rs. 100/-

రాష్ట్ర విభజన పూర్తయి దాదాపు సంవత్సర కాలం గడుస్తున్నా ఇప్పటి వరకు హైకోర్టు విభజనకు ఎలాంటి చర్యలు కేంద్రప్రభుత్వం ద్వారా రాబట్టనందుకు నిరసనగా.

DEMAND NO. IV - GENERAL ADMINISTRATION AND ELECTION

Smt. D.K. Aruna:- Sir, I move:

To reduce the allotment of Rs.228,46,73,000/- for General Administration and Election Rs. 100/-

కొత్త జిల్లాల ఏర్పాటుకు సంబంధించి ఎటువంటి చర్యలను ప్రతిపాదించనందుకు నిరసనగా.

Sri R. Ravindra Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.228,46,73,000/- for General Administration and Election Rs. 100/-

ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో ప్రస్తుత వయోపరిమితిని పెంచాలని కోరుతూ.

To reduce the allotment of Rs.228,46,73,000/- for General Administration and Election Rs. 100/-

ఆరోగ్య శ్రీ పథకాన్ని మెరుగుపరచి అన్ని వ్యాధులను ఆరోగ్యశ్రీ పథకం క్రింద చేర్చి చికిత్సలకు అనుమతులనివ్వాలని కోరుతూ.

To reduce the allotment of Rs.228,46,73,000/- for General Administration and Election Rs. 100/-

నూతన తెలంగాణ రాష్ట్రంలోవున్న ఉద్యోగ ఖాళీలను ఇప్పటివరకు పూర్తి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.228,46,73,000/- for General Administration and Election Rs. 100/-

ప్రత్యేక రాష్ట్రంలో మంజూరైన గౌరవ ముఖ్యమంత్రి సహాయనిధి నుండి లబ్ధిదారులకు ఈ ప్రభుత్వం ఇంతవరకు వారికి లబ్ధి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.228,46,73,000/- for General Administration and Election Rs. 100/-

ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) పథకాన్ని సక్రమంగా అమలు పరచి అన్ని రుగ్మతలతో బాధపడుతున్నవారికి చేయూత నందించ నందులకు నిరసనగా.

DEMAND NO. IX - FISCAL ADMINISTRATION, PLANNING, SURVEYS AND STATISTICS

Sri Sunnam Rajaiah:- Sir, I move:

To reduce the allotment of Rs.10136,73,55,000/- for Fiscal Administration, Planning, Surveys and Statistics Rs. 100/-

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్రధాన రంగాలకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ ఉత్పత్తి రంగాన్ని విస్మరిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.10136,73,55,000/- for Fiscal Administration, Planning, Surveys and Statistics Rs. 100/-

ఆసరా పథకంలో భార్యా, భర్తల్లో ఒకరికి, 65 నుండి 60 కి వయోపరిమితి, అర్హత కలిగి స్లాబున్న ఇల్లు ఉండి హూందాగా కనిపిస్తే మానవీయ కోణం మరిచి అసరా పథకాన్ని అమలు చేయకుండా పేర్లు తొలగించే పద్ధతికి నిరసనగా.

To reduce the allotment of Rs.10136,73,55,000/- for Fiscal Administration, Planning, Surveys and Statistics Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న స్కీమ్డ్ వర్కర్లకు కనీస వేతనాలు యివ్వకుండా, ఆర్థికంగా అర్ధాకలితో యిబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా.

DEMAND NO. XIX - INFORMATION AND PUBLIC RELATIONS

Sri S.A. Sampath Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.166,17,54,000/- for Information and Public Relations Rs. 100/-

ప్రభుత్వం విడుదల చేస్తున్న వివిధ ప్రచార ప్రకటనల కేటాయింపులో పారదర్శకతను పాటించనందుకు నిరసనగా.

Sri R. Ravindra Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.166,17,54,000/- for Information and Public Relations Rs. 100/-

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టాన్ని అమలుపరచడంలో వైఫల్యం చెందినందుకు నిరసనగా.

Mr. Speaker:- Cut motions moved.

MR. SPEAKER: Demands moved. Cut Motion Nos. 495 to 519 deemed to have been moved.

## 2014-2015 సం.పు అనుబంధ వ్యయ అంచనాల సమర్పణ

SRI EATALA RAJENDER (MINISTER FOR FINANCE): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.5354,83,07,000/- for further expenditure in the year 2014-2015 as per the Heads of Demands shown in the Notice dated 24th March, 2015."

MR. SPEAKER: Motion moved.

### సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

మిస్టర్ స్పీకర్ : డా. కె. లక్ష్మణ్ గారు ఆహార భద్రతా కార్డుల జారీలో జరుగుతున్న జాప్యంపై చర్చించుట గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ గారు రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

శ్రీ సున్నం రాజయ్య గారు గిరిజనుల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

MR.SPEAKER : Now, Reply by Deputy Chief Minister on Demands for Grants.

### సభా కార్యక్రమము

(Interruptions)

శ్రీ కడియం శ్రీహరి (ఉప ముఖ్యమంత్రి-విద్యా శాఖ) : అధ్యక్షా, గౌరవ సభ్యులు, కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సభ్యులందరిని దయ చేసి వారి వారి స్థానాల్లో కూర్చోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. . . .

(అంతరాయం)

MR.SPEAKER : Please resume your seats, నిన్న మనం అనుకున్న మేరకు బిజినెస్‌కి అందరూ సహకరిస్తారనే నిర్ణయంతో జరుగుతున్న . . .

(అంతరాయం)

I appeal to the Members to resume their seats.

శ్రీ కడియం శ్రీహరి : స్పీకర్‌గారి ఆదేశాలను పాటించి గౌరవ సభ్యులు వారి వారి స్థానాలను స్వీకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మనము సభాధ్యక్షుని ఆదేశాలను పాటించాలి, సభా గౌరవాన్ని కాపాడాలి.

(అంతరాయం)

MR.SPEAKER : The House is adjourned for 10 Minutes.

(The House then adjourned at 12.43 Noon)

1.30 మ. (ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు పోడియం వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించారు)

MR. SPEAKER: I request the Members to please resume your seats.

(అంతరాయం)

శ్రీ టి. హరీష్‌రావు : మీరు వారికి మైక్ ఇచ్చినప్పుడు, వారి వ్యూస్‌ని ఎక్స్‌ప్రెస్ చేస్తారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : చిన్నారెడ్డి గారూ, మైక్ తీసుకోండి.

(అంతరాయం)

శ్రీ టి. హరీష్‌రావ్ : అధ్యక్షా, లేదంటే మా మంత్రి గారికి మైక్ ఇవ్వండి. వారికి మైక్ ఇస్తున్నా నిరాకరిస్తున్నారు.

శ్రీ జి. జగదీశ్ రెడ్డి : అధ్యక్షా, ఉదయం ప్రశ్నోత్తరాల సమయంలో, ప్రశ్నకు సమాధానం చెప్పిన తరువాత, గౌరవనీయులైన చిన్నారెడ్డి గారు ...............

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు తమ తమ స్థానాలకు వెళ్లారు)

శ్రీ కె. జానారెడ్డి (నాగార్జునసాగర్): అధ్యక్షా, నేను అప్పుడు సభలో లేను. కొంత మంది సభ్యులు చెప్పిన దాని ప్రకారం నేను అర్థం చేసుకున్నాను. చిన్నా రెడ్డి గారు మాట్లాడిన దానిపై అతను మాట్లాడవలసి వచ్చిందని .......... మనకు రికార్డులున్నాయి. చిన్నారెడ్డి గారు ఏ విధమైన పదజాలం ఉపయోగించారు, అది సభకు హుందాగా లేదా అనేది పరిశీలించాలి. మీరు రికార్డులను తెప్పించండి. మీ సభ్యుడి విజ్ఞతకు వదిలేస్తున్నాను అన్నారు. ఆ విధంగా వదిలేయనవసరం లేదు. నిజంగా మా సభ్యుడు అన్‌పార్లమెంటరీగా మాట్లాడి ఉంటే అది తప్పు అవుతుంది. నేను మా సభ్యుడి ద్వారా క్షమాపణ చెప్పిస్తాను. సభ్యులు హుందాగా ప్రవర్తించాలి. అప్పుడే సభకు గౌరవప్రదంగా ఉంటుంది. పదే పదే సభా నియమావళిని ఉల్లంఘించడం మంచిది కాదు. అధికార బలం ఉందని ఏది పడితే

అది మాట్లాడకూడదు. దానిని సమర్థించడం కూడా కరెక్ట్ కాదు. వెంటనే రికార్డులు తెప్పించి సభ్యుడు ఏమి మాట్లాడారో చూడండి, తరువాత వారు ఏమన్నారో పరిశీలించాలి. ఆపై మీరొక నిర్ణయం తీసుకోవాలి. మీరు ఈ ఫుటేజ్ చూసే లోపు సభానాయకుడిని సభకు పిలిపించండి. మీరు పిలిపించకపోయినా, నేను అపీల్ చేస్తున్నాను. సభానాయకుడు ఎక్కడున్నా, ఫుటేజ్ చూసే లోపు హౌస్‌కు రావాలి. ఒకవేళవారు తప్పుగా మాట్లాడితే, ఆ విధంగా మాట్లాడకూడదని, ఇటువంటివి ఇక ముందు జరగకుండా ఉండే విధంగా, సభానాయకుడు వారి సభ్యులను హెచ్చరించాలని తెలియజేస్తున్నాను. ఈ సభ్యుడి చేత మాట్లాడించిన తరువాత ఆయన చేత మాట్లాడించడం కంటే, ఈ సభను పది నిమిషాలు వాయిదా వేసి మీరు ఆ ఫుటేజ్‌ను చూడాలని కోరుతున్నాను. సభానాయకుడిని సభకు రప్పించండి. సభానాయకుడు, ఫ్లోర్ లీడర్స్ అందరూ కూర్చొని ఈ విషయమై ఒకసారి నెమరువేసుకోవాలి.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు పోడియం వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించారు)

శ్రీ జి. జగదీశ్‌రెడ్డి : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులంటే మాకు గౌరవం ఉంది. ఈ సభను చాలా గొప్పగా నడపడానికి సభా నాయకుడు ఏ విధంగా ప్రయత్నం చేస్తున్నారో, ప్రతిపక్షనాయకుడు కూడా ఆ విధంగానే ప్రయత్నం చేస్తున్నారు. సభా గౌరవాన్ని పెంచడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి గారు రావలసిన అవసరం లేదు. ప్రతిపక్షనాయకుడు కోరిన విధంగా .........

(అంతరాయం)

చిన్నారెడ్డిగారు మాట్లాడింది రికార్డు కాలేదంటున్నారు. మాకేమి అభ్యంతరం లేదు. వారు మాట్లాడింది నిజమా కాదా అని అడుగుతున్నాను. నేను చాలా స్పష్టంగా, బేషరతుగా నేను అన్న పదాన్ని విత్‌డ్రా చేయమన్నాను, రికార్డుల నుండి తొలగించమన్నాను. నా మాటల వల్ల గౌరవ శాసనసభ్యుడు బాధ పడితే, ఆ పదాలను విత్‌డ్రా చేసుకుంటున్నాను, నేను విచారం వ్యక్తం చేస్తున్నాను. ఆ పదాన్ని తొలగించమని తమకు ఇంతకు ముందే చెప్పాను. ఇప్పుడు కూడా చెబుతున్నాను.

**1.40 మ.** ఈ సభనడవాలని, ఈ సభ ప్రజల ఆశలను, ఆశయాలను ప్రతిబింబించాలని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని కోరుకొనేవారిలో నేనొకడిని. గౌరవసభ్యులు డా.జి.చిన్నారెడ్డిగారు మాట్లాడినపుడు మైక్ లేదు కాబట్టి రికార్డు కాలేదని చెబుతున్నారు. దానితో నాకు అవసరంలేదు. చిన్నారెడ్డిగారు అన్న మాటలకు నేను క్షమాపణ కోరడం లేదు. రికార్డు అయినా, కాకున్నా ఆ విషయాన్ని వారి అంతరాత్మకే వదలివేస్తున్నాను. నేను విజ్ఞత కలిగిన శాసనసభ్యుడిగా, మంత్రిగా నా మాటలను ఉపసంహరించు కుంటున్నాను. జరిగిన సంఘటనకు విచారం వ్యక్తం చేస్తున్నాను.

(ప్రధాన ప్రతిపక్షసభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ టి.హరీశ్‌రావు: అధ్యక్షా, గౌరవమంత్రిగారు జరిగినదానికి విచారం వ్యక్తం చేస్తున్నానని చెప్పారు. అదే విషయంమీద ఇంకా ప్రతిపక్ష సభ్యులు పట్టుపట్టడం ఈ సభకు హుందాతనం కాదు. గౌరవమంత్రిగారు తనంత తాను అన్న మాటలకు విచారం వ్యక్తం చేస్తున్నానని, తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నానని చాలా స్పష్టంగా కుండబద్దలు కొట్టినట్లు మంత్రిగారు చెప్పిన తరువాత మీరు అదే విధంగా ప్రవర్తిస్తుంటే మీ ఉద్దేశం వేరుగా ఉందని ప్రజలు భావిస్తారు. ఇప్పటిదాకా సభ సజావుగా జరిగింది, చివరి రోజులలో సభ సరిగా జరగడం మీకు ఇష్టం లేదని ఉద్దేశపూర్వకంగా చేశారనే భావన ప్రజలకు కలుగుతుంది. మంత్రిగారు జరిగిన సంఘటనకు విచారం వ్యక్తం చేసిన తరవాత మీరు తిరిగి అదే అంశంమీద పట్టుపట్టడం కాంగ్రెస్ పార్టీకి మంచిది కాదని గౌరవ ప్రతిపక్షనాయకులకు మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

(అంతరాయం)

ఈ సభ సజావుగా జరిగే విధంగా సహకరించాలని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారు విచారం వ్యక్తం చేసిన తరవాత సభ జరగడానికి సభ్యులందరూ సహకరించాలని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, మీకున్న అనుభవంతో నేను చెప్పిన విషయంలో ఎంత హుందాగా ఉన్నది, ఎంత ఆలోచనాత్మకంగా కేవలం ఈ అంశంపై ఈరోజు మాత్రమే కాదు. సభా గౌరవం పెంచే విధంగా, గర్వకారణంగా ఉండాల్సిన అవసరం గురించి అనుకుంటున్నాం. ఎవరేమి మాట్లాడారనే విషయంలో ప్రస్తుత అంశానికే పరిమితం కావాలి. ఇపుడు ముఖ్యమంత్రిగారు వస్తేనే సభ జరగనిస్తాం, లేదంటే సభ జరగనివ్వం అంటున్నారు. కొన్ని అనివార్య కారణాలవల్ల ముఖ్యమంత్రిగారు సభకు హాజరుకాలేకపోవచ్చు, అందుకు అభ్యంతరం లేదు. కానీ వివాదానికి ఎక్కడో ఒక్కచోట ముగింపు పలకాలి కాబట్టి సభా నాయకుడు సభలో ఉంటే బాగుంటుంది. సభానాయకుడికి, అన్ని శాసనసభాపక్షాల నాయకులకు అన్ని విషయాలు వివరిస్తాం. ఆ తరువాత ఆయా పార్టీల సభ్యులు ఎలా వ్యవహరించాలో తెలియజేస్తారు. అపుడు సభకు గౌరవం పెరగడమే

కాకుండా అందరికీ గౌరవంగా ఉంటుంది. నేను చాలా విషయాలు మాట్లాడవలసి ఉన్నప్పటికీ ఇపుడు సందర్భం కాదు. ముఖ్యమంత్రిగారు సభలో ఉంటే ఆ విషయాలు చెప్పవచ్చు. మీరు ముఖ్యమంత్రిగారికి వెంటనే సమాచారం పంపించాలని తెలియజేస్తున్నాను. అవసరమైతే సభను వాయిదావేసి రికార్డులు, వీడియో ఫుటేజి తెప్పించి చూడండి. మీరు ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తే బాగుంటుంది. అవసరమనుకుంటే సభా గౌరవం కాపాడడానికి నేనే స్వయంగా ముఖ్యమంత్రిగారికి ఫోన్‌చేసి కోరతాను. దీనిలో ప్రధానమైన అంశాన్ని మీరు గమనించండి. గౌరవమంత్రిగారు మాట్లాడుతూ నేను ఎందుకు చెప్పాల్సి వచ్చిందో, ఎందుకు అనాల్సి వచ్చిందో, అతను ఏమి అన్నాడో, ఆ మాటలకు నేను ప్రతిస్పందించాల్సి వచ్చిందన్నారు. మంత్రిగారు తన వ్యాఖ్యలకు విచారణ వ్యక్తం చేయకపోయినా, క్షమాపణ కోరకపోయినా ఆ విషయాన్ని ఆయన విజ్ఞతకు వదలివేస్తాను. ఆయన తప్పు చేశారు కాబట్టి మీరు వారిపట్ల ఔదార్యం చూపిస్తున్నట్లు కనిపిస్తున్నది. మా పార్టీ సభ్యులు తప్పు చేసినా కూడా సహించడానికి వీలులేదని తెలియజేస్తున్నాను. మీరు వీడియో ఫుటేజిలు వీక్షించి మా సభ్యుడు అసభ్యంగా ప్రవర్తించి, మాట్లాడి ఉంటే తెలియజేయండి. అటువంటి సంఘటనలు సభలో పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నాను. జరిగిన సంఘటన హుందాగా, సభ ప్రతిష్టకు భంగం కలిగించేలా, ముఖ్యమంత్రిగారికి గౌరవం ఇచ్చే విధంగా, ప్రభుత్వానికి సలహా ఇస్తున్నట్లుగా ఉన్నదా, లేదా అనే విషయాలు తెలియజేయండి. అలా చేయకపోతే సభలో సభ్యుల బలానికి మీరు అనుగుణంగా వ్యవహరించినట్లుగా గోచరిస్తుంది. అలా ఉన్నప్పుడు మేం ఈ సభలో కూర్చోవడం కూడా సబబుగా ఉండదు. కొంతమంది సభ్యులు ఆవేశంగా ఉన్నారు, కొంతమంది సభ్యులకు ఇలా జరిగి ఉండాల్సింది కాదని అనుకుంటున్నారు. అలా జరగడం అధికార, ప్రతిపక్షసభ్యులకు కూడా మంచిది కాదు. వెంటనే ముఖ్యమంత్రిగారికి ప్రధాన ప్రతిపక్ష నాయకుని విన్నపమని తెలియజేయండని మరోసారి కోరుతున్నాను. ఈ విషయాన్ని వెంటనే పరిష్కరించండి. మీరు ఫుటేజీ పరిశీలించే లోపు అవసరమైతే ముఖ్యమంత్రిగారితో నేనే నేరుగా మాట్లాడతాను.

1.50 మ. శ్రీ టి.హరీశ్‌రావు: అధ్యక్షా, గౌరవమంత్రివర్యులు లేచి విచారం వ్యక్తం చేస్తున్నానని చెప్పిన తరవాత ఫుటేజీ చూడాలని చెప్పడం, ఇంకా ఆ అంశాన్ని సాగదీయడంలో అర్థం లేదు. పెద్దలు జానారెడ్డిగారి మీద మాకు కూడా గౌరవముంది. ముఖ్యమంత్రిగారు అత్యంత ముఖ్యమైన ప్రజాహిత కార్యక్రమంలో ఉన్నారు. ముఖ్యమంత్రిగారు బిఏసి మీటింగ్‌తో సహా ఇతర సమావేశాల్లో కలుస్తారు కాబట్టి అపుడు మీరు మాట్లాడండి. గౌరవమంత్రివర్యులు విచారణ వ్యక్తం చేస్తున్నానని స్పష్టంగా చెప్పిన తరవాత ఫుటేజీ చూడాలని కోరడం ఎందుకు? న్యాయం, అన్యాయం, మంచి చెడు, విచక్షణ కూడా చూడాల్సిన అవసరముంటుంది. కానీ మంత్రిగారు సభ జరగాలనే ఉద్దేశంతో సభ హుందాతనం కాపాడాలనే ఉద్దేశంతో మంత్రిగారే ముందుకు వచ్చి విచారం వ్యక్తంచేసిన తరవాత దానిని ఇంకా సాగదీయడం మంచిది కాదని విజ్ఞప్తి చేస్తున్నాను. పెద్దలు జానారెడ్డిగారు ఫుటేజి విషయం మాట్లాడారు. పక్క రాష్ట్రంలో ఏమి జరుగుతుందో మనం చూశాం. ఇటీవల వీడియో ఫుటేజి చూడాల్సి వస్తే అన్ని పక్షాల నాయకులను పిలిచి ఫుటేజీలు చూపించారు. పక్క రాష్ట్రంలో వారి శాసనసభాపక్ష కార్యాలయంలో రిలీజ్ చేసినట్లు ఉన్నప్పటికీ మనం హుందాగా వ్యవహరించాం. మెజారిటీ సభ్యులుగా మీరు ఉన్నారు కాబట్టి అలా వ్యవహరిస్తున్నారని గౌరవ ప్రధాన ప్రతిపక్షనాయకులు ఇంకొక మాటన్నారు. మేమెపుడూ అలా వ్యవహరించలేదు. మేం పద్దులమీద 23 గంటలా 16 నిమిషాలు గంటలు చర్చ జరిగితే సభలో మేం మెజారిటీగా ఉన్నా కూడా ప్రతిపక్ష నాయకులు 5గంటల 41 నిమిషాలు మాట్లాడితే మెజారిటీ ఉన్న అధికారపక్షం మాట్లాడినది కేవలం 5గంటల 10 నిమిషాలు మాత్రమే. మేం అధికారపక్షం, ప్రతిపక్షం అనే భావన లేకుండా పద్దులమీద ప్రతిపక్షానికి ఎక్కువ అవకాశమిచ్చిన విషయాన్ని మీద్వారా వారి దృష్టికి తీసుకొస్తున్నాను. మాకు సభ జరగాలని ఉంది కానీ మాకు ఎటువంటి భేషజాలు లేవు. మీరు శాసనసభ్యులుగా, మంత్రులుగా ఎక్కువకాలం పనిచేశారు కాబట్టి మీరంటే మాకు గౌరవముంది. గత ప్రభుత్వంలో మీ అనుభవాన్ని కూడా తీసుకొని ముందుకు వెళ్లాలనుకుంటున్నాం తప్ప పక్క రాష్ట్రంలో జరిగినట్లుగా ప్రతిపక్షం లేకుండా సభ జరుపుకోవాలనే ఆలోచన మాకు లేదు. మీ సహకారం, సలహాలు, సూచనలు తీసుకుంటూ ప్రభుత్వం సభ నడపాలని అనుకుంటున్నది. దయచేసి మీరు మీ హుందాతనాన్ని కాపాడుకోవాలి. ప్రజలు చూస్తున్నారు కాబట్టి మంత్రిగారు విచారం వ్యక్తంచేసిన తరవాత మరలా అదే అంశంపై పట్టుబట్టడం మంచిది కాదు. మీరెందుకోసం పట్టుపడుతున్నారనే మీ విపరీత ధోరణిని, మీ పద్ధతిని ప్రజలు గమనిస్తున్నారు. ఇది మంచి సంప్రదాయంకాదని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

(అంతరాయం)

ఈరోజు మధ్యాహ్నం 1.30 గంటలకు సభవాయిదా వేయాలని అనుకున్నాం. ఈరోజు నాలుగు గంటలకు బిల్లులపై చర్చించి ఆమోదించాలి. ఇప్పటికే సమయం దాదాపు రెండు గంటలు

కావస్తోంది. జీవన్‌రెడ్డిగారిని సహకరించమని కోరుతున్నాను. నిన్న రాత్రి 8.00గంటలు అయింది కాబట్టి సభ వాయిదా వేయమని, రేపు మంత్రిగారి సమాధానం ఇవ్వమని కోరారు. మీ సూచనలను మేం ఎల్లప్పుడూ పాటిస్తున్నాం. ఉపముఖ్యమంత్రిగారు ఉపన్యసించడానికి తయారై ఉన్నారు. వారు కూడా పట్టువిడుపుల ధోరణితో వ్యవహరించాల్సిన అవసరమున్నది. గౌరవమంత్రివర్యులు లేచి విచారణ వ్యక్తం చేస్తున్నానని చెప్పిన తరువాత మరలా పట్టుపట్టడం మంచి సంప్రదాయం కాదు.

(అంతరాయం)

మీ ఉద్దేశం ఏమిటో, మీరు ఏమి కోరుకుంటున్నారనే విషయాలను ప్రజలు గమనిస్తున్నారు. సభ్యుడు విచారం వ్యక్తం చేయాలని కోరుకుంటున్నారా, సభ జరగకూడదని కోరుకుంటున్నారా?

(శ్రీ ఎస్.ఎ.సంపత్‌కుమార్ నుంచి అంతరాయం)

సంపత్‌కుమార్ గారూ, మీకు క్షమాపణకు, విచారానికి అర్థం తెలియకపోతే నేనేమీ చేయలేను. అర్థం చెప్పించే ప్రయత్నం చేయమంటే అది కూడా చేపిస్తాను. అయినా మీకు కనీసం అర్థం తెలియకపోతే నేనేమీ చేయలేను. గతంలో కూడా ఇటువంటి సంఘటనలు జరిగినపుడు విచారం వ్యక్తం చేసిన సంఘటనలున్నాయి. ఒక సభ్యుడు విచారం వ్యక్తం చేశాడంటే అందులో చాలా అర్థం ఉంది. విచారం వ్యక్తం చేసినపుడు హుందాగా స్వీకరించాలి. అలా స్వీకరించే స్థితిలో కాంగ్రెస్ పార్టీ లేదంటే అది మీ విజ్ఞత. ప్రజలు గమనిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారు విచారం వ్యక్తంచేయడంతో ఆ అంశం ముగిసింది.

(శ్రీ టి.జీవన్ రెడ్డి నుంచి అంతరాయం)

పుటేజీని చూడాల్సిన అవసరం లేకుండానే గౌరవమంత్రిగారు విచారం వ్యక్తం చేయడంతో ఆ అంశం అంతటితో ముగిసింది. దానిమీద ఇంకా చర్చ అవసరంలేదు.

(The Hon'ble Members belonging to Congress-I were still standing near the Podium of the Hon'ble Speaker and arguing with the Hon'ble Speaker.)

MR. SPEAKER: Please resume your seats.

(Interruptions)

MR. SPEAKER: Please resume your seats. There ends the matter.

In accordance with Sub-Rule (3) of Rule 154 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly I put all the questions answered to dispose off all the outstanding matters in connection with the Demands for Grants including the Cut-Motions.

The question is:

"That the Cut-Motion Nos. 349 to 519 are before the House."

(Pause)

The motion was negatived and the Cut-Motion Nos. 349 to 519 were lost.

## 2015-2016 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు (ఆమోదించబడినవి)

MR. SPEAKER: The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 9054,49,54,000/- under Demand No. XII (12) – School Education."

That the Government be granted a sum not exceeding Rs. 1652,39,60,000/- under Demand No. XIII (13) – Higher Education."

"That the Government be granted a sum not exceeding Rs. 509,22,81,000/- under Demand No. XIV (14) – Technical Education."

"That the Government be granted a sum not exceeding Rs. 126,82,21,000/- under Demand No. XV (15) – Sports and Youth Services."

"That the Government be granted a sum not exceeding Rs. 4931,54,75,000/- under Demand No. XVI (16) – Medical and Health."

"That the Government be granted a sum not exceeding Rs. 1,39,92,000/- under Demand No. XL (40)- Public Enterprises."

"That the Government be granted a sum not exceeding Rs. 450,56,83,000/- under Demand No. XX (20 – Labour and Employment."

"That the Government be granted a sum not exceeding Rs. 37,12,21,000/- under Demand No. XXVI(26) – Administration of Religious Endowments."

"That the Government be granted a sum not exceeding Rs. 553,70,30,000/- under Demand No.

XXIX (29) – Forest, Science, Technology and Environment."

"That the Government be granted a sum not exceeding Rs. 973,73,83,000/- under Demand No. XXXVI (36) – Industries and Commerce."

"That the Government be granted a sum not exceeding Rs. 217,22,77,000/- under Demand No. XXXVII (37) – Tourism, Art and Culture."

"That the Government be granted a sum not exceeding Rs. 134,11,60,000/- under Demand No. XXXIX (39) – Information Technology and Communications. "

"That the Government be granted a sum not exceeding Rs. 9,13,06,000/- under Demand No. II (2) – Governor and Council of Ministers."

"That the Government be granted a sum not exceeding Rs. 228,46,73,000/- under Demand No. IV (4) – General Administration and Elections."

"That the Government be granted a sum not exceeding Rs. 166,17,54,000/- under Demand No. XIX (19) – Information and Public Relations."

"That the Government be granted a sum not exceeding Rs. 71,98,14,000/- under Demand No. I (1) – State Legislature."

"That the Government be granted a sum not exceeding Rs. 654,62,23,000/- under Demand No. III (3) – Administration of Justice."

"That the Government be granted a sum not exceeding Rs. 10136,73,55,000/- under Demand No. IX (9) – Fiscal Administration, Planning, Surveys and Statistics."

(Pause)

The motion was adopted and the Demands were Granted.

DEMAND NO. XII - SCHOOL EDUCATION

Mr. Speaker:- The question is:

Sri S.A. Sampath Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

గ్రామీణ ప్రాంతాలలోని అనేక ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల డ్రాప్ అవుట్‌ల సంఖ్యను నియంత్రించలేకపోయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

రాష్ట్రంలోని అనేక ప్రాథమిక పాఠశాలల భవనాలు శిథిలావస్థలో ఉన్నప్పటికి వాటి పునః నిర్మాణానికి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

రాష్ట్రంలోని అనేక ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు విడివిడిగా మరుగు దొడ్డి సౌకర్యాన్ని కల్పించలేకపోయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

రాష్ట్రంలోని అనేక ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు మరుగు దొడ్ల సౌకర్యాన్ని కలిపించనందుకు నిరసనగా.

Smt. D.K. Aruna:- Sir, I move:

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

రాష్ట్రంలోని అనేక ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు తగిన విధంగా ఉపాధ్యాయులను నియమించనందుకు నిరసనగా.

Dr. K. Laxman:- Sir, I move:

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలలో మరుగుదొడ్ల నిర్మాణం కోసం తగినంత నిధుల కేటాయింపు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

ముషీరాబాద్‌లోని ప్రభుత్వ పాఠశాలలో కవాడిగూడ, శ్రీరాంనగర్ బస్తీలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు అవసరమైన గదులు నిర్మాణానికి సరిపోవు నిధుల కేటాయింపు లేనందువల్ల.

Sri R. Ravindra Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

రాష్ట్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలల భవనాలు పూర్తిగా అస్తవ్యస్తంగా వున్న, రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి మరమత్తులు చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా చెప్పిన కేజీ టు పీ జి ఉచిత విద్య పథకంకు ఈ బడ్జెట్‌లో తగిన ప్రాధాన్యత ఇవ్వనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Sir, I move:

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

డి. ఎస్.సి.లలో పనిచేస్తున్న ఉద్యోగులను తొలగించారు. వారిని యదావిధిగా కొనసాగించాలని కోరుతూ.

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు 3 నెలల బకాయిలు యివ్వాలని, గౌరవ వేతనం కాకుండా కనీస వేతనం యివ్వాలని, గుడ్డుకు అదనపు బడ్జెట్ కేటాయించాలని, గుర్తింపు కార్డులివ్వాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

మోడల్ స్కూల్స్ నుందు 15 కి.మీ.ల దూరం వున్న గ్రామాల విద్యార్థినిలకు వసతి కల్పిస్తామని అమలు చేయకపోవడం, సిబ్బంది కొరత, కంప్యూటర్ ల్యాబ్స్, లైబ్రరీ, నీటి వసతి లేమి, హాస్టల్ వసతి ఏర్పాటు చేయకపోవటం, బస్సు సౌకర్యం లేకపోవటం, మధ్యాహ్నభోజన సరఫరా సక్రమంగా చేయకపోవడం, యునిఫారం, నిర్వహణ చేయకపోవడం వంటి సమస్యలు పరిష్కరించని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ వెంటనే రూపొందించి పదోన్నతులు చేపట్టాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో డి. ఎస్సి. వేయకపోవడంవల్ల విద్యార్థులు తమ చదువులు నష్టపోతున్నారని అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి తెచ్చినా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో పండితులు, పి. ఇ.టి.ల పోస్టులను వెంటనే అప్ గ్రేడ్ చేయాలనీ కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో పి. ఇ. టి. ల నియామకం జరిపి విద్యార్థులను క్రీడలలో ఉత్సాహంగా వున్న విద్యార్థులను ప్రోత్సహించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో ఎయిడెడ్ ఉపాధ్యాయులకు 010 పద్దు క్రింద వేతనాలిస్తూ, హెల్త్ కార్డులు యివ్వాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలని, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్లుగా, డైట్ లెక్చరర్లుగా, ఉపవిద్యాధికారులుగా పదోన్నతులు కల్పించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాహక్కు చట్టాన్ని అమలు పర్చాలని, కనీస వసతులు కల్పించి పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా పెట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నా నిర్లక్ష్యం చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు/కళాశాలల్లో పనిచేస్తున్న తాత్కాలిక ఉపాధ్యాయ/అధ్యాపకులకు ఉద్యోగ భద్రత, వేతన పెంపుదల చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

రేషనలైజేషన్ పేరుతో పాఠశాలలను రద్దు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేయాలని కోరుతున్నా ప్రభుత్వం తిరోగమనం ఆలోచిస్తున్న వైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో నారాయణ, శ్రీచైతన్య లాంటి కార్పొరేట్ విద్యాసంస్థల విద్యావ్యాపారాన్ని అరికట్టేందుకు చర్యలు చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

10వ తరగతి మూల్యాంకనంలో ఎస్.జి.టి.లను స్పెషల్ అసిస్టెంట్ అని డి. ఇ. ఓ.లు ఆర్డర్స్ పంపడం వల్ల హరాస్‌మెంట్‌కు

గురౌతున్నారని, మీరు నిర్వహించే బాధ్యతల ప్రకారమే స్క్రూటనైజర్ అని ఆర్డర్స్ పంపడంవల్ల సమాన హోదాతో యిబ్బందులు లేకుండా బాధ్యతులు నిర్వహించడానికి అవకాశం కల్పించని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

ఆదర్శ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సర్వీసు రూల్స్ ఏర్పాటు చేయాలని, పెన్షన్ సదుపాయం కల్పించాలని, హెల్త్ కార్డులు యివ్వాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు మెస్ ఛార్జీలు, (2000) రెండువేల రూపాయలు పెంచమని, డిగ్రీ, పి.జి. చదవి విద్యార్థులకు (3000) మూడువేల రూపాయలు పెంచమని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసినా పట్టించుకోని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గంలోని వెంకటాపురం మండల కేంద్రంలోని – ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయమని ప్రభుత్వానికి, ఉన్నత విద్యా శాఖకు విజ్ఞప్తి చేసినాను. కళాశాల మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గంలోని వాజేడు మండలం, పేరూరు గ్రామంలో గిరిజన ఆశ్రమ పాఠశాల హై స్కూలు నుండి రోడ్డు బాగా గోతులతో నడవటానికి యిబ్బందిగా వుంది. ఆ రోడ్డు నిర్మాణం గొడ్డి నాగేశ్వరరావు యింటిమీదుగా, అల్లె వెంకట నరసయ్య మీదుగా ఆర్ అండ్ బి తారురోడ్డు వరకు నిర్మాణం చేయమని పంచాయతి రాజ్ శాఖ అధికారులకు చెప్పినప్పటికి నిధులు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.9054,49,54,000/- for School Education Rs. 100/-

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కావాలంటే ప్రధానంగా విద్యారంగంపై దృష్టిసారించాలని చెప్పి, బడ్జెట్‌లో కేవలం 9.69 శాతం మాత్రమే కేటాయించి, ఫీజు రీ – ఇంబర్స్‌మెంట్, కేజీ టు పి.జి. మరియు ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు మొదలగు వసతులను విస్మరించుతున్న వైఖరికి నిరసనగా.

DEMAND NO. XIII - HIGHER EDUCATION

Smt. D.K. Aruna:- Sir, I move:

To reduce the allotment of Rs.1652,39,60,000/- for Higher Education Rs. 100/-

కాంట్రాక్టు లెక్చరర్ల సర్వీసులను క్రమబద్ధీకరించేందుకు చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1652,39,60,000/- for Higher Education Rs. 100/-

ఉన్నత పాఠశాలల్లో పనిచేసే బాషా పండితులకు వారి వారి సీనియారిటీ ప్రకారం పదోన్నతిని కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1652,39,60,000/- for Higher Education Rs. 100/-

రాష్ట్రంలో అధిక ఫీజులను వసులు చేస్తున్న ప్రైవేటు కాలేజీల ఆగడాలను నియంత్రించలేకపోయినందుకు నిరసనగా.

Dr. K. Laxman:- Sir, I move:

To reduce the allotment of Rs.1652,39,60,000/- for Higher Education Rs. 100/-

బాచుపల్లిలో నిర్మాణంలో ఉన్న తెలుగు విశ్వవిద్యాలయ పనులు పూర్తిచేయడానికి నిధులు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1652,39,60,000/- for Higher Education Rs. 100/-

పాలమూరు, శాతవాహన, మహాత్మా గాంధి విశ్వవిద్యాలయాల భవనాల నిర్మాణాలకు నిధులు కేటాయించనందుకు నిరసనగా.

Sri R. Ravindra Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.1652,39,60,000/- for Higher Education Rs. 100/-

కె.జి. నుండి పి.జి. వరకు ఉచిత విద్య హామీ అమలులో ఇంతవరకు విధివిధానాలను నిర్ణయించనందులకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Sir, I move:

To reduce the allotment of Rs.1652,39,60,000/- for Higher Education Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీలలో టీచింగ్, నాన్ టీచింగ్ ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, తగిన బడ్జెట్ కేటాయించాలని, సైన్స్ విద్యార్థుల మాదిరిగా సోషల్, సైన్స్ స్కాలర్స్‌కు కూడా ఫెలోషిప్స్ పెంచాలని, మెస్ చార్జీలను ప్రభుత్వమే భరించాలని సెల్ఫ్ ఫైనాన్స్ పేమెంట్ సీట్లను కన్వీనర్ కోటాలో కలపాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1652,39,60,000/- for Higher Education Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో యూనివర్సిటీలు లేని జిల్లాల్లో ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1652,39,60,000/- for Higher Education Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గ కేంద్రంలో గిరిజన ఆడపిల్లకు ప్రత్యేక డిగ్రీ కాలేజి ప్రస్తుతం ఉన్న జూనియర్ కాలేజిని అప్‌గ్రేడ్ చేసి డిగ్రీ కాలేజి ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని గిరిజన సంక్షేమ శాఖను కోరినప్పటికీ కాలేజి ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1652,39,60,000/- for Higher Education Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గంలో భద్రాచలం పట్నంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, ఆడపిల్లలు చాల యిబ్బంది పడుతున్నారు. ప్రత్యేక డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసినప్పటికీ పట్టించుకోని దానికి నిరసనగా.

DEMAND NO. XIV - TECHNICAL EDUCATION

Smt. D.K. Aruna:- Sir, I move:

To reduce the allotment of Rs.509,22,81,000/- for Technical Education Rs. 100/-

రాష్ట్రంలో వృత్తి విద్యా కోర్సులను విస్తృత స్థాయిలో ప్రవేశ పెట్టనందుకు నిరసనగా.

DEMAND NO. XV - SPORTS AND YOUTH SERVICES

Sri Puvvada Ajay Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.126,82,21,000/- for Sports and Youth Services Rs. 100/-

మండల కేంద్రాలలో మిని స్టేడియాల నిర్మాణానికి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.126,82,21,000/- for Sports and Youth Services Rs. 100/-

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజేతలైన క్రీడాకారులకు ఇచ్చే నగదు పురస్కారాన్ని ఒకటి రెండు క్రీడాకారులకు, క్రీడలకు మాత్రమే పరిమితం చేసినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.126,82,21,000/- for Sports and Youth Services Rs. 100/-

గ్రామీణ క్రీడల అభివృద్ధికి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Sir, I move:

To reduce the allotment of Rs.126,82,21,000/- for Sports and Youth Services Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో యూత్, కల్చరల్ పాలసీని ఏర్పాటు చేసి, ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలని కోరుతూ.

To reduce the allotment of Rs.126,82,21,000/- for Sports and Youth Services Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు జీవన భృతి, ఉపాధి కల్పించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.126,82,21,000/- for Sports and Youth Services Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గంలో చర్లమండల కేంద్రంలో క్రీడామైదానం ఏర్పాటు కావాలని ప్రభుత్వానికి, క్రీడాశాఖాధికారులకు నిధులు మంజూరు చేయమని కోరినా పట్టించుకోని దానికి నిరసనగా.

DEMAND NO. XVI - MEDICAL AND HEALTH

Sri Puvvada Ajay Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

రాష్ట్రంలో స్వైన్‌ఫ్లూ వ్యాప్తిని అరికట్టడంలో విఫలం అయినందుకు నిరసనగా.

Sri C. Ram Mohan Reddy:- Sir, I move:

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

స్వైన్ ఫ్లూ కారణంగా మరణించిన వారి కుటుంబాలకు పరిహారాన్ని చెల్లించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

స్వైన్ ఫ్లూ నివారణ కేంద్రాలను రాష్ట్రంలో విస్తృత స్థాయిలో ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

హైద్రాబాదులోని పలు ప్రభుత్వ ఆసుపత్రులలో తగినన్ని సి.టి. స్కాన్ మిషన్‌లను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

ఇటీవల ప్రభుత్వం కొనుగోలు చేసిన అంబులెన్సుల కొనుగోలు వ్యవహారంలో అక్రమాలు చోటుచేసుకున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

రాష్ట్రంలో అనేక ప్రాథమిక స్థాయి ఆసుపత్రులలో మౌలిక సదుపాయాల కొరతను అరికట్టేందుకు నిరసనగా.

Sri Puvvada Ajay Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

108 వాహనాల వినియోగంలో ఇటీవల తరచు కలుగుతున్న అంతరాయలను అరికట్టలేకపోతున్నందుకు నిరసనగా.

Smt. D.K. Aruna:- Sir, I move:

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వవైద్యుల సేవలను పెంచే విధంగా చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri R. Ravindra Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

ఔషధ ప్రయోగాల పేరుతో మానవులపై మందుల ప్రయోగాలు జరుపుతున్న ఔషధ/ఫార్మా కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవడంలో విఫలమైన ప్రభుత్వ విధానాలకు నిరసనగా.

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

రాష్ట్ర వ్యాపితంగా అన్ని ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాలలకు అవసరమైన సిబ్బందిని, వైద్యులకు మౌలిక సదుపాయాలను కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

రాష్ట్ర వ్యాపితంగా అన్ని మండల కేంద్రాలలో 100 పడకల వైద్యశాలల ఏర్పాటు పై విధాన ప్రకటన చేయనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో స్వైన్ ఫ్లూ బారిన పడి మృతి చెందిన పేదకుటుంబాలకు ప్రభుత్వం నుండి వారికి ఎటువంటి ఆర్థిక సహాయం చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

హైదరాబాదులో అతి పెద్ద ఆసుపత్రి ఐన గాంధీలో ఆరోగ్యశ్రీలో అవకతవకలను నియంత్రించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

హైదరాబాద్ నగరంలోని పురాతన, ప్రసిద్ధి చెందిన ఉస్మానియా జనరల్ హాస్పిటల్ నందు రోగాలకు మెరుగైన వైద్యం అందించని వైద్యులపై ఎలాంటి చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమికవైద్యశాలల యందు సరైన వైద్య పరికరాలు లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

తెలంగాణలో 104, 108 సంచార వైద్యానికి సరైన నిధులు, వైద్యులు, సిబ్బందిని కేటాయించకపోవడానికై తగు సహాయం చేయనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Sir, I move:

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

వైద్య విధాన పరిషత్తులో పనిచేస్తున్న ఉద్యోగులకు హెల్త్‌కార్డులు యివ్వాలని కోరుతూ.

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రైవేటు ఆస్పత్రులు కాకుండా ప్రభుత్వ ఆస్పత్రులకే పరిమితం చేయడం ద్వారా వృథా అవుతున్న డబ్బును సద్వినియోగం చేయడం, ప్రభుత్వ ఆస్పత్రులలో వసతులు మెరుగుపరచి, వ్యాపార ధోరణి కాకుండా, సామాజిక బాధ్యతగా భావించాలని కోరుతూ.

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

వైద్య రంగంలో 11 వేల పోస్టులు ఖాళీగా వున్నాయని డిక్లేర్ చేసినందుకు, ప్రజారోగ్యానికి ప్రభుత్వం వెంటనే ప్రాధాన్యతనిచ్చి ఇట్టి పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ.

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

108 సేవలను పటిష్టపరచాలని, తొలగించిన వారిని తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, 108 సేవలను ప్రభుత్వమే నిర్వహించాలని కోరుతూ.

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటి, టి.బి. సొసైటీలలో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ.

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

ఉస్మానియా, గాంధీ ఆస్పత్రుల్లో లిఫ్టులు సక్రమంగా పనిచేయకపోవడంవల్ల రోగులు చాలా యిబ్బందులు పడుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

ఉస్మానియా, గాంధీ జనరల్ హాస్పిటల్స్‌లో ఎం. ఆర్. ఐ., సి.టి. స్కానింగ్ యంత్రాలు సక్రమంగా పనిచేయకపోవడంవల్ల ప్రైవేటు ఆస్పత్రులకు రోగులను పంపడం, ఇట్టి పరీక్షలకు అపాయింట్మెంట్ నెలల తరబడి ఇవ్వడంతో రోగులు చాలాయిబ్బందులకు గురౌతున్న దానికి నిరసనగా.

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

ఉద్యోగులకు అన్ని ఆస్పత్రులలో ఓ.పి.తో సహా పరీక్షల నిర్వాహణ, ఇన్‌పేషెంటుగా ఉచిత వైద్యం పొందేందుకు తగు ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతున్నా నిర్దిష్ట చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏరియా, జిల్లా ఆస్పత్రులను బలోపేతం చేస్తూ ప్రజానీకానికి కనీస నాణ్యమైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నా పట్టించుకోకుండా జిల్లాకొక సూపర్ స్పెషాలిటి ఆస్పత్రి అని ఎండమావుల ప్రకటనలకు నిరసనగా.

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Medical and Health Rs. 100/-

ఉస్మానియా, గాంధీ జనరల్ హాస్పిటల్స్‌లో కనీస వసతులు, శానిటేషన్ దుర్గంధం, సిబ్బంది నియామకం వంటి సమస్యలు పరిష్కరించకుండా రోగులను యిబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Rural Development Rs. 100/-

104 సర్వీసులను మెరుగుపర్చాలని, ఎఫ్.డి. హెచ్.ఎస్.లో పనిచేస్తున్న వారికి వేతనాలు పెంచాలని, పదోన్నతులు కల్పించాలని కోరుతూ.

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Rural Development Rs. 100/-

2000 సంవత్సరం నుండి అర్బన్ హెల్త్ సెంటర్లలో పనిచేస్తున్న ఉద్యోగులను కొనసాగించాలని, వేతన బకాయిలను చెల్లించాలని, రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ.

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Rural Development Rs. 100/-

ఎన్.ఆర్.హెచ్. ఎం.లో పనిచేస్తున్న ఎ.ఎన్.ఎం.-2ల వేతనాలు పెంచాలని, రెగ్యులరైజ్‌చేయాలని కోరుతూ.

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Rural Development Rs. 100/-

నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) పంజాగుట్ట యందు సంవత్సరాల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులను, పారామెడికల్ సిబ్బంది రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తూ తక్కువ వేతనాలు పొందుతున్నారు. వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేస్తూ ఖాళీ పోస్టులలో భర్తీ చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Rural Development Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం 20 వేలకకొక పి.హెచ్.సి.లున్నాయి. దీనికి 10 లకు ఒక పి.హెచ్.సి.గా రెట్టింపు చేయాలని, ప్రజలకు వైద్యం అందుబాటులోకి తేవాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Rural Development Rs. 100/-

గిరిజన, ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో సీజనల్ జబ్బులతో వేల సంఖ్యలో గిరిజనులు మరణిస్తున్నారు. వారి మరణాల నివారణకు సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతూ.

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Rural Development Rs. 100/-

వైద్య రంగానికి బడ్జెట్‌ఈ సంవత్సరం (2015-16) 4 శాతం మాత్రమే నిధులు కేటాయించారు. కనీసం 10 శాతమైన నిధులు కేటాయించాలని కోరుతూ.

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Rural Development Rs. 100/-

తెలంగాణా రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాల్లో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Rural Development Rs. 100/-

పి.ఎచ్.సి.లలో పాముకాటు మందు అందుబాటులో పెట్టకుండా, బాధితులు ప్రాణాలు కోల్పోతున్న ప్రభుత్వం పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Rural Development Rs. 100/-

హైదరాబాదులోని చెస్ట్ ఆస్పత్రిని వికారాబాద్, అనంతగిరికి తరలించాలనే ఉత్తర్వులను విరమించుకోవాలనికోరుతూ.

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Rural Development Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గంలో చర్ల మండలంలో (1) సత్యనారాయణ పురం పి.హెచ్.సి. హాస్పటల్ మీదుగా (2) పెద్దిపల్లి, (3) ఉమ్మిడివరం, (4) లింగాల, (5) కొత్తగట్ల, (6) కలివేరు ఆర్ అండ్ బి రోడ్డు వరకు – రోడ్డులేకనడుమటానికి ప్రజలు చాలా యిబ్బంది పడుతున్నారు. నిధులు మంజూరి చేయమని పంచాయతీరాజ్‌శాఖ అధికారులకు కోరినప్పటికీ నిధులు మంజూరి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.4931,54,75,000/- for Rural Development Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గంలో వెంకటాపురం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల హాస్పటల్ అభివృద్ధిగా – వైద్య శాఖా అధికారులకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా పట్టించుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XX - LABOUR AND EMPLOYMENT

Sri C. Vamshi Chand Reddy:- Sir, I move:

To reduce the allotment of Rs.450,56,83,000/- for Labour and Employment Rs. 100/-

అసంఘటిత రంగంలోని అనేక మంది కార్మికులకు కనీస వేతనాలు చెల్లింపును అమలుపరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.450,56,83,000/- for Labour and Employment Rs. 100/-

నిర్మాణ రంగములోని కార్మికుల ప్రమాద నష్టపరిహార మొత్తాన్ని పెంపుదల చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.450,56,83,000/- for Labour and Employment Rs. 100/-

అర్హులైన వారికి నిరుద్యోగ భృతి చెల్లింపుకు చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri R. Ravindra Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.450,56,83,000/- for Labour and Employment Rs. 100/-

మెదక్ జిల్లాలో ఒక కూలీ తన చంటి పిల్లకు పాలు ఇవ్వడానికి కాంట్రాక్టర్ నిరాకరించడంవలన చంటిపిల్ల మృతి చెందినప్పుడు, బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.450,56,83,000/- for Labour and Employment Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగులకు మొత్తం ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న వారికి ఒకటో తేదీనే వేతనాలు చెల్లించలేనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.450,56,83,000/- for Labour and Employment Rs. 100/-

భుక్తి కోసం సొంత గ్రామాలనుండే వలసలు వెళ్ళిన వలస కార్మికుల సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపట్టడంలో విఫలమైన ప్రభుత్వ విధానాలకు నిరసనగా.

To reduce the allotment of Rs.450,56,83,000/- for Labour and Employment Rs. 100/-

జీవనోపాధికి గల్ఫ్ వంటి ఇతర దేశాలకు వలస వెళ్ళిన కార్మికుల సంక్షేమార్థం తగు చర్యలు చేపట్టనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.450,56,83,000/- for Labour and Employment Rs. 100/-

రాష్ట్ర వ్యాపితంగా అన్ని ప్రభుత్వ శాఖల లోని బ్యాక్‌లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.450,56,83,000/- for Labour and Employment Rs. 100/-

ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న సిబ్బందికి కనీస వేతన చట్టం అమలుపరచాలని కోరుతూ.

To reduce the allotment of Rs.450,56,83,000/- for Labour and Employment Rs. 100/-

వివిధ రంగాలలో కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించి వారికి ఉపాధి భద్రత కల్పించనందుకు.

To reduce the allotment of Rs.450,56,83,000/- for Labour and Employment Rs. 100/-

దీర్ఘకాలికంగా అన్ని రంగాలలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిన పనిచేస్తున్న సిబ్బందికి ఉపాధి హామీ కల్పించి, కనీస వేతన చట్టం అమలుపరిచి, వారి వారి సర్వీసులను క్రమబద్ధీకరించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.450,56,83,000/- for Labour and Employment Rs. 100/-

కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతిన పనిచేస్తున్నవారి తల్లిదండ్రులు ఆసరా పెన్షన్ పొందడానికి అనర్హులుగా ప్రభుత్వం ప్రకటించడానికి నిరసనగా.

To reduce the allotment of Rs.450,56,83,000/- for Labour and Employment Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి కోసం శిక్షణ కోసం కొత్త శిక్షణా కేంద్రాలను నెలకొల్పనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.450,56,83,000/- for Labour and Employment Rs. 100/-

మన రాష్ట్రంలో నుండి బాల కార్మికులు తరలింపు కొన్నేళ్ళుగా సాగుతూనే వుంది. వారిని వెంటనే విముక్తి చేసి తిరిగి వారి స్వస్థలాలకు పంపించడంలో విఫలమైన ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ.

Sri Sunnam Rajaiah:- Sir, I move:

To reduce the allotment of Rs.450,56,83,000/- for Labour and Employment Rs. 100/-

రాష్ట్రంలో బాలకార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు చిత్తశుద్ధితో వ్యవహరించలేకపోవడానికి నిరసనగా.

To reduce the allotment of Rs.450,56,83,000/- for Labour and Employment Rs. 100/-

బీడీ కార్మికులకు ప్రకటించిన వెయ్యి రూపాయలు ఎలాంటి షరతులు లేకుండా యివ్వాలని, జి.వో. 82ను రద్దు చేసి, 41 జి.వో.ను అమలు చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.450,56,83,000/- for Labour and Employment Rs. 100/-

బీడీ కార్మికుల బడ్జెట్‌లో సరైన నిధులు కేటాయించకుండా జీవనభృతిని దెబ్బతీసిన వైఖరికి, వయోపరిమితి 58లోపు వారికి, అభయహస్తం పొందుతున్న వారికి పెన్షన్ యివ్వకుండా విస్మరిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.450,56,83,000/- for Labour and Employment Rs. 100/-

తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు కంపెనీలు, లిమిటెడ్ కంపెనీలు, కాంట్రాక్టు ఏజెన్సీలలో పనిచేస్తున్న కార్మిక హక్కుల కనీస వేతనాలు, చట్టపరమైన హక్కులు అమలు చేయకున్నా కార్మిక శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా యాజమాన్యానికి పరోక్షంగా సహకరిస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా.

## DEMAND NO. XXVI - ADMINISTRATION OF RELIGIOUS ENDOWMENTS

Dr. T. Ram Mohan Reddy:- Sir, I move:

To reduce the allotment of Rs.37,12,21,000/- for Administration of Religious Endowments Rs.100/-

అన్యాక్రాంతం అవుతున్న వివిధ దేవాలయాల భూములను పరిరక్షింపలేకపోతున్నందుకు నిరసనగా.

Sri S.A. Sampath Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.37,12,21,000/- for Administration of Religious Endowments Rs.100/-

రాష్ట్రంలో జీర్ణావస్థలో ఉన్న అనేక పురాతన దేవాయాల జీవనోద్ధరణకు చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.37,12,21,000/- for Administration of Religious Endowments Rs.100/-

చిన్న దేవాలయాలలో దూప, దీప, నైవేద్య కార్యక్రమాలకు అధిక మొత్తంలో నిధులను కేటాయించనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Sir, I move:

To reduce the allotment of Rs.37,12,21,000/- for Administration of Religious Endowments Rs.100/-

నిజాం ఛారిటబుల్ ట్రస్టు ద్వారా నిర్వహిస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నిర్వీర్యం చేస్తున్న యాజమాన్యం వైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs.37,12,21,000/- for Administration of Religious Endowments Rs.100/-

నిజాం ఛారిటబుల్ ట్రస్టు ఆస్తులను దుర్వినియోగపరుస్తూ, పదవీ విరమణ చేసినవారికి ఎలాంటి చెల్లింపులు యివ్వకుండా, ఖచ్చితమైన లెక్కలు చూపడం లేదు. దీనిపై ఎ.జి. కార్యాలయం వారితో సమగ్ర ఆడిట్ విచారణ జరిపించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

## DEMAND NO. XXIX - FOREST, SCIENCE, TECHNOLOGY AND ENVIRONMENT

Sri S.A. Sampath Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.553,70,30,000/- for Forest, Science, Technology and Environment Rs.100/-

రాష్ట్రంలో అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు తగిన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Ch. Vamshi Chand Reddy:- Sir, I move:

To reduce the allotment of Rs.553,70,30,000/- for Forest, Science, Technology and Environment Rs.100/-

అడవులలో కలప అక్రమ నరికివేత సంఘటనలను నియంత్రించలేకపోతున్నందుకు నిరసనగా.

Smt. N. Padmavathi:- Sir, I move:

To reduce the allotment of Rs.553,70,30,000/- for Forest, Science, Technology and Environment Rs.100/-

పారిశ్రామిక వ్యర్థాల కారణంగా కాలుష్యానికి గురవుతున్న నదీ జలాలను పరిరక్షించే చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Sir, I move:

To reduce the allotment of Rs.553,70,30,000/- for Forest, Science, Technology and Environment Rs.100/-

గిరిజనులు 20-30 సంవత్సరాలనుండి అటవీ పోడు భూములను అటవీ హక్కుల చట్టప్రకారం సాగు చేసుకుంటున్నారు. ప్రభుత్వం హరిత హారం పేరుతో పోడు సాగు దారులపై దాడులు, దౌర్జన్యాలు, కేసులు పెట్టి జైళ్ళపాలు చేస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs.553,70,30,000/- for Forest, Science, Technology and Environment Rs.100/-

అటవీ హక్కుల చట్టాన్ని ప్రభుత్వమే అమలు చేయకుండా అపహాస్యం పాలు చేస్తూ గిరిజనులను యిబ్బందులకు గురిచేస్తూ దోషిగా నిలబడుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.553,70,30,000/- for Forest, Science, Technology and Environment Rs.100/-

భద్రాచలం నియోజకవర్గంలో భద్రాచలం దుమ్ముగూడెం, చర్ల, వాజేడు మరియు వెంకటాపురం మండలాల్లోని ప్రజలు తునీకాకు బోనస్ అందక ఏప్పుడు వస్తాయో తెలియక ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, తక్షణమే బోనస్ మంజూరు చేయాలని ఫారెస్ట్ అధికారులకు విన్నవించినప్పటికి బోనస్ మంజూరి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.553,70,30,000/- for Forest, Science, Technology and Environment Rs.100/-

భద్రాచలం నియోజకవర్గంలో భద్రాచలం మండలం, దుమ్ముగూడెం (మం), చర్ల (మం), మరియు వాజేడు మండలాల్లోని గిరిజనులపై ఫారెస్ట్ అధికారులు అన్యాయంగా పెట్టిన కేసులను ఏత్తివేయాలని ఫారెస్ట్ అధికారులకు మరియు పోలీస్ అధికారులకు విన్నవించినప్పటికి ఏత్తివేయని కారణంగా, నిరసన తెలుపుతూ.

To reduce the allotment of Rs.553,70,30,000/- for Forest, Science, Technology and Environment Rs.100/-

భద్రాచలం నియోజకవర్గంలోని భద్రాచలం దుమ్ముగూడెం, చర్ల, వాజేడు మరియు వెంకటాపురం మండలాల్లోని గిరిజనులు సాగుచేస్తున్న పోడు భూములకు తక్షణమే పట్టాలు పంపిణీ చేయాలని ఫారెస్ట్ అధికారులకు విన్నవించినప్పటికి, పంపిణీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.553,70,30,000/- for Forest, Science, Technology and Environment Rs.100/-

భద్రాచలం నియోజకవర్గంలో భద్రాచలం, చర్ల, వాజేడు, దుమ్ముగూడెం మరియు వెంకటాపురం మండలాల్లోని ప్రజలు సాగు చేస్తున్న పోడు భూములకు ఫారెస్ట్ అధికారులు అక్రమంగా, అన్యాయంగా కేసులు పెట్టి నిర్భందిస్తున్నారని, అలాంటి నిర్భందాలను ఆపాలని తాముపై స్థాయి ఫారెస్ట్ అధికారులకు విన్నవించినప్పటికి నిర్భందాలు ఆపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.553,70,30,000/- for Forest, Science, Technology and Environment Rs.100/-

భద్రాచలం నియోజకవర్గంలో దుమ్ముగూడెం, చర్ల, వాజేడు మరియు వెంకటాపురం మండలాల్లోని ప్రజలు తాము ఎప్పటినుంచో సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలివ్వలేదని, తాము చాలా సార్లు పట్టాల గురించి ఆందోళన చేశామని అయినప్పటికి తమ పట్టాలు అధికారులు పంపిణీ చేయలేదని, దానికి చాలాసార్లు అధికారులకు విన్నవించినప్పటికి మంజూరీ చేయనందుకు నిరసనగా.

## DEMAND NO. XXXVI - INDUSTRIES AND COMMERCE

Sri P. Kista Reddy:- Sir, I move:

To reduce the allotment of Rs.973,73,83,000/- for Industries and Commerce Rs.100/-

Regarding not able to establish the Industries in the State.

Sri Puvvada Ajay Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.973,73,83,000/- for Industries and Commerce Rs.100/-

Regarding the Government failure in the establishment of Industries and also failed to generate employment to the Un-employed youths.

Sri Bhatti Vikramarka Mallu:- Sir, I move:

To reduce the allotment of Rs.973,73,83,000/- for Industries and Commerce Rs.100/-

Regarding failure of the Government to provide minimum support price to the farmers of Sugar Cane.

To reduce the allotment of Rs.973,73,83,000/- for Industries and Commerce Rs.100/-

Regarding failure of the Government to take over/re-opening of Sugar Factories in the State.

Smt. D.K. Aruna:- Sir, I move:

To reduce the allotment of Rs.973,73,83,000/- for Industries and Commerce Rs.100/-

Regarding failure of the Government for not taking proper measures in restoring the Sirpur Paper Mills in Adilabad District.

Sri P. Kista Reddy:- Sir, I move:

To reduce the allotment of Rs.973,73,83,000/- for Industries and Commerce Rs.100/-

Regarding non implementation of New Industrial Policy Passed recently by the TRS Government.

Dr. K. Laxman:- Sir, I move:

To reduce the allotment of Rs.973,73,83,000/- for Industries and Commerce Rs.100/-

GHMC పరిధిలో కాలుష్య పరిశ్రమలను తరలించడానికి నిధులు కేటాయించనందుకు నిరసనగా.

Sri R. Ravindra Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.973,73,83,000/- for Industries and Commerce Rs.100/-

నగరంలో ప్రసిద్ధి చెందిన హిందుస్థాన్ కేబుల్స్ సంస్థను ( కేంద్ర ప్రభుత్వరంగసంస్థ) ఆర్డినెన్సు ఫ్యాక్టరీలో విలీనం చేయాలని కేంద్రంపై ఒత్తిడి తేవడంలో విఫలమైన ప్రభుత్వ చర్యలకు నిరసనగా.

To reduce the allotment of Rs.973,73,83,000/- for Industries and Commerce Rs.100/-

సరైన కాలుష్య నివారణ, నియంత్రణా చర్యలు చేపట్టకుండా కాలుష్యాన్ని వ్యాప్తి చేస్తున్న పరిశ్రమలపై కఠినమైన చర్యలు చేపట్టనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.973,73,83,000/- for Industries and Commerce Rs.100/-

రాష్ట్రంలో ఫ్యాక్టరీల ద్వారా వాయు కాలుష్యం, జల కాలుష్యం నివారణ చర్యలను నివారించడంలో రాష్ట్రప్రభుత్వం విఫలమైనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Sir, I move:

To reduce the allotment of Rs.973,73,83,000/- for Industries and Commerce Rs.100/-

ఏడు దశాబ్దాల పాటు నిర్విరామంగా లాభాల్లో నడిచిన సిర్పూర్- కాగజ్‌నగర్ పేపర్ మిల్లును ఆధునికీకరణపేరుతో కోట్లాది రూపాయల రుణాలు తెచ్చి సొంత ఖాతాలకు మళ్ళించి, మిల్లు మూతకు కారణమైన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, సిబిఐ లేదా హైకోర్టు న్యాయమూర్తిచే విచారణ జరిపించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.973,73,83,000/- for Industries and Commerce Rs.100/-

సిర్పూర్, కాగజ్‌నగర్ పేపర్ మిల్లు పునరుద్ధరణకు బ్యాంకు ద్వారా రుణాలు మంజూరు చేయించి, ఉత్పత్తి వెంటనే ప్రారంభించి, పరిశ్రమ సమర్ధవంతంగా నిర్వహించుటకు ఐ. ఎ. ఎస్. అధికారి పర్యవేక్షణలో కార్మికుల బ్రతుకులకు శాశ్వత రక్షణ కల్పించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.973,73,83,000/- for Industries and Commerce Rs.100/-

ప్రభుత్వరంగసంస్థ అయిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ నందు పనిచేస్తున్న 20 వేల మంది కాంట్రాక్టు కార్మికులు 15 సంవత్సరాల నుండి పనిచేస్తున్నందున పర్మినెంట్ చేస్తామని యిచ్చిన హామీని అమలుపర్చాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.973,73,83,000/- for Industries and Commerce Rs.100/-

ప్రభుత్వ రంగసంస్థ అయిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ నందు శాండ్ బంకర్స్, ఓ.బి., డ్రైవర్స్, టార్పాలిన్, లోడింగ్ అన్‌లోడింగ్, కోల్ ట్రాన్సుపోర్టు, సేల్ పీకింగ్ సులభ్ తదితర కార్మికులకు సిఎంపి ఎఫ్, కనీస వేతనాల జి.ఓ. ను అమలు పర్చాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.973,73,83,000/- for Industries and Commerce Rs.100/-

ప్రభుత్వరంగసంస్థ అయిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ నందు పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు బోనస్ 8.33 శాతం అమలు చేయాలని, ప్రమాదంలో మరణించిన వారికి ఎక్స్‌గ్రేషియా

చెల్లించాలని, సులభ్ కాంప్లెక్స్‌లలో పనిచేస్తున్న వారికి వైద్య సౌకర్యం కల్పించాలని, స్కావెంజర్స్‌ను ప్రత్యేక కేటగిరి కింద గుర్తించి వేతనాలు చెల్లించాలని యితర చట్టపరమైన హక్కులు కల్పించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.973,73,83,000/- for Industries and Commerce Rs.100/-

సింగరేణి కాలరీస్‌లో 1997 వి. ఆర్. ఎస్. డిపెండెంట్లకు ఉద్యోగావకాశం కల్పించాలని కోరుతున్నా ఉమ్మడి రాష్ట్రంలో పట్టించుకోలేదు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మీ సమస్యను పరిష్కరిస్తామని చెప్పిన నేటి ప్రభుత్వం నేటికి ఉద్యోగాలు యివ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.973,73,83,000/- for Industries and Commerce Rs.100/-

హైదరాబాదు నగరం, చర్లపల్లి ప్రాంతంలో వున్న ఎం.జి.ఆర్.ఎం. మెడికల్ కంపెనీ యాజమాన్యం వేతనాలు పెంచాలని అడిగినందుకు కార్మికులకు ఎలాంటి ముందస్తు సమాచారం యివ్వకుండా కార్మికులపై కక్షగట్టి, కార్మిక చట్టాన్ని ప్రభుత్వ అధికారులను లెక్కచేయకుండా కంపెనీని మూసివేసి కార్మికులను రోడ్డున పడవేసి ఆర్థికంగా యిబ్బందులపాటు జేస్తున్నందుకు.

To reduce the allotment of Rs.973,73,83,000/- for Industries and Commerce Rs.100/-

వరంగల్ జిల్లా, కాగజ్‌నగర్ పేపర్ మిల్లును యాజమాన్యం వైఫల్యాలను కప్పిపుచ్చి, అంతర్జాతీయ "పేపర్" మిల్లులు సంక్షోభంలో వున్నాయనే నెపంతో మిల్లును మూసివేసినా, ప్రభుత్వం 4000 మంది కార్మికులు రోడ్డున పడ్డా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.973,73,83,000/- for Industries and Commerce Rs.100/-

హైదరాబాదు నగరంలోని లోయర్ ట్యాంక్ బండ్ వద్ద గల డి.బి.ఆర్. మిల్లు మూసివేసి, 1991 నుండి కార్మికులకు రావలసిన బకాయిలు యివ్వకుండా ఆర్థికంగా యిబ్బందులకు గురిచేస్తున్న యాజమాన్య వైఖరికి, సమస్య పరిష్కరించని ప్రభుత్వం తీరుకు నిరసనగా.

To reduce the allotment of Rs.973,73,83,000/- for Industries and Commerce Rs.100/-

రాష్ట్రంలో ఖాయిలా పడిన పరిశ్రమలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, తిరిగి వాటిని పునరుద్ధరించాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా, కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని చెప్పున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs.973,73,83,000/- for Industries and Commerce Rs.100/-

చేనేత కార్మికుల రిజర్వేషన్ చట్ట ప్రకారం 11 రకాల వస్త్రాలను మగ్గాలపైనే తయారు చేయాలనే విధానాన్ని అమలు చేయాలని, కనీస వేతన చట్టాన్ని సవరించి వేతనాలు పెంచాలని, కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆత్మహత్యలు నివారించాలని, ప్రభుత్వ రంగ శాఖలలో చేనేత వస్త్రాలనే వాడాలనే నిబంధనను పాటించాలని తదితర సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

DEMAND NO. XXXVII - TOURISM, ART AND CULTURE

Sri Ch. Vamshi Chand Reddy:- Sir, I move:

To reduce the allotment of Rs.217,22,77,000/- for Tourism, Art and Culture Rs.100/-

గ్రామీణ ప్రాంతాలలోని పర్యాటక ప్రదేశాలను టూరిజం సందర్శనీయ స్థలాలుగా అభివృద్ధి చేయనందుకు నిరసనగా.

Sri S.A. Sampath Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.217,22,77,000/- for Tourism, Art and Culture Rs.100/-

ప్రభుత్వ ఉత్తర్వులను తెలుగు భాషలో వెలువరించలేక పోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.217,22,77,000/- for Tourism, Art and Culture Rs.100/-

అధికార భాష సంఘాన్ని ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

Sri R. Ravindra Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.217,22,77,000/- for Tourism, Art and Culture Rs.100/-

నల్లగొండ జిల్లాలోని దేవరకొండ నియోజక వర్గంలో వున్న పురాతన కాలంనాటి దేవరకొండ జిల్లాను పర్యాటక ప్రాంతంగా చేయనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Sir, I move:

To reduce the allotment of Rs.217,22,77,000/- for Tourism, Art and Culture Rs.100/-

రాష్ట్రంలో సాంస్కృతిక విధానం రూపొందించాలని, సాంప్రదాయ కళాకారులకు ఆధునిక శిక్షణ యిచ్చి ప్రోత్సహించాలని, ప్రభుత్వ పథకాల్లో ప్రచార బాధ్యతలు అప్పగించాలని, వృద్ధ కళాకారులకు పెన్షన్లు యివ్వాలని కోరుతూ.

DEMAND NO. XXXIX - INFORMATION TECHNOLOGY AND COMMUNICATIONS

Sri Ch. Vamshi Chand Reddy:- Sir, I move:

To reduce the allotment of Rs.134,11,60,000/- for Information Technology and Communications Rs.100/-

Wi-Fi మరియు ఇంటర్‌నెట్ వంటి సౌకర్యాలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరించే విధంగా చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Dr. K. Laxman:- Sir, I move:

To reduce the allotment of Rs.134,11,60,000/- for Information Technology and Communications Rs.100/-

వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, నల్గొండ పట్టణాలలో ద్వితీయ శ్రేణి నగరాల (Tier-II) క్రింద IT అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.134,11,60,000/- for Information Technology and Communications Rs.100/-

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ITIR (Information Technology Investment Region) పరిధిలో మౌలిక వసతులు కల్పించడానికి నిధులు కేటాయించనందుకు నిరసనగా.

DEMAND NO. II - GOVERNOR AND COUNCIL OF MINISTERS

Sri Sunnam Rajaiah:- Sir, I move:

To reduce the allotment of Rs.9,13,06,000/- for Governor and Council of Ministers Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ శాఖలు, సంస్థలు, యునివర్సిటీలు, కేంద్ర-రాష్ట్రపథకాల్లో కాంట్రాక్టు, టెంపరరీ, ఔట్, సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న వారి సర్వీసులను క్రమబద్ధీకరచాలని, ఇంతవరకు వారికి పి.ఆర్.సి. అమలు చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.9,13,06,000/- for Governor and Council of Ministers Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ శాఖలు, సంస్థలు, యునివర్సిటీలు, కేంద్ర-రాష్ట్ర పథకాల్లో కాంట్రాక్టు, టెంపరరీ, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఆరోగ్య భీమా, డి. ఎ. హెచ్. ఆర్. ఎ. సెలవులు యివ్వాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.9,13,06,000/- for Governor and Council of Ministers Rs.100/-

రాష్ట్రంలో వున్న సంక్షేమ హాస్టళ్ళన్నింటిని ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్ళుగా మార్పుచేసి విద్యా వసతి యితర నాణ్యమైన సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నా పట్టించుకోని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs.9,13,06,000/- for Governor and Council of Ministers Rs.100/-

సంక్షేమ హాస్టళ్ళలో కనీస వసతి సౌకర్యాలు, విద్యా, వైద్య పరమైన సౌకర్యాలు కల్పించకుండా విద్యార్థుల భవిష్యత్తును నిర్లక్ష్యం చేస్తూన్న ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs.9,13,06,000/- for Governor and Council of Ministers Rs.100/-

సంక్షేమ వసతి గృహాల్లో నాణ్యత పేరుతో సన్నబియ్యం సరఫరా చేస్తూ రేషన్ తగ్గించి యివ్వడం, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ పెంచకుండా విద్యార్థులను అర్థాకలికి గురిచేస్తున్న ప్రభుత్వ విధానినికి నిరసనగా.

To reduce the allotment of Rs.9,13,06,000/- for Governor and Council of Ministers Rs.100/-

ఉమ్మడి రాష్ట్రంలో సి ఎం ఆర్ ఎఫ్ నుండి ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తులు పెట్టుకున్న రోగులకు మరియు నిధులు మంజూరు చేస్తూ చెక్కులు విడుదల చేసిన అభ్యర్థులకు ఇంతవరకు ఆర్థిక సహాయం యివ్వకుండా తాత్సారం చేస్తూ అప్పులపాలై యిబ్బందులు కలిగిస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs.9,13,06,000/- for Governor and Council of Ministers Rs.100/-

రాష్ట్రంలో 3 లక్షల మంది కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, టెంపరరీ ఉద్యోగుల సర్వీసులను రెగ్యులరైజ్ చేస్తామని యిచ్చిన హామీని అమలుపరచనందుకు, పెరుగుతున్న వేతనాలకు అనుగుణంగా వారికి పి ఆర్ సి అమలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.9,13,06,000/- for Governor and Council of Ministers Rs.100/-

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధర్నాలు కాదు, దరఖాస్తులు పెట్టుకుంటే సమస్యలు పరిష్కారమౌతాయని ప్రజాస్వామ్య సూత్రాన్ని అపహాస్యం చేసే విధంగా మాట్లడటం, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెట్టుకున్న దరఖాస్తులు ప్రభుత్వ శాఖల్లో ఎలాంటి జవాబుదారి సమాధానం యివ్వకుండా విస్మరిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.9,13,06,000/- for Governor and Council of Ministers Rs.100/-

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాస్తు దోషాలను ఆధారంగా సచివాలయాన్ని ఎర్రగడ్డకు మార్చాలన్న నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమైనదని భావిస్తూ, ఉన్నత స్థానంలో వుండి అశాస్త్రీయ భావజాలాన్ని ప్రచారం చేయడం అనాగరిక చర్యగా భావిస్తూ.

To reduce the allotment of Rs.9,13,06,000/- for Governor and Council of Ministers Rs.100/-

భద్రాచలం నియోజకవర్గంలో ఆసరా పెన్షన్ నిరుపేదలందరికి వర్తించాలని, పేర్లతో సహా అధికారులకు విన్నవించినా పెన్షన్ మంజూరి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.9,13,06,000/- for Governor and Council of Ministers Rs.100/-

భద్రాచలం నియోజకవర్గంలో చర్లమండలంలో ఆర్. కొత్తగూడెం గ్రామానికి చెందిన బత్తుల వెంకటమ్మకు ఓల్డేజి పెన్షన్ (200) రూపాయలు వచ్చింది. ఆసరా పథకం వెయ్యి రూపాయలు మంజూరి చేయాలని అధికారులను, ఎమ్.డి.ఓ. గారికి చెప్పులు అరిగేటట్లు తిరిగి ప్రాధేయపడినా పెన్షన్ మంజూరి చేయనందుకు నిరసనగా.

DEMAND NO. III - ADMINISTRATION OF JUSTICE

Smt. D.K. Aruna:- Sir, I move:

To reduce the allotment of Rs.654,62,23,000/- for Administration of Justice Rs.100/-

హైకోర్టు విభజన జరిగేందుకు ఎటువంటి చర్యలను ప్రతిపాదించనందుకు నిరసనగా.

Dr. K. Laxman:- Sir, I move:

To reduce the allotment of Rs.654,62,23,000/- for Administration of Justice Rs.100/-

వివిధ జిల్లాలలో అద్దె భవనాలలో కొనసాగుతున్న న్యాయస్థానాలు (కోర్టులు) భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించనందులకు నిరసనగా.

Sri R. Ravindra Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.654,62,23,000/- for Administration of Justice Rs.100/-

రాష్ట్ర విభజన పూర్తయి దాదాపు సంవత్సర కాలం గడుస్తున్న ఇప్పటివరకు హైకోర్టు విభజనకు ఎలాంటి చర్యలు కేంద్రప్రభుత్వం ద్వారా రాబట్టనందుకు నిరసనగా.

DEMAND NO. IV - GENERAL ADMINISTRATION AND ELECTION

Smt. D.K. Aruna:- Sir, I move:

To reduce the allotment of Rs.228,46,73,000/- for General Administration and Election Rs.100/-

కొత్త జిల్లాల ఏర్పాటుకు సంబంధించి ఎటువంటి చర్యలను ప్రతిపాదించనందుకు నిరసనగా.

Sri R. Ravindra Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.228,46,73,000/- for General Administration and Election Rs.100/-

ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో ప్రస్తుత వయోపరిమితిని పెంచాలని కోరుతూ.

To reduce the allotment of Rs.228,46,73,000/- for General Administration and Election Rs.100/-

ఆరోగ్యశ్రీ పథకాన్ని మెరుగుపరచి అన్ని వ్యాధులను ఆరోగ్యశ్రీ పథకం క్రింద చేర్చి చికిత్సలకు అనుమతులనివ్వాలని కోరుతూ.

To reduce the allotment of Rs.228,46,73,000/- for General Administration and Election Rs.100/-

నూతన తెలంగాణ రాష్ట్రంలోవున్న ఉద్యోగ ఖాళీలను ఇప్పటివరకు పూర్తి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.228,46,73,000/- for General Administration and Election Rs.100/-

ప్రత్యేక రాష్ట్రంలో మంజూరైన గౌరవ ముఖ్యమంత్రి సహాయనిధి నుండి లబ్ధిదారులకు ఈ ప్రభుత్వం ఇంతవరకు వారికి లబ్ధి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.228,46,73,000/- for General Administration and Election Rs.100/-

ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) పథకాన్ని సక్రమంగా అమలు పరచి అన్ని రుగ్మతులతో బాధపడుతున్నవారికి చేయూత నందించనందులకు నిరసనగా.

DEMAND NO. IX - FISCAL ADMINISTRATION, PLANNING, SURVEYS AND STATISTICS

Sri Sunnam Rajaiah:- Sir, I move:

To reduce the allotment of Rs.10136,73,55,000/- for Fiscal Administration, Planning, Surveys and Statistics Rs.100/-

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్రధాన రంగాలకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ ఉత్పత్తి రంగాన్ని విస్మరిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.10136,73,55,000/- for Fiscal Administration, Planning, Surveys and Statistics Rs.100/-

ఆసరా పథకంలో భార్యా, భర్తల్లో ఒకరికి, 65 నుండి 60కి వయోపరిమితి, అర్హత కలిగి స్లాబున్న ఇల్లు ఉండి హూందాగా కనిపిస్తే మానవీయ కోణం మరిచి ఆసరా పథకాన్ని అమలు చేయకుండా పేర్లు తొలగించే పద్ధతికి నిరసనగా.

To reduce the allotment of Rs.10136,73,55,000/- for Fiscal Administration, Planning, Surveys and Statistics Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న స్కీమ్డ్ వర్కర్లకు కనీస వేతనాలు యివ్వకుండా, ఆర్థికంగా అర్ధాకలితో యిబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా.

DEMAND NO. XIX - INFORMATION AND PUBLIC RELATIONS

Sri S.A. Sampath Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.166,17,54,000/- for Information and Public Relations Rs.100/-

ప్రభుత్వం విడుదల చేస్తున్న వివిధ ప్రచార ప్రకటనల కేటాయింపులో పారదర్శకతను పాటించనందుకు నిరసనగా.

Sri R. Ravindra Kumar:- Sir, I move:

To reduce the allotment of Rs.166,17,54,000/- for Information and Public Relations Rs.100/-

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టాన్ని అమలుపరచడంలో వైఫల్యం చెందినందుకు నిరసనగా.

(Pause)

The motion was negatived and the cut-motions were lose

## 2014-2015 సం.పు అనుబంధ వ్యయ అంచనాలు (ఆమోదించబడినది)

MR. SPEAKER: The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 5354,83,07,000/- for further expenditure in the year 2014-2015 as per the Heads of Demands shown in the Notice dated 24th March, 2015."

(Pause)

The motion was adopted and the Supplementary Estimates of Expenditure for 2014-15 were granted.

MR. SPEAKER: The House is adjourned to meet again at 4,00 P.M today.

(The House then adjourned at 1.56 P.M to meet again at 4.00 P.M on the same day.)

4.10 సా. (సభ తిరిగి 4-10నిమిషాలకు ప్రారంభమయినది)

(అధ్యక్షస్థానంలో గౌరవ సభాపతి గారు ఉన్నారు)

MR. SPEAKER : Please resume your seats. I request the Minister for Home to move the motion for taking into consideration the Warangal (Metropolitan Area) Police Bill, 2015.

## సభా కార్యక్రమము

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, ఒక నిమిషం ఉదయం ఒక ప్రశ్న వేసిన సందర్భంలో "లేదు", "ఉత్పన్నం కాదు" అని సమాధానం ఇచ్చేటటువంటి స్వల్ప ప్రశ్న. ఇంకా ఏమైనా ఉంటే పరిశీలనలో ఉన్నది అని చెప్పడం వరకే. కాని ప్రశ్నకు సంబంధించని విషయాలు ఎన్నో మాట్లాడటం అందులో సంబంధం లేని విషయాలు వచ్చినప్పుడు ఇటువైపు నుంచి మా సభ్యులు అడగడం జరిగింది. ఆ అడిగే సందర్భంలో అటు సమాధానం చెబుతున్నటువంటి మంత్రిగారు ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి, ఆయన మాట్లాడినటువంటి తీరు సభను అగౌరవ పరచే విధంగా ఉన్నటువంటి విషయం అందరూ గమనించాము. ఆ సందర్భాన్ని దృష్టిలో పెట్టుకుని మరొకసారి సభకు మరియు గౌరవ ముఖ్య మంత్రి గారికి వివరించాలనే ఉద్దేశంతో నేను విజ్ఞప్తి చేస్తున్నాను. సభలో ఇటువంటి పరిస్థితులు మరల రాకుండా ఉండటానికి కాని, లేక వచ్చినటువంటి పరిస్థితుల వాస్త, అవాస్తవాలను తెలుసుకోడానికి తగిన విధంగా సభ్యులు వ్యవహరించుటకు వీలుగా సభ అది అర్థం చేసుకుని ముందుకు సాగేందుకు వీలుగా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాను. ముఖ్యంగా సభ్యులు వాదోపవాదాలతో కొనసాగకుండా వెంటనే సభను వాయిదా వేసి వాస్తవాలను సభాపతి రికార్డులో చూసి తెలియచేయటానికి వీలుగా ముఖ్యమంత్రి గారు కూడా ఈ సభకు వస్తే హుందాగా ఉంటుందని నేను విజ్ఞప్తి చేశాను. దానిలో భాగంగా మీరు (గౌరవ సభాపతి) ఇన్‌ఫామ్ చేశారో, లేక సభ ద్వారా ఈ విన్నపాన్ని విన్నటువంటి ముఖ్యమంత్రి గారు సభకు వచ్చారు. వెంటనే ఈ సందర్భాన్ని అర్థం చేసుకుని పరిస్థితిని సరిచేయడానికి ముఖ్యమంత్రి గారు వచ్చినట్టుగా నేను భావిస్తూ వారికి అభినందనలు తెలియచేస్తున్నాను. దీన్ని ఎక్కువగా పొడిగించకుండా కొద్ది మాటలలో పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాను. నేను చెప్పినటువంటి సందర్భం ఏమిటంటే మరల సభ్యుడు వచ్చిన తరువాత గౌరవ మంత్రి గారు ఆ విషయాన్ని పూర్తి చేసే ప్రయత్నం చేయకపోగా మళ్లీ కూడా ఇటువైపు నుంచి మా సభ్యుడు చిన్నా రెడ్డి గారు మాట్లాడినటువంటి విషయాన్ని దృష్టిలో ఉంచుకుని దాని మీద నేను స్పందించి మాట్లాడటం సబబు కాదని తద్వారా సంబంధిత విషయంలో మా సభ్యునికి విజ్ఞత ఉంటే అతను తెలియ చేయాలని లేకపోతే అతని విజ్ఞతకే వదిలి పెట్టేస్తున్నాను అనే ఔదార్యం చూపించే విధంగా మాట్లాడాడు. ఆ సందర్భాన్ని నేను దృష్టిలో పెట్టుకున్నప్పుడు కేవలం మీ మంత్రి గారే కాదు, ఒకవేళ ఇటువైపు మా సభ్యుడు కూడా ఆ విధంగా నియమావళిని ఉల్లంఘించి కానీ, లేదా అసభ్య పదజాలాలు ఉపయోగించినా కానీ, పార్లమెంటరీ సాంప్రదాయాలకు భిన్నంగా వ్యవహరించినా కానీ, ఏ సభ్యుడైనా వారించాల్సినటువంటి అవసరముందని నేను తెలియచేస్తున్నాను. ఆ విధంగా చేసినప్పుడు ఈ సభ హుందాగా ఉంటుంది. కేవలం ఆయన విజ్ఞతకు వదిలి పెట్టడం కాదు, నేను కూడా మా సభ్యుడు ఏమి మాట్లాడాడో అని వినవలసినటువంటి అవసరం ఉంది. కనుక వీడియో ఫుటేజీని చూసి నిజంగా మా సభ్యుడు కూడా ఆ విధంగా

వ్యవహరిస్తే అతను కూడా సభకు సమాధానం చెప్పడమో లేక క్షమాపణ చెప్పడమో అవసరం ఉన్నది. దీనికి కొరకు మీరు ఏవైనా సూచన ఉంటే గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలియ చేయండి. ఈ సభ మొదలైనప్పటి నుండి నేను కాంగ్రెస్ పక్షాన మా సభ్యులకు అనేక సలహాలు, సూచనలు చేస్తూ సాధ్యమైనంత వరకు ఈ రాష్ట్రంలో కొత్త ఒరవడిని సృష్టించాల్సినటువంటి అవసరం ఉందని చెప్పి తెలియచేస్తూనే ఉన్నాను. అయినప్పటికీ ఆవేశకాశాలలో ఒకటి జరిగినా సంయమనాన్ని పాటించడానికి ఇటు ప్రతిపక్షనాయకుడిగా నాబాధ్యత. మీద్వారా ముఖ్య మంత్రి గారికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యంగా గతంలో మేము ఏమిటి అనేది కాదు. లేక మీరేమిటని అడగడ దలచుకోలేదు. ఒక ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర, ప్రభుత్వ పాత్ర, పరస్పర అవగాహనతో, ఆలోచనలతో ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా వ్యవహరించే దానికి ఒక నూతనత్వం కలిగించాలి. కొత్త ఒరవడిని సాధించాలి. అందుకు మనం ఒకరికొకరం సహకరించుకోవాలి. ఆ విధంగా సలహాలు ఇస్తూ, మా అనుభవాన్ని ప్రభుత్వానికి అందిస్తున్నాము. అంతేకాదు ఇరు ప్రక్కల కూడా నూతనంగా ఏర్పడినటువంటి రాష్ట్రంలో ప్రజా సమస్యల గురించి ఎంత మేరకు ప్రతి పక్ష బాధ్యత నిర్వహిస్తోంది లేక ప్రభుత్వ పక్షం ఎంత మేరకు ప్రజలకిచ్చిన హామీలను, సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తుందనే విధంగా వారిని ఆలోచింపచేయడం, ఆ విధంగా పని చేస్తూ ప్రభుత్వం మమ్మల్ని అభినందించే విధంగా ఉండాలని నేను కోరుకుంటున్నాను. అంతేకాదు మమ్మల్ని అభినందించినా, అభినందించకున్నా ప్రతిపక్ష పాత్రని సవ్యంగా ప్రజల పక్షాన వ్యవహరిస్తున్నారని గమనించాలని మా వంతు కృషి మేము చేస్తున్నాను. అందుకు తగ్గట్టుగా వ్యవహరిస్తున్నామని మీకు తెలియచేస్తున్నాము. ఈ సందర్భంగానే గౌరవ ముఖ్యమంత్రి గారికి, సభకు మీద్వారా ఒకటికి రెండసార్లు నేను తెలియచేశాను. ఒక సభ్యుడు కానీ మంత్రి కానీ నూతనంగా ఏర్పడినటువంటి ప్రభుత్వంలో కొంత అనుభవం సాధించే వరకు, లేక ఉన్నటువంటి పరిస్థితులలో ప్రజలకు ఏదో ఎక్కువ చేయాలనో, లేక ప్రజలకు చేయాల్సినటువంటి దానిలో ముందు భాగాన ఉండాలనో వారు ఉత్సుకతతో ఉండవచ్చు. కాని ఆ భాగంలోనే ఎదుటి పక్షాలని అవమానించే విధంగా కాని, ఇతరత్రా కాని ఉండకూడదని అనే విషయాన్ని తెలుసుకోవలసి ఉన్నప్పటికీ ప్రభుత్వ పక్షాన మంత్రులు ఆ పద్ధతిని కొనసాగిస్తూ ఉన్నారు. అయినప్పటికీ మేము సంయమనాన్ని పాటిస్తున్నాము. అధికారం పోయిందని చెప్పి ప్రతిపక్షం, అధికారం వచ్చింది కదా అని పాలక పక్షం దర్పం చూపించే విధంగా ఉండకూడదు. ఈ విషయంలో మేము ప్రధాన ప్రతిపక్షంగా ఇతర విపక్షాలతో కూడా సమయానుకూలంగా సంప్రదించి వారి సలహాలను కూడా తీసుకుని వ్యవహరిస్తున్నాము. ప్రతి పక్షనాయకుని హోదా నాకు కూడా కొత్తే. ఈ డ్యూటీ మొత్తం నా రాజకీయ జీవితంలో కొత్త. అయినప్పటికీ నేను ప్రతిపక్ష నాయకుని పాత్ర పోషించటానికి ప్రతి రోజు అన్ని విషయాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తూ ముందుకు సాగుతున్నాను.

4.20 సా. అధ్యక్షా, ఈ విషయాన్ని వారు వ్యవహరించే తీరు మీద కొంత అసంతృప్తి ఉన్నప్పటికీ కూడా కొంత సంయమనాన్ని పాటిస్తూ అనుభవంలోకి తీసుకొని ముందుకు సాగుతారని భావిస్తున్నాను. లేదా ఆ పాత్ర పోషించి మేము వ్యవహరిస్తున్నటువంటి తీరును మీరు చెప్పేదేముందిలే మేము అధికార పక్షం అనే ధోరణిలోనే చర్చలు కానీ లేక వాగ్వివాదాలు జరుగుతున్నాయి. అయినా కూడా ఒక్కొక్క సారి వాటిని ప్రక్కను పెట్టుసున్నాము లేదా మరొకసారి సరిచేసుకుని ముందుకు సాగుతున్నాము. ఈ విషయాన్ని కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు ఒకటి, రెండుసార్లు గమనించి ఈ విధంగా చేయడం సరైనది కాదని మనం సభను గౌరవించే విధంగా ఉండాలని వారు ఒకటి, రెండుసార్లు వాదించిన విషయంలో హుందాతనంగా ఉండాలని ఆవేదన వారికి ఉన్నదని గమనించిన నేను ఇతర సభ్యుల మాటలను పద జాలాన్ని పట్టించుకోకుండా సభా నాయకుని యొక్క గౌరవాన్ని నిలబెట్టడానికి మరియు ఈ ప్రభుత్వ ప్రతిష్టను పెంచుకునే దానికి తగిన విధంగా ఉండడానికి వీలుగా లేక ప్రజా సమస్యల పరిష్కారానికి తోడుగా నిలవాలనేటటువంటి ఉద్దేశంతో పదే పదే చేస్తున్నటువంటి ప్రయత్నం విఫలం అవుతోంది. దానిని మీరు ప్రత్యక్షంగా వింటున్నారు. ఇక్కడ మీరు పెట్టినటువంటి టి.వి. ద్వారా ప్రజలు గమనిస్తున్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని మరొకసారి గౌరవ ముఖ్యమంత్రి గారికి వివరించదలచుకున్నాను. గతంలో గమనించి ఉన్నారు ఇలాంటివి జరగకూడదని మీ మనసులో ఉన్నదనే ఉద్దేశంతో ఇలాంటివి జరగకుండా చేయాలా వద్దా అని మీకు ప్రత్యక్షంగా తెలియచేయడంతోపాటు సభా సమక్షంలో మీరు ఉండాల్సినటువంటి అవసరాన్ని నేను కోరాను. అందుకు మరొకసారి ఇప్పుడు ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఈ సభకు హుందాగా ఉండే విధంగా లేక ప్రజాస్వామ్య స్ఫూర్తి కలిగి ఉండేటటువంటి స్ఫూర్తితో అంతేకాకుండా ప్రతిసారి గతంలో ఏదైనా తప్పులు ఒప్పులు చేసినటువంటి వారిపై చర్య తీసుకునేటటువంటి దానిపై లేక గత ప్రభుత్వాలు చేసినటువంటి లోపాలను చేసి ఉంటే వాటిని సరి చేసేందుకు ప్రభుత్వం చర్య తీసుకునేందుకు అభ్యంతరం లేదు.

లేక అంతకంటే మిన్నగా ప్రజలకు మీరు అందించే విషయంలో అభినందించడం చాలా సంతోషం కానీ ఏదైనా ప్రశ్నకు జవాబు చెబుతూ ఏదైనా విషయం వచ్చినప్పుడు గతంలో మీరు మీరు అనడంలో, ప్రస్తుతం మీరేంటని అనడంలో అప్పుడేనా ఇప్పుడే మేము వచ్చాము అనడంలో, గతంలోనివి మర్చిపోమని మేము అనడంలో ఇలాగే సమయం వృధా అవుతుంది తప్పా వేరే మార్గం లేదు. అందుకని గతంలో ఉన్నటువంటి విషయాలను పదే పదే మాట్లాడటంలో ఆవేశకావేశాలకు పోవడం జరుగుతోంది. కానీ, ప్రభుత్వం ఎందుకు వచ్చింది గతంలో ప్రజలు ఇంతకంటే మిన్నగా టి.ఆర్.ఎస్. ద్వారా ఈ ప్రజల ఆకాంక్షలు మరింతగా మెరుగు అవుతాయని భావించారు. అందుచేత మిమ్ములను అధిక మెజారిటీ ఇచ్చి గెలిపించి ప్రభుత్వ పక్షంగా విధులు నిర్వహించమన్నారు. ప్రతిపక్షంగా ఉన్న మేము దానిని గౌరవించడం మా విధి మరియు విధానం కూడా. ఆ సందర్భంగా మీరు ఇవాళ ఇంతకంటే మిన్నగా లోపాలను సరిచేసి వాటిని సరిచేసేందుకు చేసిన వాటిని నిరూపించిన తరువాత లేక ప్రజలకు అందించవలసినటువంటి అవసరాలను అందించినవని నిరూపించిన తరువాత, లేక తీసుకున్న నిర్ణయాల ద్వారా ప్రజలు వీటి ద్వారా సంతోషిస్తున్నారని లేక ఇలా జరగక ముందే, ఏమి మొదలుపెట్టక ముందే ఇది కొనసాగుతుండడం సరైనది కాదని ఈ సందర్భంగా ఎక్కువగా చెప్పనవసరర లేకుండా గౌరవ ముఖ్యమంత్రి గారికి మీ ద్వారా నేను వివరిస్తున్న వివరాల సారాన్ని గమనించి ఈ సభలో అటువంటి నియమావళికి భిన్నంగా కాకుండా లేకుంటే ఒకరికొకరు అవమాన పరచుకునే విధంగా కానీ అగౌరవపరచుకునే విధంగా కానీ ప్రశ్న, సమాధానం లేక అందులో ఉన్నటువంటి తప్పు తెలియచేయడం మా వంతు లేదా అది పూర్తి చేసి ప్రజలకు అందించడంలో మీ వంతు ఉంటుంది. కానీ, వ్యక్తిగత విషయాలలో కానీ లేక పార్టీపై దూషణలు, భూషణలు చేయడమనేది సబబూగా ఉండదని నేను భావిస్తున్నాను. అందుకు ముఖ్యమంత్రి గారికి గుర్తు చేస్తున్నాను. ఒక సందర్భంలో టి.డి.పి. పార్టీ వారు ఇక్కడేమి మాట్లాడుతున్నారనేది బయటి వారు ఏ విధంగా వ్యవహరిస్తున్నారనే విషయం అనేకసార్లు ఈ సభను ఉటంకించిని విషయం వాస్తవం కాదా. అందుచేత ఆ సభ్యులు వ్యవహరిస్తున్నటువంటి తీరు పైన ఇవాళ మీరు చర్య తీసుకోవలసి అవసరం ఉన్నదని విషయం మనవి చేస్తున్నాను. అలాంటప్పుడు ఏ సభ్యుడు అది తీసుకున్న చేయవలసినటువంటి అవసరం ప్రభుత్వ పక్షానికి ఉందా లేదా అని అడుగుతున్నాను. ఇదే సందర్భంలో మర్చిపోయిన దానిని గుర్తు చేస్తున్నాను. మన జాతీయ గీతానికి అవమానం జరిగిందన్న విషయంలో మొదటి నుంచి జరిగినటువంటి ఉదాంతాన్ని పరిగణలోనికి తీసుకొని మొదటలో ఎవరు చేసినా వారిపై మరియు చివరలో ఎవరు చేసినా వారిపై కూడా చర్య తీసుకోడానికి అభ్యంతరం లేదని ఆమోదించాము. సహకరించాము. కానీ, మొదట ఫుటేజ్‌ను తీసి అది ఏ సభ్యుడు ఉన్నా జాతీయ గీతానికి సంబంధించిన ఇతర విషయాలను కూడా నిర్ణయం తీసుకోమని మిమ్మల్ని కోరినాను. కానీ, ఇంత వరకు కూడా మీరు తీసుకోలేదు. దానికి మిమ్మల్ని పట్టుపట్టలేదు దానిని మీకే వదిలేస్తున్నాము. అయినా ఇటువంటి పరిస్థితులు రాకుండా ఏర్పడ్డటువంటి నూతన ప్రభుత్వంలో నూతన ఒరవడిని సాధించే విధంగా ఈ మన నియమావళులు, పద్ధతులు, ప్రవర్తనా ఉండాలనేటటువంటిది నేను కోరుకుంటున్నాను. ఆ పద్ధతులకు అనుగుణంగా మా పక్షాన్ని ఉపయోగించడానికి, తీర్చిదిద్దడానికి మేము ప్రయత్నం చేస్తాము మరియు ఆ విధంగా తెలియజేసుకుంటాము. ఏదైనా లోపం జరిగిన సందర్భంలో రాజ్యసభలో మొన్న జరిగిన విషయాన్ని చూసారని అనుకుంటాను. ఒక కాంగ్రెస్ సభ్యుడు రాజ్యసభలో పోడియం దగ్గరకు వెళ్లి చేసినటువంటి విషయానికి గులాం నబీ అజాద్ గారు స్వయంగా సభకు మరియు సభ నాయకుడికి క్షమాపణ చెప్పినటువంటి విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను. అదే విధంగా ఇవాళ సభ్యులు కూడా మాటిమాటికి ఏదో అనడం ప్రాయశ్చితం పడకుండనే క్షమాపణలు, విచారణలు కోరి తెల్లారి పొద్దున మరి అదే విషయాన్ని చెబుతుంటే ఆ క్షమాపణకు కానీ , ఆ ప్రాయశ్చిత్తానికి కానీ అర్థం లేనటువంటి విషయాలను కేవలం వాటిని సాంకేతికంగా ఉపయోగించి ఊరుకోవడం టెక్నికల్‌గా మేము విని ఊరుకోవడం ఈ టెక్నికల్ వరకే మీరు అంతం చేసి పూర్తి చేస్తే సాంప్రదాయం కానీ సంస్కృతి కానీ సంస్కారం కానీ చాలా ఉధృతంగా సాగుదని మనవి. సంస్కార హితంగా హుందాగా ప్రవర్తనా నియమావళిల ప్రకారం ప్రజాస్వామ్య స్ఫూర్తితో ముందుకు సాగడానికి సభా నాయకుడు సభను నడిపించ వలసిందిగా అందుకు అవసరమైన విధంగా మా పక్షం నుంచి మేము సహకరించడానికి ఉన్నామనేటటువంటి విషయాన్ని తెలియ చేస్తూ ఈ విషయాలన్నిటినీ దృష్టిలో పెట్టుకుని వ్యవహించవలసిన తీరును మీరు, సభా నాయకుడికి తెలియ చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, ఇరిగేషన్‌కు సంబంధించిన చర్చ వచ్చిన సందర్భంలో మూడు, నాలుగు రోజులలో సర్వే సంస్థ వారు వివరాలు ఇస్తున్నారు మొన్ననే నేను ఈ సభలో చెప్పడం జరిగింది. పాలమూరు ఎత్తిపోతల పథకం, కానీ గోదావరి పథకం విషయంలో సభ్యులతో సమావేశం పెట్టి అందరం కలిసి ఒక నిర్ణయం

చేద్దామని అనుకున్నాము. దానికి సంబంధించి ఈ రోజు వ్యాక్సో సంస్థ వారు వస్తే నేను వారితో చర్చలో తీరిక లేకుండా ఉన్నాను. ఆ సందర్భంలో శాసన సభలో దురదృష్టవశాత్తు జరగకూడనటువంటి సంఘటన అనుకోని విధంగా జరిగిపోయింది. జానారెడ్డి గారు సభకు వచ్చిన సమయంలో మాట్లాడుతూ సభలో సభా నాయకులు కూడా అందుబాటులో ఉండి ఈ విధంగా జరుగకుండా చూసుకోవాలని చెప్పినందుకు వారికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. అదే విధంగా నా దగ్గర సమాచారం మేరకు చిన్నారెడ్డి గారు మాట్లాడినప్పుడు మైకు క్యారీ కాలేదు కానీ మాటలు సభలో వినిపించాయి.

**4.30 సా.** అధ్యక్షా, ఏది ఏమైనప్పటికి నేను సభకు వచ్చిన తరువాత శాసన సభ కార్యదర్శిగారితో విచారిస్తే వారు నాకు చెప్పిన సమాచారం మేరకు అప్పటికే మంత్రిగారు తమ విచారం వ్యక్తం చేశారు, దానిని స్పీకర్ గారు రికార్డుల నుండి తొలగించారని సెక్రెటరీ గారు తమరి నిర్ణయాన్ని నాకు తెలియజేశారు. ఏమైనప్పటికి మనం శాసన సభను చక్కగా నడుపుకుంటూ ఒకటి రెండు రోజుల్లో సభ ముగించుకునే దిశకు చేరుకుంటున్నాము. మన సభ బాగా జరిగిందనే మంచి మాట కూడా బయట వినిపిస్తోంది. పెద్దలు జానారెడ్డి గారు వంద శాతం చాలా చక్కగా చెప్పారు అందులో మొత్తం సారాంశము ఉంది. జానారెడ్డి గారు ప్రతిపక్ష నాయకుని పాత్రలో పని చేశానని, వారికి కూడా కొత్తగానే వుంది కాని వారు కూడా తెలుసుకుని ఏ విధంగా మసలుకోవాలో ఆ విధంగా మసలుకునే ప్రయత్నం చేస్తానని మంచి మాట కూడా చెప్పారు. దానిలో మంచి మెసేజ్ ఉంది. గౌరవ మంత్రులకు తమ ద్వారా సభ ద్వారా ఇంతకు ముందు తెలియజేశాను, మరల తెలియజేస్తున్నాను. ప్రతిపక్ష నాయకులు మాట్లాడేటప్పుడు ఏదో ఒక విమర్శ ఆటోమేటిక్‌గా వస్తుంది. దానిని wittyగా ఒక పద్ధతిలో ఎలా outwit చేసుకోవాలో ఆ విధంగా పోవాలి గాని "నువ్వెంత నేనెంత", "నీ చరిత్ర నా చరిత్ర" అంటూ మొదలు పెడితే దానికి ఒక అంతం అనేది ఉండదు. సభ బాగా జరిగింది. చక్కటి పద్ధతిలో చర్చలు జరుపుకున్నాము. కొంత దురదృష్టవశాత్తు కొన్ని బాధాకరమైన విషయాలు జరిగినప్పటికి మంచి పద్ధతిలోనే ఇప్పటి వరకు సభ జరుపుకున్నాము. మంత్రి వర్గ సభ్యులకు మరియు అధికార పక్ష సభ్యులకు మరొక సారి మనవి చేసేదేమంటే, నూటికి నూరు శాతం సంయమనం పాటించే బాధ్యత మనపై ఉంది. ప్రతిపక్షం వారు అప్పుడప్పుడు ఏమైనా అన్నా, దానికి ఒక పద్ధతిలో సమాధానం చెప్పాలి గాని, మరీ పంచాయితీకి, తగాదాకు పోయినట్లుగా ఉండడం సమంజసం కాదు. నేను ఈ విషయాన్ని పార్టీ మీటింగ్‌లోనూ చెప్పాను, ఇప్పుడు కూడా చెబుతున్నాను. గౌరవ సభ్యులు జానారెడ్డి గారు చెప్పిన దానితో నేను కూడా ఏకీభవిస్తున్నాను. ఇప్పటికే మంత్రిగారు విచారం వ్యక్తం చేశారని, వారు మాట్లాడిన పదాలు రికార్డుల నుండి తొలగించాలని తమరు ఆదేశమిచ్చారని నాకు కార్యదర్శి గారు చెప్పారు. పాత్రలు వేర్వేరుగా ఉండవచ్చు కానీ, ఈ సభ మనందరిది కాబట్టి సభలో వున్న వారందరు ఒక్కటే అనేదే నా ప్రార్థన. గౌరవ సభ్యులు జానారెడ్డి గారు అన్నట్లుగా ఇది నూతనంగా ఏర్పడిన రాష్ట్రం. దేశం ముందు, ప్రపంచం ముందు తెలంగాణ రాష్ట్రం చాలా చక్కగా అన్ని కార్యక్రమాలు చేయగలుగుతుంది. వారు సభ చాలా హుందాగా నిర్వహించుకుంటారు, సాంప్రదాయాలు కాపాడుకుంటారు అనే విలువలు నెలకొల్పుకోవడమే మనకు చాలా ముఖ్యమైనటువంటి విషయం. గతంలో మొట్టమొదట చాలా ఆదరాబాదరాగా వున్నాము. ఇప్పుడు చాలా వరకు ఒక క్లారిటీ వచ్చింది. అధికారులందరిని నియమించుకుని అడ్మినిస్ట్రేషన్ కూడా చాలా చక్కగా నడుపుకుంటున్న సమయంలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగడం మంచిది కాదు. అందరూ మంత్రివర్గ సభ్యులే కాబట్టి, మంత్రివర్గంలో ఉండే సీనియర్ సభ్యులే ఎక్కువగా జాగ్రత్త తీసుకుంటే మంచిది. గౌరవ సభ్యులు జానా రెడ్డి గారి సూచన అందరికీ, అన్ని సందర్భాల్లోను శిరోధార్యంగా ఉండాలి. సభ బాగా జరుపుకున్నామనే గొప్ప పేరు మనకు వస్తోంది. ఇంకొక రెండు రోజుల్లో మనం సభ ముగించుకోబోతున్నాము. అదే పద్ధతిలో ఈ రెండు రోజులు కూడా సభను ముందుకు కొనసాగిద్దాం. ఇప్పుడు నాలుగైదు ముఖ్యమైన బిల్స్ ఉన్నాయి. పంతాలకు, పట్టింపులకు పోదామనుకుంటే దానికి ఒక అంతు ఉండదు. అదే సాగదీసుకుంటూ పోతే ప్రజల్లో గొప్పతనం రాదు. మంత్రిగారైతే విచారం వ్యక్తం చేశారని నా దృష్టికి వచ్చింది. విచారం వ్యక్తం చేయాల్సిందే. వారు మాట్లాడిన మాట కూడా కొంచెం కటువుగా వుంది. అది కరెక్టు కాదు. ఆ మాట శాసన సభలో ఉపయోగించాల్సిన మాట కాదు. అదే విధంగా ప్రతిపక్ష సభ్యులు కూడా చులకన చేసినట్టు మాట్లాడడం కూడా కరెక్టు కాదు. సబ్జెక్టును విమర్శిస్తే భరిస్తారు, సబ్జెక్టు గురించి చెప్తే భరిస్తారు, ప్రభుత్వ తీసుకున్న పాలసీల్లో తప్పులు ఎత్తి చూపితే తప్పకుండా భరిస్తారు, గ్రహిస్తారు, స్వీకరిస్తారు. కాని, వ్యక్తిగతంగా కొత్తగా మంత్రి అయ్యారు అని పలుచన చేసి మాట్లాడితే ఇలాంటి సంఘటనలకు దారి తీస్తుంది. పాలసీల గురించి మాట్లాడండి ప్రభుత్వం దానికి తగు విధంగా చేయడానికి సిద్ధంగా ఉంటుంది. రెండు వైపుల నుండి సంయమనం పాటిస్తేనే సభ ముందుకు పోతుంది. అందులోను అధికార పక్షంలో

ఉన్న సీనియర్ మంత్రులకు, విప్ లకు ఎక్కువ బాధ్యత ఉంటుంది. మంత్రిగారు ఇప్పటికే విచారం వ్యక్తం చేశారు కాబట్టి, తమరు కూడా నిర్ణయం తీసుకుని వాటిని రికార్డుల నుండి తొలగించారు. కాబట్టి, ఇదే విషయాన్ని సాగదీసుకుని ప్రజల ముందు పలుచన కాకుండా పెద్దలు జానారెడ్డి గారు చెప్పినట్లు భవిష్యత్తులో ఇటువంటి తప్పులు జరగకుండా చూసుకుందాము. ఉదయం జరిగినటువంటి సంఘటనలకు చిన్నారెడ్డి గారి తరుపున, మంత్రి జగదీష్‌రెడ్డి తరుపున, అందరి పక్షాన నేను విచారం వ్యక్తం చేస్తున్నాను. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుందాము. ఎవరి జాగ్రత్తలో వారు ఉందాము. పెద్దలు జానా రెడ్డి గారు అన్ని రకాలుగా అనుభవం కలిగినటువంటివారు, అధికార పక్షంలో పని చేసిన వారు, ప్రస్తుతం అపోజిషన్‌లో ఉన్నారు, మంచి పద్ధతిలో సభ జరగాలని వారు ఆకాంక్షించారు కాబట్టి వారు చెప్పిన సూచనలను పాటిద్దాం. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా అన్ని పక్షాల నుండి జాగ్రత్తలు తీసుకుందాము. అది అందరికి కూడా శ్రేయస్కరమని నేను మనవి చేసుకుంటున్నాను.

**4.40 సా.** డా. జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు గౌరవ ప్రతిపక్షనాయకులు చెప్పిన విషయాలతో నేను ఏకీభవిస్తున్నాను. కానీ, వారిరువురికి మాట్లాడడానికి మైక్ ఉంది. మంత్రి గారు మాట్లాడడానికి కూడా మైక్ ఇచ్చారు. బయటకు పోతే నేనేదో తప్పు చేశాననే భావన ఉంటుంది. అందువలన రెండు విషయాలు చెప్పడానికి నాకు అవకాశం కల్పించండి. ఎందుకంటే ఈ వాతావరణం ఏర్పడినప్పుడు ముఖ్యమంత్రి గారు కూడా సభలో లేరు. ఈరోజు ప్రశ్నోత్తరాల సమయంలో రెండవ ప్రశ్నలో నేను సిగ్నెటరీని కాదు. కానీ, గ్రీన్ హౌసెస్ విషయానికి వచ్చినప్పుడు వ్యవసాయంపై మక్కువ ఉన్న వ్యక్తిగా నేను ఒక ప్రశ్న అడుగుతానని అన్నప్పుడు నేను సిగ్నెటరీ కాకపోయినా, తమరు నాకు అవకాశం ఇచ్చారు. మేము మంచి సూచనలు చేశాము. గౌరవ వ్యవసాయ శాఖా మాత్యులు దానిని ఆమోదించడం కూడా జరిగింది. తరువాత మహబూబ్‌నగర్ జిల్లాలో థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేసే అవకాశం ఏమైనా ఉందా? అది ఎప్పుడు మొదలు పెడతారు, ఎప్పుడు పూర్తి చేస్తారు అనే మూడవ ప్రశ్న గౌరవ సభ్యురాలు డి.కె.అరుణ గారు మరియు గౌరవ సభ్యులు రామ్మోహన్‌రెడ్డి గారు అడగడం జరిగింది. వారిద్దరూ అడిగినటువంటి దానికి వ్రాతపూర్వక సమాధానం చెప్పే అవకాశం లేదు. కాబట్టి, ప్రశ్న ఉత్పన్నం కాదు అని చెప్పడం జరిగింది. తరువాత మరల సభ్యులకు ప్రశ్న అడిగే అవకాశం ఇచ్చినప్పుడు మా జిల్లాలో 50 సంవత్సరాల నుండి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ పెట్టాలనే కోరిక చాలా కాలంగా కోరుతున్నాము. మీరు పరిశీలిస్తే బాగుంటుందని మేము అన్నప్పుడు దానికి మీరు సమాధానంగా చూస్తాము, పరిశీలిస్తాము, తప్పకుండా ప్రయత్నం చేస్తాము అంటే సరిపోయేది. జూరాల ప్రాజెక్టు మీ మెదక్ జిల్లాలో పెడతామా? జైపూర్ ప్రాజెక్టు మహబూబ్ నగర్‌లో పెడతామా? అని అవసరం లేని విషయాలు మాట్లాడుతూ, అవహేళన చేసినట్లు మాట్లాడినప్పుడు మాకే కొంచెం బాధ అనిపించింది. అటువంటి సమయంలో మహబూబ్‌నగర్ జిల్లా వాసిగా, ఆ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్.ఎల్.ఏ గా అధ్యక్షా, నాకు కూడా అవకాశం ఇవ్వండి అని అడిగినప్పుడు తమరు అవకాశం ఇవ్వలేదనే విషయం కూడా నేను తెలుపుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు అన్నటువంటి మాటలను నేను కరెక్టు చేస్తున్నాను ఎందుకంటే ఉదయం సభ జరిగే సమయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో లేరు కాబట్టి నేను ఉదయం అన్న మాటలను మరల వారికి తెలుపుతున్నాను. నేను అన్న మాటలు ఏమంటే "మీరు మొదటి సారి నల్గొండ జిల్లా నుండి ఎమ్.ఎల్.ఏగా ఎన్నుకోబడ్డారు. గౌరవ ముఖ్యమంత్రి గారి దయతో మీరు మంత్రి అయ్యారు, మీకు మంచి అవకాశం వచ్చింది, ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మీ స్టేచర్‌ని పెంచుకోండి, మీరు పైకి ఎదగండి" అనే మాటలు అన్నాను తప్పా, మీరు మొదటి సారి మంత్రి అయ్యారని నేను అనలేదు. మొదటి సారి ఎమ్.ఎల్.ఏ అయిన వ్యక్తికి గౌరవ ముఖ్యమంత్రి గారు స్థానం కల్పించారు. చక్కగా ఈ సభలో మీ సమాధానాలు చెప్పి మీ స్థాయిని పెంచుకోండి అని అన్నానే తప్ప ఇంకొక మాట అనలేదు. నాకు మైక్ లేకపోయినా, నా మాటలు రికార్డులో లేకపోయినా, అక్కడ వ్రాసే స్టెనోగ్రాఫర్స్ ప్రతి మాట వ్రాస్తున్నారు. మీరు వెరిఫై చేసుకోవచ్చనే మాట కూడా సవినయంగా మనవి చేస్తున్నాను. తమరు మంత్రిగారికి మైక్ ఇచ్చిన సందర్భంలో వారు "నీ మాదిరిగా ఆంధ్ర పాలకుల చెప్పులు నాకి మంత్రి పదవి తెచ్చుకోలేదు" అనే మాట అన్నారు. మొన్న ఈ మధ్య కాలంలో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన సభ్యులు రేవంత్‌రెడ్డి గారు ఆరోజు మీరు దొర బూట్లు నాకుతున్న MLA అనే మాట మాట్లాడడానికి ప్రయత్నం చేసినప్పుడు వారికి మాట్లాడే అవకాశం కూడా ఇవ్వకుండా మీరు అడ్డుపడలేదా అని నేను అడుగుతున్నాను. రేవంత్ రెడ్డి గారు మాట్లాడిన దానని మేము కూడా తప్పు అని చెప్పాము. అలాంటి మాటలు సభలో మాట్లాడే అవకాశం లేదు అని మేము కూడా వారికి చెప్పడం జరిగింది. మేము వారికి మద్దతు తెలపలేదు. అలాంటప్పుడు టి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన వారందరు తెలుగుదేశం పార్టీ వారిని అడ్డుపడినప్పుడు మేము వారి రక్షణకు కూడా పోలేదు. మరి అదే పదజాలం గౌరవ మంత్రి గారు వాడితే ఏ విధంగా ఉంటుందని తమరితో సవినయంగా మనవి చేస్తున్నాను. గతంలో

నాకు వచ్చిన రెండు సంవత్సరాల మంత్రి పదవి సీమాంధ్ర నాయకుల ★★ వచ్చిందా లేక ఏ విధంగా వచ్చింది అనే విషయానికి కె.సీ.ఆర్ గారే సాక్ష్యం అని నేను సవినయంగా మనవి చేస్తున్నాను. వాస్తవంగా 2000 సంవత్సరంలో ఉత్తర భారత దేశంలో మూడు రాష్ట్రాలు ఇచ్చినప్పుడు ఆ రోజు తెలంగాణ కూడా ఏర్పడాలి అని సోనియా గాంధి గారు హైదరాబాద్‌లో NSCL మీటింగ్‌లో పాల్గొనడానికి వచ్చినప్పుడు తెలంగాణ ప్రాంతానికి చెందిన శాసన సభ్యులము 41 మంది సంతకము పెట్టి, మూడు రాష్ట్రాల కొరకు NDA ప్రభుత్వం పార్లమెంట్‌లో బిల్ తెచ్చింది, ప్రతిపక్షంలో ఉన్నటువంటి మా కాంగ్రెస్ పార్టీ మూడు రాష్ట్రాలు ఏర్పడడానికి మద్దతు తెలిపి సహాయం చేశారు. మా తెలంగాణను మర్చిపోయారు, మాకు కూడా తెలంగాణను ఇప్పించాలని లేక్‌వ్యూ గెస్ట్ హౌస్‌లో సోనియా గాంధి గారిని కలిసి మెమొరాండం ఇచ్చాము. ఆనాడు కీ.శే. రాజశేఖర రెడ్డి గారు సి.ఎల్.పి నాయకుడు. కాని, మేము రాజశేఖర రెడ్డి గారికి తెలంగాణ సమస్యల పట్ల సోనియా గాంధి గారికి మెమొరాండం ఇస్తామని చెప్పామే తప్ప తెలంగాణ రాష్ట్రం అడుగుతున్నామని ఆయనకు చెప్పలేదు. రాజశేఖరరెడ్డి గారి సమక్షంలోనే మెమొరాండం ఇచ్చి, మీరు తెలంగాణ రాష్ట్రం గురించి పార్లమెంట్‌లో అడిగి మాకు తెలంగాణ రాష్ట్రం ఇప్పించాలని సోనియా గాంధి గారికి చెప్పినప్పుడు రాజశేఖరరెడ్డి గారు కూడా ఆశ్చర్యపోయారు అనే మాట సవినయంగా మనవి చేస్తున్నాను. సోనియా గాంధి గారు ఆ మెమొరాండంను తీసుకుని ఢిల్లీకి వెళ్లిన తరువాత ప్రస్తుతం రాష్ట్రపతిగా ఉన్న ప్రణబ్ ముఖర్జీ గారి ఆధ్వర్యంలో చిన్న రాష్ట్రాల అధ్యయన కమిటీని కూడా వేయడం జరిగింది. ప్రస్తుతం గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పని చేస్తున్న గౌరవ సభ్యులు ఇంద్రకరణ్ రెడ్డి గారు ఆనాడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న 41 మంది లెజిస్లేటర్స్‌కి అంటే కాంగ్రెస్ తెలంగాణ లెజిస్లేటర్స్ ఫోరమ్‌కి అధ్యక్షులుగా ఉన్నారు. ఒక ప్రక్క పార్టీని నేను చూస్తూ లెజిస్లేటర్స్‌ని ఇంద్రకరణ్ రెడ్డి గారు నడిపిస్తున్నప్పుడు, కె.సీ.ఆర్ గారు టి.డి.పి. ప్రభుత్వంలో డిప్యూటి స్పీకర్‌గా ఉన్నారు. చంద్రబాబు నాయుడు గారి పరిపాలనలో విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచుతూ వుంటే కె.సీ.ఆర్ గారు దానికి వ్యతిరేకంగా వారి పదవికి రాజీనామా చేసి బయటకు రావడం జరిగింది. 2001లో కె.సీ.ఆర్ గారు టి.ఆర్.ఎస్ పార్టీని ఏర్పాటు చేశారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ లెజిస్లేటర్స్, టి.ఆర్.ఎస్ పార్టీతో కలిసి పని చేశాము. ఆనాడు ఇంద్రకరణ్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ లెజిస్లేటర్స్ అందరమూ కలిసి పెండింగ్ ప్రాజెక్ట్‌ల గురించి పని చేశాము. తెలంగాణ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడి గారి హయాంలో ప్రాజెక్టులు పూర్తిగా నిర్లక్ష్యం కాబడ్డాయి. తెలంగాణ ప్రాంతంలో కరువు వుంది. రైతు ఆత్మహత్యలు పెరిగాయి. ఈ ప్రాజెక్టు తీసుకోకపోతే తెలంగాణ ప్రాంతానికి భవిష్యత్తు లేదు అనే ఉద్దేశ్యంతో ప్రతి ప్రాజెక్టును సందర్శించాము. శ్రీధర్ గారి నియోజకవర్గంలో భాగంగా ఇచ్చంపల్లి ప్రాజెక్ట్‌కి వెళ్లడం జరిగింది దీనికి సంబంధించి నా జీవితంలో ఇంత కష్టమైన ప్రయాణం నేను చూడలేదని మనవి చేస్తున్నాను. మేము జీపుల్లో వెళ్లినప్పుడు ఇలాంటి ప్రాంతాలు కూడా ఉంటాయా అని అనిపించిది. 2004 వరకు ఈ ప్రాజెక్టుల పైన, తెలంగాణ ఉద్యమం పైన వారితో విబేధించకుండా కలిసి పని చేశాము. 2004లో ఎన్నికలు వచ్చినప్పుడు రాజశేఖరరెడ్డి గారికి ఇష్టం లేకపోయినా హైకమాండ్‌ను ఒప్పించి టి.ఆర్.ఎస్ పార్టీతో కలిసి పోతేనే మనకు బాగుంటుంది లేకపోతే తెలంగాణ ప్రాంతంలో తెలంగాణ కోరే రెండు పార్టీలు వేర్వేరుగా పోటీ చేస్తే తెలంగాణకు విరోధి, వ్యతిరేకి అయినటువంటి చంద్రబాబు నాయుడు గారు తెలుగు దేశం పార్టీ తరఫున లాభ పడడానికి అవకాశం ఉంటుందని ఈ రెండు పార్టీలు పొత్తు కుదుర్చుకోవడం జరిగిందని సవినయంగా మనవి చేస్తున్నాను. పొత్తు చాలా సఫలీకృతం అయింది. తెలంగాణ ప్రాంతంలో టి.డి.పి.కి మూడు సీట్లు కూడా రావని అనుకున్నాము. కాని, సర్దుబాటు సరిగ్గా లేకపోవడం వలన తొమ్మిది సీట్లకు టి.డి.పి. పార్టీ పరిమితం అయింది. కేంద్రంలో 10 సంవత్సరాల తరువాత కాంగ్రెస్ పార్టీ మరల అధికారంలోకి రావడం జరిగింది. రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి వచ్చింది. ఆ రోజు కేంద్రంలో కే.సీ.ఆర్ గారికి షిప్పింగ్ మినిస్ట్రీ, నరేంద్ర గారికి రూరల్ డెవలప్‌మెంట్ మంత్రిగా పదవులు ఇచ్చారు. తమిళనాడుకు చెందిన డి.ఎ ఎమ్.కె పార్టీ కూడా యు.పి.ఎ.లో ఐ.ఎన్.ఎస్ పార్ట్‌నర్‌గా 39లో 32 సీట్లు గెలిచినటువంటి పార్టీ డి.ఎమ్.కె పార్టీ. కానీ, డి.ఎ ఎమ్.కె పార్టీ ఒకటే పట్టు పట్టింది వారికి షిప్పింగ్ మినిస్ట్రీ ఇస్తేనే యు.పి.ఎ.లో ఉంటాము లేకుంటే బయటకు పోతామని వారు ఆనాడు చెప్పడం జరిగింది. అప్పుడు అహ్మద్ పటేల్ గారు చిన్నారెడ్డి గారు మీకేమైనా కే.సీ.ఆర్ గారితో పరిచయం ఉంటే షిప్పింగ్ మినిస్ట్రీని వదులుకోవడానికి ఒప్పించడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుందని చెప్పడం జరిగింది. అప్పుడు కే.సీ.ఆర్ గారు ఢిల్లీలో ఒక 5స్టార్ హోటల్‌లో ఉన్నారు. నేను కే.సీ.ఆర్ గారి దగ్గర అపాయింట్‌మెంట్ తీసుకుని కే.సీ.ఆర్ గారు ఈ విధంగా ఉంది తెలంగాణ ప్రాతంలో ఎక్కడా పోర్టుగాని, సముద్రం గాని లేదు కాబట్టి, మన అలయన్స్‌ని కాపాడాలంటే షిప్పింగ్ మినిస్ట్రీ మనకు అవసరం లేదు. అవసరమైతే కొంత కాలం తరువాత క్యాబినెట్ మినిస్టర్‌గా పోర్ట్‌ఫోలియో లేకుండా ఉండడానికి సిద్ధపడదాము. కానీ,

---

*Expunged as ordered by the Chair.

యు.పి.ఎ.ని కాపాడదాము అని అంటే వారు పెద్ద హృదయంతో ఒప్పుకోవడం జరిగింది. ఆ మాట అహ్మద్ పటేల్ గారికి చెప్తే ఆయన కూడా హోటల్‌కి వచ్చారు. మేము ముగ్గురము కలిసి సోనియా గాంధి గారి ఇంటికి వెళ్లాము. సోనియా గాంధి గారు చాలా సంతోషపడ్డారు. అప్పుడు కే.సీ.ఆర్ గారు సోనియా గాంధి గారితో ఆంధ్ర రాష్ట్రంలో రాజశేఖర రెడ్డి గారు మినిస్ట్రీ ఫామ్ చేశారు. కానీ, తెలంగాణ విషయమై చిన్నారెడ్డి బాగా పని చేశారని ఆయనను పక్కకు పెట్టారు అని చెప్పారు. కేంద్రంలో ఇద్దరు మంత్రులు ఏ విధంగా ఉన్నారో అదే విధంగా రాష్ట్రంలో ఉన్న మంత్రుల లిస్ట్ కూడా ఇవ్వమని సోనియా గాంధి గారు కోరడం జరిగింది. ఆరుగిరి మంత్రుల లిస్ట్ వారు ఇవ్వడానికి సిద్ధపడ్డారు కాని, అహ్మద్ పటేల్ గారు మీ ఆరుగిరి మంత్రుల లిస్ట్‌లో చిన్నారెడ్డి గారిని కూడా తీసుకోండని చెప్పారు. అప్పుడు సోనియా గాంధి గారు కే.సీ.ఆర్ గారిని ఎందుకు అడగడం, మన కోటాలోనే ఇద్దాము అని చెప్పారు దానికి కే.సీ.ఆర్ గారే సాక్ష్యమని తమరికి మనవి చేస్తున్నాను. 2004 తరువాత 2007లో ఎక్స్‌ప్యాన్షన్ అయింది. దీనిని బట్టి ఆంధ్ర నాయకుల ★★ పదవి వచ్చిందో లేక సోనియా గాంధి గారి వలన వచ్చిందో సభ్యులు జగదీష్ రెడ్డి గారు గుర్తించాలని కోరుతున్నాను. నేను రాజకీయాల్లో ఉన్నప్పటికి చాలా తక్కువ అబద్దాలు చెప్పడానికి ప్రయత్నిస్తాను. కే.సీ.ఆర్ గారు మన సమక్షంలోనే ఉన్నారు. వారి ముందు అబద్ధం చెప్పే ప్రయత్నం చేయనని సవినయంగా మనవి చేస్తున్నాను. మిమ్మల్ని కించపరచాలనేది నా ఉద్దేశ్యం కాదు. కానీ, మహబూబ్ నగర్ జిల్లా దగా కాబడ్డ జిల్లా , గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయలేదు. కానీ, ఈరోజు గొప్పగా మాట్లాడుతున్నారు అని అంటున్నారు. అలాంటప్పుడు తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన మహబూబ్ నగర్ జిల్లాకు న్యాయం చేయడానికి ఒక ప్రాజెక్టు కాకపోతే రెండు ప్రాజెక్టులు చేపడతాము అనే మాట చెప్పాలి గాని, చాలా వ్యంగ్యంగా మొన్న జానారెడ్డి గారిని అన్నారు, ఈరోజు నన్ను చెప్పులు నాకానని అంటున్నారు మంత్రిగా ఉన్న వారు ప్రవర్తించాల్సిన తీరు ఇదేనా అని నేను అడుగుతున్నాను. అంతమాత్రాన నేను మిమ్మల్ని అగౌరవ పరచాలనే ఉద్దేశ్యం మాది కాదని కూడా మనవి చేస్తున్నాను. ఇప్పటికైనా మీకు మంచి రాజకీయ భవిష్యత్తు ఉండాలంటే కొంచెం పద్ధతి మార్చుకోవాలని కూడా తెలియజేస్తున్నాను. నేను మాట్లాడిన మాటల్లో తప్పుంటే గౌరవ ముఖ్యమంత్రి గారు కే.సీ.ఆర్ గారిని కరెక్ట్ చేయమని కోరుతూ నాకు ఇచ్చిన అవకాశానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

కె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, చిన్నారెడ్డి గారు చెప్పింది చాలా వరకు కరెక్టు, మంత్రి పదవి అనేక రకాల కారణాల వలన వస్తుంది. పదవి అనేది రమ్మన్నప్పుడు రాదు, వద్దన్నప్పుడు రాకుండా వుండదు. దానికి తల రాత కూడా ఉండాలి. మంత్రుల అధికారాలు, పదవులు రాడానికి ఎన్నో పరిస్థితుల సమాహారాలు జరుగుతుంటాయి. గౌరవ సభ్యులు చిన్నారెడ్డి గారు చెప్పింది వాస్తవము. ఒక దశలో తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రావాలని కోరుకోనటువంటి మనిషే లేరనే పరిస్థితి వచ్చింది. ప్రస్తుత సభలో లేని వారు కూడా చాలా మంది కాంగ్రెస్ పార్టీలో అనేక పదవుల్లో ఉండి చాలా మంది జైలుకు పోయే సందర్భాలు కూడా చూశాము. తెలంగాణ ఉద్యమం ఒకరు చేశారు, ఒకరు చేయలేదు అని కాకుండా యావత్ తెలంగాణ బరి గీసి నిల్చి మా తెలంగాణ మాకు కావాలి అని అడిగినటువంటి సందర్భంలో అందరమూ ఉన్నాము. అందులో చిన్నారెడ్డి గారి పాత్ర కూడా ఉంది. కాని, చిన్నారెడ్డి గారు ఒక్క మాట జగదీశ్ రెడ్డి గారు జానా రెడ్డి గారిని ఉద్దేశించి అనలేదు. దానికి నేనే ప్రత్యక్ష సాక్షిని. నేను టి.వి.లో విన్నప్పుడే ఈ విధంగా అనకుండా ఉండాల్సింది అని అన్నాను. ఆయన ఏమన్నాడంటే ఒక ప్రశ్న అడిగితిరి, ఇది అడిగితిరి, అది అడిగితిరి వినరు నియ్యవ్వ అని అన్నారు. ఏ ఒక్కరినీ ఉద్దేశించి ఈ మాట అనలేదు. ఇది తెలంగాణలో సాధారణంగా మాట్లాడే మాట. కాని, శాసన సభలో మాట్లాడాల్సిన మాట కాదు. ఆ మాటను గురించి జానా రెడ్డి గారు సభ దృష్టికి తీసుకు వచ్చినప్పుడు వెంటనే మంత్రి గారు విచారం వ్యక్తం చేశారు. అది అప్పటికి సమసిపోయింది. అయినా చిన్నారెడ్డి గారు నా మనవి ఏమంటే మహబూబ్ నగర్ జిల్లా చాలా వెనుకబడిన జిల్లా. తమరు అడిగింది సమంజసమైన ప్రశ్న. అందులో తప్పు లేదు. నేను నిన్న ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతున్నప్పుడు గుర్రం గడ్డ దగ్గర బ్యారేజ్ కట్టుకుని ఇంత క్వాంటిటి వాటర్ లిఫ్ట్ చేసుకోవాలి, పాలమూరు ఎత్తిపోతల పథకానికి, భీమా, కల్వకుర్తి లకు పవర్ కావాల్సి ఉంది. మరి ఇంత పెద్ద ప్లాంట్లకు ఏ విధంగా పవర్ అందుతుంది అని అడిగినప్పుడు అధికారులు కొన్ని సొల్యూషన్స్ చెప్పారు. మహబూబ్ నగర్ నుండి కర్నూలుకి పోతున్న దారిలో రోడ్డు ప్రక్కన 400KV సబ్ స్టేషన్ ఉంది. అది చిన్నారెడ్డి గారికి కూడా తెలుసు. ఈ మధ్య 240 మెగా వాట్ల అదనపు పవర్ కూడా లోయర్ జూరాలలో వస్తోంది. అది వస్తే కూడా సరిపోతుందా లేదా? అది కూడా సరిపోకపోతే 400KB సబ్ స్టేషన్ ఇంకొకటి ఏర్పాటు చేయాలా లేకపోతే గద్వాల్ నియోజకవర్గంలో గట్టు అనే ప్రాంతం ఉంది. అక్కడ 4-5 వేల ఎకరాల్లో సోలార్ పార్క్ వస్తుందని గతంలో కూడా అంచనాలు వేశారు. ఆ భూమి గురించి వివరాలు చూస్తే అక్కడ కొంత అసైన్డ్ ల్యాండ్ ఉంది. ఎంక్రోచ్‌మెంట్

*Expunged as ordered by the Chair.

కూడా ఉనట్లు తెలిసింది. కాబట్టి, వాటన్నింటిని ప్రభుత్వం పరిశీలిస్తుంది. తెలంగాణలో ఏ ప్రాంతమయినా మన తెలంగాణ, ఏ ఊరైనా, ఏ పల్లెనా మన పల్లే మనందరం కలిసి బాగు చేసుకోవాలి. నేను సమీక్ష చేసే సమయంలో ఒక సందర్భం బయట పడింది. అదేమిటంటే, దక్షిణ తెలంగాణకు సంబంధించి అశ్రద్ధ జరిగింది. కాబట్టి, అక్కడ పరిశ్రమలను పెంచుకుని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉంది. బెంగళూరు–హైదరాబాద్, కాశ్మీర్–కన్యాకుమారికి వెళ్లే హైవే గుండా రావాలి కాబట్టి అక్కడ నీటితోబాటు కొన్ని సౌకర్యాలు కావాలని, నార్త్ తెలంగాణలో ఉన్న మొత్తం విద్యుత్తును పరిశీలించాము.

**4.50 సా.** అక్కడ నీళ్లతోబాటు కొన్ని సౌకర్యాలు రావాలి కదా, మరి ఎట్లా అనుకున్నప్పుడు, నార్త్ తెలంగాణలో ఉన్న విద్యుత్‌ను పరిశీలించాము. కేటీపీఎస్‌కు సంబంధించి 1700 మె.వా ఉంది, ఇంకొక 800 మె.వా ఉత్పత్తి చేసుకోవచ్చు. అట్లాగే రామగుండంలో ఎన్‌టీపీసీ ద్వారా మరొక 1600 మె.వా పవర్‌ను ఉత్పత్తి చేస్తాము. మణుగూరులో 1080 మె.వా పవర్‌ను ఉత్పత్తి చేయడానికి ఫౌండేషన్ వెయ్యబోతున్నాము. ఇవన్నీ ఉన్నాయి మనకు. కృష్ణలో మనకు నీళ్లు ఉన్నాయి. నాగార్జునసాగర్ రీజన్ దగ్గర ఫుల్‌గా వాటర్ ఉంది. హాలియా వాగు ఉంది. దామరచర్ల దగ్గర ఒక కాలువలో నీళ్లు ఎప్పుడూ పారుతూ ఉంటాయి. వాడపల్లి దగ్గర మూసీ నీళ్లు కలుస్తాయి. మనకు నీళ్లు కూడా ఉన్నాయి. ఆ ప్లేస్ సమంజసంగా ఉందని అనుకున్నాము. అదృష్టం కొద్దీ అక్కడే ఫారెస్ట్ ల్యాండ్ ఉంది. ఈపాటికే సంతకం కూడా అయి ఉంటుంది. నేను రాత్రి మాట్లాడాను. కేంద్ర పర్యావరణ శాఖా మంత్రి గారు నాకు హామీ ఇచ్చారు. ఒక ఎం.పి ఈరోజు పర్యూ్య చేస్తున్నారు. ఈరోజు ఉత్తర్వు ఇవ్వబోతున్నారు. నల్గొండ జిల్లాలోని దామరచర్లలో 6800 మె.వా ప్రొడక్షన్ ఆఫ్ పవర్‌కి మనం శ్రీకారం చుట్టబోతున్నాము. అది మొత్తం సౌత్ తెలంగాణాకు వచ్చే ఆస్కారం ఉంది. చిన్నారెడ్డి గారు ఒక మాట అన్నారు. అది కరెక్టే. 400 కె.వి సబ్‌స్టేషన్‌కి, ఫర్దర్‌గా వచ్చే థర్మల్ పవర్ స్టేషన్‌కి మనం పాలమూరు జిల్లాలో ఎక్కడో ఒక చోట లొకేట్ చేసుకుంటే మనకు లాభం జరిగే అవకాశం ఉంది. వారి ప్రశ్న సమంజసమే. వారు, మా జిల్లాలో ఉండాలని కోరుకోవడంలో తప్పు లేదు. అయితే భవిష్యత్‌లో వస్తుంది. జగదీశ్‌రెడ్డి గారి ప్రోగ్రామ్‌లో లేదు. వారు కరెక్ట్‌గా చెప్పారు. జైపూర్ పవర్ ప్రాజెక్ట్‌ని మీ దగ్గర పెట్టలేము కదా. చిన్నారెడ్డి గారికి, జగదీశ్‌రెడ్డి గారికి నా విజ్ఞప్తి ఒక్కటే. శాసనసభలో చర్చల సందర్భంగా కొంత హీట్ ప్రొడ్యూస్ అవుతుంది. అది విట్‌గా తీసుకోవలిసిన అవసరం ఉంది. హ్యూమరస్‌గా తీసుకోవాలి. చతుర సంభాషణ కింద మార్చుకోవాలి. నువ్వు ఎంత అంటే నువ్వు ఎంత అనుకుంటే దానికి లిమిట్ ఏమి ఉంటుంది? కొంత మందికి మెరిట్స్ ఉంటాయి, కొంత మందికి డీమెరిట్స్ ఉంటాయి. జానారెడ్డి గారు చాలా చక్కగా వివరించారు. వారి అనుభవాన్ని కూడా చెప్పారు. అది అందరికీ మంచి మెసేజ్ ఇంక్లూడింగ్ మీ. అంతకంటే ఇంక పొడిగించుకోనక్కరలేదు. ఇంత విజడమ్ ప్రివేల్ అయ్యింది. కాబట్టి ఇంక వద్దు. చిన్నారెడ్డి గారికి మైక్ ఇచ్చారు. తరువాత వీరికి కూడా ఇచ్చారు. వారికి బాజాప్తా రావలసిన మంత్రి పదవి వచ్చింది. వాస్తవం అది. సోనియా గాంధీ గారికి నేను డైరెక్ట్ చెప్పాను. చిన్నారెడ్డి గారు తెలంగాణ కోసం ఫైట్ చేశారు, ఆయన ముందు నుండీ ఉన్న వ్యక్తి. స్టేట్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్, సీనియర్ లీడర్, రాజీవ్ గాంధీ గారితో కలిసి పనిచేశారు. అది వాస్తవం. ఆ భావం మాకుంది. వారికి మంత్రి పదవి రావలసి ఉంది, ఎందుకు డినై చేశారు అనే బాధ మాకుండేది. తదనంతర కాలంలో వారి కమిట్‌మెంట్‌ని బట్టి, నాయకురాలి దృష్టిలో ఉన్నారు కాబట్టి, వారికి మంత్రిపదవి వచ్చింది. కల్వకుర్తి కోసం ప్రయత్నం చేశారు. వారు మంత్రిగా ఉన్నప్పుడు, నాగం జనార్ధన్‌రెడ్డి గారు మాట్లాడుతుంటే, నీకు చెయ్యడం రాదు, నేను చేసి చూపిస్తా అని చిన్నారెడ్డి గారు మాట్లాడిన మాటలను నేను టీవీలో చూశాను. నేను అప్పుడు సంతోషపడ్డాను. ఆ తపన ఉండాలి. ప్రాజెక్టు పూర్తి కావాలి. ఎవరికి తోచినంతలో వారు కృషిచేశారు. కాంగ్రెస్ పాలన కంటే మంచి పరిపాలన అందిస్తారని ప్రజలు అనుకున్నారేమో, కమిట్మెంట్ ఎక్కువ ఉందని ప్రజలు అనుకున్నారేమో, టీఆర్ఎస్ పార్టీకి ఈ పాత్ర ఇచ్చారు, వాళ్లకు ఆ పాత్ర ఇచ్చారు. మేము మా పాత్ర నిర్వహిస్తున్నాము. వారు ఆ పాత్ర నిర్వహిస్తున్నారు. భగవంతుని దయ వల్ల, మీరిచ్చే నిర్మాణాత్మక సూచనల వల్ల, మేము చేసే కృషి వల్ల అందరం అనుకున్నట్టుగా నీళ్లు రావడం జరిగింది. కరెంట్‌కి సంబంధించి దేవుని దయవల్ల గట్టు ఎక్కుతున్నాము. పోయిందనుకున్న తాడిచర్ల ప్రాజెక్ట్ కూడా మనకు రాబోతుంది. ఈ ఫలితాలు వచ్చాయి. ఇంకా మంచి ఫలితాలు వస్తాయి. అందరం కలిసి జానారెడ్డి గారు చెప్పినట్లుగా సంయమనం పాటిద్దాము, చక్కటి తెలంగాణాను సాధిద్దాము. కేంద్రప్రభుత్వం కూడా మనకు అవసరమైనప్పుడు సహకారం అందిస్తుంది. నేను మొన్న అడిగాను. కొంత పక్షపాతం చూపించారు, ఆంధ్రాకు రూ. 304 కోట్లు ఇచ్చారు, తెలంగాణకు రూ.224 కోట్లు ఇచ్చారు అని అడిగాను. ప్రకాశ్‌జవ్‌దేకర్ గారికి ఈ సభ ద్వారా నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇండియాలోనే రికార్డ్. ఒకటిన్నర నెలల్లో పది వేల ఎకరాలకు పర్యావరణ అనుమతిచ్చే ఏకైక మంత్రిగా ఆయన రికార్డ్ బ్రేక్ చేయబోతున్నారు. అది చరిత్రలో నిలిచిపోతుంది. కొన్ని

మంచి పాలసీలుంటాయి, కొన్ని నచ్చనివి ఉంటాయి. నచ్చని వాటి గురించి నేను ఆర్థిక మంత్రి జైట్లీ గారికి చెప్పాను. ప్రధాన మంత్రి ప్రధాన కార్యదర్శి అయిన మిశ్రా గారితో ఫోన్‌లో చెప్పాను. ఈ విధంగా కలుపుకొని వెళ్తున్నాము. వారి సలహాలు, అండదండలు తీసుకుంటున్నాము. ఎట్లా అయితే ఏంటి మనకు తెలంగాణ బాగుపడాలి. దయచేసి ఇంకవద్దు. జానారెడ్డిగారి మాటను తీసుకొని, ఇక ముగిద్దాము. మూడు, నాలుగు బిల్లులున్నాయి. అవి పాస్ చేసుకుందాము. రేపు అప్రాప్రియేషన్ బిల్ ఉంటుంది. ఎల్లుండి సభ ఉంటుందో లేదో తెలియదు. తమరు ఎట్లా నిర్ణయిస్తే అట్లా చేద్దాము. దీనిని ఇంతటితో వదిలేద్దాము. అందరి తరపున నేను విచారం వ్యక్తం చేస్తున్నాను. భవిష్యత్‌లో ఇంక ఈ విధంగా చెయ్యవద్దు. ఎవరి పాత్ర వారు నిర్వహిద్దాము. మనం ముందుకు సాగుదాము.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2015, వరంగల్ (మహానగర ప్రాంత) పోలీసు బిల్లు (2015/ఎల్.ఎ.బిల్లు నెం.3) (ఆమోదించబడినది)

MR. SPEAKER: I request the Minister for Home to move the motion for taking into consideration the Warangal (Metropolitan Area) Police Bill, 2015

SRI NAINI NARSIMHA REDDY: Speaker Sir, I beg to move:

"that the Warangal (Metropolitan Area) Police Bill, 2015 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now discussion on consideration of the Bill. I request the Minister to mention the salient features of the Bill.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి : అధ్యక్షా, Cr.P.C 1973 లోని 8వ సెక్షన్, సబ్ సెక్షన్ (1) క్రింద రాష్ట్రంలో ఒక మిలియన్‌కు మించిన జనాభాను కలిగియున్న ఏదేని నగర లేక పట్టణ ప్రాంతమును మహానగర ప్రాంతముగా ప్రకటించుటకు ప్రభుత్వము అధికారమును కలిగియున్నది. త్వరితగతిన పట్టణ ప్రాంతములు అభివృద్ధి చెందుతున్నందున, Cr.P.C 1973 యొక్క 8వ సెక్షన్, సబ్ సెక్షన్ (1) క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుచూ, ప్రభుత్వం వరంగల్, హన్మకొండ, కాకతీయ విశ్వవిద్యాలయం, కాజీపేట, మామునూరు మరియు వర్ధన్నపేట సబ్ డివిజన్ల క్రింద పోలీసు స్టేషన్‌లు వరంగల్ మహానగర ప్రాంతంగా 30.01.2015 తేదీ గల హోంశాఖ G.O.Ms.No.8లో ప్రకటించింది. నేరములను నిరోధించుటకు, శాంతి భద్రతలను కాపాడుటకు మరియు పెరుగుతున్న పట్టణ ప్రాంత సమస్యలను పరిష్కరించుటకై ప్రభుత్వము, పరిపాలనా సౌలభ్యము మరియు భౌగోళిక పరిస్థితులను దృష్టియందుంచుకొని వరంగల్ మహానగర ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడుటకై విడిగా ఒక కమీషనరేటును స్థాపించుటకు నిర్ణయించింది. పై నిర్ణయమును వెంటనే అమలు పరచవలెనని నిర్ణయించడమైనది. రాష్ట్ర శాసనసభ అప్పట్లో అధివేశనములో లేనందున, తెలంగాణ గవర్నరు వరంగల్ (మహానగర ప్రాంత) ఆర్డినెన్స్, 2015 లోని రెండవ తెలంగాణ ఆర్డినెన్స్‌ను జారీచేశారు. ఈ బిల్లు, సదరు ఆర్డినెన్స్ స్థానే ఉంచుటకు ఉద్దేశించినది.

## ఆర్థిక వివరణ

వరంగల్ మహానగర ప్రాంతము కొరకు వరంగల్ పోలీసు కమీషనరేటును ఏర్పాటు చేయుటకు 2015లోని 2వ తెలంగాణ ఆర్డినెన్స్‌ను జారీ చేయడం వలన వెంటనే రాష్ట్ర సంచిత నిధిపై 61.77 కోట్ల రూపాయల ఆవృత వ్యయము మరియు 286.2 కోట్ల రూపాయల అనావృత వ్యయముల ప్రభావం ఉండును.

**5.00 సా.**

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, ఈ బిల్లు విషయంలో నేను హోంశాఖ మంత్రిగా ఉన్నప్పుడే ఇది వరంగల్, కర్నూల్, తిరుపతి, గుంటూరులలో పోలీసు కమీషనరేట్ ప్రకటించి ప్రాసెస్ చేయగా వివిధ కారణాలచేత అప్పుడు నిలిచిపోయింది. చివరగా ఆరోజు ప్రజలు ఆశించిన విధంగా కమీషనరేట్ ఈ ప్రభుత్వంలో నిర్ధారణ అయినందుకు చాలా సంతోషంతో మా కాంగ్రెస్ పార్టీ తరపు నుంచి ఈ బిల్లుకు పూర్తి మద్దతును తెలియజేస్తున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, మన తెలంగాణలోని హైదరాబాదు మహానగరం తరువాత అతి ప్రాముఖ్యత కలిగిన మహానగరం వరంగల్. వరంగల్‌లో పోలీస్ కమీషనరేట్ ఏర్పాటుచేస్తున్నందున పోలీసుల సమస్యలతోబాటు ఇంకా అనేక రకాల సమస్యల విషయంలో కూడా ఈ ప్రభుత్వం ఆలోచన చేయాల్సిన అవసరమున్నది. ఏకీకృత పోలీసు విధానం తీసుకొస్తామని ముఖ్యమంత్రి కాకముందు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరవాత కూడా పదేపదే చెప్పారు. మన రాష్ట్రంలో స్పెషల్ పోలీసు విభాగంలో పనిచేస్తున్న సిబ్బంది అంతా పేద కుటుంబాలనుంచి, బడుగు బలహీన వర్గాలనుంచి వచ్చినవారు. నెలల తరబడి ఆ పోలీసులు కుటుంబాలకు దూరంగా ఉంటుంటే వారి కుటుంబసభ్యులు ఏ విధంగా ఆందోళన చేశారో మనకందరికీ తెలుసు. స్పెషల్ పోలీసులకు చాలా ఆరోగ్యపరమైన సమస్యలున్నాయి.

స్పెషల్ పోలీసు సిబ్బంది తమ భార్యాపిల్లలను నెలకొకసారి కూడా చూసుకోలేని పరిస్థితులలో ఆయా కుటుంబసభ్యులనుంచి చాలా పెద్ద ఆందోళన చేసిన సంగతి మనకందరికీ తెలుసు. ఆర్డర్లీ వ్యవస్థను పూర్తిగా తీసివేస్తామని ప్రభుత్వం చెప్పింది కానీ ఇంకా మార్పులు రాలేదు. పోలీసు ఏకీకృత వ్యవస్థను ఏర్పాటుచేయాల్సిన అవసరముంది కాబట్టి ఆ దిశలో ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

పోలీసు డిపార్టుమెంట్‌లో కిందిస్థాయి సిబ్బందితో సమానంగా పనిచేస్తున్నది హోంగార్డులు మాత్రమే కాబట్టి వారిపట్ల కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో హోంగార్డులకు వేతనం పెంపు గురించి మేం ఆందోళన చేసినపుడు అప్పటి తెలంగాణ రాష్ట్ర సమితి నాయకులు ప్రస్తుత హోంమంత్రి అయిన నాయిని నర్సింహారెడ్డిగారు కూడా పాల్గొని హోంగార్డుల ఆందోళనకు సంఘీభావం తెలిపారు. అపుడు ఎవరైతే హోంగార్డులను ఉద్దేశించి మీ కోరికలు న్యాయమైనవని చెప్పారో వారే ప్రస్తుతం హోంమంత్రిగా ఉండడంతో వారి కోరికలు తీరుతాయని హోంగార్డులు చాలా సంతోషంగా ఉన్నారు. ముఖ్యమంత్రిగారు హోంగార్డులను అందరినీ కానిస్టేబుల్స్‌గా ప్రమోట్ చేస్తామని చెప్పారు. ఆ వార్త వెలువడిన పత్రికల కాపీలు, సిడి కూడా నా వద్ద ఉన్నాయి. అర్హత కలిగిన హోంగార్డులందరినీ కానిస్టేబుల్స్‌గా తీసుకోవాలి. వారిని నాల్గో తరగతి సిబ్బందిగా పరిగణించాల్సిన అవసరముంది. ప్రపంచంలో ఆదివారం సెలవుదినం కాకుండా ఎవరైనా పనిచేస్తున్నారంటే వారు కేవలం హోంగార్డులు మాత్రమే. కానిస్టేబుళ్లతో సమానంగా పనిచేస్తున్నందుకు వారిని మినీ కానిస్టేబుల్స్‌గా పరిగణించాలి. రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు ఫిట్‌మెంట్ పెంచినా హోంగార్డులకు వారి వేతనంలో ఏమాత్రం పెంపు లేదు. కొత్తగా హోంగార్డులుగా చేరినవారికి, రిటైర్మెంట్‌కు దగ్గరగా ఉన్న వారికి కూడా ఒకే వేతనం వస్తుంది. వేతనం తప్ప ఒక్క రూపాయి కూడా హోంగార్డులకు రాదు. వారి పరిస్థితులు చాలా దయనీయంగా ఉన్నాయి. వారికి హెల్త్‌కార్డులు జారీచేయలేదు, కనీసం పి.ఎఫ్. కూడా లేదు. మహిళలు చాలా మంది హోంగార్డులుగా పనిచేస్తున్నారు. వారికి కనీసం ప్రసూతి సెలవులు కూడా లేవు. కిరాణా షాపుల్లో పనిచేసేవారికి కూడా కార్మిక చట్టాలు వర్తిసాయి, ప్రసూతి సెలవులు ఉంటాయి కానీ వేలాది మంది హోంగార్డులుగా పనిచేస్తుంటే వారికి కనీసం ప్రసూతి సెలవులు కూడా లేవు. (బెల్) 30 సంవత్సరాలు పనిచేసిన హోంగార్డులకు కనీస పింఛను సౌకర్యం అయినా కల్పించాలి. ప్రైవేట్ కంపెనీలలో పనిచేస్తున్న వారు పి.ఎఫ్. కట్టుకుంటే రిటైరైన తరవాత వారికి పింఛను వస్తుంది. కానీ హోంగార్డులకు పి.ఎఫ్. లేదు, పింఛనుగా ఒక నయాపైసా కూడా రాదు. హోంగార్డులుగా పనిచేస్తూ చనిపోయినవారికి కూడా ఎటువంటి మొత్తం రాదు. హోంగార్డుల జీతాలు వెంటనే పెంచాల్సిన అవసరముంది. వారిని డ్యూటీమీద ఎక్కడికి అంటే అక్కడికి పంపిస్తున్నారు. ప్రస్తుతం హోంగార్డులకు నెలకు రూ.9000/- ఉండగా దానిని రూ.12,000/-లకు పెంచుతామని చెప్పినా కూడా ఇంతవరకు ఉత్తర్వులు జారీచేయలేదు. కాబట్టి వెంటనే ఉత్తర్వులు జారీ చేయాల్సిందిగా, మినీ పోలీసులుగా వారిని ప్రకటించాల్సిందిగా, అర్హత కలిగినవారందరినీ కానిస్టేబుల్స్‌గా చేయాల్సిందిగా, మహిళా హోంగార్డులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పించాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. స్పెషల్ పోలీసు విభాగం, ఆర్మ్‌డ్ విభాగంలో పనిచేస్తున్నవారందరూ కూడా ఏకీకృత పోలీసు వ్యవస్థ ఏర్పాటుకోసం ఎదురుచూస్తున్నారు. ముఖ్యమంత్రిగా కాకముందు, అయిన తరవాత చెప్పారు కాబట్టి వారి హామీని నెరవేర్చాలని మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

جناب جعفر حسین (Janab Jaffar Hussain): محترم اسپیکر صاحب! آج تلنگانہ اسمبلی میں جو بل نمبر 38 of 2015 پیش کیا گیا، اس کے ذریعہ ورنگل کو کمشنریٹ کا درجہ دیا جا رہا ہے۔ بے شک تلنگانہ کے اندر حیدرآباد کے بعد اگر کوئی سب سے بڑا شہر ہے تو وہ ورنگل ہے جس کو ہنمکونڈہ، قاضی پیٹ سب ملا کر درجہ دیا جا رہا ہے، ایم آئی ایم پارٹی کی طرف سے ہم اس بل کی تائید کرتے ہیں۔ شکریہ۔

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్: అధ్యక్షా, వరంగల్లు నగరంలో పోలీసు కమీషనరేట్ ఏర్పాటుచేసేందుకు తీసుకొచ్చిన ఈ బిల్లును సిపిఐ పార్టీ తరపున పూర్తిగా మద్దతు తెలుపుతున్నాను. పోలీసు కానిస్టేబుళ్లకు అనేక ఇబ్బందులున్నాయి. కిషన్‌రెడ్డిగారు చెప్పినట్లుగా పోలీసు విభాగంలో ఏకీకృత పోలీసు వ్యవస్థ లేనందున కానిస్టేబుళ్లు పదోన్నతి విషయంలో చాలా ఇబ్బందులు పడుతున్నారు. కానిస్టేబుల్‌నుంచి ఉన్నతాధికారులవరకు ఒకే వ్యవస్థ తీసుకురావడం ద్వారా వారి పదోన్నతుల విషయంలో ఉన్న ఇబ్బందులను తొలగించడానికి అవకాశముంటుంది. కిషన్‌రెడ్డిగారు చెప్పినట్లుగా హోంగార్డుల జీతభత్యాల పెంపుతోబాటు వారికి కల్పించాల్సిన సౌకర్యాలు కూడా ఉన్నాయి. వారికి ఉద్యోగభద్రత కల్పించడంతోబాటు పోలీసు కానిస్టేబుళ్లతో సమానంగా విధులు నిర్వహిస్తున్నందున వారికి వేతనం పెంచాల్సిన అవసరముంది. ట్రాఫిక్ పోలీసులుగా రోజుకు ఎనిమిది గంటలు ట్రాఫిక్‌లో డ్యూటీ చేస్తూ వారు నరకయాతన అనుభవిస్తున్నారు. వారి ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అవసరముంది. మనందరినీ కాపాడే పోలీసు వ్యవస్థను కూడా మనం కాపాడాల్సిన అవసరముంది. వాళ్ల ఇబ్బందులను కూడా గమనించి వారి సమస్యలను పరిష్కారం చేసే విధంగా చర్యలు చేపట్టి ముందుకు వెడితే బాగుంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

5.10 సా. శ్రీ నాయిని నర్సింహారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు హోమ్ గార్డ్స్‌కు సంబంధించి అడిగారు. వచ్చే ఏప్రిల్ నెల నుంచి హోమ్ గార్డ్స్‌కు గౌరవ వేతనాన్ని మూడు వేల రూపాయలు పెంచాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదేవిధంగా వారికి యూనిఫామ్, బస్‌పాస్ మరియు సిక్ లీవ్‌లు కూడా ఇస్తున్నాము. మీరు చెప్పిన విధంగా వారికి మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టే ఆలోచన పోలీసు శాఖ పరిశీలనలో ఉంది. ఇప్పటివరకూ హోమ్ గార్డ్స్‌ను పూర్తిగా స్వచ్ఛంధ సేవకులుగానే గుర్తిస్తున్నాము మరియు వీరిని ఇంకనూ ప్రభుత్వ ఉద్యోగులుగా స్వీకరించలేదు. ఒకవేళ వీరు ప్రభుత్వ ఉద్యోగుల కిందకు వస్తే ప్రభుత్వ ఉద్యోగులకు వచ్చే బెనిఫిట్స్ అన్నీ వర్తిస్తాయి. ఒకవేళ ఆ విధంగా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకపోయినప్పటికీ వాళ్లు కూడా పోలీసులు లాగా సేవ, పని చేస్తున్నందున వీరికి భవిష్యత్తులో మరికొన్ని సౌకర్యాలు కల్పించాలనే దిశగా మా గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచిస్తున్నారు. రవీంద్ర భారతిలో జరిగిన సమావేశానికి నేను మరియు మహబూబ్‌నగర్ శాసన సభ్యులు వెళ్లి హోమ్‌గార్డ్స్‌కి పారితోషకాన్ని మూడు వేల రూపాయలు పెంచాలని చెప్పిన వెంటనే ముఖ్యమంత్రి గారు అంగీకరించి బడ్జెట్ సమావేశాల తరువాత ఏప్రియల్ నెల నుంచి గౌరవ వేతనాలు పెరుగుతాయని వారికి చెప్పడం జరిగింది. కాబట్టి వారికి న్యాయం చేసే విధంగా మా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, ముఖ్యమంత్రి గారు వీరికి మేలు జరిగేలా ప్రయత్నం చేస్తారని తెలియజేస్తున్నాను. వీలైనంత వరకు వీరిని పోలీస్ వ్యవస్థతో అనుసంధానం చేయించి నడిపించే ప్రయత్నం చేస్తున్నాము. అదేవిధంగా వారు కూడా పోలీస్ వ్యవస్థకు సేవలు అందిస్తున్నందుకు వారిని నేను అభినందిస్తున్నాను. మహిళా హోమ్ గార్డ్స్‌కు ప్రసూతి సెలవులు ఇచ్చే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లి తప్పకుండా అమలు జరిగే విధంగా చూస్తామని నేను మనవి చేస్తున్నాను. ఈ విషయంపై జానారెడ్డి గారు మరియు ప్రతిపక్ష సభ్యులందరూ సపోర్ట్ చేసినందుకు వారికి ధన్యవాదములు తెలియ చేస్తున్నాను. కావున, సభ్యులందరూ ఈ బిల్లును ఆమోదించ వలసిందిగా ప్రతిపాదిస్తున్నాను.

MR SPEAKER: The question is:

"That the Warangal (Metropolitan Area) Police Bill, 2015 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR. SPEAKER: I shall now put the clauses to vote.

There are no Amendments to Clauses 2 to 12, Clause 1, Enacting Formula and Long Title.

The question is:

"That Clauses 2 to 12, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 12, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI NAYINI NARASIMHA REDDY (MINISTER FOR HOME & LABOUR AND EMPLOYMENT): Sir, I beg to move:

"That the Warangal (Metropolitan Area) Police Bill, 2015 be passed."

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Warangal (Metropolitan Area) Police Bill, 2015 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

## 2. 2015, తెలంగాణ పార్లమెంటరీ కార్యదర్శుల (నియామకం, జీతాలు, భత్యాలు మరియు వివిధ నిబంధనలు) (2015/ఎల్.ఎ.బిల్లు నెం.4) (ఆమోదించబడినది)

SRI EATALA RAJENDER (MINISTER FOR FINANCE) (DEPUTIZING THE CHIEF MINISTER): Sir, I beg to move:

"That the Telangana Parliamentary Secretaries (Appointment, Salaries, Allowances and Miscellaneous Provisions) Bill be taken into consideration."

MR. SPEAKER: Motion moved.

Now discussion on the Bill.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, 2014, 6వ కేంద్ర చట్టం. 2-6-2014 తేది నుండి తెలంగాణ రాష్ట్రం ఉద్భవించడాన్ని పురస్కరించుకుని శాసన మండలి వ్యవహారాలను సజావుగా నిర్వహించుకోడానికి రాష్ట్ర శాసన మండలిలో పార్లమెంటరీ

కార్యదర్శులు ఉండాలని ప్రభుత్వం యోచిస్తోంది. తదనుసారంగా రాష్ట్ర శాసన మండలి ఉభయ సదనముల సభ్యుల నుండి పార్లమెంటరీ కార్యదర్శులను నియమించాలని నిర్ణయించడమైనది.

SRI N. UTTAM KUMAR REDDY(Huzurnagar): This Bill is being opposed by our Congress Party. It has been stated in the Statement of Objects and Reasons that Government have been contemplating to have Parliamentary Secretaries in the State Legislature for smooth functioning and proceedings in the Legislature. వీరు అపాయింటై చాలా రోజులైంది. పార్లమెంటరీ సెక్రటరీస్ ఏ విధమైన బాధ్యతలు చేపడుతున్నారనే విషయం మాకు అర్థం కావడం లేదు. అదే విధంగా భారత రాజ్యాంగం ప్రకారం 91 అమెండ్‌మెంట్ ఆర్టికల్ 164 ప్రకారం ఎన్నికైన మొత్తం అసెంబ్లీ సభ్యుల సంఖ్యలో 15 శాతం కంటే ఎక్కువగా మంత్రుల హోదా ఉన్న వారు ఉండొద్దని చాలా స్పష్టంగా ఇవ్వబడింది. ఈ పార్లమెంటరీ సెక్రటరీస్ అపాయింట్‌మెంట్ రాజ్యాంగ నిబంధనలకు, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని కాంగ్రెస్ పార్టీ అభిప్రాయాన్ని తెలియ చేస్తున్నాను. ఎమ్.ఎల్.ఏలు కాని వారు మరియు రెండు సభల్లో కూడా సభ్యులు కాని వారు మంత్రులవుతూ, ఎమ్.ఎల్.ఏలను పార్లమెంటరీ సెక్రటరీస్‌గా నియమించాలనే విషయాన్ని చాలా విచిత్రమైన అంశంగా కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నది. అదేవిధంగా వీరిని నియమించిన ఆర్డర్‌లోనే ఛీఫ్ సెక్రటరీ గారు వారికి కొన్ని శాఖలు కేటాయించడం జరిగింది. Oath of Secrecy. Whether they have taken Oath of Secrecy under the Constitution or Files be routed through them? If yes, are they bound by Oath of Secrecy and if no, what are their responsibilities. అదే విధంగా **కోడ్ లైన్‌లో** కూడా చాలా జడ్జిమెంట్లు ఉన్నాయి. Sri Justice Venkata Challaiah Commission observed that the Parliamentary Secretaries' Appointment is a drain on Public Money అని కూడా వాఖ్యలు చేయడం జరిగింది. భారత రాజ్యాంగం ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డది. కానీ, గత కొన్ని నెలలుగా రిపీటెడ్‌గా, విల్‌ఫుల్‌గా constitutional violence జరగడాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తున్నది. The Appointment of Parliamentary Secretaries is a Constitutional Violation.

ఈ సందర్భంగా మీ దృష్టికి మరో Constitutional violation ను తీసుకువస్తున్నందన దానిని ఆర్థిక మంత్రి గారు వినాలని కోరుకుంటున్నాను. ఒక వారం రోజుల క్రితం పబ్లిక్ సర్వీస్ కమీషన్ మాజీ ఛైర్మన్ గారికి వేరొక అపాయింట్‌మెంట్‌ని ఇచ్చారు. Article 319 of the Constitution of India The Chairman of State Public Service Commission shall not be eligible for any other post after he completes his term. This is very clear under Article 319 of the Constitution of India. రాములు గారిని ఏదో కార్పొరేషన్ కి అపాయింట్‌మెంట్ చేశారు.

మిస్టర్ స్పీకర్: మీరు ప్రొవిజన్స్‌పై మాట్లాడండి.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి : అధ్యక్షా, పార్లమెంటరీ సెక్రటరీస్ అనేది ఏవిధంగా అయితే రాజ్యాంగ విరుద్ధమో అదేవిధంగా రాములు గారి అపాయింట్‌మెంట్ కూడా It is a parallel Constitution violation అని మీకు తెలియచేస్తున్నాను. ఈ ప్రభుత్వం పాల్పడుతున్న constitutional violationsలో శ్రీనివాస యాదవ్ గారు వేరే పార్టీలో గెలిచి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. వారు మీకు రాజీనామా ఇచ్చారని చెప్పి ప్రెస్‌లో అనౌన్స్ చేశారు. అయితే వారు మీకు రాజీనామా ఇచ్చారా మీరు నిర్ణయం ఎప్పుడు తీసుకున్నారు. But has he given resignation?

(మైకు కట్ చేయడం జరిగింది.)

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: బిల్స్ ప్రొవిజన్స్‌పై మీరేమైన సలహాలు, సూచనలు ఇవ్వాలనుకుంటే ఇవ్వండి.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి : అధ్యక్షా, పార్లమెంటరీ సెక్రటరీస్ అపాయింట్‌మెంట్, ఇతర విషయాలలో ప్రభుత్వం constitutional violationకి పాల్పడిందని చెపుతూ కాంగ్రెస్ పార్టీ తరుపున ఈబిల్లును వ్యతిరేకిస్తున్నాము.

**5.20 సా.** శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం చిన్న రాష్ట్రం పది జిల్లాలు మాత్రమే కలిగి ఉంది. పది జిల్లాలలో ఉన్నటువంటి మంత్రుల సంఖ్య సరిపోతుంది. చట్ట ప్రకారం అదనంగా మంత్రులను నియమించుకో లేకపోతున్నాము. రాజకీయమైనటువంటి పదవులు వారికి కల్పించాలి, ఒత్తిడులను తట్టుకోవాలి, కనుక పార్లమెంటరీ కార్యదర్శులనే విధానంతో వారికి పరోక్షంగా మంత్రి పదవులు కట్టబెట్టేటటువంటి విధానంలో భాగమే ఈ బిల్లని నేను భావిస్తున్నాను. ఈ రోజు చాలా మందిని మంత్రులను చేశారు బాధేమిటంటే నిజంగా మీరు మంత్రులను

చేయాలనుకున్నప్పుడు ఎవరైతే పార్టీకి ఉపయోగపడ్డారో వారిని చేసుంటే బాగుండేది. మీరు ఎవర్ని చేశారు? అది మీరు ఆలోచన చేయవలసిన అవసరం ఉంది ఎమ్.ఎల్.ఏలు కానటువంటి వారిని లేదా వేరే పార్టీలో గెలిచినటువంటి వారిని, మంత్రులను చేసి ప్రజల మీద, ఆర్థిక శాఖ మీద భారం పడే విధంగా, పార్లమెటరీ కార్యదర్శుల పేరు మీద మంత్రులను చేశారు. ఇది మంచి సాంప్రదాయం కాదు.

(At that juncture Sri Kadiyam Srihari was on legs attempting to seek permission from the Chair)

MR. SPEAKER : One Minute

శ్రీ కడియం శ్రీ హరి : అధ్యక్షా, క్యాబినెట్‌లో ఎవరినీ ఏ రకంగా మంత్రులను చేశారనే మాట మాట్లాడుతూ, Constitutional violations జరుగుతున్నాయని మాట్లాడుతూ, ఒకటి, రెండు ఉదాహరణలు చెప్పే ప్రయత్నం చేశారు. నేనడుగుతున్నా ఏ Constitutional provisions ప్రకారం సురేష్ ప్రభును కేంద్రంలో మంత్రిగా చేశారు. ఏ పార్టీలో పని చేశాడు. కేంద్రంలో సురేష్‌ప్రభు ఏ Constitutional Provision ప్రకారం మంత్రి అయ్యారో ఆ ప్రకారమే ఇక్కడ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఎలా వచ్చింది? ఏదో ఆషామాషీగా రాలేదు. అనేక మంది బలిదానాలు, పోరాటాల తరువాత ఉద్యోగస్థులు, అన్ని వర్గాల వారి త్యాగాల తరువాత వచ్చినటువంటిది. కాబట్టి, ఎవరిని చేస్తున్నారన్న దానిపై చర్చిద్దామంటే చర్చిద్దాం. నేను రాజ్యాంగం అనలేదు. రాజ్యాంగం అనుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రం చిన్న రాష్ట్రం. పది జిల్లాలు మాత్రమే ఉన్నాయి. మీరు చేసింది పద్ధతి కాదన్నాను. రాజ్యాంగం అనే పదం వాడలేదు. మంత్రి గారు విననట్లున్నారు. రికార్డులు చూడండి. మీకు ఆ రైట్స్ ఉన్నాయి. మీరు ఎవరినైనా చేయవచ్చు. దానిని ప్రశ్నించడం లేదు తెలంగాణ రాష్ట్రం చిన్న రాష్ట్రం పది జిల్లాలు మాత్రమే కలిగి ఉంది. మన రాష్ట్రం కాబట్టి తక్కువ మంది మంత్రులు సరిపోతారు అని నేనన్నాను. ఇది చాలా అనైతికమైన విషయం. ఒక పార్టీ శాసనసభ్యుడిగా ఉన్నటువంటి వ్యక్తి మరో పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు, మీరు అడిగారు కనుక చెబుతున్నా సురేష్ ప్రభు ఎమ్.పి. కాదు, ఎమ్.ఎల్.ఏ గానే ఉన్నారు. గత పార్టీకి రాజీనామా చేసిన తరువాత, మా పార్టీలో సభ్యత్వం తీసుకున్న తరువాతనే మంత్రిని చేశాము. రాజీనామా అప్పటికే ఆమోదం పొందింది. అంతేకాకుండా అతను ఎలెక్టెడ్ మెంబర్ కూడా కాదు. కాబట్టి, పార్లమెంటరీ కార్యదర్శులు తెలంగాణ అభివృద్ధి కొరకు ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడతారు. నేను ప్రస్తుత సెషన్ చూశాను, మీరూ చూశారు. పార్లమెంటరీ కార్యదర్శులు చర్చల్లో ఏ మాత్రమైనా పాల్గొంటున్నారా ఈ శాసన సభలో చర్చల సందర్భంలో కానీ, ఇతరత్రా కానీ వారి భాగస్వామ్యం ప్రభుత్వానికి ఏ రకంగా ఉపయోగపడుతుందనే విషయం మనకు అర్థం అవుతోంది కదా అధ్యక్షా. ఉన్న మంత్రులకే అవకాశం లేదు, మంత్రులే జవాబు చెప్పలేక పోతున్నారు. మన దేశంలో 29 రాష్ట్రాలున్నాయి. 29 రాష్ట్రాలలో మహిళలకు మంత్రి పదవి ఇవ్వనటువంటి రాష్ట్రం ఏదైనా ఉందంటే అది తెలంగాణ రాష్ట్రం. కనీసం పార్లమెంటరీ కార్యదర్శులను కూడా ఇవ్వలేదు. మహిళా ప్రాతినిధ్యం లేని రాష్ట్రం. మొత్తం 29 రాష్ట్రాలు మనదేశంలో ఉంటే మహిళ మంత్రి వర్గంలో లేనటువంటిది ఈ రాష్ట్రంలోనే.

MR. SPEAKER: You debate only on the provisions of the Bill.

శ్రీ జి. కిషన్ రెడ్డి: ఒక్కరిని పార్లమెంటరీ కార్యదర్శిగా చేశారని సంతోష పడుతున్నాము. ఏ విధంగా చట్టాన్ని చేస్తున్నామనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలి. మేము నోరు మూసుకుని కూర్చుంటే మా మీదకు వస్తుంది. ఏ ఏ కారణాల వలన పార్లమెంటరీ కార్యదర్శులను వేశామనేది తెలంగాణ ప్రజలకు చెప్పాలి. పన్ను రూపంలో వస్తున్నటువంటి ప్రజల సొమ్మును పార్లమెంటరీ కార్యదర్శులకు ఖర్చు పెడుతున్నామని తెలంగాణ ప్రజలకు చెప్పాల్సినటువంటి బాధ్యత తెలంగాణ ప్రభుత్వం పై ఉన్నది. ఎందుకు పార్లమెంటరీ కార్యదర్శులను అదనంగా తీసుకుని ప్రజల డబ్బు ఖర్చు పెడుతున్నామో చెప్పాల్సినటువంటి బాధ్యత ఉన్నది. ఏ రకంగా వీరు ప్రజలకు ఉపయోగపడుతున్నారు. రేపటితో ప్రస్తుత సమావేశాలు పూర్తవుతాయి. వీరు ఎంత మేరకు కాంట్రిబ్యూట్ చేస్తున్నారో మీరు కూడా చూస్తున్నారు. కాబట్టి ఈ పార్లమెంటరీ కార్యదర్శి అనే వ్యవస్థ ఏదైతే ఉన్నదో ఏ మాత్రం ప్రజలకు ఉపయోగ పడదని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తూ, దీనిని ఉపసంహరించుకుంటే బాగుంటుందని నా పార్టీ తరపున నేను కోరుకుంటున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ప్రజల మీద భారం పడే పద్ధతుల్లో ఈ రోజు పార్లమెంట్ కార్యదర్శి నియామక బిల్లును తెచ్చింది. దానిని సి.పి.ఐ పార్టీ వ్యతిరేకిస్తున్నది. 120 మంది శాసన సభ్యులుండే శాసన సభలో దాదాపుగా పదిహేను శాతం మంత్రులు ఆల్‌రెడీ ఉన్నారు. అదే

విధంగా సెక్రటేరియట్ విషయానికి వస్తే అందులో సగభాగం ఆంధ్రప్రదేశ్‌కి, సగభాగం తెలంగాణకు ఉన్నది. మంత్రులు ఉండడానికి సక్రమమైన ఛాంబర్స్ లేవు. కూర్చోనే పరిస్థితులు లేవు. కనుక రాజకీయంగా వాళ్లను అకామ్‌డేట్ చేయాలనే ఆ పద్ధతులలో ప్రజా ధనాన్ని వృధా చేయడానికి ఈ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. ఈ పార్లమెంటరీ కార్యదర్శులు ఎవరైతే ఉన్నారో వాస్తవంగా ఎంతమంది ఉన్నారు? ఎవరు రాజ్యాంగ పరంగా వారి ప్రమాణ స్వీకారం జరిగిందా శాసన సభలో వారి యొక్క బాధ్యత లేంటి తెలియచెప్పలేని పరిస్థితిలో ఉన్నాము. క్యాబినెట్ మంత్రులకంటే, సహాయ మంత్రుల ర్యాంకు పొంది ఒక ఫైలుపై సంతకం మాత్రం ఉండదు కానీ ఆ హోదా ఉంటుందని చెబుతున్నారు. మరి వారు చేసే పని ఏమిటో ఈ రాష్ట్రానికి, ప్రభుత్వానికి, ప్రజలకు ఏ విధంగా వారు ఉపయోగపడుతున్నారో వాటిపై కూడా క్లారిటీ ఉండాల్సిన అవసరం ఉన్నది. కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో అనేక ఇబ్బందులున్నాయి. అనేకమంది ప్రజలు వారి సమస్యల పరిష్కారం కొరకు ఎదురుచూస్తున్నారు. ఇలాంటి సందర్భంలో ప్రజా ధనాన్ని వృధా చేసే పద్ధతిలో రాజకీయంగా పార్లమెంట్ కార్యదర్శులను అకామ్‌డేట్ చేయాలనే ఒక ఆలోచన ప్రభుత్వం చేస్తున్న ఈ కార్యక్రమాన్ని సి.పి.ఎమ్. పార్టీ తరుపున పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము.

5.30 సా.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, ఇదే సందర్భంలో మా పార్టీ సభ్యులు, ఇతర పార్టీ సభ్యులు కూడా తెలియచేశారు. ఇందులో మరొక అంశాన్ని కూడా గుర్తు చేస్తున్నాను. ఈ పార్లమెంటరీ సెక్రటరీస్ అనే పేరుతో గతంలోనే ఈ సభ ద్వారా స్పీకర్ ఆధ్వర్యాన కొన్ని ప్రొటోకాల్స్ పాటించాలి. ప్రొటోకాల్ నిబంధనలేమిటో, బాధ్యతలేమిటో, పరిస్థితులేమిటో తెలియలేదనేది ఒక ముఖ్యమైన అంశమైతే, ముఖ్యంగా జిల్లాలలో కలెక్టర్లు ప్రొటోకాల్‌ని అర్థం చేసుకునే పరిస్థితుల్లో లేరనుకుంటున్నాను. లేక కలెక్టర్లకు ప్రభుత్వం నుంచి తగిన ఆదేశాలున్నాయా లేవా? లేవంటే ప్రభుత్వం ఆదేశించాల్సిన అవసరం ఉంటుంది. ముఖ్యంగా ప్రొటోకాల్ ప్రకారం శంకుస్థాపన కానీ, ఇనాగరేషన్ కానీ, ఒక ఆహ్వా నం కానీ తెలియచేసినప్పుడు కేంద్ర మంత్రి, ముఖ్య మంత్రి మరియు కౌన్సిల్ ఆఫ్ ది మినిస్టర్స్ అని ఉంటుంది. But Parliamentary Secretary is not one of the Council of Ministers ఆ స్థాయి ఉన్నదని చెప్పడం కానీ కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్ తరువాత పార్లమెంటరీ సభ్యులు, రాజ్యసభ సభ్యులు, ప్రొటోకాల్ ప్రకారం వారు ఆహ్వానంలో ఉండవల్సినటువంటి అవసరం ఉన్నది. కానీ ఈ మధ్య చాలా రోజుల నుంచి తెలుస్తున్నది. మినిస్టర్ తరువాత ఈ పార్లమెంటరీ సెక్రటరీస్‌ని పెట్టి, వారి తరువాత పార్లమెంట్ సభ్యులు, రాజ్యసభ సభ్యులను పెడితే అది పార్లమెంట్ సభ్యులను, ప్రొటోకాల్‌ను అవమాన పరచినట్లు ఉంటుంది. ఈ ప్రొటోకాల్ విషయాన్ని స్పీకర్ గారు ప్రభుత్వం ద్వారా వెంటనే కలెక్టర్లందరికీ తెలియచేయాల్సిన అవసరం ఉంది. కలెక్టర్స్ అర్థం చేసుకోకుండా ప్రొటోకాల్‌ను ఆ విధంగా నిర్ధారణ చేస్తే అక్కడ గందరగోళం ఉండడమే కాదు ఆ పార్లమెంట్ సభ్యులు చాలా బాధ పడతారు. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రివిలేజ్ మోషన్ ఇచ్చిన అంశాన్ని మీకు గుర్తు చేస్తున్నాను. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని వెంటనే ప్రభుత్వం వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉంది.

డా. కె. లక్ష్మణ్ : అధ్యక్షా, పార్లమెంటరీ సెక్రటరీలకు కూడా మంత్రులతో సమానంగా కొన్ని మంత్రిత్వ శాఖలు కూడా కేటాయించినట్లుగా మాకు సమాచారం ఉన్నది. వీరు ఏ విధంగా అకౌంటబుల్? ఒకవైపు మంత్రులు వారివారి శాఖల్లో కొనసాగుతున్నప్పటికీ, అదనంగా వీరికి అదే మంత్రిత్వ శాఖను కేటాయించడం వలన ఫైల్ సర్క్యులేట్ అయినప్పుడు అది పార్లమెంటరీ సెక్రటరీ ద్వారా మంత్రి దగ్గరికి పోతుందా లేక మంత్రి మరల పార్లమెంటరీ సెక్రటరీలకు రెఫర్ చేస్తారా? How they are accountable and answerable? లేదా నామమాత్రంగా పదవి సర్దుబాటు చేయడానికి ఈ బిల్స్‌ను పెట్టారా? ఎందుకంటే ఇంత పెద్ద వ్యవస్థలో పార్లమెంటరీ సెక్రటరీ పదవి బాధ్యతాయుతంగా ఉండేటటువంటి పదవి కాదు. వారికి ఎటువంటి జవాబుదారీతనం ఉంటుంది? ప్రభుత్వంలో, మంత్రి వర్గంలో వారి పాత్ర ఏంటనేది తెలియచేస్తే బాగుంటుందని మంత్రి గారిని కోరుకుంటున్నాను.

శ్రీ కె. జానా రెడ్డి : అధ్యక్షా, ఇప్పుడే మీ దగ్గర నుంచి తెప్పించుకున్నటువంటి ప్రొటోకాల్‌కి సంబంధించిన లేఖ ఇది. లీడర్ ఆఫ్ ది అపోజిషన్ తరువాత Even Council of the మినిస్టర్స్‌కు ప్రొటోకాల్ ఉన్నది. ఆ సంగతి వదిలేసి పార్లమెంటరీ సెక్రటరీలను ఇచ్చి తరువాత వీరిని ఇస్తున్నారు. Leader of the opposition అయితే పట్టించుకోలేదనుకోవాలి. అందుకని గత సభలో స్పీకర్ దగ్గర చాలా చర్చ జరిగి కొన్ని ప్రొటోకాల్స్ పాటించవల్సినటువంటి విధి విధానాలను ఇక్కడ నుంచి అందరి కలెక్టర్లకు తెలియచేసినటువంటి లెటర్ మీ దగ్గర ఉన్నది. అది దృష్టిలో పెట్టుకుని వ్యవహరించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, ఈ పార్లమెంటరీ సెక్రటరీస్ అన్నది ఏదో కొత్తగా తెలంగాణ రాష్ట్రంలో వచ్చినటువంటిది కాదు. ఈ ప్రాక్టీస్ అనేక రాష్ట్రాల్లో ఇప్పటికే కొనసాగుతున్నది. గతంలో కేంద్ర ప్రభుత్వంలో అనేక

సంవత్సరాలుగా కొనసాగింది. ప్రస్తుతం గుజరాత్‌లో ఈ పార్లమెంటరీ సెక్రటరీల వ్యవస్థ కొనసాగుతున్నది. తమరికి గుర్తు చేసే అంశం ఏమంటే దివంగత ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ గారు కూడా మొట్టమొదటిగా పార్లమెంటరీ సెక్రటరీ స్థాయి నుంచే దేశ ప్రధాని అయ్యారనే విషయాన్ని మరచి పోవద్దు. ఈ విధానాన్ని దేశ ప్రధాన మంత్రి గారే ప్రవేశ పెట్టారు. చెన్నా రెడ్డి గారి క్యాబినెట్‌లో కూడా ఈ పార్లమెంటరీ సెక్రటరీస్ వ్యవస్థ ఉన్నది. అందుచేత గౌరవసభ్యులకు విజ్ఞప్తి చేసేదేమంటే ఏదో కొత్తగా తెలంగాణ రాష్ట్రంలోనే పార్లమెంటరీ సెక్రటరీ వ్యవస్థ వచ్చిందనేదీ, కొత్తగా ప్రవేశపెడుతున్నటువంటి వ్యవస్థ కాదు అని తెలియచేస్తున్నాను. పార్లమెంటరీ సెక్రటరీస్ కొత్తగా ఎన్నికైన శాసన సభ్యులు. కానీ, అనుభవం కోసం అసలు సచివాలయమంటే ఏమిటి, ఫైల్ అంటే ఏమిటి, పాలన వ్యవహారం అంటే ఏమిటి ఇవన్నీ కూడా అనుభవం పొందేటటుటవంటి ఆస్కారం ఉంటుంది. కాబట్టి కొత్త రాష్ట్రం కాబట్టి కొత్తగా ఎన్నికైనటువంటి శాసన సభ్యులు కాబట్టి ఈ పార్లమెంటరీ సంప్రదాయాల మీద కానీ, ఈ పరిపాలన మీదకానీ, కొంత అనుభవం పొందేటటువంటి ఆస్కారం వీరికి ఉంటుంది. మంచి దృక్పథంతో, సంకల్పంతో ఈ వ్యవస్థను పెట్టుకున్నాము. ఇందులో వారు మాట్లాడుతున్నటువంటి పద్ధతులలో దురుద్దేశాలు ప్రభుత్వానికి లేవు. కచ్చితంగా రాష్ట్ర మంత్రి స్థాయి హోదా ఇవ్వడం జరిగింది. మహిళలకు ఇవ్వలేదన్నారు. మహిళలు కూడా ఉన్నారు. అందరూ కూడా ఈ చట్టం అమలైనప్పటి నుంచి వారు విధులు నిర్వహిస్తున్నారు. రేపటి బంగారు తెలంగాణ నిర్మాణంలో చట్ట సభల ఔన్నత్యం కానీ, గౌరవం, బాధ్యత తెలియాలనే సదుద్దేశంతో చేసినటువంటిది. అందరూ యునానిమస్‌గా ఈ బిల్లును పాస్ చేయాలని కోరుకుంటున్నాను.

MR. SPEAKER: The question is:

"That the Telangana Parliamentary Secretaries (Appointment, Salaries, Allowances and Miscellaneous Provisions) Bill, 2015 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES, ENACTING FORMULA AND LONG TITLE

MR. SPEAKER: There are no amendments to Clauses 2 to 11, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 to 11, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 11, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI ETALA RAJENDER (MINISTER FOR FINANCE): Sir, I beg to move:

"That the Telangana Parliamentary Secretaries (Appointment, Salaries Allowances and Miscellaneous Provisions) Bill, 2015 be passed."

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Telangana Parliamentary Secretaries (Appointment, Salaries Allowances and Miscellaneous Provisions) Bill, 2015 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

## 3. 2015, తెలంగాణ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల (సవరణ) బిల్లు (2015/ఎల్.ఎ.బిల్లు నెం.2) (ఆమోదించబడినది)

SRI T. HARISH RAO (MINISTER FOR IRRIGATION): Sir, I beg to move:

"That the Telangana (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2015 be taken into consideration."

MR. SPEAKER: Motion moved. Now, discussion on consideration of the Bill. I request the Minister to explain the salient features of the Bill.

శ్రీ టి. హరీశ్‌రావు : అధ్యక్షా, 2005లో ఈ మార్కెట్ యార్డ్ చట్టాలు గతంలో ఈ సభలో తీసుకొచ్చినప్పుడు ఈ రాష్ట్రంలో 130 మార్కెట్ యార్డ్స్ ఉన్నాయి. ఈ మార్కెటింగ్ వ్యవస్థను డీ సెంట్రలైజ్ చేసే దానిలో భాగంగా కొత్త మార్కెట్ కమిటీలు చాలా వరకు రావడం జరిగింది. ఇప్పటికే 150 మార్కెట్ కమిటీలు పని చేస్తూ ఉన్నాయి. మరొక 30 మార్కెట్ కమిటీలు ఏర్పాటు చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. అంటే నియోజక వర్గ స్థాయిలోనే కాకుండా మండల స్థాయిలో ఎక్కడైతే మార్కెటింగ్ డిమాండ్ ఉందో అక్కడ కొత్త మార్కెట్ యార్డ్‌లను తీసుకురావడం

జరుగుతున్నది. ఈ మార్కెట్ యార్డులు వచ్చేటటువంటి క్రమంలో సభ్యుల సంఖ్య గతంలో 18 మంది ఉంటే, ఎక్కువ మార్కెట్ కమిటీలు వస్తున్నాయి, ఎక్కువ అవకాశాలు రావాలనే ఉద్దేశంతో 18 మంది సభ్యులను, 14 మందికి తగ్గించుకోవడం జరిగింది. అదే విధంగా గతంలో ఛైర్మన్ కాల పరిమితి 3 సంవత్సరాలుగా ఉండేది. దానిని ఒక సంవత్సరానికి తగ్గిస్తూ ప్రభుత్వం ఇందులో మార్పులు చేయిడం జరిగింది. దీని ఉద్దేశం ఎక్కువ మంది రైతులకు ఛైర్మన్‌లుగా పని చేసే అవకాశం, భాగస్వామ్యం రావాలనే ఉద్దేశంతో ఈ యొక్క చట్టాన్ని తీసుకు రావడం జరుగుతున్నది.

**5.40 సా.** శ్రీ పి. కిష్టారెడ్డి (నారాయణ్‌ఖేడ్): గౌరవ ఇరిగేషన్ మరియు మార్కెటింగ్ శాఖా మాత్యులు ప్రవేశ పెట్టినటువంటి ఈ బిల్లును మా కాంగ్రెసు పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. మంచి ఉద్దేశ్యంతో ఈ బిల్లును ప్రవేశపెట్టలేదు. గతంలో కూడా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ అండ్ లైవ్‌స్టాక్ మార్కెట్ కమిటీ యాక్టు ఉండేది. ఆ కమిటీలలో 18 మందికి అవకాశం ఉండేది. ట్రేడర్స్‌కు కూడా అవకాశం ఉండేది. ఇంతకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక జీఓ తెచ్చి మార్కెట్ కమిటీ ఛైర్మన్లను నియమించింది. వారు ఉంటే ఈ ప్రభుత్వానికి ఇబ్బంది వస్తుందనే ఉద్దేశ్యంతో మొత్తం అందరినీ తీసివేశారు. పదవీ కాలం పూర్తి కాని అధ్యక్షులు ఎవరైతే ఉన్నారో వారు హైకోర్టుకు వెళ్తే, హైకోర్టు, మీరు ఇష్యూ చేసిన జీఓ రాజ్యాంగ విరుద్ధంగా ఉందని ఈ ప్రభుత్వానికి మొట్టికాయలు వేశారు. దానిని కవర్ చేయడానికి ఈరోజు మంత్రిగారు వేము సభ్యుల సంఖ్యను తక్కువ చేశాము, కమిటీలో చాలా మందికి అవకాశం ఇచ్చాము అంటున్నారు. గతంలో ఉన్న 18 మందిని తీసి వేసి మీ పార్టీ వారినే పెట్టుకోండి. 18 మందికి ఇంకా మూడు సంవత్సరాల కాలం ఉంది. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు, కాంగ్రెసు ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా అదే స్ట్రెంగ్త్ ఉండేది. కమిటీలో ఎక్కువ మంది కాంగ్రెసు పార్టీ వాళ్లు ఉన్నారు కాబట్టి ఇప్పుడు వారిని ఏ విధంగానైనా తీసివేయాలనే ఉద్దేశ్యంతోని ఈ చట్టాన్ని తేవడం జరిగింది. ఎవరి టెర్మ్ పూర్తి అయ్యేవరకూ వారిని కొనసాగించాలి. మీరు చేసేది చట్ట విరుద్ధం. రెండవది, డిస్క్రీషన్ ఆఫ్ ది గవర్నమెంట్ అంటున్నారు. ఆ విధంగా ఎప్పుడూ లేదు. మీకు సంబంధించిన వారిని పెట్టుకోవాలనే ఉద్దేశ్యంతోనే ఈ బిల్లును తీసుకువచ్చారు. ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు. మంచి ఉద్దేశ్యంతోని దీనిని ప్రతిపాదించలేదు కాబట్టి దీనిని మా కాంగ్రెసు పార్టీ వ్యతిరేకిస్తుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ (ఉప్పల్): అధ్యక్షా, ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న వ్యవసాయ మార్కెట్లు, జీవనాధార బిల్లును భారతీయ జనతా పార్టీ కూడా వ్యతిరేకిస్తుంది. ముఖ్యంగా వ్యవసాయ మార్కెట్లు లేదా మార్కెటు కమిటీలు అనేవి రాజకీయాలకు అతీతంగా సాగవలసినటువంటి కమిటీలు. దీనికి సంబంధించినటువంటి విషయంలో 18 ఉన్న సంఖ్యను కుదించేయడం అనేది జరిగింది. దానిదోపాటూ ఛైర్మన్ యొక్క కాలపరిమితిని కూడా సంవత్సరానికి కుదించడం జరిగింది. వీటన్నిటి తోపాటూ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ల కాల పరిమితి కూడా ప్రభుత్వం యొక్క దయాదాక్షిణ్యాల మీద నిర్ణయించబడుతూ తీసుకువచ్చిన బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాము అధ్యక్షా. ఎక్కువ మందికి అవకాశం కలగాలి అంటే సభ్యులను పెంచుకోవాలి. 18 ఉన్నటువంటి సంఖ్యను మీరు 24 చేయండి. అలానే మూడు సంవత్సరాల తరువాత, ఆ కాలపరిమితిని మళ్లీ పెంచండి. సభ్యులందరినీ కూడా కలుపుకొనిపోవాలి. రుణాలను వసూలు చేసుకోవడం, ఆదాయాలను పెంచుకోవడం, మళ్లీ కొత్తగా రుణాలు ఇచ్చుకోవడం అనేది ఒక ఆర్థిక సంవత్సరంలో ఏ రకంగా సాధ్యమవుతుంది. అన్ని విషయాలనూ పరిగణనలోనికి తీసుకోవాలి. కాలపరిమితికి సంబంధించి, మూడు సంవత్సరాలు కాదు ఇంకా ఐదు సంవత్సరాలు అంటే ఇంకా సంతోషించేవాళ్లం. కానీ దానిని ఒక సంవత్సరానికి కుదించడం ఎంత మాత్రం సబబు కాదు. రాజకీయమైనటువంటి బిల్లులాగానే దీనిని అభివర్ణించాల్సి వస్తుంది. ఈ బిల్లును బీజేపి వ్యతిరేకిస్తుందని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాము.

جناب سید احمد پاشاہ قادری(Janab Syed Ahmed Pasha Quadri): اسپیکر صاحب! ابھی ہمارے منسٹر صاحب نے جو بل پیش کیا ہے، یقیناً 1966 کے Marketing خرید، پیداوار اور Production، اس کا مقصد یہ ہے کہ marketing کو بہتر طریقہ کار میں ترقی دینا، بڑھاوا دینا ہے اور اس کے انتظامات کے بہتری پیدا کرنا ایک اچھا اقدام ہے۔ ایم آئی ایم پارٹی کی طرف سے اس بل کی تائید کی جاتی ہے۔

శ్రీ తాటి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, ప్రభుత్వం ఈ బిల్లు పెట్టినటువంటి సందర్భంలో వారిని అభినందిస్తూ, చిన్న సూచన ఏమిటంటే మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి ఒక సంవత్సరం చేయడం వల్ల, వారికి పూర్తి అవగాహన రాదు. కాల పరిమితి పెంచినట్లయితే, ఆ యొక్క మార్కెట్ పరిధిలో ఉన్నటువంటి రైతులలో అవగాహన, మార్కెటింగ్, అక్కడ ఉన్న పాలక మండలికి ఒక అవగాహన ఏర్పడుతుంది. కాబట్టి దానిని తగ్గించకుండా ఉంచాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ : అధ్యక్షా, మార్కెట్ కమిటీ పాలక వర్గానికి సంబంధించిన ఈ బిల్లులో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పదవీకాలం గతంలో మూడు సంవత్సరాలు ఉంటే దానిని ఒక సంవత్సరానికి కుదించడం. అదేవిధంగా పాలక మండలి సభ్యుల సంఖ్య 18 ఉంటే దానిని 14కి కుదించడం అనేది సరియైనది కాదని, సి.పి.ఐ పార్టీగా సభ్యునిగా మేము దీనిని వ్యతిరేకిస్తున్నాము. పాలక మండలికి సంబంధించిన ఛైర్మన్ పదవి ఒకే సంవత్సరం అంటే ఎలా కుదురుతుంది. ఐదు సంవత్సరాలు చేస్తే బాగుంటుందని మేము కోరుతున్నాము. ఎందుకంటే ఆ మార్కెటుకు సంబంధించిన కమిటీ వ్యవహారాలు, మంచి చెడులు అన్నీ కూడా తెలుసుకునే సందర్భంలోనే ఈ సంవత్సరం అంతా కూడా గడిచిపోతుంది. అదేవిధంగా ఈ వ్యవసాయ మార్కెట్‌లలో మధ్య దళారీ వ్యవస్థ చాలా పేరుకుపోయి వుంది. మార్కెటు కమిటీకి సంబంధించిన అధికారుల పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడం వల్ల అనేక ఇబ్బందుకు కలుగుతున్నాయి. కొలతలు, తూకాలు లేక దుకాణదారులు చాలా అవినీతికి అనేక మోసాలకు పాల్పడుతున్నారు. వాటన్నిటినీ సక్రమంగా నడిపించడానికి పాలక మండలి కరెక్టుగా ఉండాలి. మూడు నుండి ఒక సంవత్సరానికి పదవీ కాలాన్ని కుదించడం అంటే ఎలా? ఈ మధ్య కాలంలో కమిటీ ఛైర్మన్‌లను తొలగిస్తూ, ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. వారందరూ తిరిగి మళ్లీ కోర్టుకు వెళ్తే, తిరిగి వారినే కొనసాగించాలని కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. కాబట్టి పాత వారు ఎవరైనా మిగిలిపోయి ఉంటే, వారిని తొలగించాలనే ఉద్దేశ్యంతోనే ఈ బిల్లును తీసుకువచ్చిందని సి.పి.ఐ పార్టీ భావిస్తుంది. మూడు సంవత్సరాల కాలాన్ని ఒక సంవత్సరానికి తగ్గించడం, పాలకమండలి సభ్యుల సంఖ్యను తగ్గించడం సరియైనది కాదు అని సి.పి.ఐ పార్టీ భావిస్తుంది.

శ్రీ కె.జానా రెడ్డి : అధ్యక్షా, ఇప్పటికే ఈ బిల్లుపై చాలా మంది సభ్యులు మాట్లాడారు. రెండే విషయాలు నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయదలుచుకున్నాను. నేను రెండే విషయాలు చూశాను. 1, జనవరి, 2012 నుండి అమలులోకి వస్తుంది అంటున్నారు. అంటే రెట్రాస్పెక్టివ్. చాలా బిల్లులకు రెట్రాస్పెక్టివ్‌గా ఉండకూడదని కోర్టు చెప్పింది. ఈ విషయాన్ని గుర్తుచేసుకోవాలి. ఛైర్మన్ మరియు వైస్ ఛైర్మన్‌తో సహా కమిటీలోని సభ్యులు, ప్రభుత్వం యొక్క అనుగ్రహం ఉన్నంత వరకు మాత్రమే ఉందురు అని బిల్లులో ఉంది. ఇది సబబా అధ్యక్షా?

**5.50 సా.** ఒక నిర్ణయాత్మకమైన నిర్ణయం ప్రభుత్వానికి ఉండాలి. ప్రభుత్వం ఈ ఉద్దేశంతో ఈ పనిచేయాలని నిర్ణయించింది, ఆ ప్రకారం చేయాలని చట్టం ఉంటుంది కానీ ప్రభుత్వ అనుగ్రహం ఉంటేనే మీరు పదవిలో ఉంటారు లేదంటే లేదని చెప్పడం ప్రభుత్వ ఆధిపత్యాన్ని చూపిస్తున్నట్లుగా చట్టంలో ఉంది తప్ప అసలు చట్టరూపంలో లేదని తెలియజేస్తున్నాను. కాలపరిమితిని ఒక సంవత్సరానికి కుదించారు. ఉదాహరణకు మార్చి నెలలో అపాయింట్ చేస్తే మరలా మార్చి నెలలోపే దిగిపోవాల్సిన పరిస్థితిని కల్పించినందున అతని ఒక సంవత్సరంలోనే కార్యకలాపాలు సాగించడానికి అవకాశం ఇచ్చినట్లా లేక కేవలం అలంకారప్రాయం కొరకు పెట్టినట్లా? లేక వందలాది మంది మీ పార్టీ నుంచి నియామకం చేసేందుకు ఉద్దేశించారా? దీనిని తీసుకొస్తున్న ఉద్దేశం ఏమిటో నాకు తెలియదు కానీ దాని వెనుక ఉన్న ఉద్దేశం గురించి చెబుతున్నాను. రాబోయే రోజుల్లో మీరు చేసేదేమంటే ఇపుడున్నదానికి భిన్నంగా ఉండాలి కాబట్టి సభ్యుల సంఖ్యను పెంచడం, తగ్గించడం తప్ప మీపార్టీవారినే నియమించిన తరవాత సంవత్సరం పూర్తికాగానే మరలా పొడిగిస్తామని చెబుతారు. ఆ విధంగా ప్రతి సంవత్సరం పొడిగించుకుంటూ పోతే ప్రజలు ఈ ప్రభుత్వాన్ని హాస్యాస్పదంగా చూసే పరిస్థితి వస్తుంది. అలా చేయని పక్షంలో మరలా రెండు, మూడు సంవత్సరాలకు సవరణ బిల్లు తీసుకురావాల్సి వస్తుంది. ఆ విధంగా చేస్తే ముందుగానే బిల్లులో ఆ విధంగా పొందుపరిస్తే బాగుండేది అనుకునే పరిస్థితి వస్తుంది. అటువంటి పరిస్థితుల్లో ఈ బిల్లును ఉపసంహరించుకొని రైతుల క్షేమం కోసం వ్యవసాయ మార్కెట్ కమిటీలను పటిష్టం చేసేందుకు ప్రజలు, మేధావులు విశ్వసించే విధంగా ఈ బిల్లు ఉండాల్సిన అవసరముంది. లేకపోతే సభలో హాస్యాస్పదమైన బిల్లులు ప్రవేశపెట్టి ప్రభుత్వం తనకు ఇష్టం వచ్చినట్లుగా చేస్తున్నదని ప్రజలు అనుకొంటారు. ఈ బిల్లును ప్రస్తుతం ఉపసంహరించుకొని సవరణలు చేసి బిల్లు ప్రవేశపెట్టడం సబబుగా ఉంటుంది. ఈ బిల్లును వ్యతిరేకించడమే కాకుండా ప్రజలకు ఈ బిల్లు గురించి పదేపదే చెప్పాల్సిన అవసరముందని తెలియజేస్తున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, ఈ బిల్లు చాలా కీలకమైనది. వ్యవసాయోత్పత్తుల కొనుగోలుకు, రైతుల భద్రతకు ఎంతో ముఖ్యమైనది. ఏ పార్టీ అధికారంలో ఉన్నా పాలకవర్గం కాలపరిమితి మూడు సంవత్సరాల నుంచి కుదించడం చాలా ఇబ్బందికరమైనది. సీపీఐ(ఎం) పార్టీ తరపున మేం ఈ బిల్లును పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం. దీనిని మరొకసారి పరిశీలించాలి తప్ప ఇపుడు సభలో పెట్టడం మంచిది కాదు. పాలకవర్గం కాలపరిమితిని మూడు సంవత్సరాల నుంచి సంవత్సరానికి కుదించడం చాలా అన్యాయం. దళారీవ్యవస్థ కొనసాగి చాలా ఇబ్బందికర పరిస్థితులు

వస్తాయి. ఈ నేపథ్యంలో సీపీఐ(ఎం) పార్టీ తరఫున మేం ఈ బిల్లును పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం.

శ్రీ టి. హరీశ్‌రావు: గౌరవ ప్రతిపక్షనాయకులు కొన్ని విషయాలు చెప్పారు. రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ లీగల్‌గా ఎలా ఉంటుందన్నారు. అడ్వకేట్ జనరల్ అభిప్రాయం తీసుకొన్న తరవాతనే దానిని బిల్లులో పొందుపరచడం జరిగింది. నామినేట్ చేయడాన్ని ప్రభుత్వ దయ అని గౌరవ ప్రధాన ప్రతిపక్షనాయకులు అన్నారు. ప్రభుత్వం ఉద్యోగులను మాత్రమే అపాయింట్‌మెంట్ అంటాం. ప్రభుత్వం ఒక కాలపరిమితికి మాత్రమే నియమించేవారిని నామినేట్ చేయడమనే అంటారు. ప్రభుత్వోద్యోగులకు సర్వీస్ రూల్స్ ఉంటాయి. ఈ పోస్టులకు ప్రభుత్వం నామినేట్ చేస్తుంది. అందువల్ల దీనిని నామినేటెడ్‌గా పెట్టడం జరిగింది. కాలపరిమితిని ఒక సంవత్సరమే అని పెట్టారని అన్నారు. దానిని చాలా స్పష్టంగా పొందుపరచడం జరిగింది. కాలపరిమితి పొడిగింపు కూడా ఆయా మార్కెట్ కమిటీని బట్టి ఆరు నెలలకు మించకుండా పొడిగించుకోవచ్చు. ఈ బిల్లులో ప్రభుత్వ ఉద్దేశాలు వేరుగా ఉన్నాయని గౌరవ ప్రతిపక్ష నాయకులు చెప్పారు, కిష్టారెడ్డిగారు చెప్పారు. కిష్టారెడ్డిగారు మంత్రిగా పనిచేయలేదు గానీ జానారెడ్డిగారు చాలాకాలం మంత్రిగా ఉన్నారు. వారికి గతంలో ఉన్న ఆలోచనలోనే ఉన్నారు కాబట్టి వారు అలా మాట్లాడారని నేను భావిస్తున్నాను. 2004లో పది సంవత్సరాల విరామం తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినపుడు ఇటువంటి సవరణలే శాసనసభలో తేవడం జరిగింది. అంతకు ముందు 5 సంవత్సరాల కాలపరిమితిని మూడు సంవత్సరాలకు తగ్గిస్తూ, 14 మంది సభ్యులుంటే ఆ సంఖ్యను 18కి పెంచుతూ గతంలో ఛైర్మన్లుగా ఉన్నవారిని తొలగించడానికి ఆ సవరణ తెచ్చారేమో. అందువల్ల తెలంగాణ రాష్ట్రసమితి ప్రభుత్వం కూడా అదే చేస్తుందనే భావనతో వారు ఇలా మాట్లాడారని నేను భావిస్తున్నాను. మా ప్రభుత్వానికి అటువంటి దురుద్దేశం లేదు. మార్కెట్‌యార్డులను బలోపేతం చేయాలని, మార్కెట్ యార్డులలో ఎక్కువ మంది రైతులకు భాగస్వామ్యం కల్పించాలనే ఉద్దేశంతో తీసుకొచ్చిన చట్టమే తప్ప మా ప్రభుత్వానికి ఎటువంటి దురుద్దేశం లేదు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా మార్కెట్ కమిటీ ఛైర్మన్ల నియామకంలో కూడా రిజర్వేషన్ కల్పిస్తామని, ఎస్సీ, ఎస్టీలకు అందులో ప్రాతినిథ్యం కల్పిస్తామని ఆలోచించిన మొట్టమొదటి ముఖ్యమంత్రి మా ముఖ్యమంత్రిగారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ల నియామకంలో కూడా అన్ని వర్గాలకు అవకాశం కల్పించాలని గత ప్రభుత్వాలు ఎపుడూ ఆలోచించలేదు. కేసీఆర్‌గారు 1985లో శాసనసభ్యునిగా ఎన్నికైన తరవాత ఎస్సీ వర్గానికి చెందిన దాసయ్యను వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా నియమించారు. ఆ ఘనత మా ముఖ్యమంత్రిగారికి ఉంది. మార్కెట్ కమిటీ ఛైర్మన్లుగా అన్ని వర్గాలకు ప్రాతినిథ్యం కల్పించాలని ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తున్నారని మీద్వారా గౌరవసభ్యులకు, రాష్ట్రంలోని అన్ని వర్గాలకు చెందిన రైతులకు తెలియజేస్తున్నాను.

గత ప్రభుత్వాలు రాష్ట్రంలో గోదాముల నిర్మాణం గురించి ఎపుడూ ఆలోచించలేదు. రైతుబంధు పథకం అమలుచేయాలంటే మార్కెట్ యార్డులలో సైంటిఫిక్ గోదాములు లేవు. రైతు తన పంటకు గిట్టుబాటు ధర రానపుడు గోదాములలో నిల్వచేసుకొని రైతుబంధు పథకం కింద రుణం తీసుకొని మంచి ధర వచ్చినపుడు అమ్ముకొనే అవకాశం మీరు పూర్తి స్థాయిలో గతంలో కల్పించలేదు. గోదాముల నిర్మాణానికి రూ.1000కోట్లు ముఖ్యమంత్రిగారు మంజూరుచేసి మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నారు. మన రాష్ట్రంలో మరిన్ని కొత్త మార్కెట్‌యార్డులు రావాలని, మార్కెటింగ్ వ్యవస్థను వికేంద్రీకరించాలని 40 కొత్త మార్కెట్ యార్డుల నిర్మాణానికి ఆమోదించారు. మార్కెట్ యార్డుల నిర్మాణం వివిధ దశలలో ఉనది. తెలంగాణలోని పది జిల్లాలలో ఇప్పటికి 150 మార్కెట్ యార్డులున్నాయి. ఈ సంఖ్య 200కు పైగా పెరిగే అవకాశముంది. మార్కెట్ యార్డు పరిధి తగ్గిపోతుంది కాబట్టి సభ్యుల సంఖ్య కూడా తగ్గడం సబబుగా ఉంటుంది. శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డిగారు ప్రాతినిథ్యం వహించే బాన్స్‌వాడ నియోజకవర్గంలో కొత్తగా రెండు మార్కెటుయార్డులు వస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు రామ్మోహన్‌రెడ్డిగారు తన నియోజకవర్గంలో కూడా కొత్త మార్కెట్ యార్డు కావాలని కోరారు. తాండూరులో కూడా కొత్తమార్కెట్‌యార్డు వస్తుంది. మార్కెట్ యార్డు పరిధి తగ్గినపుడు అందులోని సభ్యుల సంఖ్య కూడా తక్కువగా ఉంటే బాగుంటుందని భావించాం. గతంలో రెండు నియోజకవర్గాలకు ఒక మార్కెట్ యార్డు ఉంటే ప్రస్తుతం రెండు మండలాలకు ఒక మార్కెట్‌యార్డు వస్తుంది. మార్కెట్‌యార్డులలో సమావేశాలు జరిగినపుడు వారికి సిట్టింగ్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో మార్కెట్ యార్డు కమిటీలో సభ్యుల సంఖ్య ఎక్కువగా ఉద్యోగుల సంఖ్య తక్కువగా ఉండే అవకాశముంది. అందుకోసం వయబుల్‌గా చేయడానికి అవసరమైన మార్పులే చేస్తున్నాం తప్ప మాకు ఎటువంటి దురుద్దేశాలు లేవు. తెలంగాణ రాష్ట్రంలో బలమైన మార్కెట్ యార్డు వ్యవస్థ ఉంది కాబట్టి దానిని మరింత శాస్త్రీయంగా ఆన్‌లైన్ విధానం చేయబోతున్నాం. మా సంపత్‌కుమార్ గారు ఈ విషయంలో మమ్మల్ని హర్షిస్తాడు, మాకు ధన్యవాదాలు తెలియజేస్తాడని ఆశిస్తున్నాను. ఎందుకంటే వారు

ఎప్పుడూ దళితుల గురించి పోరాడడంతోబాటు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ గురించి మాట్లాడుతుంటారు. ఎస్సీ, ఎస్టీలు మార్కెట్ కమిటీ ఛైర్మన్‌లుగా కూడా ఉండాలని మన ముఖ్యమంత్రి గారు 1985లో సిద్దిపేటలో చేసినారు. ఇవ్వాళ తెలంగాణ రాష్ట్రంలో కూడా చేసి ఈ దేశానికే ఆదర్శంగా ఉండాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం పని చేస్తున్నదని మనవి చేస్తున్నాను.

6.00 సా. శ్రీ టి.హరీష్‌రావుః బిల్లును అపోజ్ చేయవద్దని బలపరచమని చెప్పేటటువంటి ప్రయత్నం చేస్తున్నాను. ఇప్పటి వరకు ఎవరైనా ఒకరో, ఇద్దరు మిత్రులు వ్యతిరేకించినా దయచేసి మీ మనసు మార్చుకుని దీనిని ఏకగ్రీవంగా పాస్ చేయడానికి మీ అందరి సహకారం ఉండాలని నేను కోరుతున్నాను. ఒక చిన్న ప్రింటింగ్ మిస్టేక్ ఉంది. Page 2 paragraph 2 in the Telangana Agriculture Produce and Livestock Markets (Amendment ) అనేది మేము కొన్ని పుస్తకాలలో సరిదిద్దాము. అమెండ్‌మెంట్ అనే పదం ఉండడానికి అవకాశం లేదు. పొరపాటుగా అచ్చుకావడం జరిగింది. కావున, గౌరవ సభ్యులు దీనిని గమనించాలని మరియు తొలగించాలని కోరుకుంటూ మరొక్కసారి దీనిని ఆమోదించాలని గౌరవసభ్యులందరినీ కోరుతున్నాను.

MR.SPEAKER: The question is :

"That the Telangana Agricultural Produce and Livestock Markets (Amendment) Bill, 2015 be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

MR.SPEAKER: I shall now put the clauses to voting: There are no amendments to clauses 2 to 9, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

The question is:

"That Clauses 2-9, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clauses 2-9, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: I shall now request the Minister for Marketing and Legislative Affairs to move the motion for passing the Bill.

SRI T. HARISH RAO: Sir, I beg to move:

"That the Telangana Agricultural Produce and Livestock Markets (Amendment) Bill, 2015, be passed.

MR.SPEAKER: The question is :

"That the Telangana Agricultural Produce and Livestock Markets (Amendment) Bill, 2015, be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

MR.SPEAKER: I request the Dy.Chief Minister/ Minister for Revenue to move the motion for taking into consideration the Telangana Domestic and Industrial Water Grid Pipelines Acquisition of Right of User in land Bill, 2015.

## 4. 2015, తెలంగాణ గృహ సంబంధ మరియు పారిశ్రామిక వాటర్‌గ్రిడ్ పైపు లైనుల(భూ వినియోగదారుల హక్కును ఆర్జించుట) బిల్లు (2015/ఎల్.ఎ.బిల్లు నెం.1) (ఆమోదించబడినది)

SRI MAHMOOD ALI : Speaker Sir, I beg to move:

" That the Telangana Domestic and Industrial Water Grid Pipelines Acquisition of Right of User in land Bill, 2015, be taken into consideration."

MR. SPEAKER: Motion moved. Now discussion on consideration of the Bill. I request the Deputy Chief Minister/Minister for Revenue to mention the salient features of the Bill.

SRI MAHMOOD ALI: Speaker Sir, the Government of Telangana proposed to execute the Telangana Water Grid which is a mega water supply scheme. The proposal of the scheme is to supply drinking water to Municipalities, Gram Panchayats, habitations and to meet the demand of the industries. To cover the entire state about 1,25,000 kms of pipe line would be laid across 9 districts from more than 36 sources of reservoirs located in between Krishna and Godavari rivers. Since large number of pipelines would be laid across the State, there is need to bring in legislation to enable the Government to acquire the right of user in land to lay the pipe line. Since the Assembly was not in Session, Hon'ble Governor has promulgated the

Telangana Domestic and Industrial Water Grid Pipelines Acquisition of Right of User in land Ordinance 2015. For execution of Telangana Water Grid, a gazette notification to this effect has been published on 20-02-15 as Telangana Ordinance No.3/15.

శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల) : అధ్యక్షా, రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా చేపడుతున్నటువంటి ఈ బిల్లును కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తున్నదని నేను మనవి చేస్తున్నాను. భారత పౌరులకు ఉన్నటువంటి ప్రాథమిక హక్కులో ఆస్థి హక్కు కూడా ఒకటి. ఏ ప్రభుత్వమైన ప్రజాహిత కార్యక్రమాలకు అదేవిధంగా పరిశ్రమలకే కానీ ఇతర అవసరాల కొరకు భూమి సేకరణ చేయవలసి ఉన్నప్పుడు భూ సేకరణ చట్టం ద్వారా ఆ భూ కమతం దారుకు పూర్తిగా నష్ట పరిహారం చెల్లించి ఆ భూమిని గ్రహించడమనేది ఇప్పటివరకు కూడా అమలులో ఉన్న పద్ధతి. కానీ, జరుగుతున్నదేమంటే ఏ ఉద్దేశ్యంతో మీరు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నప్పటికీ దానికి కావలసిన భూమిని పూర్తి స్థాయిలో సేకరించకుండా కేవలం యూజ్ ఆఫ్ సైట్ మాత్రమే పొందే విధంగా మీరు ఈ చట్టాన్ని చేపట్టడము, దేశంలో అన్ని రాజకీయ పార్టీలు కూడా భూసేకరణ చట్టం అనేది భూ కమతం దారుకు అండంగా నిలవాలనే భావనతో జాతీయ స్థాయిలో ఉద్యమం చేపట్టడం జరుగుతోంది. జాతీయ స్థాయిలో అమలు జరుపబడుతున్న భూసేకరణ చట్టం ద్వారా భూకమతందారుడికి నాలుగింతలు భూ పరిహారం చెల్లింప బడుతుందన్నప్పటికీ కూడా పూర్తి స్థాయిలో భూ కమతం దారుకు అండంగా నిలవడం లేదనే ఒక భావనతో సామాజిక ఉద్యమ కారులు అన్నా హజారే గారు కూడా ఉద్యమాన్ని చేపట్టడం జరుగుతోంది. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఉద్దేశాలు కారణాలు తెలపినవాటిలో భూ సేకరణకు అయిన శాసనం క్రింద అన్ని పైపు లైన్లు వేయుటకు పూర్తిగా ఆర్జించగలిగినను పూర్తిగా భూమిని సేకరించే అవకాశం ఉన్నప్పటికీ కూడా భూమి లోపల పైపు లైను వేయడానికి భూమిని పూర్తిగా ఆర్జించడమనేది ఒక సుదీర్ఘమైన ప్రక్రియ. ఇది ఖర్చుతో కూడుకున్నందు వలన భూమిని పూర్తిగా ఆర్జించవలసిన అవసరం లేదని పైపు లైను వేయుటకు మరియు వాటి నిర్వహణకు భూమి వినియోగదారుని హక్కుని మాత్రమే ఆర్జించినా చాలని భావించడం జరిగింది. ప్రభుత్వం ఆర్థిక భారం తగ్గించుకోవాలన్న భావనతో, ఇక్కడ సమయం అనేది ప్రధానము కాదు. యూజర్స్ ఆఫ్ రైట్ మీరు చేపట్టినా లేదా పూర్తి స్థాయిలో ఈ భూ సేకరణ చట్టం ద్వారా భూమిని సేకరించినా కానీ మనకు అంతే సమయం పడుతుంది. ప్రభుత్వం ఒకవైపు రూ. 30-40వేల కోట్లతో ఈ వాటర్ గ్రిడ్ కార్యక్రమాన్ని చేపడుతున్నారని పేర్కొంటూ ఈ భూసేకరణ ద్వారా కమతం దారులకు భూమి పరిహారం పూర్తిగా చెల్లించవలసినటువంటి అవసరాన్ని తొలగించి కేవలం వాటర్ గ్రిడ్ యూజ్ నిమిత్తమై చేపట్టే విధంగా ఈవేళ భూమి యొక్క విలువలో కేవలం పది శాతం మాత్రం చెల్లింపుతో వినియోగానికి హక్కు పొందడం..........

**6.10 సా.** కేవలం వాటర్ గ్రిడ్ యూజ్ కొరకు మాత్రమే చేపట్టే విధంగా భూమి యొక్క విలువలో 10 శాతం చెల్లింపుతో మాత్రమే ఆ భూమి యొక్క వినియోగానికి హక్కు పొందడం, మార్కెట్ విలువకు నాలుగింతలు చెల్లింపు చేయాలనే ఆంక్షలతో జాతీయ స్థాయిలో భూసేకరణ చట్టం రాష్ట్ర స్థాయిలో అమలు చేస్తున్న పరిస్థితిలో భూ సేకరణ చట్టానికి భిన్నంగా కేవలం 10 శాతం మార్కెట్ విలువ చెల్లింపు చేసే విధంగా చట్టాన్ని రూపొందించడం అనేది ఒక విధంగా భారత పౌరుల ప్రజాస్వామ్య హక్కును, ప్రాథమిక హక్కును కాలరాస్తున్నట్టుగా భావించక తప్పదని పేర్కొంటున్నాను. ఆశ్చర్యకరమేమంటే ఎవరి భూమిలో పైపులు వేయడం జరుగుతుందో కేవలం పైపులు వేయడానికి మాత్రమే లబ్ది పొందుతున్నామని పేర్కొంటూ మరొకవైపు ఏ ప్రాంతమైతే భూ వినియోగం కొరకు చట్టం రూపొందిస్తుందో అందులో ఏదేని భవనము లేదా కట్టడమును నిర్మించరాదు. అంటే దాని అర్థం ఏమిటి? పైప్ లైన్ వేసే భాగంలో భూ కమతందారు తిరిగి దేని కొరకు ఉపయోగించుకునే వీలు లేకుండా చెరువు, జలాశయము, ఆనకట్టను ఆ భూమిలో నిర్మించరాదు, లేదా త్రవ్వించరాదు, చెట్టును నాటరాదు అంటే ఆ భూమిని ఇంకేమి చేసుకోవాలి? భూమి విలువలో 10శాతం రైతుకు ఇచ్చి లేదా పూర్తిగా భూమిని సంగ్రహించి ప్రజావసరాలకు గాని, ప్రభుత్వ వాడకానికి గాని వాడుకుంటూ ఆ భూమిలో చెట్టు పెట్టొద్దు, ఆ భూమిని ఇతరత్రా ఏ వినియోగానికీ వినియోగించుకోరాదని ఆంక్షలు విధిస్తున్నారు. ఈ విధంగా ఆంక్షలు విధిస్తున్నప్పుడు పూర్తి స్థాయిలో భూమిని సేకరిస్తున్నట్లుగా భావించక తప్పదు. పైపులు వేయబడిన భూమి, భూమి యొక్క యజమానికి గాని, స్వాదీనదారుకు గాని, పైప్ లైన్‌కు ఏ విధంగాను, ఏ రీతిలోనైనా నష్టము కలిగించరాదు అన్నప్పుడు ఆ రైతు 24 గంటలు అక్కడే కాపలా ఉండాలి. ఏ ప్రాంతంలోనైతే పైప్ లైన్ వేయడం జరిగిందో ఆ పైప్‌లైన్‌కి గాని, ఆ ప్రాంతానికి గాని ఎవరు నష్టం చేకూర్చినా ఆ భూమి యొక్క యజమాని మీద ఆ భారం మొత్తం పడుతుంది. అంటే రైతు వ్యవసాయం చేసుకోకుండా 24 గంటలు అక్కడే కాపలా ఉండాల్సి వస్తుంది. లేని పక్షంలో యాక్షన్ తీసుకుంటున్నారు. ఈరోజు ఏదేని

పరిస్థితిలో ఆ భూమికి చెరుపు జరిగినా సెక్షన్ 5వ, 7వ పరిచ్ఛేదము లేకసందర్భానుసారంగా 8వ పరిచ్ఛేదము క్రింద ప్రాతికారము ఏర్పడిన చర్యలు నిర్వహించు ఏదేని వ్యక్తి ఉద్దేశ్య పూర్వకంగా అడ్డగించు లేదా 5వ పరిచ్ఛేదము క్రింద ఏదేని కందకమును ఉద్దేశ్యపూర్వకంగా నింపివేసెను, లేక ధ్వంశం చేసినను, చెరుపును చెరుపు చేసినను లేక తరలించినను, ఆరు మాసాల శిక్ష. అదే విధంగా 7వ పరిచ్ఛేదము క్రింద వేసిన ఏదేని పైప్ లైన్లు ఉద్దేశ్యపూర్వకంగా తొలగించిన, తరిలించిన, చెరుపు కలిగించిన లేదా ధ్వంశం చేసిన వారెవరైనను ఒక సంవత్సరమునకు తక్కువ కానట్టి మూడు సంవత్సరముల వరకు విస్తరించని కాల వ్యవధికి కఠిన కారాగార వాసముతోను మరియు జరిమానాతో కూడిన శిక్షవేస్తారు. మరి దీనికి లా సెక్రెటరీ ఏ విధంగా సూచన చేశారో, అడ్వకేట్ జనరల్ గారు ఏ విధంగా గైడెన్స్ ఇచ్చారో, ఏ విధంగా చట్టం న్యాయ స్థానంలో నిలుస్తుందో తెలియడం లేదు. ఈరోజు వాటర్ గ్రిడ్ కార్యక్రమం చేపట్టారు. చాలా సంతోషం, కాని, రూ.30-40 వేల కోట్ల ఆర్థిక భారం ప్రభుత్వంపై పడుతున్నప్పటికి మీరు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడానికి సంకల్పించినప్పుడు భూ పరిగణన చేసినప్పుడు రూ.1000 లేదా 2000 కోట్లు ఖర్చవుతుంది. ఈ విధంగా రూ.1000 లేదా 2000 కోట్లు ప్రభుత్వం ఆదా చేసుకోవడానికి లక్షలాది మంది రైతుల పొట్ట మీద కొడుతుంది. మరి ఈ విధంగా 1,25,000 ఎకరాలు అంటే లక్షల కొద్దీ భారం రైతాంగంపై పడబోతోంది. దీనికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఒక అవెండ్‌మెంట్ ఇవ్వడం జరిగింది. The Telangana Domestic and Industrial Water Grid Pipelines (Acquisition of Right of User in Land) Bill, 2015, భారత ప్రభుత్వం అమలు చేయ తలపెట్టినటువంటి ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్‌కు అనుగుణంగా ఈ చట్టాన్ని మార్చాలని గౌరవ స్పీకర్ గారికి అమెండ్‌మెంట్ కూడా ఇచ్చాము. Market value for the land acquired for laying pipeline should be paid as per the Land Acquisition Bill passed by the Central Government. ప్రభుత్వం నిజంగానే తెలంగాణ రైతాంగం యొక్క సంక్షేమాన్ని కాంక్షించే ప్రభుత్వమైతే, ఏ రైతాంగానికి అండగా ఈ ప్రభుత్వం నిలుస్తుందని పేర్కొంటున్నారో ఆ రైతాంగానికి చెరుపు జరగకుండా, ఆ రైతాంగం యొక్క ప్రాథమిక హక్కును, ఆస్తి హక్కును కాపాడే విధంగా ప్రజావసరాల కొరకు భూమిని సేకరించదలిస్తే సేకరించండి. We are not opposing it. భూసేకరణకు వ్యతిరేకం కాదు. కాని, భూసేకరణ చట్టానికి అనుగుణంగా ఆ భూ కమతందారు చెల్లించవలసిన భూ నష్ట పరిహారానికి పునరావాస కార్యక్రమం చేయవలసిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉంది. గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు, పంచాయతీ శాఖ మంత్రులు వాస్తవంగా ఏ ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టారో గాని ఈరోజు తెలంగాణ రాష్ట్రరైతాంగం దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర రైతాంగం యొక్క ఆస్తి హక్కులను, ప్రాథమిక హక్కులను కాపాడే విధంగా ప్రజాస్వామ్య స్ఫూర్తికి అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి అమెండ్‌మెంట్‌ను అనువతించి, దీనికి అనుగుణంగా ఈ బిల్లును మార్చి మీరు సభ ముందుకు రావాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా.కె.లక్ష్మణ్ః అధ్యక్షా, త్రాగునీటి అవసరాలు, లేదా పరిశ్రమలు ఇతరత్రా ప్రజా ఉపయోగాల కార్యక్రమాల నిమిత్తము ప్రభుత్వము యోచిస్తున్నటువంటి ఒక మహత్తర వాటర్ గ్రిడ్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఈ బిల్లును తీసుకొచ్చినట్లుగా మేము భావిస్తున్నాము. ప్రైవేటు వ్యక్తుల భూముల్లో పైప్ లైన్‌లు వేసి ఆ భూమి మీద హక్కు కలిగించమని ప్రభుత్వం అడుగుతోంది. గౌరవ సభ్యులు జీవన్ రెడ్డిగారు పదే పదే రైతులకు సంబంధించిన భూముల గురించే వారు ప్రస్తావిస్తున్నారు. కానీ, ఇది వ్యవసాయదారులకు, రైతులకు మాత్రమే కాకుండా గ్రామాల నుండి, కార్పొరేషన్‌ల నుండి, హెచ్.ఎమ్.డి.ఎ. లిమిట్స్ నుండి కూడా ఈ పైప్‌లైన్ పోయే ఆస్కారం వుంది. భూమి అనేది ఒక సంపద, పూర్వీకులు సంపాదించినటువంటి ఒక హోదా. అటువంటి భూమిని కాపాడుకుంటున్న వాళ్లకు ఉన్న పళంగా ప్రభుత్వానికి హక్కు కల్పించమని అంటోంది. భూమి మీద హక్కు కలిగిన వారు ప్రభుత్వానికి హక్కు కల్పిస్తే దానిపై భూమి హక్కుదారుకు 10శాతం మూల్యం చెల్లిస్తామని చెప్పడం అనేది ఏ మాత్రం సబబుగా లేదు. ఆ విధంగా చెబుతూ మీ భూమిలో పైప్‌లైన్ వేయడానికి ప్రభుత్వానికి హక్కును కల్పించండి కానీ, మీరు మాత్రం ఎట్టి పరిస్థితిలోను ఆ భూమిని ఉపయోగించుకూడదన్న రీతిలో భాష్యం చెబుతున్నారు. పైప్ లైన్‌కు ఉపయోగించిన భూమి పరిధిలో ఎటువంటి భవనము గాని, కట్టడము గాని నిర్మించరాదు. అదేవిధంగా చెరువును, భావిని, జలాశయమును, ఆనకట్టను నిర్మించరాదు. ఆ భూమిలో చెట్టును కూడా పెట్టరాదు. పైప్‌లైన్ వేయబడిన భూమి యొక్క యజమాని గాని, స్వాధీనదారునికి గాని పైప్‌లైన్‌కు ఏ రీతిలోను నష్టం కలిగించరాదు. ఒకవేళ నష్టము జరిగితే ఏ విధమైన శిక్ష వేయబడుతుందో గౌరవ సభ్యులు జీవన్ రెడ్డి గారు చెప్పారు. గతంలో కూడా ఈ విధమైనటువంటి సంఘటనలు చోటు చేసుకున్నాయి. భారీగా రైతులు నష్టపోయారు. హైటెన్షన్ వైర్ల పేరు మీద, గ్యాస్ పైప్‌లైన్ల నిర్మాణం విషయంలో గాని, తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన మధ్య తరగతి కుటుంబీకులు, రైతులు

భారీగా నష్టపోయారు. ఈ రోజు 10శాతం అన్న మాట ఏదైతే ప్రస్తావిస్తున్నారో ఆ యొక్క నష్ట పరిహారం రైతులకు గాని, భూమి యజమానులకు గాని ఏ మాత్రం సమంజసం కాదు. న్యాయం కూడా కాదు. we are not against any water grid pipelines. తప్పకుండా పైప్‌లైన్స్ రావాలి. త్రాగునీటి అవసరాలు తీర్చాలి.

6.20 సా. అధ్యక్షా, We are not against any water grid pipe line వాటర్ గ్రిడ్ పైప్‌లైన్స్ రావాలి. త్రాగునీటి అవసరాలను తీర్చాలి. కేంద్రంలో ఎన్.డి.ఏ ప్రభుత్వం ల్యాండ్ అక్విజిషన్ బిల్లు తీసుకువస్తోంది. ఇప్పుడు ఒక పరిశ్రమ రావాలన్నా, ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టాలన్నా, ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనపరచుకోవాలన్న సందర్భంలో అటు రైతులు కానీ, భూమి యజమానులకు కానీ, నష్టం వాటిల్ల కుండా ఉండాలనే సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకు రాబోతున్న బృహత్తరమైన బిల్లులో, ఆ భూమి మార్కెట్ విలువకు నాలుగు రెట్లు పరిహారాన్ని ప్రతిపాదిస్తున్నది. అటువంటి దానిని ఆలోచించి, Right to use ప్రకారం కాకుండా, ల్యాండ్ అక్వైర్ చేస్తాము, పరిహారము ఇస్తామనడం సమంజసమే. ఎందుకంటే ఈనాడు ఏ వ్యక్తి కూడా భూమిని కోల్పోవాలని కోరుకోరు. తాతలు సంపాదించిన ఆస్తులతో వారి జీవితాలను గడుపుతుంటే మీరు వారి భూములను స్వాధీనం చేసుకుంటామని అలాగే నామమాత్రంగా పది శాతం నష్టపరిహారం ఇస్తామనడం భావ్యం కాదు. ఒకసారి దీనిని పునరాలోచన చేయాలి. రైట్ టు యూజ్ క్రింద పైప్‌లైన్‌కు ఏ మేరకు భూమి ఉపయోగపడుతుందో, ఆ మేరకు దాని కోసం ఎంత డయామీటరు భూమిని హక్కుదారు నుంచి స్వాధీన పరచుకోవాలనే విషయమై బిల్లులో స్పష్టత లేదు. పెద్ద పెద్ద వందల ఎకరాలు ఉన్న వారికి ఇది పెద్ద నష్టం అనిపించకపోవచ్చు. కొద్దిపాటి భూమి ఉన్న వారి భూమిలో పైప్‌లైన్ పేరుపై భూమిని తీసుకుంటే చిన్న కమతాలు ఉన్న రైతులు, వ్యక్తులే నష్టపోతారనే అంశాన్ని మర్చిపోకూడదు. దయచేసి నష్టపోతున్న యజమానులందరికీ కూడా మేము ప్రతిపాదించిన విధంగా నష్టపరిహారాన్ని చెల్లిస్తే సరే. గతంలో హెచ్.ఎమ్.డి.ఏ. పరిధితోబాటు నగర పట్టణ ప్రాంతాలలో కూడా నష్టపరిహారాన్ని ఇవ్వలేదు. అక్కడంతా కమర్షియల్ ఏరియాస్‌గా ఇప్పుడిప్పుడే విలువ పెరుగుతోంది. హైదరాబాద్ కాకుండా ఏ జిల్లాలో అయినా కూడా ఈ పద్ధతి ప్రారంభమైంది. గ్రామాలలో ఉండే ల్యాండ్ వ్యాల్యు, పట్టణాలలో ఉండే ల్యాండ్ వ్యాల్యు ఎలా పెరుగుతున్నాయో మనం అర్థం చేసుకోవచ్చు. మున్సిపాలిటీల్లో ఉన్న స్థలానికి నష్టపరిహారం పదిశాతమని ఉన్న అంశం ఏ మాత్రం సమంజసంగా లేదు. గ్యాస్ పైప్‌లైన్, డ్రైనేజ్ లైన్స్, హైటెన్షన్ వైర్స్, నీటి అవసరాల నిమిత్తం భూ యజమాని నష్టపోని విధంగా చట్టాన్ని తీసుకురావాలి. గతంలో కాకినాడ నుంచి గుజరాత్ వరకు రిలయన్స్ సంస్థ గ్యాస్ పైప్‌లైన్ ఏదైనా వేసిందో, ఆ పైప్‌లైన్ వలన ప్రధానంగా రంగారెడ్డి, మెదక్, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లోని వేలాదిమంది రైతులు భారీగా నష్టపోయారు. ఇవన్నీ మన కళ్లముందు ఉన్నటువంటి ఉదంతాలు. వాటిని దృష్టిలో పెట్టుకుని కూడా ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలు గ్యాస్‌లైన్ వేసినందున ప్రభుత్వానికి సంబంధం లేదంటే ఎలా? నష్టపోయేది మన రైతులు, మన ప్రాంతవాసులే అనే విషయం దృష్టిలో పెట్టుకోవాలి. ఉదాహరణకు గతంలో రిలయన్స్ గ్యాస్ పైప్‌లైన్ వేస్తే రంగారెడ్డి జిల్లాలోని షామీర్‌పేట, మేడ్చల్, కుత్బుల్లాపూర్, మెదక్ జిల్లాల్లోని జిన్నారంలో రైతులు విలువైనభూములను కోల్పోయారు. కానీ Right to use క్రిందవారు హక్కులను పొందడం వలన భారీగా నష్టం వాటిల్లలేదు. దీని ద్వారా మనకు వచ్చిన లాభం కూడా లేదు. మన ప్రాంతానికి ఒరిగిందేమీ లేదు. పైప్‌లైన్ వేసినప్పుడు 30 అడుగులు అటువైపు, 70అడుగులు ఇటువైపు మొత్తం వంద అడుగులు Right to use క్రింద వారి ల్యాండ్ హక్కులను తీసుకోవడం జరిగింది. మీరు ఆలోచిస్తున్న "వాటర్ గ్రిడ్" పైప్‌లైన్ కోసం ఎంత స్థలం అనేది, అలాగే చెట్లు పెట్టకూడదు, భవనం కట్టకూడదు, చెరువులు త్రవ్వద్దు అనే విషయాలు బిల్లులో నిర్దిష్టంగా పొందుపర్చలేదు. మన ప్రాంతంలో ఉన్నటువంటి మధ్య తరగతి కుటుంబీకులు, చిన్న కమతాల రైతులకు భారీగా నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. ఒక మంచి కార్యక్రమం కోసం బిల్లు తీసుకురావచ్చు. అలాగే ల్యాండ్ అక్విషన్ బిల్లు రాబోతోంది. దానికనుగుణంగా నష్ట పరిహారం చెల్లించి బిల్లును తీసుకురండి. ఏదో ఒక ప్రయోజనం లేకపోతే ల్యాండ్ ఇవ్వాల్సిన పరిస్థితి ఎందుకు వస్తుంది. సమైక్య రాష్ట్రంలో గత ప్రభుత్వాల యొక్క తప్పిదాలు, నష్టాల్నీ దృష్టిలో పెట్టుకుని ల్యాండ్ అక్విషన్ బిల్లును కేంద్రం ఇచ్చిన విధంగా తీసుకురండి. తొందరపాటేమీ లేదు, దీనిపై కూలంకషంగా చర్చ జరగాలి. త్రాగు నీరు ఇస్తున్నామని వారి భూములపై హక్కులు పొందడం ఎంత వరకూ సమంజసం కాదు. కనుక ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టవలసి వచ్చినప్పుడు వారికి భారీ నష్ట పరిహారాన్ని ఇవ్వ వలసిన బాధ్యత ఉంది. మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నదేమంటే దీనిని సెలెక్ట్ కమిటీకి పంపించి, వివిధ పార్టీల అభిప్రాయాలను సేకరించాలని, మా ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకోవాలని, మధ్యతరగతి ప్రజలు, రైతులు

నష్టపోకుండా ఒక పకడ్బందీ బిల్లును తేవాలని అలాగే మేమిచ్చిన అమెండ్‌మెంట్స్ పొందుపరిస్తే బాగుంటుందని మా అభిప్రాయం.

جناب جعفر حسین (Janab Jaffar Hussain): محترم اسپیکر صاحب! ابھی جو بل نمبر 1 of 2015 پیش کیا گیا ہے، یہ Water Grid Pipelines (Acquisition of Right of User in Land) کے لئے ہے۔ بے شک پانی کی سہولت تو ہر کسی کو دینا چاہئے، یہ بہت زیادہ اہمیت کی بات ہے، مگر اس بل کے اندر جو لایا گیا ہے، آپ کسی کی زمین acquire کر رہے ہیں تو اس کی جو market value ہے، اس کے ساتھ ساتھ structure value بھی دینا چاہئے، جیسا کہ main city سے، جیسا HMDA کے area سے اگر یہ مل جاتا ہے تو اس کو کس طریقہ سے دیں گے، اس کو بھی fix کرنا چاہئے، اور ساتھ ہی ساتھ اس بل میں اگر فرض کیجئے کوئی piece جیسا آپ پائپ لے کر جا رہے ہیں، جہاں پر بھی بڑے درخت آئیں گے، اس کو آپ کس طریقہ سے دوسری جگہ منتقل کریں گے، اس کے بارے میں بھی سوچنا بے انتہا ضروری ہے۔ اور ایک اور خاص بات یہ ہے کہ اس بل کے اندر rule position تو بہت بنائے ہیں، جیسا for example, suppose کسی کی زمین ہوتی ہے، اس زمین میں کوئی dispute رہتا ہے تو no doubt آپ dispute کا amount نہیں دیتے، اپنے پاس رکھتے ہیں، مگر اس کے ساتھ ہی ساتھ آپ جہاں سے pipeline لے کر جا رہے ہیں، اگر کسی آدمی کو تکلیف ہے، یا وہ proper نہیں ہو رہا ہے تو اگر وہ کورٹ کو بھی جائے تو کورٹ injunction order نہیں دے گا۔ یہ ساری کی ساری چیزیں آپ نے اس بل میں لائی ہیں۔ تو ایسی صورت میں اگر میری زمین ہے، اس کے درمیان سے آپ کا pipeline جا رہا ہے، تو میری زمین دو حصوں میں تقسیم ہو جا رہی ہے، تو آپ کے جو لوگ ہیں، وہ بتائیں گے کہ اس کو یہاں سے لے جانا ہے، تو کیا میری زمین کے دو حصے ہو جائیں گے؟ ان ساری چیزوں پر غور کرتے ہوئے ہم یہ محسوس کرتے ہیں کہ اس بل کا introduction پانی کی سہولت کے لئے بے انتہا ضروری ہے۔ تو ہماری پارٹی کی جانب سے اس بل کی تائید کی جاتی ہے۔ شکریہ۔

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ : అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో త్రాగునీటి సరఫరా పథకం కోసం భూమిని సేకరించే ప్రధానమైన బిల్లు చాలా దారుణంగా ఉంది. రైతుల యొక్క భూములను ప్రభుత్వ పరంగా కానీ, పారిశ్రామికవేత్తలు కానీ, ఇతర పద్ధతులలో భూసేకరణ చేస్తే పరిహారం భారీగా పెంచాలని, మా అఖిల పక్ష సమావేశంలో ఎస్.సి, ఎస్.టి రైతులకు నష్ట పరిహారం పెంచాలని అనేకసార్లు గౌరవ ముఖ్యమంత్రి గారు చెబుతూనే, తెలంగాణ రాష్ట్రంలో దాదాపు లక్ష 25వేల ఎకరాల భూసేకరణ కోసం, కేవలం భూమికి సంబంధించి మార్కెట్ విలువలో పదిశాతం మాత్రమే నష్ట పరిహారంగా ఇస్తామనడం, అలాగే ప్రభుత్వం భూమిని తీసుకుంటామనే బిల్లు చాలా బాధ పెడుతోంది. 2013 భూసేకరణ చట్టంపై గతంలో యు.పి.ఏ. ప్రభుత్వం కేంద్రంలో కొన్ని ఆర్డినెన్స్‌లను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నా కూడా, వివిధ రాజకీయ పార్టీలన్నీ పెద్ద ఎత్తున వ్యతిరేకిస్తున్నాయి. భారతదేశ వ్యాప్తంగా దీనిపై చర్చ జరుగుతున్నది. ఇటువంటి సందర్భంలో త్రాగునీరు మన గ్రామాలకు, పట్టణాలకు, ప్రతి ఇంటికి నల్ల తిప్పితే నీళ్లు వచ్చే కార్యక్రమాన్ని సమర్థిస్తున్నాము. కానీ, వేల కోట్ల రూపాయలు మనం ఖర్చు పెట్టినప్పుడు, రైతులకు సంబంధించిన భూములు తీసుకునే దానిలో భూసేకరణ చట్టం 2013 మార్కెట్ విలువకు నాలుగు రెట్లు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేసిన ఆ చట్టం ప్రస్తుతం అమలులోకి వచ్చే సందర్భంలో, ఆ విషయాన్ని పక్కకు పెట్టి పది శాతం పరిహారం ఇస్తామనడం. అలాగే ఆ భూమిని ప్రభుత్వం తీసుకున్న తరువాత దానిని వాడడానికి వీల్లేదని చెప్పడం చాలా దారుణం.

6.30 సా. ఇప్పటికే ఈ ప్రభుత్వం దళితులకు మూడెకరాల భూమిని కొనుగోలు చేసిచ్చే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. వాటర్ గ్రిడ్‌కి సంబంధించి భూములు పోతున్న వారికి మంచి కాంపెన్సేషన్ ఇవ్వాలి. 2013 భూ సేకరణ చట్టాన్ని పరిగణనలోకి తీసుకుంటే ఆ కాంపెన్సేషన్ నాలుగింతలు ఎక్కువ ఇచ్చే అవకాశం ఉన్నది. అలాంటి చట్టాన్ని ప్రక్కన పెట్టి మేము పది శాతమే నష్టపరిహారాన్ని ఇస్తాము అంటే చాలా ఇబ్బందులు జరుగుతాయి. మీరు మరొకసారి ఆలోచన చేయాలి. ఈ యొక్క బిల్లును అబయెన్స్‌లో పెట్టి సెలెక్ట్ కమిటీలో చర్చించాలి.జాగ్రత్తగా రైతులతో చర్చించాలి. గ్రామీణ ప్రాంతాలలో ఉండే చిన్న చిన్న ప్లాట్లు కలిగిన వారికి, పేద వారికి ఏ మాత్రం కూడా నష్టపోకుండా ఆలోచన చేస్తే బాగుంటుంది. ఎందుకంటే నలభైకోట్ల రూపాయలతో చేపడుతున్న ప్రాజెక్టు ఇది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న ఈ ప్రాజెక్టును, రూ. 2,000 కోట్లు భూసేకరణకు ఇవ్వాలని వెనకడుగు వేస్తే రైతులకు అన్యాయం చేసిన వారం అవుతాము. అందుకనే సి.పి.ఐ పార్టీ ఈ బిల్లుకు పూర్తిగా వ్యతిరేకం. ఈ బిల్లును ఎట్టి పరిస్థితులలోను తీసుకురావడానికి వీలు లేదు. దీనిని అబయెన్స్‌లో పెట్టాలి, సెలెక్ట్ కమిటీ ద్వారా మళ్లీ చర్చించాలి. రైతులకు న్యాయం చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, వాటర్ గ్రిడ్ కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం. ఎందుకంటే సురక్షితమైన మంచినీరు అందరికీ ఇవ్వాలనే ప్రభుత్వం చేయడం శుభ పరిణామం. కానీ ఇదే క్రమంలో, నష్టపరిహారం పదిశాతం ఇస్తామని చెప్పడం చాలా అన్యాయం. దీని వలన పేదలకు చాలా తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. గ్రామాలలో చిన్న చిన్న రైతులు ఉంటారు, వారికి పదిశాతమే నష్ట పరిహారం అంటే ఎలా? మొన్ననే మెదక్, నిజామాబాద్ జిల్లాల్లో ఆగస్టులో ముఖ్యమంత్రి గారు ఒక మీటింగ్ పెట్టినప్పుడు దీనికి నాలుగింతలు కలిపి గిరిజనులకు, పేదలకు

నష్టపరిహారం ఇస్తామని చెప్పారు. ఇది చాలా సముచితం అనిపించింది. ట్రైబల్ ఎమ్.ఎల్.ఏలతో మీటింగ్ పెట్టినప్పుడు ముఖ్యమంత్రి గారు చెప్పారు కాబట్టి, ఆ విషయాన్ని పునఃపరిశీలించాలి. ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపాలని ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను.

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, నిజానికి ఇది గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు ఈ బిల్లును ప్రవేశ పెట్టినప్పటికీ, ఇది మా పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించిన బిల్లు. గౌరవ సభ్యులు అడిగిన కొన్ని ప్రశ్నలకు, వారు లేవనెత్తిన కొన్ని అనుమానాలను, సందేహాలను నివృత్తి చేయాలనే ఉద్దేశ్యంతో మీ అందరితో ఈ అవకాశాన్ని తీసుకుంటున్నాను. పెద్దలు శ్రీ జీవన్‌రెడ్డిగారు చెప్పారు ఈ బిల్లు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉంది, భూసేకరణకు వెళ్లకుండా ప్రభుత్వం ఏదైతే రైట్ ఆఫ్ యూజ్ అని అడుగుతా ఉన్నారో అది కరెక్ట్ కాదు అన్నారు. దానితోపాటు పీనల్ యాక్ట్‌కు సంబంధించి కూడా ఒక విషయాన్ని ప్రస్తావించారు.పెద్దలందరికీ మీ ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము. ఈ దేశంలో 29 రాష్ట్రాలు ఉంటే, ఏ రాష్ట్రంలో కూడా ఇప్పటి వరకు అమలు చేయని పద్ధతిలో, అంటే ఒక పెరీనియల్ సోర్సు నుంచి తీసుకొని చిట్ట చివరి మైలు వరకూ... ఇంట్లో నల్లాను తిప్పితే నీళ్లు వచ్చే విధంగా మేము ఈ ప్రాజెక్టును డిజైన్ చేసుకున్నాము. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని ఈ దేశంలో ఇంత వరకు ఏ రాష్ట్రం చేయ తలపెట్టలేదు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ ఉపశమనాన్ని ఇచ్చే కార్యక్రమాన్ని తీసుకున్నప్పుడు తప్పకుండా కొంతమందికి అసౌకర్యానికి గురి అయ్యే అవకాశం ఉంటుంది అందులో అనుమానమేమి లేదు. చాలా సందర్భాలలో గతంలో అన్ని ప్రభుత్వాలు, ఈ ప్రభుత్వం , ఆ ప్రభుత్వం అనే అని కాదు, అన్ని ప్రభుత్వాలు కూడా భూసేకరణ కార్యక్రమాలు చేశాయి. ప్రభుత్వానికి తప్పకుండా కామన్ ఎమినిటీస్‌కి, సివిల్ ఎమినిటీస్ సంబంధించి కొన్ని ప్రత్యేకమైన హద్దులు ఉంటాయి. లార్జర్ గుడ్ కోసం కొన్ని కార్యక్రమాలను చేయాల్సి ఉంటుంది. అయితే కొన్ని విషయాలను గౌరవ సభ్యులు అపార్థం చేసుకున్నట్లుగా నాకు అనిపించింది. ఎందుకంటే రాజ్యాంగానికి, రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా ఇందులో ఏమీ లేదు. ప్రధానంగా వారు ప్రస్తావించిన అంశం ఏమిటంటే, భూ సేకరణకు ఎందుకు పోవడం లేదు అన్నారు. భూసేకరణ చట్టం యు.పి.ఎ ప్రభుత్వం తెచ్చింది. ఇప్పుడు ఎన్.డి.ఎ ప్రభుత్వం దానిని కొంత సవరించింది, మీరు దానికి ఎందుకు పోవడం లేదు అని అంటున్నారు. ఈ రోజు మనం చేపట్టిన ఈ కార్యక్రమం వల్ల, మనం వేయబోతున్న ఈ పైపులైన్ వల్ల వ్యవసాయదారులకు, ఎవరి నుంచి అయితే భూమిని సేకరిస్తున్నామో, వారికి, వారి జీవనోపాధికి అంతరాయం కలగ కూడదు అనేది మా ఉద్దేశ్యం. ఒక సారి మనం పైపు లైను వేసిన తరువాత కూడా, వారు యధావిధిగా వ్యవసాయం చేసుకునే అవకాశం ఉంటుంది. అంటే భూమి లోపల దాదాపు రెండు మీటర్ల లోపల మనం ఈ పైపులైను వేసుకోబోతున్నాము కాబట్టి వారి వ్యవసాయానికి ఎలాంటి అంతరాయం లేకుండా యధావిధిగా పనిచేసుకునే దానికి అవకాశం ఉంటుందని గౌరవ సభ్యులు గుర్తించాలి. ఎందుకంటే శాశ్వతంగా వారి నుంచి భూమిని తీసుకోవం అంటే వారికి ఇబ్బందే. ఎయకంటే గతంలో మనం చూశాము. భూసేకరణకు వెళ్లినప్పుడు ఎన్ని రకాల పోరాటాలు జరిగాయో, ఎన్ని రకాల ఇబ్బందులు గత ప్రభుత్వాలు ఎదుర్కొన్నామో, దాని వల్ల జాప్యం ఎంత జరిగిందో చాలా ముఖ్యమైన ప్రాజెక్టు లలో కూడా మనం చూశాము. ఈరోజు భూమిని ఎందుకు పూర్తిగా సేకరించడం లేదు అంటే, వారికి, వారి జీవనోపాధికి అంతరాయం కలిగించ కూడదని మాత్రమే. ముఖ్యంగా రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకునే ఈ కార్యక్రమాన్ని తీసుకున్నాము. రెండవది, 1,25,000 ఎకరాలు అన్నారు అధ్యక్షా. గౌరవ సభ్యులు అపార్థం చేసుకున్నట్లున్నారు. గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు ఈ కార్యక్రమాన్ని వివరించే క్రమంలో వారు చెప్పింది, తెలంగాణా వాటర్ గ్రిడ్ స్కీంలో భాగంగా 1,25,000 కిలోమీటర్ల పైపు లైను వేయబోతున్నాము అని చెప్పారు తప్ప, 1,25,000 ఎకరాలు సేకరిస్తున్నాము అనే మాట ఎక్కడా కూడా చెప్పలేదు. భూసేకరణతో నిమిత్తం లేకుండా, డైరెక్టుగా అండర్ గ్రౌండులో మాత్రమే పైప్‌లైన్ వేసుకోబోతున్నాము. ఇంకొక మాట కూడా గౌరవ పెద్దలకు చెప్పాల్సిన అవసరం ఉంది. వారు ఈ నష్టపరిహారం గురించి కూడా అపార్థం చేసుకున్నారు. ఈ నష్టపరిహారం గురించి చాలా స్పష్టంగా బిల్లులో చెప్పాము. ఒక్కసారి గౌరవ సభ్యులందరూ కూడా సెక్షను 10ని చూడండి. సెక్షను 10 క్లాజ్ 1లో "Wherein the exercise of the powers conferred by Secs.5,7,8 by any damage, loss or injury is sustained by any person interested in the land under which the pipeline is proposed to be or has been laid the State Government or as the case may be, the Corporation shall be liable to pay compensation to such person for such damage.

6.40 సా. ఇది సెక్షన్-1లో చెప్పాము. సెక్షన్-4లో చాలా స్పష్టంగా చెప్పిందేమిటంటే "whereas right of the user of any land has vested the State Government or as the case may be the Corporation, it shall in addition to the compensation if any payable under Sub Section (1) be liable to pay the owner and to any other person whose right of enjoyment in that land has been affected in any manner whatsoever by reason of such vesting compensation calculated at 10% of the market value". అంటే దీని ఉద్దేశం భూసేకరణలో వారికి చెల్లించాల్సిన పరిహారం చెల్లించడమే గాకుండా విలువైన భూములకు మార్కెట్ విలువకంటె పది శాతం ఎక్కువగా చెల్లించడానికి కూడా ప్రొవిజన్ పెట్టాం తప్ప కేవలం పది శాతం మాత్రమే చెల్లించి ప్రభుత్వం ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు. ఆ నిబంధనను సభ్యులందరూ గమనించాలని కోరుతున్నాను. పరిహారం కింద సెక్షన్-1, సెక్షన్-4 ఉన్నాయి. వాటిని రెండింటినీ కలిపి చదివితేనే పూర్తిగా అర్థమవుతుంది. పీనల్ యాక్షన్ సంబంధించి పెద్దలు జీవన్‌రెడ్డిగారు ప్రస్తావించారు. పీనల్ యాక్షన్‌కు సంబంధించి ప్రభుత్వం తన ఉద్దేశాన్ని చాలా స్పష్టంగా చెప్పింది. సెక్షన్ 15 సబ్-క్లాజ్ 2లో ప్రభుత్వం చాలా స్పష్టంగా అందులో ప్రస్తావించింది. Whoever willfully removes అంటే ఉద్దేశపూర్వకంగా క్రిమినల్ ఇంటెన్షన్‌తో నష్టం కలిగిస్తే, అసాంఘికశక్తులు దురుద్దేశంతో కార్యక్రమాలు చేస్తే దానికి పీనల్ యాక్షన్ పెట్టాం తప్ప రైతులు కాపలా కాయాలని చెప్పలేదు. వ్యవసాయం గురించి నాకు ప్రత్యక్షంగా తెలియదు, నేను వ్యవసాయం చేసినవాడిని కాదు. నాకు తెలిసినంతవరకు చెబుతాను. పైప్‌లైన్ రెండుమీటర్ల లోతున భూమిలో ఉన్నప్పుడు రైతులు అంత లోతుకు తవ్వాల్సిన అవసరముండదు. గౌరవ సభ్యులు డా.లక్ష్మణ్‌గారు కూడా కొన్ని ప్రశ్నలు అడిగారు. ఎక్కడా కూడా రైతులు తన పొలంలో బావి, జలాశయం తవ్వడానికి తప్ప రెండు మీటర్ల లోతుకు మించి తవ్వరు. పైప్‌లైన్ మార్గంలో బావులు తవ్వడం, జలాశయం నిర్మించడానికి వీలులేదని అందులో నిబంధన పొందుపరచిన మాట వాస్తవం. గౌరవ సభ్యులు డా.లక్ష్మణ్‌గారు మాట్లాడుతూ భూసేకరణ చట్టం ప్రకారం భూమి సేకరించి ఉంటే బాగుండేదని, ఎన్డీయే ప్రభుత్వం భూసేకరణలో భూమికి నాలుగున్నర రెట్లు ఎక్కువ ఇస్తుందన్నారు. ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి కూడా పంపమని కోరారు. With all due respect, I would like to bring one thing to his notice Sir. ఈ ప్రాజెక్టు గురించి గౌరవ ముఖ్యమంత్రిగారికి ఆలోచన ముందునుంచీ ఉన్నది. గత 18 సంవత్సరాల క్రితమే వారు సిద్దిపేట శాసనసభ్యునిగా ఇంటింటికీ నల్లా ద్వారా నీరందించిన విధంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటికీ నల్లా నీరు అందించాలనే ఆలోచన వారికి ఉన్నది.

మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గౌరవ ప్రధానమంత్రిగారి నుంచి ఒక ఉత్తరం వచ్చింది. మేం గుజరాత్ రాష్ట్రంలో వాటర్‌గ్రిడ్ కార్యక్రమాన్ని అమలుచేశాం, అన్ని రాష్ట్రాలూ దానిని అధ్యయనం చేసి అలాంటి కార్యక్రమాలు మీమీ రాష్ట్రాలలో చేపడితే ప్రజలకు లాభం కలుగుతుందని చెప్పగానే ఆ రాష్ట్రాన్ని సందర్శించిన రాష్ట్రాలలో మన రాష్ట్రం మొదటి మూడు స్థానాలలోనే ఉంది. నేను, మా శాఖ ముఖ్య కార్యదర్శి, ఇంజనీర్-ఇన్-ఛీఫ్ గుజరాత్ రాష్ట్రానికి వెళ్లి నాలుగు రోజులు అక్కడ ఉండి ఆ రాష్ట్ర మంత్రి, ఛీఫ్ ఇంజనీర్లతో సమగ్రంగా చర్చించి వ్యక్తిగతంగా పరిశీలించి అధ్యయనం చేసి వచ్చాం. గుజరాత్ రాష్ట్రం 2000వ సంవత్సరంలో యాక్ట్ నంబరు.5 ద్వారా తీసుకొచ్చిన చట్టాన్నే దాదాపుగా అదే ఆలోచనా విధానంతో, స్ఫూర్తితో, నిబద్ధతతో ఈ బిల్లును తీసుకొచ్చాం తప్ప అందులో పెద్ద మార్పులుచేర్పులు చేయలేదు. ఒక కార్యక్రమం ఒక రాష్ట్రంలో విజయవంతంగా అమలుజరుగుతున్నప్పుడు అందులోని మంచిని గ్రహించి మనం కూడా దానిని యథాతథంగా అమలుచేస్తే బాగుంటుందని ప్రయత్నిస్తున్నాం తప్ప మాకు ఎటువంటి దురుద్దేశం లేదు. గుజరాత్ రాష్ట్రంలో ఈ చట్టం అమలులో ఉంది, రైట్ ఆఫ్ యూజ్, రైట్ ఆఫ్ వే ఉంది కాబట్టి దానిని గమనించాలని కోరుతున్నాను. భూసేకరణకు సమయం పట్టినా కూడా ఆ విధంగా చేస్తే బాగుంటుందని చెబుతూ సెలక్ట్ కమిటీకి పంపించమని చెప్పారు. ఈ కార్యక్రమం అమలు గురించి గౌరవ ముఖ్యమంత్రిగారు, ప్రభుత్వం ఎంతో పట్టుదలగా టైంబౌండ్ పెట్టుకొని చేస్తున్నాం. ముఖ్యంగా రాజకీయపార్టీల నాయకులు ఎన్నికలకు ముందు ఓట్లకోసం రకరకాల వాగ్దానాలు చేస్తారు. కానీ గౌరవ ముఖ్యమంత్రిగారు ఎన్నికలైన మూడు నెలలతర్వాత ఈ సభలోనే నాలుగేళ్లలో ఈ పథకాన్ని తప్పకుండా పూర్తిచేస్తామని, పూర్తిచేయకపోతే తరవాత ఎన్నికలలో ఓట్లు కూడా అడగమని చెప్పారు. ఆ విధంగా ఈ సభలో సాహసోపేతమైన ప్రకటన ముఖ్యమంత్రిగారు చేశారు. ఇప్పటికే ఇంటర్ డిపార్టుమెంటల్ కోఆర్డినేషన్ కమిటీలు వేస్తున్నాం, 36 పాయింట్ల నుంచి నీరు తీసుకొనేందుకు నీటిపారుదల శాఖనుంచి అనుమతి కూడా తీసుకున్నాం. అటవీ పర్యావరణ అనుమతికోసం కేంద్ర మంత్రి ప్రకాశ్ జవదేకర్‌గారికి గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ విషయాన్ని

తెలియజేశారు. నీతి ఆయోగ్ సమావేశంలో కూడా గౌరవ ప్రధానమంత్రిగారికి తెలియజేసి ఆ కార్యక్రమ ప్రారంభానికి ప్రధానమంత్రిగారిని మన ముఖ్యమంత్రిగారు ఆహ్వానించారు. నాలుగేళ్లలో ఈ బృహత్తర కార్యక్రమాన్ని పూర్తిచేయాలంటే కొన్ని ఇబ్బందులున్నప్పటికీకొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఎవరినో నష్టపరచడానికో, ఇబ్బందిపెట్టడానికో ఈ బిల్లును తీసుకురాలేదు. తెలంగాణలోని దాదాపు మూడుకోట్ల మంది ప్రజలకు ఇంటింటికీ నల్లాద్వారా రక్షిత తాగునీరు అందించాలని చేస్తున్న ఈ బృహత్తర కార్యక్రమానికి గౌరవ పెద్దలందరూ హర్షించాలి. 1,25,000 కి.మీ. మేర పైప్‌లైన్ వేస్తున్నాం. పైప్‌లైన్ వ్యాసార్థం ఎంత, ఎక్కడెక్కడ ఎంతెంత భూమి కావాలని అడిగారు. ఆ వివరాలన్నీ చెప్పాలంటే గంట పడుతుంది. 4,400 కి.మీ. మెయిన్ ట్రంక్‌లైన్, 48,000కి.మీ. సబ్‌మెయిన్స్, 38,000కి.మీ. అంతర్గత పైప్‌లైన్ గ్రామాలలో వేయబోతున్నాం. 25,000 జనావాసాల్లో 8688 గ్రామపంచాయతీలో వేస్తున్నాం. డయామీటరు ఆ ప్రాంత అవసరాలనుబట్టి ఉంటుంది. అవసరాన్ని బట్టి మూడుమీటర్ల డయా పైపులు కూడా ఉంటాయి. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి హైదరాబాద్‌కు నీటి తరలింపు ప్రాజెక్టు ముగింపుదశలో ఉంది. కృష్ణా మూడో దశ ప్రస్తుతం పని జరుగుతున్నది. హైదరాబాదు మహానగరానికి నీటి తరలింపుకోసం భారీ వ్యాసార్థం గలిగిన పైపులు వేస్తున్నాం. ఈ పైప్‌లైన్ కేవలం వ్యవసాయ భూములు, ప్రైవేట్ వ్యక్తుల భూములలోనుంచి వేసే పైప్‌లైన్ కాదు. వీలున్నచోట రహదారుల వెంబడి, రైల్వే ట్రాక్‌ల వెంబడి ప్రభుత్వ భూమి, రైటాఫ్ వే ఉంది కాబట్టి ఆయాచోట్ల పైప్‌లైన్ వేసేందుకు ప్రయత్నిస్తున్నాం. అనివార్య పరిస్థితుల్లో మాత్రమే ప్రైవేట్ భూములలో పైప్‌లైన్ వేస్తున్నాం తప్ప రైతులకు, ప్రైవేట్ వ్యక్తులకు నష్టం కలిగించే విధంగా ఈ కార్యక్రమం చేయడంలేదు. లైన్‌సర్వే కూడా దాదాపుగా పూర్తయింది. ప్రభుత్వానికి హక్కున్న భూములు కాబట్టి వీలైనంతవరకు జాతీయ రహదారులు, రాష్ట్రరహదారులు, గ్రామీణ రహదారులు, రైల్వే లైన్ల వెంబడి పైప్‌లైన్ వేసేందుకు ప్రయత్నం చేస్తున్నాం. అనివార్య పరిస్థితుల్లో ప్రైవేట్ వ్యక్తుల భూములు, రైతుల భూములనుంచి పైప్‌లైన్ వేయాల్సి వస్తే భూమిలోపల రెండు మీటర్లలోతులో పైప్‌లైన్ వేస్తున్నాం కాబట్టి వారికి ఏవిధంగానూ రైతులకు నష్టం కాదు. సున్నం రాజయ్యగారితోబాటు చాలా మంది గౌరవసభ్యులు ఈ బిల్లును సెలక్ట్ కమిటీకి పంపాలన్నారు. సెలక్ట్ కమిటీకి బిల్లును పంపితే మరింత జాప్యం జరిగే అవకాశమున్నది కాబట్టి ఇలాంటి విలువైన, కీలకమైన, బహుళ ప్రయోజనకరమైన బిల్లు కాబట్టి వారు లేవనెత్తిన అనుమానాలను నివృత్తి చేశానని ఆశిస్తూ ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: అధ్యక్షా, గౌరవమంత్రిగారు మేం లేవనెత్తిన అంశాలకు స్పష్టత ఇచ్చేందుకు ప్రయత్నించారు. 1,25,000 కి.మీ. పైప్‌లైన్ వేస్తున్నామని చెప్పారు కానీ 1,25,000 ఎకరాలు అని గానీ, 1,25,000మంది రైతులు అని గానీ పేర్కొనలేదు. కి.మీ. పొడవున భూమి సేకరిస్తే ఆ భూమిలో చాలామంది రైతులుంటారు. 1,25,000 పరిధిలో లక్షలమంది రైతాంగం తమ భూములు కోల్పోయే అవకాశముంది. ఒక కి.మీ. పొడవునా ఒక రైతుకే భూమి ఉండదు, కనీసం పదుల సంఖ్యలో రైతులుంటారు. పది శాతం కేవలం నామమాత్రమే గానీ besides it we also pay the value అంటున్నారు. Besides it also if you are ready to pay the value you can invoke the Land Acquisition Act. భూసేకరణలో నాలుగు రెట్లు పరిహారం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం చట్టం చేసింది కాబట్టి ఆ చట్టాన్ని అమలుచేయండి. సర్వే సమయంలో, పైప్‌లైన్ వేస్తున్నప్పుడు ఎక్కడైనా పొలంలో పంటకు నష్టం జరిగితే దానికి మాత్రమే పరిహారం ఇస్తామంటున్నారు. నిజంగానే వారు పది శాతానికి అదనంగా పైప్‌లైను వేయబడే భూ విస్తీర్ణంలో పూర్తి స్థాయిలో భూసేకరణ చట్టానికి అనుగుణంగా నష్టపరిహారం చెల్లిస్తే అసలు సమస్యే లేదు.

**6.50 సా.** వారు ఆ అంశాన్ని కన్‌ఫ్యూజ్ చేసే విధంగా మాట్లాడుతున్నారు. మీరు దయచేసి చూడండి. మీకు తెలియక అంటున్నారని నేను అనుకోను. నిజంగా ఈ పదిశాతం కేవలం నామమాత్రమైతే We welcome it. కేంద్ర ప్రభుత్వం ఏ భూసేకరణ చట్టాన్ని అమలు చేస్తుందో, మేము ఇచ్చే అమెండ్‌మెంట్ కూడా అదే. కేంద్ర ప్రభుత్వం అమలు చేయడానికి తలపెట్టిన 2013 భూసేకరణ చట్టానికి అనుగుణంగా నాలుగింతలు నష్టపరిహారం ఇచ్చే విధంగా ఈ అంశం ఉందని అంటున్నారు. రైతాంగానికి ఏ విధంగా నష్టం లేదంటున్నారు. ఆశ్చర్యంగా ఉంది. దీనిలో ఒక చిక్కు పెట్టారు. తోటలు పెట్టుకునే వారు ఏమి కావాలి? మామిడి తోటలు అలా చేస్తారా? పండ్ల తోటలకు అనుమతిస్తున్నారా? వ్యవసాయం పలు రకాలుగా ఉంటుంది. వరి పొలం, ఇరిగేటెడ్ డ్రై క్రాప్, హార్టికల్చర్, పండ్ల తోటలు పెట్టే వారి పరిస్థితి ఏమిటి? దానికి తోడు పైప్‌లైన్ బ్రేక్ డౌన్ వస్తుంది. అప్పుడది మన చేతులలో లేదు. అది వస్తే తప్పకుండా ఓపెన్ చేయవలసిందే. ఎప్పటి కప్పుడు నష్టం చేకూరే అవకాశం ఉంది. చెట్లనే కాకుండా ఇలా అడ్డుకట్ట వేసుకోకూడదు, నిలువు కట్ట వేసుకోకూడదు, పొలంలో నీరు నిలబడవద్దు, నిలబడితే

క్రిందకు సీపేజ్ వస్తుందని పూర్తి స్థాయిలో రైతాంగాన్ని అరికడుతున్నారు. రైతుకు పది శాతం ఏదైతే నామ మాత్ర పరిహారం చెల్లిస్తున్నారో దానితో, రైతును కాపలాదారుగా మారుస్తున్నారని అంటున్నారు. వారు క్రిమినల్ యాక్షన్ గురించి మాట్లాడుతూ, ఎవరైనా ఉద్దేశ్యపూర్వకంగా చేస్తేనే అని అంటున్నారు. ఉద్దేశ్య పూర్వకంగా అంటే ఏమిటి? Un -intentionally పైపు లైనుకు నష్టం జరిగితే ఎలా? పైపులైనుకు నష్టం చేకూరుతుందని తెలిసి కూడా రైతుకు సంబంధించిన భూమిలో మీరు పైప్‌లైన్ వేయడం వల్ల రైతుకు నష్టం జరుగుతుంది. మంచినీటి సరఫరా సర్ఫేస్ వాటర్ అంద చేయడం ఏదైతే ఉందో అందరూ వెల్‌కమ్ చేస్తున్నారు. ఇది మంచి ప్రోగ్రామ్. చివరకు ఏమవుతుందో చూద్దాము. We welcome it. రూ.40వేల కోట్లతో కార్యక్రమాన్ని చేపడుతున్నప్పుడు రైతాంగానికి చెల్లించే రూ.1000 కోట్లు లేక రూ.2000 కోట్లు ఇచ్చినా, ఏది చేసినా రైతు సంక్షేమం కోసమే కదా. రైతుల భూమి కేవలం రైతు యూజ్ క్రింద నామ మాత్రంగా సేకరించి, ఆ రైతు ఆక్రోశానికి గురి అయితే ఎలా? దానికి తోడు లక్ష్మణ్‌గారు అర్బన్ ఏరియా రూరల్ ఏరియా అనే కాక రైతుకు ఎక్కడైతే నష్టం వస్తుందో అక్కడ మాత్రమే చెల్లింపుల గురించి మాట్లాడుతున్నారు. రైల్వేట్రాక్, రోడ్లు ఎక్కడ ప్రభుత్వ భూమి ఉందో అక్కడ నుండి తీసుకువెళ్లండి.

ఎక్కడైతే రైతుకు, వ్యక్తికి నష్టం జరుగుతుందో, భూకమతానికి నష్టం జరుగుతుందో దానికి 2013 భూసేకరణ చట్టానికి అనుగుణంగా నాలుగింతలు నష్టపరిహారం చెల్లించే అవకాశం ఉంది. మరియు పునరావాస ప్యాకేజీ ఉంది అధ్యక్షా. దయచేసి ఆ విధంగా కార్యక్రమం చేపట్టండి. మా జానారెడ్డిగారు ప్రతిపాదించిన విధంగా, కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన భూసేకరణ చట్టానికి అనుగుణంగా సేకరించాలని కోరుతున్నాము. దీనిని ప్రతిపాదించి బిల్లు ఆమోదించినట్లయితే ఇది డెఫినెట్‌గా రైతాంగానికి గొడ్డలిపెట్టుగా మారబోతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి: గౌరవ మంత్రిగారు చెప్పిన విధంగా వాటర్‌గ్రిడ్ ప్రోగ్రామ్ సక్సెస్ కావాలి. నల్లా ద్వారా ఇంటింటికి నీరు అందాలని మేమందరం కోరుకుంటున్నాము. కాని ఈ సందర్భంలో భూమిని పైపులైను నిమిత్తం, దేని కోసం ఉపయోగించుకోవాలని అనుకుంటున్నామో, దాని వల్ల మిగతా వారికి నష్టం వాటిల్ల కూడదని మా అభిప్రాయం . వాటర్‌గ్రిడ్ కార్యక్రమం సక్రమంగా అమలు జరగాలి, పైప్‌లైన్ వేయాలి. Right to use అనే దాని కంటే it is better, you acquire the land.

మీరు ల్యాండ్ అక్వైర్ చేస్తే, కేంద్రం తెచ్చే కొత్త భూసేకరణ చట్టం ద్వారా, ఇష్టం ఉన్నా లేకున్నా ప్రజాహిత కార్యక్రమాల కోసం మనం తీసుకుంటున్నప్పుడు, భారీగా నష్టపరిహారం చెల్లిస్తే , వారిని కన్సోల్ చేయడానికి ఆస్కారం ఉంటుంది. మంత్రిగారు ఒక మాట చెప్పారు. We are prepared to pay suitable compensation. Apart from that compensation మేము పది శాతం అదనంగా ఇస్తున్నామన్నారు. ఆ విషయం నేను బిల్లులో చూడలేదు. I could not see that in the Bill. వీళ్లు సూటబుల్ కంపెన్సేషన్ ఇస్తున్నామని, దానికి అదనంగా పది శాతం కంపెన్సేషన్ ఇస్తున్నామని అన్నారు. వారు చెప్పిన విషయం బిల్‌లో లేదని చెబుతున్నాను. What we feel, suitable compensation అంటే ల్యాండ్ అక్వైర్ చేస్తేనే సూటబుల్ కంపెన్సేషన్ అవుతుంది. Right to use క్రింద పోయినప్పుడు అది సాధ్యం కాదు. మీరు అక్వైర్ చేయండి. అక్వైర్‌చేసే దానికి సూటబుల్ కంపెన్సేషన్, అఫ్లియేటెడ్ గా ఉన్న ల్యాండ్ ఏదైతే అక్వైర్ చేస్తున్నారో బిల్‌కు అనుగుణంగా దానికి కంపెన్సేషన్ ఇవ్వండి. వారు చెప్పినట్టుగా, అర్బన్, టౌన్, మున్సిపాలిటీ ఏరియాల్లో మీ డ్రీమ్ ప్రాజెక్టు ప్రకారం టౌన్స్‌లో ఉన్న ప్రతి మూల మూలన ఉన్న వారికి ఇవ్వాలనేది మీ ఉద్దేశ్యం. అది మీ లక్ష్యం కూడా ఈ అర్బన్ ఏరియాలో టౌన్స్‌లో ప్లాట్ మధ్యలో నుండి పైప్‌లైన్ పోతే ఆ భూమి దేనికీ ఉపయోగపడదు. అదే మీరు అక్వైర్ చేసుకుంటే దానికి స్యూటబుల్ కంపెన్సేషన్, నాలుగింతలు క్యాష్ రూపంలో ఇస్తే వారిని సంతృప్తి పరచగలము. ప్రాజెక్ట్ సక్సెస్ కావాలి. ఈ ప్రాజెక్టు వల్ల నష్టపోయే వారికి స్యూటబుల్ కంపెన్సేషన్ ఇస్తేనే , దానికి సార్థకత ఉంటుంది .

మనం వారికి నీళ్లు ఇస్తున్నామని, ఈ చేతితో భూమిని లాగుకోవడం మంచిది కాదు. దీనిని అబయెన్స్‌లో పెట్టండి. తొందర ఏమి లేదు. పకడ్బందీగా తీసుకురండి. We are all here to support this Bill provided with some amendments. It hardly matters. దయచేసి మీరు మంచి హృదయంతో ఆలోచన చేయండి. తొందర ఏమి లేదు. దీనిని పునరాలోచన చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, గౌరవ పెద్దలకు రెండు విషయాలు క్లారిఫై చేయవలసిన అవసరం ఉంది. ముందుగా వారికి నా విజ్ఞప్తి. This Bill clearly states, as is written “we are clearly bringing this Bill for right of use”. భూమిని ప్రభుత్వపరంగా చేపట్టే కార్యక్రమంలో, వినియోగించుకోవడానికి మాత్రమే తీసుకొచ్చిన కార్యక్రమం తప్ప ఇంకొకటి కాదు. This is

not a Bill which is promulgating the right to acquire. మనం ల్యాండ్ అక్విజిషన్‌కు సంబంధించి చర్చకు వస్తే , అప్పుడు భూ సేకరణ చట్టం ఇన్‌వోక్ చేయగలుగుతాము. మనం కేవలం భూమిని ఈ కార్యక్రమానికి సంబంధించి రైతులకు ఇబ్బంది కలుగకుండా శాశ్వతంగా వారిని నిర్వాశితులు చేయకుండా, వారికి హక్కుగా ఉన్న భూమిని, వారికి దూరం చేయకుండా, కేవలం వినియోగించుకోబోతున్నాము. దానికి వినియోగించుకున్నందుకు కూడా కంపెన్సేషన్ పే చేయబోతున్నామని స్పష్టంగా చెబుతున్నాము.

భూ సేకరణ చట్టం అనేది రైతుల నుండి భూమిని సేకరించి పూర్తి స్థాయిలో శాశ్వతంగా తీసుకుంటే వర్తిస్తుంది తప్ప ఇతరత్రా వర్తించదని తెలియ చేస్తున్నాను. మనం స్పష్టంగా చెబుతున్నాము. భూమి మీద సంపూర్ణమైన హక్కులు రైతులకే ఉన్నప్పటికీ కేవలం right of use వినియోగించుకోవడానికి మాత్రమే. ఇది ఒక బహుళ ప్రయోజనకరమైన ప్రాజెక్టు. ప్రతి కులానికి, ప్రతి వర్గానికి, ప్రతి మతానికి సంబంధించిన ప్రాజెక్టు. మొత్తం రాష్ట్రంలోని ప్రతి వర్గానికి, మతానికి, ప్రతి ఒక్కరికి ఇంటింటికి నీళ్లు అందించే కార్యక్రమానికి సంబంధించి అందరికీ ఉపయుక్తంగా ఉండే ప్రాజెక్టు కాబట్టి సహకరించాలని కోరుతున్నాను. లక్షా ఇరవై ఐదు వేల కిలోమీటర్లు పైప్‌లైన్ ఉన్న మాట వాస్తవం . మొత్తం గ్రిడ్ అంతా ఉంటుంది. 78వేల కిలోమీటర్లు పూర్తి స్థాయిలో హ్యాబిటేషన్సు 25 వేల జనావాసాలు, మున్సిపాలిటీలున్నాయో వాటిలో ఉంటుంది.

**7.00 రా.** మొత్తం గ్రిడ్ చూసినట్లైతే 1,25,000 కిలో మీటర్ల పైప్ లైన్ ఉంటుంది. ఆ 1,25,000 కిలో మీటర్లలో 78,000 కిలో మీటర్లు పూర్తి స్థాయిలో హ్యాబిటేషన్ 25 వేల జనాభా మున్సిపాలిటీల్లో ఉంటుంది. గ్రామాల్లో ఏ విధంగా అంతర్గత పైప్ లైన్లు వేసుకుంటామో, వాటికి సాధారణంగా గతంలో ఏ ప్రభుత్వం ఎప్పుడూ భూసేకరణ చేయలేదు, కనీసం నష్ట పరిహారం కూడా చెల్లించలేదు. గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా పల్లెల్లో రహదారుల వద్ద అంతర్గత పైప్ లైన్లు వేసుకుంటూ పోవడం అక్కడి ఆనవాయితీ. అక్కడ కొత్తగా భూసేకరణ చేయరు, రైట్ ఆఫ్ యూజ్ కూడా లేదు. గ్రామాల్లోని వారందరికి ఉపయోగంగా ఉంటుంది కాబట్టి, తప్పకుండా ఆ గ్రామం అంతా సమిష్టిగా అంగీకరిస్తారు. ముఖ్యంగా 1,25,000 కిలో మీటర్లలో 78,000 కిలో మీటర్ల గ్రామాల్లోని అంతర్గత పైప్ లైన్ గురించి మాత్రమే నేను ప్రస్తావించాను. కాబట్టి దీనికి సంబంధించి ఎవరో నష్టపోతారన్న భావన ఎవరికీ అవసరం లేదు. కేవలం గ్రామాల్లో అంతర్గతంగా వేసుకున్న పైప్ లైన్ వల్ల ఎవరికీ నష్టం లేకుండా, ఇబ్బంది లేకుండా వేసుకున్న పైప్ లైన్. ఇకపోతే సాధ్యమైనంత వరకు 4,400 కిలో మీటర్ల మెయిన్ ట్రంక్ లైన్‌ను మనకు ఉన్న ప్రభుత్వ ఆస్తులైనటువంటి అటవీ భూములు, రెవెన్యూ భూములు, జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, ఆర్ అండ్ బి, పంచాయతీ రహదారుల వెంబడి లేదా రైల్వే ట్రాక్‌ల వెంబడి, తీసుకుపోయే ప్రయత్నం చేస్తాము. మొత్తంగా చూస్తే వ్యవసాయదారులకు, రైతులకు సంబంధించిన వారిని శాశ్వతంగా వారి భూమికి దూరం చేయకుండా, వారిని నిర్వాసితులను చేయకుండా, వారి నుండి భూ సేకరణ చేయకుండా వారి భూమి మీద వారికే పూర్తి హక్కు కల్పిస్తూ కేవలం ప్రభుత్వం వినియోగించుకున్న భూమికి ప్రభుత్వం చెల్లించబోతున్న నష్ట పరిహారం అక్కడి డిస్ట్రిక్ట్ కలెక్టర్ లెవెల్లో గాని, వాటర్ సప్లై కార్పొరేషన్‌లో భాగంగా ప్రతి జిల్లాల్లో ఒక ఎస్.సి., ప్రతి జిల్లాలో ఒక డి.ఇ ఉండబోతున్నారు. వారి ఆధ్వర్యంలోను మరియు రెవెన్యూ యంత్రాంగం ఆధ్వర్యంలోను రైతు యొక్క నష్టపరిహారం నిర్ధారించి ముందుగా రైట్ ఆఫ్ యూజ్ కొరకు రైతులకు నష్ట పరిహారం చెల్లించడం జరుగుతుంది. అది కాకుండా అదనంగా 10శాతం చెల్లించడం జరుగుతుంది. 10శాతం అంటే గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు అపార్థం చేసుకున్నట్లు ఉన్నారు, నాకు ఎక్కడా కనపడలేదని వారన్నారు. దయచేసి పేజ్ నెం. 7 & 8 లో ఉంది. పేజ్ నెం. 7లో సెక్షన్–10 లో చూపించాము I request you to look at Page No.7 in English version of the Bill. Sub Clause (1) of Clause 10 says, "……., as the case may be, the Corporation shall be liable to pay compensation to such person for such damage, loss or injury, the amount of which shall be determined by the competent authority in the first instance." ఇది పేజ్‌నెం.7, సెక్షన్ 10 క్లాజ్–1 లో ఉంది. అదే సెక్షన్‌లో క్లాజ్–4 చూసినట్లైతే కాంపెన్సేషన్ అప్పటికే చెల్లించిన దాని పైన ప్రభుత్వం వినియోగించుకోబోతున్న భూమిపై రైతుకు కలిగిన నష్టాన్ని నిర్ధారించి వారికి చెల్లించిన తరువాత మరల దాని మీద 10శాతం అదనంగా చెల్లించడానికి క్లాజ్–4 లో చాలా స్పష్టంగా చెప్పబడింది. Sub Clause (4) of Clause 10 "………., as the case may be, the Corporation, it shall in addition to the Compensation if any payable under sub-section (1), be liable to pay to the owner and to any other person whose right of enjoyment in that land has been affected in any manner whatsoever by reason of such vesting,

compensation calculated at 10% of the market value of the land on the date of the publication of the notification under sub-section (1) of Section 3." ఇప్పటికే మనం చెల్లించిన దాని మీద 10శాతం చెల్లించడానికి ఈ బిల్లులో వెసులుబాటును కలిగించుకున్నాము.

DR. K. LAXMAN: What is the compensation that is proposed to be paid?

SRI K.T. RAMA RAO: That has to be decided by the Competent Authority. ఈ బిల్లు ద్వారా మనం భూసేకరణ చేయడంలేదు, భూమిని వినియోగించుకుంటున్నాము. భూసేకరణ చేసినట్లైతే మీరు అంటున్న భూసేకరణ చట్టం అమలులోకి వస్తుంది. కాబట్టి, ఈ కార్యక్రమం ద్వారా భూమిని వినియోగించుకోబోతున్నాము తప్ప ఆ భూమిని శాశ్వతంగా దూరం చేయడంలేదు, వారి జీవనోపాధికి భంగం కలిగించడంలేదు, వారి హక్కును తీసుకోవడంలేదు. వారి భూమి వారి వద్దనే ఉంటుంది. వారు వ్యవసాయం చేసుకుంటారు. అండర్‌గ్రౌండ్‌లో 2 మీటర్ల లోతులో పైప్‌లైన్ ఉన్నప్పుడు రైతులు వ్యవసాయం చేసుకోడానికి ఎటువంటి భంగం కలుగదు, నష్టం కూడా జరుగదు. ఇన్ని బహుళ ప్రయోజనాలున్న ప్రాజెక్టుకు సంబంధించి ఇన్ని రకాల లాభాలు ఉన్న ప్రాజెక్టుకు సంబంధించి ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టంపై సందేహాలు నివృత్తి అయ్యాయని అనుకుంటున్నాను. కాని పక్షంలో ఇంకా వివరించడానికి సిద్ధంగా ఉన్నాము. మీరు లేవనెత్తిన అనుమానాలను, సందేహాలను ప్రభుత్వం నివృత్తి చేసింది కాబట్టి పూర్తి స్థాయిలో ఈ బిల్లును ఆమోదించమని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, మేము ల్యాండ్ అక్వైర్ చేయడంలేదు, రైట్ టు యూజ్ నిమిత్తం మాత్రమే తీసుకుంటున్నామని గౌరవ మంత్రిగారే స్వయంగా చెప్పున్నారు. ఆ రైట్ టు యూజ్ కాంపెన్సేషన్ కలెక్టరు డిసైడ్ చేస్తారని అంటున్నారు. కాంపిటెంట్ అథారిటీ కలెక్టర్ కానీ, వారు ఏ గైడ్‌లైన్స్‌తో కాంపెన్సేట్ చేస్తారు? వారికి ఎవరు గైడ్‌లైన్స్ ఇస్తారు? కాంపిటెంట్ అథారిటీకి గైడ్‌లైన్స్ రాష్ట్ర ప్రభుత్వమే ఇవ్వాలి, గైడ్‌లైన్స్ ఏ విధంగా ఉన్నాయో తెలపాలి. మీరు ఇవ్వబోయే గైడ్‌లైన్స్ ఇందులో పేర్కొనలేదు. దానిని బట్టి ఏమి తెలుస్తోందంటే for laying pipeline by conducting survey ఏదైనా డామేజ్ జరిగినట్లైతే ఆ డామేజ్‌ని నిర్ధారించడానికి కాంపిటెంట్ అథారిటీకి హక్కు ఇచ్చినట్లు గ్రహించాల్సి ఉంటుంది. భూసేకరణ చట్టం మేము చేయడంలేదని, గౌరవ మంత్రిగారు సభను మిస్‌లీడ్ చేస్తున్నారు. క్రాప్ డామేజ్ మీద నష్టం జరిగినట్లైతే ఆ నష్ట పరిహారాన్ని గుర్తించిన దానికి అదనంగా రైట్ టు యూజ్ కొరకు మార్కెట్‌వ్యాల్యులో 10 శాతం ఇస్తున్నారు. ఏ మాత్రం నష్టం రైతుకు కలిగించకూడదు అనే ఆలోచన మీకు ఉన్నట్లైతే భూ సేకరణ చట్టాన్ని తీసేయండి. ఇల్లు కట్టొద్దు, చెట్టు పెట్టొద్దు, తోటలు పెట్టుకోండి అని మీరే అంటున్నారు. తోటలు అంటే చెట్లు కావా? హార్టికల్చర్‌ను ప్రోత్సహిస్తున్నామని గౌరవ ముఖ్య మంత్రి గారే అంటున్నారు.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు గాని, ప్రభుత్వం గాని గమనించాల్సిందేమంటే ఈ బిల్లును మేము వ్యతిరేకించాలని, ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశ్యం మాది కాదని మీరు అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ల్యాండును వినియోగానికి మాత్రమే మేము తీసుకుంటున్నామని మంత్రిగారు చాలా విషయాలు తెలియజేశారు. నష్టపరిహార చట్టాన్ని వినియోగించకుండా భూమిని తీసుకునే హక్కు ఈ చట్టం ద్వారా ఉందా? నేను ఒకట్రెండు పాయింట్లు అడిగాను. కంపెన్సేషన్ ఇస్తాము అది ఇంకా 10శాతం ఎక్కువ ఇస్తామని అంటున్నారు. మీ ఉద్దేశ్యం ఏమిటంటే కంపెన్సేషన్ కన్నా 10శాతం ఎక్కువ ఇస్తాము కదా అని. ఇప్పుడు చెప్పున్న ప్రకారం కాంపిటెంట్ అథారిటీ మార్కెట్‌వ్యాల్యులో ఒక లక్ష రూపాయలు మార్కెట్‌వ్యాల్యు ఉంటే 10వేలు అదనంగా చేర్చి, ఒక లక్షా పది వేల రూపాయలు ఇవ్వమని ఉంది. ఎక్కువ మొత్తం ఇచ్చినప్పుడు కంపెన్సేషన్ అనే పదం వస్తుంది. లేదా, వినియోగం కొరకు ఇవ్వదలచుకుంటే, లీజ్‌కి ఇవ్వదలచుకుంటే లేదా ఇద్దరి మధ్యలో ఒప్పందం కుదిరి మీరు భూమిని వినియోగించుకోండి నాకు ఇంత ఇవ్వండి అని ఒప్పందం కావాలి. అది లేకుండా తప్పకుండా తీసుకోవాల్సిందే అంటున్నారు.

7.10 రా. మూడవ అంశం ఏమిటంటే ఇప్పుడున్నటువంటి కంపెన్సేషన్ అన్నారుగా What is that compensation? ఇప్పుడున్న కంపెన్సేషన్ యాక్ట్‌ను దృష్టిలో ఉంచుకుని పదిశాతం అనేటటువంటి పదాన్ని చేర్చాల్సిన అవసరం ఉందా, లేదా? దీనితోపాటు మీరు కేవలం భూమిని ఉపయోగించుకుంటామని చెప్పి రెండు మీటర్ల లోతు మాత్రమే త్రవ్వకంలో పోతుందనడం, అలాగే మీరు ఎలాంటి నష్టం జరగదని ప్రజలకు చెబుతున్నారు. కానీ, రైతు నాకెలాంటి నష్టం లేదని రైతు భావించాలే కానీ, భూసేకరణ జరిగిన ప్రదేశంలో భవనం కట్టకూడదు, చెట్టు వేయకూడదు, మరేమి చేయకూడదంటే, ఆ భూమి మీ స్వాధీనంలో ఉండాలనే ఉద్దేశం కాదా, తప్పనిసరిగా ఉండాలి అది అవసరం కూడా. ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే

బాగుంటుంది. గౌరవ సభ్యులు చెప్పినట్టు చిన్న చిన్న రైతుల వద్ద అర ఎకరం పొలం ఉంటే, 15 గుంటలుంటే దానిలో రెండు పక్కల స్థలం పోయిన తరువాత రెండు, మూడు గుంటలు వదిలిపెడితే పూర్తి స్థలాన్ని తీసుకోకపోతే రైతు పరిస్థితి ఏమవ్వాలి. ప్రభుత్వం మరొకసారి ఈ విషయమై ఆలోచించాలి. రెండు, మూడు గుంటలు ప్రక్కన వదిలిపెట్టి మీరు తీసుకున్నది పది గుంటలైతే ఒక భవన నిర్మాణం చేసుకోవాలంటే అందులో భవనం రాదు. భూమి విలువైనది, ఉపయోగంలో ఉన్నది అయితే ఆ భూమిని దేనికీ ఉపయోగించుకోకుండా ఇబ్బందులకు పాలయ్యే పరిస్థితి వస్తుంది. ఇలాంటి పరిస్థితులు వచ్చినప్పుడు ఆందోళనలు వస్తాయి. కనుక రైతాంగం మొత్తం ఎదురు తిరిగే పరిస్థితి వస్తుంది లేదా, కోర్టులకు వెళ్లి లిటిగేషన్‌లో పడేసే పరిస్థితులు వస్తాయి. మీ ఆ ఆశయాన్ని, లక్ష్యాన్ని చేరడానికి కాలయాపన జరిగి నిజంగా మీరు అనుకుంటున్నటువంటి దానికి విఘాతం జరుగుతుందనే పరిస్థితిని కూడా మీరు ఆలోచించుకోవాలి. కనుక ఈ విషయంపై సమగ్రమైనటువంటి విధంగా ఇంకా మంచి ఎక్స్‌పర్ట్స్‌తో, న్యాయవాదులతో ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ఈ విషయం హడావుడిగా చేయవలసినటువంటిది కాదు. అందుచేత మేము ఇచ్చిన అమెండ్‌మెంట్ బిల్లుతో కలపాలని లేదా బిల్లు సమగ్రంగా చేయడానికి సమయం తీసుకోమని చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాము.

డా. కె. లక్ష్మణ్ : అధ్యక్షా, మంత్రి గారు మా అనుమానాలు నివృత్తి అయ్యాయన్నారు. కాని మా అనుమానాలు నివృత్తి కాలేదు. కనుకనే పదే పదే అడుగుతున్నాము. In the larger interest of public మేము ఈరోజు కన్విన్స్ అయితే కాదు, మేమే కన్విన్స్ కానప్పుడు, మిగిలిన వారిని కూడా కన్విన్స్ చేసే స్కోప్ లేదు. ఉదాహరణకు రిలయన్స్ గ్యాస్ పైప్‌లైన్ వలన రంగారెడ్డి, మెదక్, నల్గొండ, ఖమ్మం జిల్లాలు ఎఫెక్ట్ అయ్యాయి. మనమందరం ఒకసారి విజిట్ చేద్దాం. రైతులు ఎంత భారీగా నష్టపోయారో, ఏ విధంగా వారు బాధపడుతున్నారో చూద్దాం. ఈ రిలయన్స్ గ్యాస్ పైప్‌లైన్స్ హెచ్.ఎమ్.డి.ఏ లిమిట్స్‌లో ఉన్నాయి. ఇవన్నీ Live Examples. ఒక ఫ్లాట్‌లో పైప్‌లైన్ 30 అడుగులు ముందు, 70 అడుగులు వెనుకవైపు, వరకు పోతే భవనం కట్టుకోవడానికి ఎట్టి పరిస్థితులలో హెచ్.ఎమ్.డి.ఏ వారు అనుమతి ఇవ్వడం లేదు. మొత్తం భవనం కట్టుకోవడానికి లేదు.

(అంతరాయం)

ఏ పైప్‌లైన్ గురించి చెబుతారో చెప్పండి. మీరే చెప్పండి దేని గురించో..... గుడ్డిగా చట్టాలు తేవాలనీ కాదు చట్టసభలలో, ఉపన్యాసాలు ఇవ్వాలనీ కాదు. ఒకరినొకరు దూషించుకోవాలనీ కాదు. చట్టం చేసేటప్పుడు పదిసార్లు ఆలోచించాలి, ఆత్మవిమర్శ చేసుకోవాలి. ప్రజలకు ఉపయోగపడుతుందా లేదా అని, మనం చేసే చట్టాల వలన ప్రజలు నష్టపోతున్నారా అనే విషయం ఆలోచన చేయాలి. ఆత్మ విమర్శలు చేసుకోవాలి. కొన్నివేలమంది ఇళ్లు కట్టుకోకుండా హెచ్.ఎమ్.డి.ఏ. లిమిట్స్‌లో ఉన్నారు. రంగారెడ్డి, మెదక్, నల్గొండ, ఖమ్మం ఈ నాలుగు జిల్లాలు హెచ్.ఎమ్.డి.ఏ. లిమిట్స్‌లో ఉన్నాయి. ఎవరూ ఇళ్లు కట్టుకోడానికి ఆస్కారం లేదు. ఎందుకంటే గ్యాస్ పైప్‌లైన్‌వారి భూమిలో నుండి పోయింది కాబట్టి, రెండు వందల గజాల భూమి ఉంది అనుకుంటే, ఆ భూమిలో 30 అడుగులు ముందు, 70 అడుగులు వెనుక వదిలిన తరువాత ఇళ్లు కట్టుకోవాలి. ఇవన్నీ ప్రాక్టికల్‌గా ఉన్నటువంటి ప్రాబ్లమ్స్‌ను దృష్టిలో పెట్టుకోకుండా, హడావుడిగా చట్టం చేసి, బిల్స్ పాస్ చేసుకునేందుకు కాదు తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఉన్నది. దీని వలన ప్రజలకు మేలు జరుగుతుందా, వాటర్ పైపులు ఇవ్వడానికి పదిమందికి నీళ్లు ఇవ్వడానికి, వందమంది నష్టపోతున్నారా అనే విషయాలను ఒకసారి ఆలోచన చేయాలి. ఈ బిల్లునిఅబయెన్స్‌లో పెట్టండి మరొకసారి చర్చిద్దాం. ప్రాక్టికల్‌గా జరిగే సంఘటనలు కళ్లముందు చూస్తున్నాము. హెచ్.ఎమ్.డి.ఏ. ఫ్లాట్స్‌ను ఎందుకివ్వడం లేదు. ఇళ్లు కట్టుకోడానికి, వ్యవసాయం చేసుకోడానికి ఇబ్బంది లేదని, మీరు అస్యూరెన్స్, పర్మిషన్స్ ఇప్పిస్తామని చెప్పండి. 300-400 గజాలున్న భూమిలోంచి పైప్‌లైన్ పోతే ఇళ్లు కట్టుకోడానికి వీలు లేదు. గతంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుకుని మంచి చట్టం తీసుకురావాలనేది మా ఆలోచన. దయచేసి హడావుడిగా ఆదరబాదరగా చేయకుండా దీనిని అబయెన్స్‌లో పెట్టండి, వాటిని ఎక్స్‌పర్ట్స్‌తో, బాధితులతో చర్చిద్దాం. హెచ్.టి. వైర్ లైన్స్ పోతున్న భూములు చూడండి. హైదరాబాదులో కూడా లైన్స్ పోయే దగ్గర ఇళ్లు కట్టుకోడానికి లేని పరిస్థితులున్నాయి వీటన్నికీ మీరు ప్రత్యామ్నాయం చూపిన తరువాత మీరు ఈ కార్యక్రమాన్ని చేపట్టండి. ఆదరబాదరగా చేసిన తరువాత ఇబ్బంది పడేటటువంటి పరిస్థితులున్నాయి, ప్రెస్టీజ్‌కి పోకండి. కనుక దయచేసి దీనిని అబయెన్స్‌లో పెట్టి సెలెక్ట్ కమిటీకి పంపవలసిందిగా బి.జె.పి తరఫున స్పష్టంగా కోరుతున్నాము.

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, గౌరవ పెద్దలకు నేను మరల విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతిపక్ష నాయకులు జానారెడ్డి గారు

కాంపెన్సేషన్‌కి సంబంధించి ప్రస్తావించారు. ఎక్కడైనా ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలను చేస్తున్నప్పుడు ఏదైనా భూమిలోంచి ఆ పైప్‌లైన్ పోతున్నప్పుడు, కంపెన్సేషన్ రెండు రకాలుగా ఇవ్వబడుతుంది. ఏదైతే భూమిలోంచి పైప్‌లైన్ పోతోందో ఆ భూమిలో స్టాండింగ్ క్రాప్ ఉంటే దానిని అసెస్ చేస్తాము. లేదా కమర్షియల్ క్రాప్ ఉంటే దానిని అసెస్ చేసి, దానికి మనం కాంపెన్సేషన్ ఇస్తాము. స్టాండింగ్ క్రాపైతే పంట నష్టం జరుగుతుంది కనుక, పంట నష్ట పరిహారంతోపాటు పదిశాతం నష్ట పరిహారం చెల్లించడం జరుగుతుంది. ఉదాహరణకు ఒక రైతుకు ఉన్న 5 ఎకరాల భూమిలో పైప్‌లైన్ పోతుందనుకుంటే ఆ అర ఎకరానికి సంబంధించి మార్కెట్ విలువను అసెస్ చేసి దానిలో పదిశాతం ఇవ్వబోతున్నాము. స్టాండింగ్ క్రాప్‌కు ఇచ్చే నష్టపరిహారమే కాకుండా, అదనంగా ఆ భూమిని మనం వినియోగించుకుంటున్నందుకు, Once again I repeat. We are not acquiring the land, but we are merely using the land. ఆ అంతరాన్ని అర్థం చేసుకున్నట్లయితే ప్రభుత్వం తెచ్చిన ఈ బిల్లులో ప్రొవిజన్ పెట్టి మంచి నష్ట పరిహారం ఇపించవచ్చని మీ ద్వారా స్పష్టంగా చెబుతున్నాను. వ్యవసాయానికి సంబంధించి రైతులకు ఏ రకమైన ఇబ్బంది ఉండబోదు. మరల, మరల చెబుతున్నా. ఏ పరిస్థితిలో కూడా రైతులకు నష్టం జరగబోదు రెండు మీటర్ల లోపల భూమికి ఉపరితలంలో పైప్‌లైన్ పోతున్నప్పుడు ఏ రైతు కూడా ఏ పంట వేసుకునేందుకు ఇబ్బంది ఉండదు. ఇది మాత్రం స్పష్టంగా చెబుతున్నాను. కొన్ని కండీషన్స్ ఉన్నాయి. మీరు చెప్పింది వాస్తవం. మహావృక్షాల వంటి చెట్లు పెట్టినట్లయితే వేర్ల వలన ఆ పైప్‌లైన్‌కి ఇబ్బంది కలుగుతుందనే ఆలోచన ఈ ప్రభుత్వం చేసింది. రెండవది బావులు, జలాశయాలు తవ్వడం వలన ఆ పైప్‌లైన్, కార్యక్రమం ధ్వంశం అయ్యే అవకాశాలున్నాయి. కోట్లమందికి ప్రయోజనం కలిగించే ప్రాజెక్టు కాబట్టి ఈ చిన్న చిన్న కండీషన్స్ పెట్టడం జరిగింది తప్ప, మరొక ఉద్దేశం లేదు. జానారెడ్డి గారు పీనల్ య్యాక్షన్ గురించి చెప్పారు. కానీ, రైతులు చాలా తెలివైనవారు. గుజరాత్ రాష్ట్రం వారు పంపించిన గెజిట్. దాదాపుగా మన రాష్ట్రం తీసుకొచ్చిన చట్టం లాగానే, వారు అదే స్ఫూర్తితో, మన పద్ధతిలోనే చట్టాన్ని తెచ్చారు. ఇది బహుళార్థకమైన ప్రాజెక్టు దీని వలన పారిశ్రామిక అవసరాలు, త్రాగునీటి అవసరాలను తీర్చడం, వీటితోపాటు మొత్తం రాష్ట్రంలోని కోట్లాదిమందికి రక్షిత మంచి నీరు అందించడం ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది కాబట్టి ఈ ఆలోచన చేస్తున్నాము.

పెద్దలకు విజ్ఞప్తి చేస్తున్నాను, నేను చెప్పకూడదనుకున్నాను.. రిలయన్స్ పైప్‌లైన్‌కు సంబంధించి ప్రస్తావించారు. రిలయన్స్ పైప్‌లైన్ వేసేప్పుడు కూడా చట్టం చేశారు. అప్పుడు వారికి రైట్ ఆఫ్ వే ఇచ్చారు. రాష్ట్ర ప్రయోజనాలకు, దేశ ప్రయోజనాలకు సంబంధించి కొన్ని ప్రాజెక్టులు తీసుకున్నప్పుడు, కోట్ల మందికి మేలు జరిగేప్పుడు వందల మందికి అసౌకర్యం కలుగుతుంది. మేము ఎవరిని నిర్వాశితులను చేయడం లేదు. వారి హక్కును తీసుకోవడం లేదు. మీరు వారి హక్కును తీసుకోమంటున్నారు. భూసేకరణ చేయండి అంటున్నారు. వారి హక్కును, భూమిని తీసుకోమంటున్నారు. మేము ఆ పని చేయబోవడం లేదు. భూమి మీద హక్కును వారికే సంపూర్ణంగా వదిలి పెడుతూ వారి భూమికి పూర్తి స్థాయిలో వ్యవసాయ యోగ్యత కల్పిస్తున్నాము. కేవలం మంచి నీరు కోసం ఒక ప్రాజెక్టులో భాగంగా ఈ కార్యక్రమం చేస్తున్నాము.

**7.20 రా.** అందులో కూడా ఇందాక స్పష్టంగా చెప్పాను. ప్రభుత్వానికి సంబంధించిన రోడ్లు, రైల్వేలైన్లు, ఫారెస్ట్ భూములు, ప్రభుత్వ భూముల నుండి మాత్రమే చేస్తాము. సాధ్యమైనంతవరకూ వ్యవసాయదారులకు, ప్రైవేట్ వ్యక్తులకు, ఇతరులకు నష్టం జరగకుండా ఈ కార్యక్రమం చేస్తున్నాము. అసౌకర్యం కలుగుతున్న చోట దానికి తగిన మొత్తంలో నష్టపరిహారం, ఇంక్రిమెంటల్‌గా ల్యాండ్ మీద పది శాతం కాంపెన్సేషన్ ఇవ్వబోతున్నాము. ఈ బిల్లు యొక్క సదుద్దేశ్యాన్ని అందరూ అర్థం చేసుకోవాలని పెద్దలను కోరుతున్నాను. నేను మళ్లీ చెబుతున్నాను. గుజరాత్ రాష్ట్రం ఈ విధంగా చేసింది, మిగిలిన రాష్ట్రాలు కూడా చేస్తాయి. మనం భూమిని వినియోగించుకోబోతున్నాము తప్ప వారి దగ్గర నుండి స్వాధీనపరచుకోవడం లేదు. రెండు మీటర్ల లోపు పైప్‌లైన్ వెళ్తుంది కాబట్టి ఏ రకమైన ఇబ్బంది ఉండదు. పది శాతం మార్కెట్‌వాల్యూని ప్రభుత్వం ఇవ్వబోతుంది. భూమి మీద హక్కును అదే విధంగా ఉంచుతూ, ఇంకొకవైపు జరిగిన అసౌకర్యానికి నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వబోతుంది. ప్రభుత్వం మంచి ఆలోచనతో ఈ బిల్లును తీసుకొచ్చింది. ప్రభుత్వం యొక్క సదుద్దేశాన్ని అర్థం చేసుకొని, అందరూ సమిష్టిగా ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రి గారే రెండు మాటలు చెబుతున్నారు. ముందు మాట్లాడినప్పుడు మార్కెట్ వాల్యూలో పది శాతం, in addition to the compensation being paid అని చెబుతున్నారు. Its only crop damage or whatever damage is caused, దానికి అదనంగా ఇస్తామని అని ఇప్పుడు చెబుతున్నారు.

శ్రీ కె. తారకరామా రావు : ఇందాక చెప్పిన దానికి, ఇప్పుడు చెప్పిన దానికి ఏమీ తేడా లేదు. స్టాండింగ్ క్రాప్ ఉంది. దానికి సంబంధించి ఏదైతే మనం భూమిని తీసుకుంటున్నామో, ఏదైతే పైప్‌లైన్ ఈ భూమిలో నుండి వెళ్తుందో, మనం పైప్‌లైన్ వేస్తున్నప్పుడు పంట నష్టం జరుగుతుంది కాబట్టి కాంపెన్సేషన్ చెల్లించబోతున్నాము. దానితోబాటుగా, ఎంతైతే భూమిని రైతుల దగ్గర తీసుకోబోతున్నామో, ఆ భూమి విలువకు సంబంధించి పది శాతం మార్కెట్ వాల్యూని కూడా చెల్లించబోతున్నాము. దయచేసి పెద్దలు గుర్తుంచుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి : రైట్ టు యూజ్ క్రింద తీసుకుంటున్నటువంటి దానికి మార్కెట్ వాల్యూలో పది శాతం చెల్లించబోతున్నారని మంత్రి గారు చెబుతున్నారు. If I am right. నేను అదే అంటున్నాను. దాని అర్థం ఏమిటి, రైట్ టు యూజ్ క్రింద మీరు ఇవ్వబోయేది కేవలం పది శాతం మాత్రమే. మీరు చేపట్టే కార్యక్రమం మంచిది అయినప్పటికీ నలభై వేల కోట్ల రూపాయల ఆర్థిక భారం పడుతుంది. మంచినీటిని ప్రజలకు అందించాలని భావంతో కార్యక్రమాలు చేపడుతున్నారు. రైతాంగానికి పూర్తి స్థాయిలో భూసేకరణ చేయకుండా, రైట్ టు యూజ్ క్రింద వినియోగించి మేము వాడుకుంటామంటే ఎట్లా? నేను ఇప్పుడే చెప్పాను. పండ్ల తోటలకి ఇది ఏ విధంగానూ ఉపయోగపడదు. మనం భేషజాలకు వెళ్లవలసిన అసరం లేదు. మేము పూర్తిగా సహకరించడానికి సిద్ధంగా ఉన్నాము. కేంద్రప్రభుత్వం భూసేకరణ చట్టాన్ని వినియోగించి దానికి అనుగుణంగా మార్కెట్ విలువకు నాలుగింతలు కాంపెన్సేషన్ పే చేసే అవకాశం ఉంది. ప్రైవేట్ భూములను తీసుకుంటే అది వేరు. ఈ ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించడానికి సంసిద్ధం వ్యక్తం చేయడం లేదు కాబట్టి మేము వాకౌట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

డా.కె. లక్ష్మణ్ : అధ్యక్షా, మేము చాలా స్పష్టంగా చెప్పాము. రైతులు నష్టపోయే పంటకు, నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పడం సంతోషం. భూమి వినియోగం కోసం పది శాతం కాంపెన్సేట్ చేస్తామని అంటున్నారు. ఆ పది శాతానికి బదులుగా, కొత్త ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్ ప్రాకారం, ఆ భూమికి సంబంధించి, నాలుగు శాతం మార్కెట్ వాల్యూని ఇవ్వాలని మేము ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దానికి ప్రభుత్వం సమ్మతించడం లేదు. మున్సిపాలిటీలలో, అర్బన్ ఏరియాస్‌లో పైపులు వేయడం వల్ల ప్లాట్లు నష్టపోతున్నాయని ప్రభుత్వం స్పష్టం చేయడం లేదు. నాలుగు రెట్లు భూమి విలువ ఇస్తారో లేదో స్పష్టం చేయడం లేదు. భవన నిర్మాణం చేసుకోకుండా ఆ ల్యాండ్ వృధా అయిపోతుంది కాబట్టి దానికి పరిహారం ఇస్తారా అనేది స్పష్టం చేయడం లేదు. ఆ పైప్‌లైన్ వెళ్లే భూమికి సంబంధించి పది శాతం మాత్రం మీకు నష్టపరిహారం ఇస్తామంటున్నారు. భూమి మొత్తం ఉపయోగం లేకుండా అవుతుంది. ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేకపోతుంది. దీనిని అబయెన్స్‌లో పెట్టి, సెలక్ట్ కమిటీలో చర్చిద్దామని చెబుతున్నా ప్రభుత్వం సుముఖత చూపడం లేదు. ఆదరాబాదరాగా ఈ బిల్లును పాస్ చెయ్యాలనే ఉద్దేశ్యంతో ఉన్నారు. దీని వల్ల మేలు జరగదు కాబట్టి మేము ప్రొటెస్ట్ చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీకి చెందిన శాసనసభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ : అధ్యక్షా, ఈ బిల్లుకు సంధించి సిపిఐ పార్టీ తరపున మేము అనేక సార్లు అనేక సూచనలు ఈ ప్రభుత్వానికి చెప్పాము. ఈ బిల్లులో అనేక లోపాలున్నాయి. రైతులకు అన్యాయం జరుగుతుంది. 2013 భూసేకరణ చట్టం ప్రకారం, భూసేకరణ చేసి రైతులకు న్యాయం చేసి ఆ భూములను వాడుకుంటే పరవాలేదు కాని పంట నష్టపరిహారానికి సంబంధించి డబ్బు మాత్రమే ఇస్తాము అంటున్నారు. పది శాతం పెంచి ఇస్తామంటున్నారు. నగర ప్రాంతాలలో విలువైన ప్లాట్లను వాడుకుంటామంటున్నారు. పైప్‌లైన్లు వేస్తారు కాబట్టి ఇల్లు కట్టుకునే పరిస్థితి లేదు, పండ్లతోటలు వేసుకునే పరిస్థితి ఉండదు. రైతులకు అన్యాయం జరగకూడదు, పట్టణ ప్రాంతాలలోని లబ్దిదారులకు అన్యాయం జరగవద్దని చెప్పాము. ఈ బిల్లును అబయెన్స్‌లో పెట్టి, సెలక్ట్ కమిటీకి రిఫర్ చేయమని చెప్పాము. పునరాలోచన చెయ్యండి, మేమందరం సహకరిస్తామని చెప్పినా ప్రభుత్వం వినకుండా ముందుకు వెళ్తున్నందుకు ప్రొటెస్ట్ చేస్తు వాకౌట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా సిపిఐ పార్టీకి చెందిన శాసనసభ్యుడు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, ఇది చాలా ప్రాముఖ్యత కలిగిన అంశం. మంచినీటి పథకం. రెండు మీటర్ల లోతుకు ఈ పైప్‌లైన్‌ని వేస్తున్నాము, ఇళ్లు నిర్మించుకోవచ్చు, వ్యవసాయం చేసుకోవచ్చు అంటున్నారు కాని చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడుతుంది. భూసేకరణ చట్టానికి సంబంధించి మనం పునః పరిశీలించకుండా 10 శాతం మాత్రమే పరిహారం ఇస్తామని ప్రభుత్వం చెబుతుంది. అందుకు సిపిఐ (యం) పార్టీ తరపున నిరసిస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా సిపిఐ(యం) పార్టీకి చెందిన శాసనసభ్యుడు సభ నుండి వాకౌట్ చేశారు)

7.30 రా. MR. SPEAKER: The question is:

"That the Telangana Domestic and Industrial Water Grid Pipelines (Acquisition of Right of User in Land) Bill, 2015 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

MR. SPEAKER: The Members who have given notice to the amendments are not present in the House and hence the amendments are not moved.

CLAUSES, ENACTING FORMULA AND LONG TITLE

MR. SPEAKER: There are no amendments to Clauses 2 to 20, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 to 20, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 20, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

DEPUTY CHIEF MINISTER(SRI MOHD. MAHMOOD ALI):Sir, I beg to move:

"That the Telangana Domestic and Industrial Water Grid Pipelines (Acquisition of Right of User in Land) Bill, 2015 be passed."

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Telangana Domestic and Industrial Water Grid Pipelines (Acquisition of Right of User in Land) Bill, 2015 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

## 5. 2015, తెలంగాణ విలువ ఆధారిత పన్ను (సవరణ) బిల్లు (2015/ఎల్.ఎ.బిల్లు నెం.5) (ఆమోదించబడినది)

SRI T. SRINIVASA YADAV (MINISTER FOR COMMERCIAL TAXES):

Sir, I beg to move:

"That the Telangana Value Added Tax (Amendment) Bill, 2015 be taken into consideration."

MR. SPEAKER: Motion moved. Now, discussion on consideration of Bill. Minister garu, brief the salient features of the Bill.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ (వాణిజ్య శాఖ మంత్రి): అధ్యక్షా తెలంగాణ విలువ ఆధారిత పన్ను చట్టం, 2005 ను సవరించడానికి కొన్ని ప్రతిపాదనలను సభ ముందు ఉంచడం జరిగింది. ప్రస్తుతం చట్టంలోని సెక్షన్ 13 ప్రకారం ఈకింది సందర్భాలలో వ్యాపారులకు ఇనపుట్ ట్యాక్స్ క్రెడిట్ చెల్లించడం జరుగుతుంది. సరకుల ఖరీదు విలువకంటె అమ్మకం విలువ తగ్గినపుడు, అగ్నిప్రమాదంలోగానీ, రవాణాలోగానీ వినియోగానికి పనికిరాకుండా సరకులు పాడైపోయినపుడు ఇన్‌పుట్ ట్యాక్స్ చెల్లించడంవలన ప్రభుత్వానికి నష్టం జరుగుతుంది కాబట్టి ఈ సవరణ పైన తెలిపిన సందర్భాలలో సరకులకు, ప్రభుత్వం ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ చెల్లించడానికి అర్హత లేకుండా ప్రతిపాదించడమైంది. వాటివలన ప్రభుత్వానికి ఎటువంటి పన్ను వసూలు కాదు కాబట్టి ప్రతిపాదిత సవరణ చేశాం. ప్రస్తుత చట్టంలోని సెక్షన్ 20 ప్రకారం వ్యాపారులు నెలవారీ లావాదేవీల వివరాలు ప్రభుత్వానికి రిటర్న్స్‌ద్వారా సమర్పించడం జరుగుతుంది. ఈ సందర్భంలో వ్యాపారి తాను చేసే ప్రతి కొనుగోలు, అమ్మకం వివరాలను తెలపవలసిన అవసరంలేదు. వ్యాపారి సమర్పించిన వివరాల ఆధారంగా మాత్రమే పన్నులు వసూలు చేయడం జరుగుతుంది. దీనివలన వ్యాపారికి సంబంధించిన పూర్తిస్థాయి లావాదేవీలపై ప్రభుత్వానికి రావలసిన పన్ను వసూలుకావడంలేదు. ఈ సవరణ ప్రకారం ప్రతి వ్యాపారికి సంబంధించి ప్రతి లావాదేవీపై ఎక్కడ కొనుగోలు చేశారు, ఎవరికి అమ్మారనే వివరాలు ప్రతి నెలా బిల్లుతోసహా రిటర్నులు ప్రభుత్వానికి సమర్పించాలి. ఈ సవరణద్వారా ప్రభుత్వానికి, వ్యాపారులకు సంబంధించిన నిజమైన వ్యాపారం, వ్యాపార లావాదేవీలు, పన్ను వసూలుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుత చట్టంలోని సెక్షన్ 22 ప్రకారం ఎఫ్‌సిఐ, పౌరసరఫరాల సంస్థల అమ్మకాలపై వ్యాట్ పన్నును ఆయా మిల్లర్లకే చెల్లించడం జరుగుతుంది. తరవాత మిల్లర్లు ప్రభుత్వానికి చెల్లించే పద్ధతి వలన ప్రభుత్వానికి రావలసిన రాబడిలో విపరీతమైన జాప్యం జరుగుతున్నది, పన్ను ఎగవేత జరిగే అవకాశమున్నది. పై పరిస్థితులను అధిగమించడానికి ప్రభుత్వరంగ సంస్థలైన భారత ఆహార సంస్థ, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థలు కొనుగోలుచేసే బియ్యంపైన చెల్లించవలసిన పన్నును మిల్లర్ల తరపున ప్రభుత్వానికి చెల్లించేలా చట్ట సవరణ ప్రతిపాదించడమైనది.

ప్రస్తుతం లిక్కర్ బాటిల్ ర్యాపర్ల కొనుగోలుచేసే డిస్టిలరీలు, బ్రూవరీలు అమ్మడం జరుగుతుంది. అటువంటి అమ్మకాలమీద వ్యాపారులు ప్రభుత్వానికి వ్యాట్ చెల్లించడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నది, పన్ను ఎగవేత కూడా జరుగుతున్నది. పైన తెలిపిన పరిస్థితులను అధిగమించి ప్రభుత్వానికి పాత బాటిళ్ల అమ్మకానికి సంబంధించిన ట్యాక్స్ పూర్తిగా ప్రభుత్వానికి చేరే విధంగా, ఎగవేతకు అవకాశం లేకుండా బ్రూవరీలు, డిస్టిలరీలు నేరుగా ప్రభుత్వానికి పన్ను చెల్లించేలా ప్రతిపాదించడం జరిగింది.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్: అధ్యక్షా, తెలంగాణ ప్రభుత్వం వ్యాట్‌కు సంబంధించిన బిల్లును ఈరోజు సభలో ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బిల్లు చిన్న వ్యాపారులను అనేకరకాల ఇబ్బందులకు గురిచేసే బిల్లుగా నేను భావిస్తున్నాను. చిరువ్యాపారులు ఇప్పటికే వ్యాట్, ప్రొఫెషనల్ ట్యాక్స్‌లాంటి రకరకాల పన్నులతో సతమతమవుతున్నారు. వ్యాట్ అమలులోకి రావడంతో చిన్న వ్యాపారి కూడా తను షాపులోని వస్తువుల విలువను విధిగా సమర్పించాలని నిబంధన ఉన్నందున వినియోగదారులపై అదనపు భారం మోపడానికి పరోక్షంగా అవకాశం కలుగుతుంది. వ్యాట్‌వలన చిన్నవ్యాపారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ సవరణవలన చిన్నవ్యాపారులకు పెద్దఎత్తున ఇబ్బందులు కలుగజేసే పరిస్థితులు వస్తాయి. ఈ బిల్లును ప్రవేశపెట్టడానికి ముందు ప్రభుత్వం ఫ్యాప్సీని గానీ, టోకు వ్యాపారుల సంఘంతో సంప్రదింపులు జరిపి ఉంటే బాగుండేది. వారందరూ కూడా ప్రస్తుతం ప్రవేశపెడుతున్న ఈ విధానాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఈ నిబంధనను అడ్డంపెట్టుకొని వ్యాపారులపై వాణిజ్యపన్నుల శాఖాధికారులు దాడులు నిర్వహించడానికి కూడా అవకాశముంది.

అగ్నిప్రమాదాలు సంభవించినపుడు క్లెయిమ్‌కు ఈ నిబంధన ఉపయోగపడుతుందని గౌరవమంత్రిగారు పేర్కొన్నారు. కానీ ఈ నిబంధన పరిధిలోకి వ్యాపారులందరినీ తీసుకొచ్చినట్లవుతుంది. తద్వారా వినియోగదారులపై అదనపు భారం మోపడానికి ఆస్కారం కలుగుతుంది. సెక్షన్ 20కు చేస్తున్న సవరణవల్ల ప్రతి నెలా విధిగా సమర్పించాలన్న నిబంధనను తొలగించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్. భాస్కర్‌రావు: అధ్యక్షా, చిన్న వ్యాపారులు తమ నెలవారీ అమ్మకాలు, కొనుగోలును విధిగా సమర్పించాలంటే సాధ్యమయ్యే పని కాదు. వాణిజ్యపన్నుల శాఖ ఉద్యోగులలో లంచగొండితనాన్ని మరింత ప్రేరేపించినట్లవుతుంది తప్ప ప్రయోజనమేమీ ఉండదని మనవిచేస్తున్నాను. ఎందుకంటే వ్యాపారస్తులు మిగుల్చుకోవడానికి వారికొక కొత్త దారి క్రియేట్ చేసినట్లవుతుంది తప్ప దానివల్ల లాభం లేదని మనవి చేస్తున్నాను.

7.40 రా. ప్రస్తుతం ఎఫ్‌సిఐ మూసివేసే పరిస్థితి వచ్చింది. మిల్లర్స్ మీద ట్యాక్స్‌ను విధించాలనుకున్న సందర్భంలో ఒకట్రెండు శాతం ట్యాక్స్‌ను వస్తువు తయారీ సమయంలోనే వేయాలని, ఆ విధంగా చేయడం వల్ల వస్తువు మార్కెట్‌లోకి వచ్చిన తరువాత దానికి ధర ఎక్కువగా ఉన్నప్పటికి కూడా వినియోగదారుడు కొనుగోలు చేయడం జరుగుతుంది. వివిధ వస్తువులకు ధరలు పెరిగినప్పటికి కూడా మొదటగా కొంత ఇబ్బందిపడినా కూడా వాటిని రోజువారీగా కొనుగోలు చేసుకోవడం జరుగుతోంది. ధర పైన మరల ట్యాక్స్‌ను వసూలు చేయడం వల్ల వర్తకుడు ప్రభుత్వానికి కట్టే ట్యాక్స్ విషయంలో కూడా దొంగ బిల్లులను చూపి అసలు కట్టాల్సిన దానికన్నా కూడా తక్కువ కట్టేటువంటి అవకాశాలు ఉన్నాయి. కావున, వస్తువు తయారీ సమయంలోనే సింగల్‌పాయింట్‌లోనే ట్యాక్స్‌ను వేసి సామన్య ప్రజానికానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని మరియు ప్రతి నెల కూడా ట్యాక్స్‌ను కట్టాలనే విషయం చిన్న వర్తకం దారులకు గొడ్డలి పెట్టులాగా ఉంటున్నందున ఈ విషయమై సానుకూలంగా ఆలోచించాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్: అధ్యక్షా, గౌరవ సభ్యులు భాస్కర్ రావు గారు చెప్పినట్లుగానే చిన్న వ్యాపారులను మరియు మిల్లర్లను ఇబ్బంది పెట్టలనే మరియు లంచగొండి తనాన్ని పెంచాలనే ఎటువంటి ఉద్దేశం కూడా ప్రభుత్వానికి లేదు. కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లో ఈ మధ్య కాలంలో అనేక మార్పులను తీసుకురావడం జరిగింది. వ్యాపారులు తాము వాస్తవంగా చేసిన వ్యాపారానికే ట్యాక్స్‌లు సక్రమంగా చెల్లించి, బంగారు తెలంగాణను సాకారం చేసుకునే దిశలో ప్రభుత్వానికి సహకరించాలనేదే కానీ ఏ ఒక్కరిని కూడా ఏమాత్రం ఇబ్బంది పెట్టాలనేది ప్రభుత్వ లక్ష్యం కాదు. కొంత మంది వర్తకులు జీరో వ్యాపారం చేసుకొని ప్రభుత్వానికి పన్నులు కట్టకుండా ఉండటం మరియు అలాంటి అనేక రకాల పరిణామాలు జరుగుతున్న విషయం గౌరవ సభ్యులందరికి కూడా విదితమే. గత ప్రభుత్వం 2005లో చేసిన చట్టాలకు చిన్న సవరణలను తీసుకురావడానికి మేము ఈ విధంగా ప్రతిపాదించడం జరిగింది. కావున, సభ్యులందరూ ఈ సవరణలను ఆమోదించాలని కోరుతున్నాను.

MR. SPEAKER: The question is:

"That the Telangana Value Added Tax (Amendment) Bill, 2015 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES, ENACTING FORMULA AND LONG TITLE

MR. SPEAKER: There are no amendments to Clauses 2 to 14, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI T. SRINIVASA YADAV (MINISTER FOR COMMERCIAL TAXES): Sir, I beg to move:

"That the Telangana Value Added Tax (Amendment) Bill, 2015 be passed."

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Telangana Value Added Tax (Amendment) Bill, 2015 be passed."

(Pause)

The Motion was adopted and the Bill was Passed.

MR. SPEAKER: The House is adjourned to meet again tomorrow at 9.30 A.M.

(The House then adjourned at 7.44 P.M to meet again on Thursday, the 26th March, 2015.)